

నేడే
చూడండి!
సత్యచిత్ర
సమర్పించు
ప్రేమబంధం
కె. విశ్వనాథ్
సత్యనారాయణ
సూర్యనారాయణ

ఆంధ్రపత్రిక

నలనామ సంవత్సరాదిసంచిక

[అరువదియారవ సంచిక]

[1976 - 77]

వ్యవస్థాపకులు : శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు

*

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938 1972]

*

సంపాదకుడు : శివలెంక రాధాకృష్ణ

వెల రూ. 3

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము

Supplement to Andhra Patrika Issue Dated 31-3-1976

Regd. No. H/VJ No. 49

నలనామ సంవత్సరాది సంచిక

విషయానుక్రమణిక

సంచిక : 66   సంవత్సరము 1976-77

ముఖచిత్రం వివరాలు :

"మస్తకాభిషేకం"

సేకరణ : శ్రీ కోడూరి రామమూర్తి

సుమారు వందసంవత్సరాలక్రితం కర్నాటక ప్రాంతంలో కాగితంమీద వేసిన బొమ్మ అని శ్రీ రామమూర్తిగారి అభిప్రాయం)

స్వవిషయం

ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు వెలువడటం మొదలుపెట్టిన ఆరు దశాబ్దాల పయికాలంలో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇంచుమించు ఒక ముప్పాతిక శతాబ్దంకాలంలో ఏర్పడిన పరిణామాలు చాలావరకు ఆధునిక సంస్కృతి చిహ్నంలో ఒకటయిన వార్తాపత్రికా వ్యవస్థలో పరిణమించిన విధాలలో ప్రతిబింబిస్తాయనవచ్చు. మామూలు మనుష్యుల కోసం నడిచే వార్తాపత్రికలలో అన్నిరకాల చర్చలకీ తావు ఉండాలి. [illegible] పాల్గొనే అవకాశాలు "అసాధారణ వ్యక్తుల"కి పరిమితం అయివుండనక్కరలేదు.

ఇప్పుడు భారత ఉపఖండంగా పిలువబడుతున్న భూభాగంలో నివసించేవారు పాశ్చాత్య దేశాలనబడే వాటిలో ఉండేవారికన్నా ఎన్నోవిధాలుగా వెనుకబడిఉన్నారు. తాము భారతీయులమని అనుకునేవారిలో దేశాభిమానం, గతంమీద అభిమానం ఎంత ఉన్నప్పటికీ పాశ్చాత్య దేశాలలో శతాబ్దాలపాటు అభివృద్ధిచెంది పరిణామం పొందిన రాజకీయ, సాంఘిక వ్యవస్థలనే ఇక్కడ ఏర్పరచుకోవాలన్న కోరిక గట్టిపడుతూ వస్తున్నదంటే కాదనటం కష్టం. సంపద విషయంలో ఒక స్థాయిని చేరుకోవటంతో సంఘంలోని దురాచారాలూ, లోపాలూ నశించిపోగలవని కొందరు అంటారు. ఈ వాదానికి చెప్పుకోదగిన ఆధారం ఉన్నట్లు కనిపించదు. నేటి ప్రపంచంలో కొన్ని దేశాలలో పారిశ్రామికోత్పత్తి, ఇతర ఉత్పత్తులు అధికంగానే ఉన్నప్పటికీ ఆ దేశాలలో జాతివిచక్షణ, మత విచక్షణ ఫలితంగా మనుష్యులమధ్య ఏర్పడే వ్యత్యాసాలేకాక తక్కిన వ్యత్యాసాలుకూడా కనిపిస్తూనే ఉంటాయి. ఇటువంటి వ్యత్యాసాలు కొన్ని సిద్ధాంతాల ప్రచారంవలన మాయమవుతాయని అనటంకూడాకష్టం. నిష్పక్షపాత దృష్టితో పరిశీలించినట్లయితే పాశ్చాత్యదేశాలలో మొత్తంమీద కనిపించే "సమానత్వపు ధోరణులు" వాటినిగురించి ఎడతెగకుండా ప్రచారంచేసే ఇతర దేశాలలో కనిపించవని తెలియకపోదు. (పంతొమ్మిదవ శతాబ్దపు కెమిస్ట్రీ, ఫిజిక్స్ వంటి విజ్ఞాన శాస్త్రాల పద్ధతులు జీవశాస్త్రాలు, సమాజాలకి సంబంధించిన శాస్త్రాలు పనిచేసే విధానాలను "సరిగ్గా అర్థం చేసుకొనటానికి" సహాయపడవని కొందరు హెచ్చరిస్తూనే ఉంటారు. "మత విశ్వాసా"లని పోలినవి యదార్థాలని గుర్తించటానికి అడ్డుపడుతూ ఉంటాయి.)

ఆధునిక సాంకేతిక సాధనాల సహాయంతో అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని అత్యధికంగా పెంచుకొనటానికి వీలు ఉంటుందన్న హెచ్చరికలు తరుచు వినిపిస్తూనేఉంటాయి. ఈ సాధనాల దుర్వినియోగం ఏవిధంగా ఉంటుందో ఎప్పటికప్పుడు తెలుస్తూనే ఉంటుంది. అయితే, బలవంతంగా విధింపబడే అధికారం క్రమంగా అభివృద్ధి కుంటుపడేట్లు చేస్తుందనికూడా అనిపించక తప్పదు. స్పెయిన్, పోర్చుగల్ క్రమంగా వెనకబడిపోవటానికి ఆ దేశాలలో ఆలోచన, మాటలకి సంబంధించిన స్వేచ్ఛ మత సంస్థల అధిపతుల ఆ దేశాలని పట్టి కుంటుపడిపోవటమేనని కొందరి అభిప్రాయం. పాలించేవారిని విమర్శించేవారు లేకపోయినట్లయితే పొరబాట్లు జరిగే అవకాశాలు మరింత ఎక్కువ అవుతాయి. నియంతృత్వం కొనసాగే దేశాలలో లేక రాజ్యాలలో వైజ్ఞానిక, సాంకేతికాభివృద్ధి అనుకరణ వలననే ఎక్కువగా సాధ్యం అవుతుందని అనిపిస్తుంది.

బ్రిటన్, అమెరికా, స్కాండినేవియా దేశాలు మొదలైన వాటిల్లో అగుపించే స్వేచ్ఛయొక్క స్వరూపాలు అన్నీ అందరికీ నచ్చకపోవచ్చు. మత్తుపదార్థాల వాడకం, సెక్స్– వీటి విషయంలో కనిపించే స్వేచ్ఛ కొందరిని కలవర పెట్టవచ్చు; కాని, వీటిలో కనిపించే "విచ్చలవిడితనం" ఈ పాశ్చాత్య

దేశాల అభివృద్ధికి ఎంతదాకా అడ్డుపడుతోందని ఆలోచించి చూడటం అవసరం. పరిశ్రమలు, ఆహార పదార్థాల ఉత్పత్తి — ఈ రంగాలలో పాశ్చాత్య దేశాలు సాధించిన అభివృద్ధి ప్రపంచంలో ఇతర దేశాలు ఏవీ సాధించలేదు. సాంఘికంగా కూడా ఈ దేశాలలో కనిపించే అభివృద్ధి ఇతర దేశాలలో కనిపించదు. దురాచారాలకీ, ఇతర లోపాలకీ సంబంధించిన చర్చ పాశ్చాత్య దేశాలలో నిర్విరామంగా జరుగుతూనే ఉంటుంది. ఈ చర్చకి నిషేధం ఉండదు. ఇది స్వేచ్ఛగా జరగటం వలననే అధికార దుర్వినియోగం అవకాశాలు తక్కువ అవుతాయంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది.

మంచి, చెడుల నిర్వచనాలు అనాదిగా, అంతులేకుండా జరుగుతూనే ఉన్నాయనవచ్చు; ఈ నిర్వచనాల విషయంలో ఎవరికీ సర్వాధిపత్యం లేదనే అనవచ్చు. అధికారంలో ఉన్న వారికి ఈ విషయంలో భ్రమ కలిగితే పొరపాట్లు జరిగే ప్రమాదాలు అధికం అవుతాయి. (ఈ సందర్భంలో తుగ్లక్, ఖిల్జీలవంటి సుప్రసిద్ధ పాలకుల చరిత్రలేకాక, "దీన్ ఇలాహీ" చరిత్ర కూడా గుర్తుకి రాకతప్పదు.) పాశ్చాత్య దేశాలలో కొన్ని శతాబ్దాలపాటు పెంపొందిన వ్యవస్థలమీద ఆ దేశాల వారికి "కాపీరైటు" ఉందని అనుకోనక్కరలేదు. కాని అక్కడ అభివృద్ధి చెందిన ఉత్కృష్టమయిన ఈ వ్యవస్థలే భారతదేశంలో కొత్త చైతన్యాన్ని మేల్కొలిపాయని ఒప్పుకోవాలి. జాతీయ చైతన్యం, దేశభక్తి ఏమాత్రం లోపించనివారు ఎందరో ఈ సత్యాన్ని గుర్తించారు. ఇటీవలే ఫ్రాన్సు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మార్చెయిస్ కొన్ని దశాబ్దాల కృషి, త్యాగం ఫలితంగా వచ్చిన "బూర్జువా స్వేచ్ఛలు" కొన్ని తేలికగా కొట్టివెయ్య తగినవి కావని స్పష్టంగా అన్నారు. భారతదేశంలో ఈ రకం స్వేచ్ఛల వెనుక అంత దీర్ఘమయిన చరిత్రలేదు. అవి అధికంగా పాశ్చాత్య ప్రభావాల ఫలితంగానే ఇక్కడ వెలిసి, అభివృద్ధి చెందాయి. అవి క్షీణించటం వలన పెద్ద నష్టం కలిగినట్లు ఎందరికో అనిపించకపోవచ్చు. ఇది చింతించదగిన విషయం.

తెనుగు మఱుగులు

డా. తిమ్మావజ్ఝల కోదండరామయ్య

బసవపురాణము-కథాసూత్రము

పాల్కురికి సోమనాథుడు అనుభవసారము, చతుర్వేదసారము మొదలగు కొన్ని గ్రంథములను శైవతత్త్వ ప్రతిపాదకములుగాను, శివపారమ్య ప్రతిష్ఠాపకములుగాను రచించుటయేకాక వృషాధిపశతకము, బసవోదాహరణము, పండితారాధ్యోదాహరణము మొదలగు లఘుకృతులను స్తోత్రగ్రంథములుగా రచించి శైవమతావలంబకులగు నాంధ్ర మహాజనులకు సిద్ధాంత గ్రంథములను, స్తోత్రగ్రంథములను సమకూర్చినవాడయ్యెను. మల్లికార్జున పండితారాధ్యుడు తన శివతత్త్వసార రచనమునం దాశించి సాధించిన యుభయలక్ష్యములును వీని మూలమున సిద్ధించినవి. అంతటితో నాతనికి తృప్తి కలుగలేదు. కావ్యముయొక్క కాంతాసమ్మితత్వముచేత సాధింపఁబడు సిద్ధాంత ప్రచారముకంటెను, స్తోత్ర రచనములకంటెను అధికము, బలవత్తరము అని గుర్తించిన సోమనాథుడు బసవపురాణము, పండితారాధ్య చరిత్రము, మల్లమదేవి పురాణము అను కావ్యములనుకూడ రచించి యీ మూడు విధము లయిన ప్రయోజనములను తాను సృష్టించిన శైవ గ్రంథ సంచయము మూలమున సాధించెను.

బసవపురాణము వీరశైవమతోద్ధారకుడగు బసవేశ్వరుని జీవితమును అభివర్ణించు గ్రంథరాజము. అతడు క్రీ. శ. 1120–1168 సంవత్సరముల నడిమికాలమున కల్యాణకటకము రాజధానిగా పశ్చిమ చాళుక్యరాజ్యమును పరిపాలించిన కలచుర్య వంశజుడగు బిజ్జలునికి మంత్రియు, దండనాథుడునై యుండినవాడు. అట్టి బసవేశ్వరుని జీవితమునందు కావ్యరూపమున సంతరించుట మాత్రమేకాక అతడు ప్రసక్తానుప్రసక్తముగా —

> 'పూరితంబై యొప్పు పూసలలోన
> దారంబు క్రియఁ బురాతన భక్త వితతి
> చరితలలోపల సంధిల్ల బసవ
> చరితమే వర్ణింతు... ... ...'
>
> — బస 1 9 పుట.

అని అతఁడే చెప్పుకొనినటు తన కావ్యరాజమున బసవేశ్వరుని చరిత్రముతో పురాతన నూతన భక్తుల చరిత్రములను పెక్కింటిని అభివర్ణించెను. శైవమతావలంబకులకు బసవేశ్వరుని చరిత్రముతో బాటు ప్రాచీన శివభక్తుల చరిత్రములుకూడ ఉపాదేయములగుటచే వానిని తత్తదుచితస్థానములయందు మనోహరముగా అభివర్ణించు బసవపురాణము వారికి పరమోపాదేయ మయినది.

బసవపురాణము ఒక స్వతంత్ర గ్రంథము. అది యే సంస్కృత గ్రంథమునకును అనువాదముకాదు. స్వతంత్ర గ్రంథములు కళాపూర్ణోదయాదులవలె ఉత్పాద్యగ్రంథములు కావచ్చును. అది యట్లుత్పాద్యగ్రంథమునుకాదు. కనుక అందలి యితివృత్తము అటు సంస్కృత మూలకముకాదు, ఇటు తన మేధస్సుచే అభ్యూహించి రచించిన కల్పిత గ్రంథమును కాదు. అది కేవలము దేశీయమయిన స్వతంత్ర గ్రంథము. దక్షిణదేశమున తనకించుక పూర్వకాలమునందు వెలసిన ఒకానొక చారిత్రక పురుషుని జీవితచరిత్రయందలి యితివృత్తము. దాని నయినను అంతకుముందెవ్వరును రచించియుండలేదు. అం దమస్యూతముగా తెలుపబడిన పురాతన భక్తుల చరిత్రములు భక్తజనులు అనుదినము తమ గోష్ఠీప్రసంగములలో చెప్పుకొనునట్టివి. నూతన భక్తుల చరిత్రములు బసవేశ్వరుని సమకాలమునందును, తదనంతర కాలమునందును శైవమతము వ్యాపించియుండిన దేశభాగములయందు — తెలుగు, తమిళ, కన్నడ దేశములయందు — భవ్యజీవితము గడపిన భక్తజనులకు సంబంధించినవి. అవి యెల్ల చెదరులు చెదరులుగా అనోట ఆనోట వినబడుచుండిన కథలే కాని వాని నెల్ల ఒక్కచో ఒక సూత్రమున గుది గ్రుచ్చిన గ్రంథ మేదియు అతనికాలమునాటికి వెలసియుండలేదు. బసవపురాణము యొక్క అవతారికలో సోమనాథుడు తన గ్రంథమునకు పురాతన భక్త గీతార్థ సమితియే మాతృక లయినట్లు చెప్పెను. (బస. 1-9 పుట) పురాతన గీతము లనక 'గీతార్థము' లనుటచే అతడందలి విషయమును మాత్రమే పరిగ్రహించెనని విశదమగును. బసవ గీతాదులు పురాతన భక్తచరితములను ప్రస్తావవశమున తడవుచు స్థూలముగా వానినిగూర్చి తెలియజేయుచుండగా వానినెల్ల కథారూపమున రచింప నెంచిన సోమనాథునికి మరికొన్ని కథావివరములు కావలసి వచ్చెను. అట్టి వివరముల నాతడు తన కాలమునాటి భక్తవరుల నడిగి తెలిసికొనెను. ఈ విషయము నాతడు బసవ పురాణమున ఇట్లు చెప్పెను.

'ప్రస్తుతి కెక్కిన బసవని చరితఁ
జెప్పితి భక్తులచే విన్నమాడ్కిఁ
దప్పకుండఁగను యథాశక్తిఁజేసి'

—బస. 7–584 పు.

సోమనాథుడు అనుభవసారమును రచించునాటికి అతనికి బసవేశ్వరుని గూర్చి యేమియు తెలియదు. అందతడు మూడు పద్యములలో మల్లికార్జున పండితారాధ్యుని ప్రస్తుతించి యుండెనే కాని బసవేశ్వరుని గూర్చి యించుకంతైన ప్రస్తావించి యుండలేదు. అతడే పండితారాధ్య చరిత్రమునందలి అవతారికలో ఉదాత్తమగు భక్తి భావముతో, భృత్యాచారముతో తన బసవ తన్మయత్వమును ప్రకటించి యుండుట గమనార్హము. అనుభవసారము రచించిన పిదపనే యాతడు భక్తజనుల మూలమున బసవేశ్వరుని చరితమును, అతని మహిమాదికమును ఎఱుగ గలిగెను. బసవేశ్వరునిపై ఎనలేని భక్తి గౌరవములాతనికి కుదురుకొనినవి. తద్భక్తి ప్రేరితుడై యతడు తొలుత బసవ రగడ, బసవాఢ్య రగడ, గంగోత్పత్తి రగడ మొదలగు లఘు కృతులను రచించి సంస్కృత భాషాగ్రథితములును, సంస్కృతపదభూయిష్ఠములును అగు నాగేయకృతులు జనవశీకరణమునకును, మతప్రచారమునకును సహాయకములు కానేరవని తలచి, తాను తెనుగుపై సత్ప్రపచరించి ఆ తెనుగు నుడికారపు మెరుగులు తరంగలించునట్లుగా బసవపురాణమును దేశీయమగు ద్విపదచ్ఛందములో సప్తాశ్వాస పరిమితమగు కావ్యముగా సంతరించెను.

ఇట్లు తనకు పూర్వకాలమందు జనవాదులగు పురాతనభక్తులు పాడిన గీతములను, తనకాలమునందలి భక్తజనులు బసవేశ్వరుని గూర్చియు, అతని మహిమాదికములను గూర్చియు చెప్పిన కథలను, విశేషములను అధారముగా చేసికొని సోమనాథుడు బసవపురాణమును బసవేశ్వరుని జీవిత చిత్రణ ప్రధానముగా, పురాతన నూతన భక్తుల చరిత్రములనుస్యూతము లగునట్లుగా రచింప సంకల్పించెను. కాని అతనికి ఉద్దిష్ట సకల విషయ సంపన్నముగా ఆ యా కథలన్నిఏకసూత్రమున గుది గ్రుచ్చువిధానము గోచరింపదయ్యెను. అట్టి కథా సూత్రము–రచనా ప్రణాళికను ఒకదానిని తనకు తెలుపవలసినదిగా అతడు భక్తగోష్ఠిలో తన మిత్రులను అర్థించెను. ఆ భక్తగోష్ఠిలో నుండిన అతని మిత్రులు కరస్థలి సోమనాథయ్యగారు, మల్లినాథుడు, రెంటాల మల్లినాథుడు, దోచమాంబ, గొరగి త్రిపురారి అనువారు. వారతనికి కథాసూత్రమును అనుగ్రహించిరి. వారు తెలిపిన కథా

సూత్రమును అనుసరించి 'పూరితంబై యొప్పు పూసలలోన దారంబు క్రియః బురాతన భక్తవితతి చరితల లోపల సంధిల్లి బసవ చరితము'ను అతడు సంతరించెను. ఈ విషయము బసవపురాణావతారికలో నిట్లు కలదు:

'అసదృశంబై యొప్పు బసవపురాణ
మనకంబుతోఁ జెప్ప నిష్ట మయ్యెడున్న
పరకథాసూత్రంబు వేర వెలింగించి
చరితార్థుఁ జేయరే కరుణతో నన్ను
... ...
బసవ పురాణంబుఁ బసరించుశక్తి
నసలార నొసఁగితి మట్లు గావునను
రచియింపు బసవపురాణంబు నీవు
సచరిత భక్త హితార్థంబు గాఁగ'—

—(16 పుట)

కథాసూత్రము అనగా కావ్యేతి వృత్తమునకు సంబంధించిన ప్రణాళిక. నన్నయభట్టారకుడు సంస్కృత భారతమును ఆంధ్రీకరింప దలచినవాడగుటచే అతనికి కావ్యప్రణాళికయొక్క ఆవశ్యకము లేక పోయినది. మూలమునందలి ప్రణాళికను అనుసరించి అనువాదరచనము సాగించుటయే అతడు చేయవలసిన పని. నన్నెచోడుడు శివపురాణము, కాళిదాసకృతమగు కుమార సంభవము అను గ్రంథములను మూలములుగా గ్రహించినను అతడు స్వతంత్రముగానే కావ్యనిర్మాణము చేయ గడగినవాడగుటచే అతడు తన కావ్యమున కొక ప్రణాళికను కల్పించుకొనవలసినవాడయ్యెను. కన్నడ భాషలో ఇట్టి కావ్యప్రణాళికను కావ్యాంతమునందు చేర్చుట సంప్రదాయము. (చూ. పంపభారతము 4 ఆ. 53వ) వారిచే ప్రభావితుడయిన నన్నెచోడుడు కూడ తన కుమార సంభవమునందలి కృత్యవతరణికలో కథాసూత్రము నొకదానిని పరికల్పించు కొనెను. (చూ. కుమారసంభవము 1 ఆ. 67, 68, 69 ప,) నన్నెచోడుడు తన కావ్యకథాసూత్రమును స్వయముగా, స్వతంత్రముగా పరికల్పించుకొని కావ్యనిర్మాణము చేయగా పాల్కురికి సోమనాథుడు బసవపురాణమను స్వతంత్ర కావ్యమును రచింప సంకల్పించి శ్రీశైలమునందు భక్తజనుల గోష్ఠిలో తనకు కథాసూత్రమును తెలిపి తన్ను చరితార్థుని చేయవలసినదని భక్తవరేణ్యులగు తన మిత్రవరుల నర్థించెను. వారును అతనికి కథాసూత్రమును తెలిపి యాతనికి బసవ పురాణమును వసరించు శక్తిని అనుగ్రహించిరి. వారి యాజ్ఞను తలమోచి యాతడు బసవపురాణ రచనమునకు తొడగెను. భక్తజను లాతనికితెలిపిన కథాసూత్ర మెట్టిదో, బసవ పురాణము నందు సోమనాథుడు వారు అనుగ్రహించిన కథాసూత్రమును ఎంత వఱకు పాటించెనో పరిశీలింప వలసి యున్నది.

బసవపురాణము బసవేశ్వరుని జీవిత చరిత్రము. పురాతన భక్తుల చరితములను కలగాపులగముగా కథ(గుచ్చి) యెత్తి రచించిన అందచందముల కావ్యము కాదు. సోమనాథుడే చెప్పుకొనినట్లు 'పూసలలోన దారంబు క్రియః బురాతన భక్త వితతి చరితల లోపల సంధిల్లి బసవచరితము' అందు అభివర్ణింపబడినది. పురాతన భక్త వితతి చరితలు అనెడి పూసలలో అనుస్యూతముగా నుండునట్లు బసవ చరితము అను దారము కూర్చబడినది. బసవ చరితమును తీర్చి దిద్దుటలో ఏ యే భక్తుల చరిత్రములు ఎక్కడెక్కడ కూర్చవలెనో, ఎట్లుగా వానిని వర్గీకరించుకొని కూర్చిన కావ్యము శోభావహముగ నుండునో అను విషయములోనే అతడు తన మిత్ర జనుల సహకారము నర్థించెను. వారును అతనికి ఆయా విషయములందు చక్కని సూచనలనే యొసగి కావ్య నిర్మాణమునందాతనికి తోడ్పడిరను విషయము బసవ పురాణ కావ్యమును తిలకించినపుడు మనకు తప్పక స్ఫురింపగలదు.

అందలి ప్రథమాశ్వాసమున శివుని యానతిపై నందికేశ్వరుడు మర్త్యలోకమున బసవేశ్వరుడుగా జన్మించుటయు, బసవేశ్వరుడు తనకు వడుగు వలదని తండ్రితో వాదించి యిల్లు వదలి పోవుటయు, అతని మేనమామయగు బలదేవదండనాయకుడు తన కుమార్తెయగు నాగాంబిక నిచ్చి యాతనికి వివాహము చేయుటయు, బసవేశ్వరుడు కప్పడి సంగమేశ్వరమున కేగుటయు, సంగమదేవు డాతనికి ప్రత్యక్షమగుటయు—అను బసవకథావిషయములు ప్రపంచింపబడినవి. ఇందు ప్రస్తావవశమున శిలాదుడు, నందికేశ్వరుడు అను పురాతన భక్తుల కథలు అభివర్ణింపబడినవి.

ద్వితీయాశ్వాసమున బసవేశ్వరుడు కల్యాణ కటకమున బిజ్జలుని కడ దండనాయక పదవి నందుటయు, అతడు అల్లమ ప్రభు దేవరకు విందుపెట్టగా అతడు బసవనికి వరము లిచ్చుటయు తరువాత నతడు కొన్ని మహిమలు ప్రదర్శించుటయు, అభివర్ణింపబడినవి. పిదప సంగమేశ్వరుడు బసవని మాదవకన్న అడుగుకథ, బసవడు గొల్లెత చల్లకడవ పడకుండ పట్టినకథ, శివుడు పార్వతికి బసవని మహిమ తెలిపినకథ అను బసవకథావృత్తాంతములు వివరింపబడినవి. వీనిలో—అల్లమప్రభునికి విందుపెట్టిన సందర్భమును పురస్కరించుకొని పార్వతి ప్రమథులకు విందుపెట్టినకథ — సంగకాయలు లింగములైన కథను వివరించుసందర్భమున బల్లేశు మల్లయ్యకథ, కాటకోటయ్యకథ—జొన్నలు ముత్తెములైన కథను తెలుపు సందర్భమున మొఱటద వంకయ్య కథ బసవడు గొల్లెత చల్లకడవ పడకుండ పట్టిన కథను పురస్కరించుకొని తిరుచిట్టంబలునికథ—శివుడు తన హృదయమున బసవని చూపిన సందర్భమును వివరించుటలో 'సిద్ధ

రామయ్య అను నూతన భక్తుని వృత్తాంతము—అను మొదలగు విషయములు సందర్భోచితముగా గుదిగుచ్చబడినవి.

తృతీయాశ్వాసమున బసవేశ్వరుడు ఒక నింద జంగమునకు రాజధనము నొసగగా మంత్రి వివిషయమును రాజున కెఱిగించెను. బిజ్జలుడు విచారించి పిలువగా బసవేశ్వరుడు తక్కు కనులుగా అందు ప్రభుత్వధన మంచుటను చూపెను. ఈ సందర్భమున సత్యారుగుణములైన కథను ప్రసక్తాను ప్రసక్తముగా చెప్పించెను. పిదప బసవ కథావిషయములనే వివరించుచు ముగ్ధ సంగయ్యకథను పురస్కరించుకొని అతనిని పోలిన రుద్రపశుపతి, సత్యానైనారు, బెజ్జమహాదేవి, గొడగూచి, డీవర కలియారు, నాట్యనమిత్తండి, ఉడుమూరి కన్నప్ప— అను ముగ్ధభక్తుల కథలను వివరించెను. పిదప లభించబడిన సకలేశ్వర మాదిరాజయ్యకథ బసవకథాసంబంధిదే. అతను నూతన భక్తుడు.

చతుర్థాశ్వాసములోని మడివాలు మాచయ్య కథ బసవేశ్వరుని కాలమునందు జరిగినది. దానిని పురస్కరించుకొని బసవేశ్వరుడు బిజ్జలునకు శివభక్తుల మహిమాధిక్యమును తెలుపుచు శరణదాండారి, బావూరి బ్రహ్మయ్య అను భక్తుల కథలను వివరించెను మాచయ్య కడ కేగిన బసవన్నకు మాచయ్యయే తెలిపినట్లుగా శంకరదాసికథ, జగదేక మల్లునికథ, నిమ్మవ్వకథ, అందు సిరియాలునికథ, హలాయుధుని కథ మున్నగు పెక్కు కథలు, వాల్మీకేశుడు ఒరయునంబికి చెప్పినట్లుగా బాణునికథ మొదలగు పెక్కు శివభక్తుల కథలు వర్ణింపబడినవి.

పంచమాశ్వాసమునందు బసవనికి సమకాలికుడయిన కిన్నర బ్రహ్మయ్య బసవనియొద్దకు పోయిన కథను తెలుపుచు ప్రసక్తాను ప్రసక్తముగా కలకేత బ్రహ్మయ్య, మోళిగ మారయ్య, కన్నడ బ్రహ్మయ్య, ముసిడి చౌడయ్య, సురియ చౌడయ్య, తెలుగు బొమ్మయ్య అనువారి కథలు వివరింపబడినవి.

షష్ఠాశ్వాసము బసవనికి సమకాలికుడగు ఏకాంత రామయ్య జైనులను ఢీకొనిన సందర్భమును పురస్కరించుకొని ప్రసక్తాను ప్రసక్తముగాజైనసమయులనుపరిభవించిన ఇరుకాటంబి, పిళ్ళనైనారు, నిడుమారను, నమినంది. సాంఖ్యతొండదు కోవూరి బ్రహ్మయ్య, దేవర దాసయ్య, హిరియ నాచయ్య, వైజకవ్వ, గోగ్గండేవు బాచయ్య మొదలగు శివభక్తుల కథలు వివరింపబడినవి.

సప్తమాశ్వాసమునందు శివనాగుమయ్య అను శ్వపచ భక్తుని బసవేశ్వరుడు గౌరవింపగా అతనిని ఆక్షేపించిన బిజ్జలునికి బసవన్న తెలిపినట్లుగా కక్కిదేవయ్య, ఓపి బాచయ్య, మాదర దూడయ్య మొదలగు శ్వపచ భక్తుల కథలు వివరింపబడినవి. తరువాత బసవకథా సంబంధములగు బోయిబగప్ప, బసవన్న విషమారగించుట, జగదేవ దండనాయకుని కథ, అల్లయ్య మధువయ్యల కథ వివరింపబడినవి. పిదప జగదేవ దండనాయకుని కథను పురస్కరించుకొని ఏలేశ్వరపు కేతయ్యగారి కథయు, సవరద నాచయ్య కథయు తెలుపబడినవి.

ఇట్లు మహిమాత్మకములగు కథలు, ముగ్ధ భక్తుల కథలు, భక్తుల అధిక్య స్థాపకములగు కథలు, అధమ కులుల కథలు, జైన సమయ విధ్వంసము చేసిన భక్తుల కథలు, శ్వపచ భక్తుల కథలు అని పురాతన భక్తుల కథలను వర్గీకరించుకొని, బసవేశ్వరుని జీవిత చరిత్రను వర్ణించున ఏయే ఘట్టములయందు ఏయే కథలను కూర్పవలెనో ఆ ప్రణాళికను భక్తజనుల గోష్ఠిలో మిత్రులగు శివభక్తులతో కూడ బలుకుకొని, వారి యాదేశము చొప్పున ఒక 'కథాసూత్రము'ను పరికల్పించుకొని సోమనాథుడు ఆ సూత్రముబడి తన బసవపురాణమను స్వతంత్ర కావ్యమును తీర్చిదిద్దెను. కురుపాండవుల చరితమును ప్రధానేతి వృత్తముగాకల మహాభారతమునందు ప్రసక్తాను ప్రసక్తముగా ఉపాదేయ నీతి విన్యయాది పరికలితములగు ఉపాఖ్యానములు చేర్పబడినట్లుగా, శ్రీ మహావిష్ణు కథాప్రధానమగు మహాభాగవతమునందు అందంద ఉపాఖ్యానములు పరికల్పింపబడినట్లుగా-పురాతన భక్తజనులకు సంబంధించిన కథావృత్తాంతములను ఉపాఖ్యానములమాడ్కి ప్రధానవృత్తమగు బసవ కథయందు తానే స్వతంత్రముగా పరికల్పించుకొనిన కథాసూత్రము ననుసరించి చేర్చి సోమనాథుడు తన కావ్యమునకు ఇతిహాస పురాణములతోడి సమానత్వమును సమాకలించుకొనెను. బసవపురాణమని రన కావ్యమునకు పేరిడుటలో అతని యుద్దేశము కూడ అదియే.

ఆలు మగల లడాయి

శ్రీ పోచిరాజు శేషగిరిరావు

శ్రీయు సొగసూర్తి శరదిందు కౌముదీ
కాంతిరోస కలియుగాన కలియు
నింత వింత లైన విడ్డూరములు గొల్పు
భావ వలయములు ప్రవర్తిలంగ.

భాగధేయములు ప్రతికూలంబై
అవరోధించిన వంతరంగముల—
చంద్ర సూర్యులకు జాయాపతులకు
అట్టె తెగెను అనురాగ తంతువులు.*

చంద్రాదేవి

ఆనంద ఖేలన మ్మాహ్లాద రుచిరమ్ము
పానీయ సదృశమ్ము భాస్వచ్ఛ కోరికకు —
నవ మిథున పంక్తులకు నవయుగోదయ విభవము
నవదరించిన కాంతు లవతరించిన వేళ
మానవాళికి నేను మంగళాభ్యుదయముల్
సోనసోనగ కురియుచుందు నెప్పటికి, నా
కౌము దీ పర్వమ్ము గర్వ కారణమంచు
మోము ప్రక్కకు ద్రిప్పె ముదిత చంద్రాదేవి

సూర్యుడు

దక్షిణ నాయకతా విభవుండను
అక్షి పర్వమగు అఖిల జగతికిని
చక్షుఃప్రీతిగ సార సాంద్రమ్మై
వరలు వెన్నెలకు ప్రగతి నా వలనె.

నా వలనే కద నాడెము పోడిమి
పావన యశమును - భాసురరూపము
ముదల కింపకే ముదితా ! గరువము
వదలుము వేగమె పదిలముగా ననె.

చంద్రాదేవి

కోపరి ముఖమున గోపాక్షరితో
సూర్యుని ధిక్కారించెను
పసి చెలి శశియొటు చెంది పోలిక
పసిడి మొగము పసివాడులు వాడెన్.

గ్రహరాజు

గ్రహ రాజు దురాగ్రహమున రీస
ప్రహరుని పోలిక స్వధిరుం గదోయెను
మనసులు విరిగెను: మనుటలు జారెను :
వినువీథియె యొక నెను బ్యారిక గదము.

సూర్యచంద్రులు

చంద్రాదేవియు పొర విడుంచుచు
యుంద్రపు తోసగ దూర్హాత్మమున్
పికరా వంపున చేరి, నాయకా
ప్రకరము తోండారుస్తై నెగడిస్మిరి.

మేఘదూత

తూరుపు దెసలో తోచిన మేఘుడు
వేరు వేరు నయి విచ్ఛిన్నపు గా
యరుపుతి మడుఁగన్ పారిపోయ్చెముఁగన్
వరి పడచెను నెర జాణతనమున్.

సూర్యుడు చిమ్మిన చూర్ణపు ...

---

* చంద్ర సూర్యులు భార్యాభర్తలని, వారు వివాదపడిన ఫలితంగా నక్షత్రాలేర్పడ్డాయని చెప్పే నైజేరియా జానపద కథ దీనికి స్ఫూర్తి.

భార్య శశికళకు పాయని మచ్చలు
నిలిచె నేటికివి నీలాంకములై
అలుకలు మలగెను వెలుగులు విరిసెను.

పోరు వలదనుచు పొందుమేలనుచు
వార లిర్వురు నవారిత రీతిని
కరగిరి – డెందము లొరగగ, ప్రేమకు
భరితానందముతో రవళించిరి.

ప్రే మ త ర ం గ ము

చూపు తీపులో సుధా బిందువులు
ప్రాపయి నిల్వగ భాను శశులకును
అచ్చర తాముల హర్షోత్కర్షము
ముచ్చట గొలిపెను మురువులు చిమ్ముచు–

పొంగి పొరలిన దపూర్వముగా నటు
వింగి దాకి హవణించెడు తీరున
ప్రేమ తరంగము – ప్రేయసీ ప్రియుల
కామదేవ తార్కా మహితమ్ముగ

యుగ మొక లిప్తగ నుల్లాసమునన్
నిగనిగ దీప్తులు ధగ ధగ మెఱయన్
జగా వెలుగులో ఛాయా పత్నికు
నిగారములు లెరి నీటులు గులికెన్.

ఆ కంఠమ్ముగ నాసవమ్ములన్
సాకూతమ్మగు చతుర వాక్కులన్
కౌగిలింతలన్ కమనీయముగా
సాగె వసంతము సాంద్ర సుభగమై.

శివసుందరమై చిద్విలాసమై
అవతరిల్లగా ఆమని సమయము
యువ రసికుండగు రవి స విలాసత
నవనీతములో నవకము లూర్చెన్.

వనీ రమ్యమౌ వసంత వేళలు
ధుని వేగమున తొణికిన లాడన్
సనిలిమముతో కనీనికలలో
ఘనీభవించెను కాంత విలాసము.

ర వ ర వ లు

రేయును పవలును రెప్పపాటులో
పోయెను — ఎటులో పొరపులు బంసెన్
సవసవగా ఎటో రవ రవ నొందమన్
జవజవలాడిరి చంద్ర సూర్యులు

రేగిన గాయము రేపె మంటలను—
సాగెను మంటలు సమర కల్పమయి—
వాగలిర్వురకు వారని వేండ్రము,
ఘోరముగా పెను హోరు ముసురుకొనె.

వి డా కు లు

శశికళయే పటు సాహసమ్మునన్
పశము దప్పి యువ వరు విడనాడెన్
విడాకులైనవి — వేదనలో బడి
జడి జడి ధారలు జారె నేత్రముల.

మాతృ రక్తి యెటు మాయంబయ్యెనో
ప్రాతర్వేళను ప్రదక్షిణించుచు
కన్న సంతతిని కత్తికి బలి యిడె
భిన్న భిన్నముగ కన్నతల్లి శశి.

ముక్క ముక్కలయి పుంఖపుంఖముగ
చక్క నెగిరి అవె రిక్కలయ్యెనట !
తక్కిన ము లు తా మీనములయి
ముక్కుచు మూల్గుచు మునిగి తేలునట!

తొ మ ంగాడిన పూవుతో సమానంబయ్యె
వ గాడు వ్యథిత పథిక వలె శశికళయు
చం లు గురియు గండ్రవోలికనయ్యె
వేండ్రమ్ము తీవ్రమయి విధుర భానుండపుడు.

వేద వాఙ్మయములో శిల్ప ప్రశంస

డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు

బ్రహ్మాండసృష్టి ఆరంభమయిననాడే, విశ్వశిల్పము అంకురించినది. అతివిచిత్రము, పరమోపయోగము, ఆనందదాయకము నగు పారమేశ్వరసృష్టిశిల్పమును గాంచియే మానవులు లౌకిక శిల్పములకు రూపురేకలు దిద్దుకొన్నారు. శిల్పశబ్దమునకు కౌశలముతో గూడిన కర్మ యని అర్థము. ఈ యర్థమునందే వేదవాఙ్మయములో శిల్పశబ్దము ప్రయోగింపబడినది. యజుర్బ్రాహ్మణములోని దిగువమంత్రములో శిల్పశబ్దమునకు కర్మకౌశల మని సాయణులు భాష్యము వ్రాసియున్నారు—

"యేభి శ్శిల్పైః ప్రపథానా మదృగ్ంహత్
యేభి ర్ద్యా మభ్యపిగ్ంశ త్ప్రజాపతి
యేభి ర్వాచం విశ్వరూపాగ్ం సమవ్యయత్
తే నేమ మగ్న ఇహ వర్చసా సమజ్క్త,"

భాష్యం : ప్రజాపతిః, యేభి శ్శిల్పైః—కర్మకౌశలైః.
రాజునకు పట్టాభిషేక మొనర్చు సందర్భమున ఈ మంత్రమును పఠించు టాచారము. దీనిభావ మిది –

విశ్వకర్మ ప్రజాపతి ("ప్రజాపతి ర్విశ్వకర్మా" అని యజురారణ్యకవాక్యము) యేకర్మకౌశలములచేత ఈ భూమిని నదీనదసముద్ర పర్వతారణ్యాదులచేత సుందరమును, సుదృఢము నొనర్చెనో, అట్లే యేకర్మకౌశలములచే ఆకాశమును నక్షత్ర తారాగ్రహమండితముగా నొనర్చెనో, ఏ కర్మకౌశలములచే వాక్కును శబ్దార్థాలంకార, రస, గుణ శోభితముగా చేసెనో—అట్టి కర్మ కౌశలములచేతనో యగ్నీ! యీ రాజును వర్చస్వినిగా నొనర్పుము. అనగా శిల్పమువలె నీతడు జన మనోహరుడు కావలెనని ఆశంస.

వేదములో శిల్ప మనునది విశ్వసృష్టితోనే ప్రారంభ మగుచున్నది. విశ్వముయొక్క సృష్టివిధానమును వర్ణించు సూక్తము లను విశ్వోత్పత్తిసూక్తములని విజ్ఞులు పేర్కొన్నారు. ఇట్టి సూక్తములలో "నాసదాసీన్నో సదాసీత్" అను సూక్తము మున్ముందటగా పేర్కొనదగినది. ఈ సూక్తము జగత్సృష్టికి పూర్వమున్న తత్త్వమును సత్తనిగాని, అసత్తనిగాని చెప్పుటకు వీలుగాదనియు అది "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ" అన్నట్లు అవాఙ్మానస గోచర మైనదనియు చెప్పుచున్నది. దానినుండియే ఆకాశాది క్రమమున పదార్థము, జీవము ఆత్మ మున్నుగా గల విశ్వము ఆవిర్భవించినది. అదియు నైన ఈ జగత్కారణతత్త్వము జగముయొక్క సృష్టి, స్థితి లయాది సర్వకార్యములకు కారణమైనందున దానిని విశ్వకర్మశబ్దముతో వేదములోని విశ్వోత్పత్తి సూక్త మొకటి వర్ణించినది. ఆ సూక్తమునకు విశ్వకర్మసూక్త మని పేరు. ఈ విశ్వకర్మ సూక్తము ఋగ్వేదములోని దశమమండలమునందును, కృష్ణ యజుర్వేద చతుర్థ కాండమునందును కలదు. ఋగ్వేదీయ విశ్వకర్మ సూక్తమునకన్న యజుర్వేదీయ విశ్వకర్మ సూక్తము కొంచెము పెద్దది. ఈ రెంటికిని సాయణాచార్యులవారు విస్తృతమగు భాష్యమును వ్రాసి విశ్వకర్మయొక్క పరాత్పరత్వమును, విశ్వసృష్టికర్తృత్వమును స్థాపించియున్నారు. ఆ సూక్తముయొక్క ప్రారంభమిది—

"య ఇమా విశ్వా భువనాని జుహ్వద్
ఋషి ర్హోతా నిషసాద పితా నః.
స ఆశిషా ద్రవిణ మిచ్ఛమాన
పరమచ్ఛదో వర ఆవివేశ.
విశ్వకర్మా మనసా యద్విహాయా
ధాతా విధాతా పరమోత సందృక్."

– ఇతి యజుర్వేదీయము.

"విశ్వవిషయాణి సృష్టి స్థితి సంహారరూపాణి –(కర్మాణి) యస్యాసౌ విశ్వకర్మా" -అని సాయణులు. ఈ సృష్ట్యాదులలోనే సమస్త కర్మములు అంతర్భవించుననిచెప్పనవసరము. ఈ విశ్వకర్మయే ఆదిమ శిల్పి, విశ్వశిల్పి.

సృష్టికర్తకు శిల్పితో పోలికను ఋగ్వేదములోని ఈ దిగువయొక మంత్రముగూడ చెప్పుచున్నది.

"బ్రహ్మణస్పతి రేతా సం కర్మార ఇవాధమత్
దేవానాం పూర్వ్యే యుగే ऽసతః స దజాయత"
—ఋక్కు 8.3.1.

ఆ బ్రహ్మణస్పతి ఈ జగములను కర్మారుని (కమ్మరి అనగా శిల్పి) వలె ఊది నిర్మించెను. కర్మారుడు కొలిమితో, లోహముల నూది వస్తువులను సృష్టించునట్లు సృష్టికర్త ప్రకృతి (పదార్థము) మాతగా గొని, (దానిని దర్శించి– స ఈక్షత లోకాన్ను సృజా ఇతి) జగములను సృష్టించినాడని భావము. సృష్టికర్తను విశ్వకర్మ నామముతో పేర్కొనుట వేదముల కత్యంతము ఇష్టమనుటకు, పురుషసూక్తమే పరమ ప్రమాణము. పురుషుడనగా నిచ్చట మగవాడని

యర్థ ముగాదు. "పురి=హృదయగుహే, శయనాత్ పురుషః" అని శంకరులు. సర్వజీవుల హృదయాలయములయందు జీవరూపమున నుండువాడుగాన పరమాత్మకు పురుషుడని నామము కలిగినది. పరమాత్మయే హృదయగుహలందు ప్రవేశించినాడనుటకు విశ్వకర్మసూక్తము లోని "స ఆశిషా ద్రవిణ మిచ్ఛమానః పరమచ్ఛదో వర ఆవివేశ" అన్నవాక్యమే పరమ ప్రమాణము. "ఆవివేశ" అన్న పదము నాధారము చేసికొనియే "అనుప్రవేశతత్త్వమును" ఉపనిషత్తులు విస్తరించినవి. ఈ విధముగా జగత్కారణ తత్త్వమును పురుషశబ్దముతో పేర్కొనుచు వచ్చిన పురుషసూక్తము, ఆ పురుషుని సృష్టి మహిమను వర్ణించి వర్ణించి కడకిట్లన్నది—

"అద్భ్యః స్సంభూతః పృథివ్యై రసాచ్చ
విశ్వకర్మణ స్సమవర్తతాధి
తస్య త్వష్టా విదధ ద్రూప మేతి
తత్పురుషస్య విశ్వ మాజాన మగ్రే."

జగత్కారణమగు ఆ పురుషునికి, విశ్వకర్మనామము వ్యవహార యోగ్యము, సార్థకమునని వేదము భావించినట్లు స్పష్టమగుచున్నది. ఈ విశ్వకర్మయే మొట్టమొదటి జగచ్ఛిల్పి. ఈ విషయమును వేదమే యిట్లు నిర్ధారణ చేయుచున్నది.

యజుర్బ్రాహ్మణ ప్రథమాష్టకములోని దిగువమంత్ర మేమనుచున్నదో చూడుడు—

"స ప్రథమ స్సంకృతి ర్విశ్వకర్మా
స ప్రథమో మిత్రో వరుణోఽగ్నిః
స ప్రథమో బృహస్పతి శ్చికిత్వాన్"

భాష్యం : "సమీచీనా కృతిః నిర్మాణం యస్యాసౌ సంకృతిః" యోగ్య మగు నిర్మాణశక్తి గలవాడు సంకృతి యగుచున్నాడు. అనగా శిల్పియని భావము. అట్టి సంకృతుల (శిల్పుల)లో ప్రథముడు విశ్వకర్మ. ఆ విశ్వకర్మతర్వాత చెప్పదగిన శిల్పులు—మిత్రుడు, వరుణుడు, అగ్ని, బృహస్పతి మున్నగువారు. కనుక వేదమే విశ్వకర్మను ఆదిమ శిల్పిగా భువనశిల్పిగా పేర్కొన్నదన్నమాట. ఈ విశ్వకర్మ అనేకావతారములు దాల్చి, ఋషియు, ప్రజాపతియు, శిల్పిబ్రాహ్మణుల కూటస్థుడును అయి శిల్పములను, శిల్పసంప్రదాయమును విస్తరించినట్లు వేదములలోను పురాణాగమములలోను ప్రమాణము లున్నవి.

వేదవాఙ్మయములో ఈ విశ్వకర్మకు తరువాత పేర్కొనదగిన శిల్ప ప్రజాపతి త్వష్ట. ఈ త్వష్ట విశ్వకర్మయొక్క అవతారమే అని ఇంతకుముందే ఉదాహరించిన "విశ్వకర్మణ స్సమవర్తతాధి, తస్య త్వష్టా విదధ ద్రూప మేతి" అన్న పురుషసూక్తమంత్రము చెప్పచున్నది. విశ్వకర్మకు త్వష్ట ఒక్కడే కాక, మను, మయ, శిల్పి, విశ్వజ్ఞ అను మఱినల్వురు కొడుకు లున్నారనియు, వీరైదుగురు లోకమున అయో, దారు, తామ్ర, శిలా, స్వర్ణమయము లైన పంచశిల్పములకు ప్రవర్తకులైనారనియు స్కాంద, బ్రహ్మాండ, వసిష్ఠోప పురాణాదులు వాకొనుచున్నవి. విశ్వకర్మకు సానగ, సనాతన, అహభూన, ప్రత్న, సువర్ణులనెడి పంచర్షు లుదయించినారని యజుర్వేదము. వీరి వలన పంచశిల్పములుచేయు విశ్వబ్రాహ్మణులు ప్రభవించినారని పురాణ శిల్పాగమాదిశాస్త్రములనుచున్నవి. ఈనాటి విశ్వబ్రాహ్మణశిల్పులే సానగాది పంచవింశత్యుత్తరశతబ్రహ్మర్షుల గోత్రోత్పన్ను లనుట సుప్రసిద్ధ విషయము.

వేదములలో అడుగడుగునకును బహుళముగా దర్శనమిచ్చువాడు త్వష్ట. ఋగ్వేదప్రథమమండలము 13వ సూక్తములో మొట్టమొదటగా త్వష్ట్ర శబ్ద మగపడుచున్నది —

"ఇహ త్వష్టార మగ్రియం
విశ్వరూప ముపహ్వయే.
అస్మాక మస్తు కేవలః"

"తక్షూ, త్వక్షూ—తనూకరణే" అను ధాతువులనుండియు "త్విష దీప్తౌ" అను ధాతువునుండియు త్వష్ట్ర శబ్దస్వరూపము నిష్పన్నమగుచున్నదని సాయణులు. అనగా ఒక వస్తువునకు సావయవమగు రూపకల్పన చేయువాడు త్వష్టయని యర్థము. ఈ మంత్రము నందలి "విశ్వరూపం" అను పదమునకు భాష్యములో "విశ్వాని రూపాణి త్వష్టురుత్పన్నత్వేన" అని వ్రాయుచూ "త్వష్టా వై పశూనాం మిథునానాం రూపకృత్" అన్న తైత్తిరీయ సంహితావాక్యమును ప్రమాణీకరించినారు సాయణులు. దీనినిబట్టి సమస్త రూపశిల్పములకు నిర్మాతయు, అధిపతియు త్వష్టయే యని స్పష్టమగు చున్నది. ఇందుకు అనుగుణముగా వేదములో త్వష్ట్రదేవుని సృష్టి వైభవమును ఈ వాక్యములు వివరించుచున్నవి—

"త్వష్టా రూపాణా మధిపతిః"
"త్వష్టా రూపాణి హి ప్రభుః"
"త్వష్టా రూపాణి వికరోతి"
"త్వష్టారగ్ం రూపాణి వికుర్వన్తం విపశ్చిం"

ఏకాగ్నికాండ మంత్ర ప్రశ్నములోని మంత్ర మొక్కటి వధూవరులను నిర్మించు దేవుడే త్వష్టయే యనుచున్నది:—

"త్వష్టా జాయా మజనయ త్త్వష్టాస్యై త్వాం పతిం.
త్వష్టా సహస్ర మాయూగ్ంషి దీర్ఘమాయుః కృణోతు వామ్".

ఓవరుడా! త్వష్ట నీ కీమెను భార్యగా సృజించినాడు. అట్లే ఈ వధువుకు నిన్ను భర్తగా చేసెను. అట్టి త్వష్ట మీకు దీర్ఘాయు ర్భాగ్యము నొసంగుగాక! అని మంత్రార్థము. ఈ మంత్రము చదువనిది వైదిక వివాహము పూర్తికాదు. ఇంతియేకాదు. గర్భములో నున్న పిండమునకు ఇంద్రియములను కల్పించి రూపనిర్మాణము చేయునది గూడ త్వష్ట్రశక్తియే యని ఋగ్వేద దశమమండలములోని దిగువ మంత్రమనుచున్నది:—

"విష్ణుర్యోనిం కల్పయతు, త్వష్టా రూపాణి పిగ్ంశతు,

అసించను ప్రజాపతి ర్ధాతా గర్భం దధాతు తే"

ఇందు త్వష్ట రూపనిర్మాణ కారుడగు దేవుడని స్పష్టపరుప బడినది. గర్భాధాన సంస్కారములో ఈ మంత్రమును చదువుదురు. అనిర్వచనీయ మగు దైవశిల్పమును బట్టియే మానుష శిల్పము ఏర్పడినదని చెప్పుటకు, త్వష్ట్రాది విశ్వకర్మల సృష్టి శిల్పమును గూర్చి ప్రస్తావించుట యైనది.

దేవేంద్రునకు ఆయన పైన వజ్రాయుధమును చేసి యిచ్చి నది త్వష్ట్రయేయని వేదములో పలుతావుల వర్ణింపబడియున్నది.

"మహ్యం త్వష్టా వజ్ర మతక్ష దాయసం"

— ఋక్కు 8.1.5.3.

త్వష్ట్ర దేవుడు నాకు ఉక్కుతో వజ్రాయుధమును చేసి యిచ్చినాడని యింద్రుడే స్వయముగాఁ జెప్పినాడు.

"అస్మా ఇదు త్వష్టా తక్ష ద్వజ్రం,
స్వపస్తమం స్వర్యం రణాయ"

అని అథర్వవేదము చెప్పుచున్నది.

"త్వష్టాస్మై వజ్రం స్వర్యం తతక్ష" అని ఋక్కు.

ఈ మంత్రములలో "అతక్షన్" అను క్రియకు వజ్రాయుధ మును నిర్మించి పదును పెట్టినాడని భావము. స్వర్యమనగా స్వర్గము నకు మేలుగూర్చునదని భావము.

వేద ప్రసిద్ధ దైవశిల్పాచార్యులలో విశ్వకర్మ, త్వష్ట్ర, విశ్వ రూపుడు అనువారు మొదటగా పేర్కొనదగిన వారు. విశ్వరూపా చార్యుడు త్వష్ట యొక్క కుమారుడే.

"విశ్వరూపో వై త్వాష్ట్రః
పురోహితో దేవానా మాసీత్"

అని యజుర్వేదము. త్వాష్ట్రుడనగా త్వష్ట యొక్క కుమారు డన్నమాట. ఈ విశ్వరూపుని కథ వేదమునందే కాక, భాగవతాది పురాణముల యందును వర్ణింపబడియున్నది. ఈ ముగ్గురి తర్వాత పేర్కొనదగిన వైదిక శిల్పులు ఋభువులు. వీరు— ఋభువు, విభ్వా, వాజ—అని ముగ్గురు. అంగిరో మహర్షి అన్వయపుత్రుడగు సుధన్వ శిల్పాచార్యుని కుమారులు వీరు. రథాదినిర్మాణమునందు అద్వితీయ చాతుర్యముగల రథకారులు వీరు. వీరి ప్రభావములు ఋగ్వేదములో పెక్కు సూక్తములు వర్ణించుచున్నవి.

"తక్షన్ రథం సువృతం విద్మనాపస
స్తక్షన్ హరీ ఇంద్రవాహా వృషణ్వసూ
తక్షన్ పితృభ్యాం ఋభవో యువద్వయః
తక్షన్ వత్సాయ మాతరం సచాభువం"

— ఋక్కు 1.7.31.1.

శిల్ప కర్మ కౌశలము గల ఋభువులు అశ్విని దేవతలకు మంచి వస్త్రములు గల రథమును చేసి యిచ్చిరి. ఇంద్రునకు గుర్రములైన హరులను నిర్మించిరి. నిర్మించినారనుటయే [illegible] గుర్రములు యంత్రబద్ధములని తెలియుచున్నది. ముసలివారైన తమ తల్లిదండ్రు లకు యౌవనములో గూడిన ఆయుష్యము నొసగిరి. ఈ మాటను బట్టి ఋభువులకు వైద్య శాస్త్ర ప్రావీణ్యము గూడ నున్నట్లు స్పష్టము. దూడకొరకై [illegible] ధేనువును సృజించిరి. ఇంతేకాదు.

"తక్ష న్నాసత్యాభ్యాం పరిజ్మానం సుఖం రథం,
తక్షన్ ధేనుం సబర్దుఘాం."

— ఋక్కు 1.2.1.

ఋభువు లశ్విని దేవతలకు నిర్బంధము లేకుండ, సర్వత్ర సంచరింపగలదియు, [illegible] సుఖకరమైనదియు నగు రథమును, పాలు పితుకుకొనుటకై యొక ధేనువును చేసిరని మంత్రా ర్థము. ఈ మంత్రములోని "సబర్దుఘాం" అను మాటను "సర్వ దుఘాం" అని కొందఱును, "కామ దుఘాం" అని కొందఱును పఠించినారు. 'సర్వ దుఘాం ధేనుం' అనగా [illegible] కామ ధేనువని వారి అభిప్రాయము.

[illegible] "ఋభవః [illegible] కర్మ"గాను కామదుఘాం అను పాఠమును గ్రహించి కాబోలు ఈ క్రింది మంత్రమునిచ్చినారు—

"[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]"

[illegible] అర్థము. [illegible] గూడ యంత్రములు శిల్పములు [illegible] బ్రాహ్మణాది శిల్ప శాస్త్రకారుల యభిప్రాయము.

ఈ ఋభువులకు రథాశ్వ [illegible] చాతుర్యమే కాక, ఒక్క పాత్రను నాలుగుగా చేయు ప్రజ్ఞయు నున్నట్లు ఋభు సూక్తములంబట్టి తెలియుచున్నది. మానవ శిల్పులగు వీరు తమ శిల్ప చాతుర్యమువల్ల ఇంద్రాదులను మెప్పించి దేవత్వము నంది హవి

త్యాగమును గూడ స్వీకరించినట్లు దిగువ మంత్రము చెప్పు చున్నది:

"నిష్ట్వ్య భమి తరణిత్వేన వాఘతో
మర్తాన స్వంతో అమృతత్వ మానశుః
సౌధన్వనా ఋభవ స్సూరచక్షస
స్సంవత్సరే సమపృచ్యన్త ధీతిభిః."
— ఋక్కు 1.7.30

ఈ ఋభువుల తరువాత చెప్పదగిన మహా శిల్పి కశ్యప ప్రజా పతి. ఈయనను గూర్చి తైత్తిరీయ బ్రాహ్మణములోని ఒక మంత్ర మిట్లనుచున్నది :—

"యత్తే శిల్పం కశ్యప రోచనావత్,
ఇంద్రియావత్ పుష్కలం చిత్రభాను,
యస్మిన్ సూర్యా అర్పితా సప్త సాకం
తస్మిన్ రాజాన మధివిశ్రయేమమ్." !

ఓ కశ్యప ప్రజాపతీ! నీ శిల్పము కాంతిమంతమును, శక్తి సంపన్నమును సంపూర్ణమునై చిత్ర విచిత్రములతో ప్రకాశించు చున్నది. నీ శిల్పమునందు సప్త సంఖ్యాకులైన సూర్యులు నిలిచి యున్నారు. అట్టి శిల్ప (విశిష్టమగు భవనము) మునందీ రాజును ఆశ్రయ మొసంగుము. ఈ కశ్యపుడు విశ్వకర్మ యొక్క అంశావతార మని మంత్రాంతరము లనుచున్నవి. కశ్యప శిల్పముచే ప్రభావిత మైనందువలనే భూమికి 'కాశ్యపి' అను పేరు గలిగినది. ఈనాటి "కాశ్యప శిల్పం" అను శిల్ప శాస్త్ర గ్రంధ మీ కశ్యప ప్రోక్తమే అందురు.

ఋగ్వేదములో రథములేకాక, ఆయుధము, ధనుస్సు, కాంతము మొదలగు ప్రహరణ సాధనముల నిర్మాణ ప్రశంసయు నొకచోట్లనున్నది. ఒక మంత్రము —

"అహం రుద్రాయ ధను రాతనోమి
బ్రహ్మద్విషే శరవే హంత వా ఉ" అనుచున్నది.

అనగా నేను రుద్రునికొరకై ధనుస్సును నిర్మించుచున్నానని అర్థము. ఈ ధనుర్నిర్మాణము త్రిపురాసుర సంహారముకొరకని సాయణుల భాష్యము. మఱొక మంత్రములో చక్రములు లేని రథ ముగపడు చున్నది.

"యం కుమార నవం రథ మచక్రం మనసా కృణోః"

చక్ర రహితమగు ఈ రథ మెట్లుండెడిదో ఎవరు చూచి వచ్చినారు ?

వేద కాలమున విగ్రహ నిర్మాణ కళ లేదనియు, అందుచే మూర్తి పూజ వైదికము కాదనియు కొందఱనుచుందురు. కాని ఆ వాదమును పూర్వపక్షము చేయుటకు తగిన ఆధారములు వేదమునందే యున్నవి. చూడుడు :

"క ఇమం దశభి ర్మమేంద్రం క్రీణాతి ధేనుభిః,
యదా వృత్రాణి జంఘన దథైనం మే పున ర్దదత్."
— ఋక్కు 4-20-10

"నా ఇంద్రుని పది ఆవులనిచ్చి యెవడైనను కొనినచో ఇచ్చెదను. అయితే, అతడు తన పాపములు నశించిన పిమ్మట నా యింద్రుని నాకిచ్చివేయవలయును" అనుచున్నాడొక శిల్పి. ఇంద్రుని కొనవలయునన్నచో ఆ ఇంద్రుడు ప్రతిమా రూపుడు కాకున్న పొసగదుగదా. దీనికి తోడు అక్కఱ గడచిన తర్వాత తన యింద్రున్ని తనకిచ్చివేయవలెననుచున్నాడు. దీనినిబట్టి ఋగ్వేదకాలపు శిల్పాచార్యులు మూర్తులను నిర్మించి వాటిని పూజకులకు అద్దెకిచ్చు ఆచార మున్నట్లు స్పష్టమగుచున్నది కదా !

"ఇహైవ ధ్రువాం నిమినోమి శాలాం
క్షేమే తిష్ఠతు ఘృత ముక్షమాణా"
"ఇహైవ ధ్రువా ప్రతితిష్ఠ శాలే
అశ్వావతీ గోమతీ సూనృతావతీ"

ఈ మంత్రములందు యజమానుడు వాసయోగ్యమగు భూమి యందు గృహ నిర్మాణము చేసి సత్సంతానాది సౌభాగ్యమును, గవాశ్వా దుల సమృద్ధిని గోరుచున్నట్లు స్పష్టమగుచున్నది.

ఈ యంశములనుబట్టి వేదవాఙ్మయమున గృహ నిర్మాణ కళ, రథ రచనము, మూర్తి నిర్మాణము, యంత్ర మయూఖాద్యుల శిల్పము, ధనురాద్యాయుధ సృష్టి ప్రస్తుతము లయినట్లు తెలియుచున్నది. ఇంకను దైవమానవ భేదములతో నొప్పు శిల్పములను గూర్చి ప్రస్తావింపనైతిని. వేద ప్రసిద్ధులగు సానగాది ఋషిపంచక మేమి, మనుమయాది బ్రహ్మలేమి, కశ్యపాది ప్రజాపతులేమి, భృగు భరద్వా జాగస్త్యాది ఋషులేమి — వీరందఱును మహా శిల్పాచార్యులేకాక, శిల్ప శాస్త్ర నిర్మాతలనిగూడ మనకు అనేక సాక్ష్యము లున్నవి. ఈ వ్యాసమున దిఙ్మాత్రముగా శిల్ప ప్రశంస చేయబడినది. ఇదియంతయు ఒక బృహద్గ్రంథము కావలసినంత మహా విషయము. ఈ శిల్పాల యొక్క పావిత్ర్యమును యాజుషాథర్వణ మహా శిల్పోపనిషత్తు విస్తరముగా పేర్కొనుచున్నది:

"శిల్పేనైవేద ముపబృంహితం,
యేభి స్సుఖం జీవేయుః ర్లోకాః"
— శిల్పోపనిషత్తు.

కథానిక:

మనసున మల్లెలు

శ్రీ కె. ఎస్. వి.

“ఫ్లవర్ వేజెస్ కావాలి...” అంది సునీత.

“ఆఫీసుకెళ్ళి కార్ పంపిస్తాను—వెళ్ళి తెచ్చుకో—” అన్నాడు శంకరం టై నాట్ సర్ది అద్దంలో చూసుకుంటూ.

“సాయంత్రం ఇద్దరం వెళ్తే... ...”

“సాయంత్రం సంగతి సాయంత్రం...... పెందరాళే వీలవుతుందో లేదో తెలీదు. ఆఫీసులో అంతా కొత్త కదూ...”

“లేడీ స్టెనోగ్రాఫర్లున్నారు కాబోలు......”

“నా ప్రియమైన సునీత! నువ్వూ ఆడపిల్లవేకదూ మరి...”

సునీత నవ్వింది. “సాయంత్రం సాధ్యమైనంత తొందరగా వొచ్చెయ్యండి...”

“ఓకే...”

“థేంక్యూ! ...”

* *

ట్రాన్స్‌ఫర్ మీద ఆవూరొచ్చి సరిగా ఇది నాలుగో రోజు. శంకరానికి ఆఫీసులో అంతా కొత్త.

కొత్తగా దిగిన ఇంట్లో సునీతకూ కొత్తే!

కాని, సునీతకు వూరు కొత్తేం కాదు. ఆరున్నర సంవత్సరాల క్రితం ఇక్కడే డిగ్రీ చదివింది.

* * *

“గాంధీరోడ్‌కి పోనీ...” అంది సునీత డ్రైవర్‌తో. కారు పరుగెడుతోంది.

నిన్నటి దినం కూడా ఇలాగే కార్లో వొచ్చింది సునీత. డోర్ కర్టెన్ల కోసం.

బజారువెంట కారుదిగి నడుస్తూంటే చప్పున ఆదిమూర్తి గుర్తొచ్చేడు.

ఎన్ని సాయంత్రాలు అతనితో కలిసి ఆ ఫుట్‌పాత్ మీద నడిచింది తను!

కార్ ఆపేడు డ్రైవర్, హోటెల్ థిమ్మాస్ దగ్గిర.

“ముందుకు వెళ్ళమంటారా అమ్మగారూ?... వన్‌వే అంటున్నాడు పోలీసాయన ఎలాగ?...”

“వద్దులే...దిగి నడుద్దాం...”

కారు దిగింది.

హోటేల్ థిమ్మాస్ ఎదురుగా హోటేల్ సిల్క్స్! ఉలిక్కిపడింది.

సిల్క్స్‌లోనే కదూ మొదటిసారిగా తను ఆదిమూర్తితో టీ తాగింది. “ఈ వూరంతటికీ టీ ఇక్కడే బాగుంటుంది...” అన్నాడు.

టీ తర్వాత చార్మినార్ సిగరెట్ ముట్టించేడు.

ఘాటు వాసన.

ఆదిమూర్తి దగ్గరెప్పుడూ ఆ వాసనే.

“ఇక్కడెక్కడా ఫ్యాన్సీషాప్ లేవమ్మగారూ!...”

“ముందు కెళదాం...”

నడుస్తోంది సునీత.

వెనకగా అనుసరిస్తూ డ్రైవర్.

“షోకేస్ విండో” లో ఎర్రంచు తెల్లచీరలు వ్రేళ్ళాడుతున్నాయి.

[“నీకు నల్లంచు తెల్లచీర బాగుంటుంది...”

“కాదు—ఎర్రంచే...”

“కాదు - నల్లంచే...”

“సరే—నీ ఇష్టం...”]

తను బర్త్‌డేకి చీర ప్రెజెంట్ చేసేడు ఆదిమూర్తి. ఈ షాప్‌లోనే కొన్నది!

[ఆ మరుసటి దినం—బర్త్‌డే నాడు...

“నిజం—నీకు ఎర్రంచు తెల్లచీర కూడా బాగుంటుంది!]

“ఫ్లవర్ వేజ్‌లిక్కడుంటాయమ్మగారూ!......”

ఫ్యాన్సీషాప్ దాటివెళ్ళిపోయిన సునీత డ్రైవర్ మాటతో ఆగి వెనక్కొచ్చింది.

షాపతను సాదరంగా ఆహ్వానించేడు. రకరకాల ఫ్లవర్ వేజెస్ చూపిస్తున్నాడు.

షాపంతా కలయ జూస్తోంది సునీత.

గాజు వస్తువులు చాలా వున్నాయి.

వాటిలోంచి ఏవోచూపులుతొంగిచూస్తున్నాయిహృదయంలోకి.

కళ్ళు తిరుగుతున్నట్టనిపించింది సునీతకి.

రెండు ఫ్లవర్ వేజెస్ తీసుకుంది.

"ఫ్లవర్స్ చూడండి..." అంటూ ప్లాస్టిక్ పువ్వుల కట్ట వొకటి ముందుంచేడు షాపతను.

["సివిలైజ్డ్ లైఫ్‌లో ఈస్తటిక్ సెన్స్ దిగజారడానికి నిదర్శనం ప్లాస్టిక్‌పూలు...ఏమంటావు సునీ...ప్లాస్టిక్ పువ్వులు తయారుచేసేవాళ్ళని, అమ్మేవాళ్ళని, కొనేవాళ్ళని, వాటినిచూసి ఆనందించేవాళ్ళని ... అందర్నీ షూట్‌చేసి పారెయ్యాలి... ఐ హేట్ దెమ్ !......]

"పెద్ద పెద్ద పువ్వులు కూడా వున్నాయండీ..." అంటూ ఇంకో కట్ట ముందు పెట్టేడు షాపతను.

"ఏవీ వొద్దు–" అంది కరుగ్గా సునీత.

చిన్నబోయినా, పైకి నవ్వుతూ–"ఇంకేమైనా కావాలాండీ–" అన్నాడతను.

"నో థేంక్స్–"

ఫ్లవర్ వేజెస్‌తో కార్లో కూచుంది సునీత.

"ఇంటికేనా అమ్మగారూ ?..."

"వూఁ..."

టవర్‌క్లాక్ దగ్గర పడుతూండగా సునీత మనస్సులో కొత్త వూహ మెదిలింది.

"వొద్దు–ఇటు–రైట్‌కి తిప్పు..."

గోవిందరాజస్వామి గుడిగోపురం ఎత్తుగా గంభీరంగా వుంది.

[గుళ్ళూ గోపురాలూ చాలా అందంగా వుంటాయి ... కాని; దేవుడంటే మాత్రం...వూహూఁ...నాకు నమ్మకం లేదు..."

"పోనీలెండి దేవుడికి మాత్రం మనుషుల మీద నమ్మకం వుంటుంది... ..."

"నాన్సెన్స్! సునీ!...అది నీలాంటి వాళ్ళు కల్పించే అందమైన భ్రమ. దేవుణ్ణి చంపేస్తే...పూర్తిగా చంపేస్తే...మరుసటి దినం పొద్దునకల్లా ప్రపంచం పూర్తిగా బాగుపడిపోతుంది......"]

అంతా ఆవేశమే ఆదిమూర్తికి.

పోలీస్‌స్టేషన్ సమీపిస్తోంది కార్.

"యూనివర్శిటీకి పోనీ..." అంది సునీత, అనుకోకుండానే.

కొద్దిగా ఆశ్చర్యపోయేడు డ్రైవర్, సీట్లో సర్దుక్కూచుని గేర్ మార్చి వేగం హెచ్చించేడు.

ఆరు సంవత్సరాలపైనే అయింది కదూ తను కాలేజీ వదిలిపెట్టి ! ఆ తర్వాతెప్పుడూ ఇటుకేసి రానేలేదు.

అంతా చాలా మారిపోయింది.

యూనివర్శిటీకెళ్ళే దారిలోనే చాలా చాలా మార్పులు జరిగేయి. పాతచెట్లు కూలిపోయేయి. వాటి స్థానంలో కొత్త భవనాలు లేచేయి.

బాలాజీకాలనీదగ్గర మునుపున్న పొగడచెట్టిప్పుడులేదు. ఆ చెట్టు పూడలు సాయంత్రాలు ఎంతచక్కగా వూగుతుండేవి ! ఆదిమూర్తి తనూ కలిసి యూనివర్శిటీ నుంచి వస్తూంటే–"రండి–రండి–టౌన్‌లోకి ఇదే స్వాగతం !" అని ఆహ్వానించేట్లు వూగేవి !

తీరా యూనివర్శిటీ కేంపస్‌లోకి వెళ్ళేసరికి కొత్త ప్రపంచంలోకే ప్రవేశించినట్టనిపించింది సునీతకు.

కారాపించి, దిగి నడవడం మొదలెట్టింది.

లైబ్రరీదాకా నడిచింది.

ఆ దారి పొడుగునా ఏవేవో పాతవిగ్రహాలను కొత్తగా ప్రతిష్ఠించేరు.

కళ్ళు తిరిగినట్టయింది.

వినాయక విగ్రహం అరుగుమీద చతికిల పడింది.

లైబ్రరీగేటు పక్కగా ఉన్న చెట్టుకింద ఆదిమూర్తి నిలుచుని నవ్వినట్టయింది.

లేడీస్ హాస్టల్ నుంచి తన రాకకోసం అతనెన్నిసార్లు అక్కడ కనిపెట్టుకు నిలబడాడు !

ఏమయ్యేడు ఆదిమూర్తి ?

కారు తీసుకొచ్చేడు డ్రైవర్.

తను అలిసిన సంగతి గ్రహించేడు.

ఎక్కి కూర్చుంది.

"అదిగో–అటు తిరుగు–కేంటీన్ వొస్తుంది......

ఆశ్చర్యం !

కేంటీన్ ఇనతల ఇంతకుముందు దీడుగావున్న జాగాలో బ్రహ్మాండమైన బిల్డింగ్ కడుతున్నారు, నత్తగుల్ల ఆకారంలో నున్న పెద్ద బిల్డింగ్.

అధునాతనమైన ఆడిటోరియం అని చూడగానే తెలుస్తోంది.

ఆరేళ్ళ కితం ఆ పరిసరాల్లో తచ్చాడుతూ ఆదిమూర్తీ తనూ ఎన్ని కబుర్లు చెప్పుకున్నారో !!

ఏకీ ఆదిమూర్తి ? ఏమయ్యేడు ?

"కాఫీ తాగుతారా అమ్మగారూ ?..."

"వూహూఁ...వొద్దు..." వాచీ చూసుకుంది సునీత.

"ఇంటికెళ్ళిపోదాం..."

కారు కదిలింది.

విశ్రాంతిగా సీటుకి జేరగిలబడింది సునీత.

కాని లోపల అశాంతి.

ప్రేమించాననలేదు ఆదిమూర్తి. తనూ అనలేదు. కాని ఇద్దరికీ తెలుసు. ఒకరంటే ఒకరికిష్టమని.

బైటపడని ప్రేమ.

కాని అర్థమైంది.

ఏం లాభం ?

అంతా ఆవేశం ఆదిమూర్తికి.

వాళ్ళ నాన్నతో ఏదో దెబ్బలాట. "నన్ను మరచిపో-" అని తనకో ఉత్తరం, బస్, అంతే!

కలతిరిగినట్టు మాయమైపోయేడు ఆదిమూర్తి.

ఏదో రైలు ప్రమాదంలో చనిపోయేడన్నారు కొందరు. కాదు మిలిటరీలో చేరేడని–కాశ్మీర్ వెళ్ళిపోయేడని-బర్మాలో స్థిరపడిపోయేడని...రకరకాల వదంతులు.

ఏదీ ఖచ్చితంగా తెలీదు.

అసలు బ్రతికున్నాడా ఆదిమూర్తి ?

తనకు పెళ్ళో అయినంత సులభంగా అతనూ తనని మరచిపోయేడా ?...

డోర్ తెరిచి పట్టుకున్నాడు డ్రైవర్.

దిగింది సునీత.

* * *

"జీడిపప్పులేని ఉప్మా–ప్రేమలేని సంసారంలా రసహీనంగా వుంటుందోయ్...ఆఁ...చాలు...చాలు..." అంటూ ఇంకా ఉప్మా వొడ్డిస్తున్న సునీతను వారించేడు శంకరం.

"పోనీ పుట్నీ జీడిపప్పు-" అంటూ స్పూన్‌తోపరి వేస్తోంది సునీత.

ఉత్సాహంగా ఉన్నాడు శంకరం.

అనుకోకుండా ఆఫీసులో పని తొందరగా తెమిలింది. రెక్కలు గట్టుకుని ఇంటికొచ్చేడు.

"తొందరగా రెడీ అవుతే–టౌనంతా ఓ రవుండేసొద్దాం..." అన్నాడు శంకరం. వాచీ చూసుకున్నాడు "ఆరవుతోంది... పోనీ... ఏదైనా సినిమా కెళ్దామా ?... ఈ వూళ్ళో థియేటర్లెలా వుంటాయో!......"

ఇద్దరూ కార్లో కూచునే సరికి ఆరుంబావు.

శంకరం డ్రైవ్ చేస్తున్నాడు. "ఎటెళ్దాం ?"

"మీ యిష్టం..."

"నీ ఇష్టం చెబ్దూ..."

సీరియస్‌గా భర్తవేపు చూసి ఉన్నట్టుండి ముక్కెగరేసి వెక్కిరించింది సునీత. "వవ్వే..." అంది.

నవ్వాగని నవ్వొచ్చింది శంకరానికి. చేత్తో సునీత తలపట్టుకుని ఊపాయించి "–పిచ్చి–" అన్నాడు.

"రోడ్డుమీద మీకిదేం పిచ్చి ?–" అంటూ భర్త చెయ్యి తీసి స్టీరింగ్ మీద పెట్టింది సునీత. "ఇంకా నయం ... ఆక్సిడెంట్ అయ్యేది..." అంది.

అంతలో ...

ఆక్సిడెంటే అయినట్టు 'కెవ్వు' మంది సునీత.

"ఏమయింది ?..." అన్నాడు శంకరం, బ్రేక్ పెడల్ తొక్కి.

కిటికీ బయట దగ్గరున్న సినిమా పోస్టర్ని చూపిస్తూ "మల్లీశ్వరి" అంది సునీత.

ఇద్దరూ హాల్లోకొచ్చేసరికి అప్పుడే సినిమా మొదలైంది.

"నేను సినిమా ఇంతకుముందు చూసేను–"అన్నాడు శంకరం.

"నేనూను–" అంది సునీత, సీట్లో సర్దుకుని కూచుంటూ. "నేను నాలుగుసార్లు చూసేను" అంది నవ్వి. [దాగా గురు ఇది ఆదిమూర్తితో కలిసి వచ్చి చూడటం. "మనసున మల్లెలు" పాట వింటూ ఆదిమూర్తి ఏడ్చేడు. ఎందుకని ?]

శంకరం సినిమాలో లీనమైపోయేడు.

పాత సినిమా.

ఇంకా కొత్తగా వుంది. ఇప్పటికీ!

కాలం వొక్కసారిగా వెనక్కి తిరిగినట్టయింది సునీతకి.

వాసన, ఏదో వాసన, పరిచితం.

చార్మినార్ సిగరెట్ వాసన, ఘాటు.

ఆదిమూర్తి దగ్గర అదే వాసన.

ముందు సీట్లో ఎవరో దగ్గుతున్నారు.

నిదానించి చూసింది సునీత.

ఉలిక్కిపడింది.

రింగురింగుల (క్రాఫు, చదరపుతల, నిఘపాటి చెప్పు. అదిగో - వాసన. ఆదిమూర్తి.

ఆదిమూర్తే కాదుగదా!

"భలేవుంది కదూ?..." అన్నాడు శంకరం.

తెరమీద రెండెడ్లబండి.

"ఊరును చేరాలి..." పాట.

భానుమతి నవ్వులో — గొంతులో — చూపులో......ఎంత ముగ్ధత్వం!......

సునీత మనసు నూగిపోతోంది.

ముందుసీట్లో లతను ఆదిమూర్తేనేమో!

ఆదిమూర్తే అయితే!...చూస్తాడా తనని, గుర్తిస్తాడా? నవ్వుతాడా? పలకరిస్తాడా? ఏమంటాడు? చూడనట్టు వెళ్ళిపోతాడేమో?! వెళ్ళిపోతే?...ప్రాణాలా...

ఆదిమూర్తే కాదేమో!...ఇంతెక్కడి ఆదిమూర్తి!...వెళ్ళి పోయిన హాలో అదర సేతిలో తిరిగిరావడం—నవలలోనే!

ఇది జీవితం!......

"అంతలో పరధ్యానమా?..." అంటున్నాడు శంకరం.

ఇంటర్వెల్.

లైట్లెన్నుడు వెలిగేయో!

ముందుసీటుతను—సి - లేచి వెళ్ళిపోయేడే!

కాలం మారిపోవడం గురించి మాటాడుతున్నాడు శంకరం. కాలం మారుతుంది. దుస్తులు మారిపోతాయి. టేస్ట్ మారిపోతుంది. సివిలిజేషన్ మారిపోతుంది. అయితే వీటన్నిటిమధ్యా—మారని దొక టుంది. ఏమిటది?

ఏమిటో చెప్పడం లేదు శంకరం. అసంబద్ధంగా మాట్లాడు తున్నాడు.

కొంచెం చిరాకనిపించింది సునీతకి. "ప్స్!"— అంది.

సినిమా మళ్ళీ మొదలైంది.

చీకట్లో తడుముకుంటూ వొచ్చి కూచున్నాడు ఎదుటి సీటుతను.

నడక—ఆ నడక-ఆదిమూర్తేనా ? . .

ముఖం కనిపిస్తే బాగుణ్ను.

దగ్గుతున్నాడు.

మళ్ళీ అదే వాసన.

బయట సిగరెట్ తాగి వచ్చాడేమో!

ఆదిమూర్తే!...సందేహం లేదు!!

ఇన్నాళ్ళకి ఇన్నేళ్ళకి మళ్ళీ ఆదిమూర్తి!

"ఆదిమూర్తి"— అని పిలిస్తే?—పలకరిస్తే?

శంకరం ఏమనుకుంటాడు? ఏమంటాడు?

చుట్టూ జనం వొకర్తో వొకరు ఏమనుకుంటారు?

చుట్టూ జనం తమలో తాము ఏమనుకుంటారు?

—ఇంతకీ—ముందుసీటుతను ఆదిమూర్తి కాకపోతే?

—గుడ్ గాడ్—

ఇన్సల్ట్ కదూ?

గుండెబరువైపోయింది సునీతకి.

అంతలో—తెరమీద—

స్వప్నపు టింద్ర జాలంలా పాట మొదలైంది—

"మనసున మల్లెల మాలలూగెనే...

కన్నుల వెన్నెల డోలలూగెనే..."

తెరమీద దృశ్యం. నలుపు—తెలుపు, అలల నిగనిగ.

మల్లీశ్వరి కన్నుల్లో కోటి పౌర్ణమల కాంతి.

"అలలు కొలనులో!

గలగల మనినా..."

పాట సునీతగుండెలో స్మృతులకు రెక్కలిచ్చి ఎగురవేస్తోంది.

అంతలో—

"గడియయేని నను విడచిపోకుమా

ఎగసిన హృదయము పగులనీకుమా..."

కలుక్కుమంది గుండెలో

ఎగసిన హృదయం పగులగొట్టిందెవరు?......

ముందుసీటుతను దగ్గుతున్నాడు.

—వొక్కసారిగా యీ లోకంలో కొచ్చిపడింది సునీత.

తెలివే తెలీదు—చెంపలు తడిసిపోయేయి—

ఏడుపు.

కన్నీరు.

ఎందుకెందుకు?

రోదసిలో పడేసినట్టు అదిమధ్యాంత రహితంగా వుండిపోయింది సునీత

'రెండోసినిమా క్కూడా వుండిపోదామా ?... అంటున్నాడు శంకరం.

ఉలిక్కిపడి చూసింది సునీత.

ఏమీ [illegible] లేదు.

[illegible]

కానీ-ఇంతకీ ఇతను-ఆదిమూర్తేనా ?

అయ్యో! మొఖం చూసివుంటే బాగుండేది.

సిమెటరీ గేట్ దాటిన కార్ స్పీడ్ పెంచుతూ- "హుషారుగ వున్నావేమిటోయ్...మల్లీశ్వరి కథ సుఖాంతమే..." అన్నాడు శంకరం.

ఫుట్‌పాత్ వెంట పరుగెడుతున్నాయి సునీత కళ్ళు.

చాలాదూరం వొచ్చేసేక ఇలా ఆలోచించుకుంది.

ఆదిమూర్తేనా? అవునేమో! అయితే?...

ఆదిమూర్తి కాదేమో!...కాకపోతే...

ఆలోచనలో . కంఠం వినిపిస్తోంది సునీతకి.

"పరధ్యానమా...." అంటున్నాడు శంకరం.

"ఊఁ...!" అంది పరధ్యానంగా. అంతలో తేరుకుంది. "ఊహూఁ..."

పదేన్నర దాటేక బాల్కనీలో పాలుకుర్చీలో విశ్రాంతిగా కూచుని "ఇవాళ వెన్నెలుంటే బావుండునోయ్..." అన్నాడు శంకరం,

తమలపాకు చిలకలు చుడుతూ ఏమీ అనలేదు సునీత.

"మబ్బుగావుంది—వానొస్తుందేమో!..." అన్నాడు శంకరం. ఆకాశంలోకి తలెత్తి చూసేడు.

అతని వాలకం వింతగా వుంది.

సునీత మనసింకా సినిమా అనుభూతిలో నిండుగా వుంది. దుప్పటి కప్పుకుని కలలు గనాలనుంది. కొంగు భుజాల చుట్టూ కప్పు

కుని తమలపాకుల పళ్ళెం తీసుకుని లేచి వెళ్తూ— "నేను పడుకుం టాను-" అంది.

శంకరం ఆ మాట విన్పించుకోలేదు. "ఊఁ...హాఁ...హాఁ... ఊఁ...హాఁ...హాఁ..." అంటూ కూనిరాగం తీస్తూ మధ్యలో ఆగి— "మల్లీశ్వరి కథ సుఖాంతమే గాని అందులో ఎంతవిషాదముంది!..." అన్నాడు

సునీత వినాలని అన్నాడుగాని, సునీత అక్కడలేదని గమనించ లేదు శంకరం.

గదిలో తెల్లటి మల్లెపూవులాంటి పరుపుమీద పడుకుని దుప్పటి కప్పుకోబోతూ సునీత క్షణం ఆగి సన్నటి వెల్తురులో బాల్కనీలోకి శంకరంవేపు చూసింది.

శంకరం గొంతు బాగుండదు. పాడడం రాదతనికి. అయినా— ఆ రాత్రి ఆ నిశ్శబ్దంలో ఆ చీకట్లో ఒంటరిగా బాల్కనీలో తనకు తాను వినిపించుకుంటున్నట్లు...

"మనసున మల్లెల మాలలూగెనె

కన్నుల వెన్నెల డోలలూగెనె..."

అని గొంతెత్తి శ్రావ్యంగా పాడుతున్నాడు శంకరం—

చీకటి గదిలోంచి తలుపు సందులోంచి బాల్కనీలోని ఆ దృశ్యం చూసి ఆ పాటవిని ఒక్కసారిగా జలదరించిపోయింది సునీత.

ఉలిక్కిపడింది.

మనసులో తళుక్కున మెరుపు.

శంకరం గొంతులో ఎంత స్వచ్ఛత! ఎంత సహజత్వం!!

తన మనసులో ఆదిమూర్తి జ్ఞాపకాల మల్లెలు!

మరి-

శంకరం మనసులో ఏ మల్లెలున్నాయో!!........





ఆశ్చర్య కరమైన పెరుగుదల

చేతియందుండు నాణ్యంతోబాటు సుజీయొక్క ఆశ్చర్యం సహితం పెరుగుతూనే వుంది. దీనికి ఆమె ముఖంలోని చిరునవ్వే సాక్షి. ఆ చిరునవ్వు మీ చిరునవ్వుగానూ వుండ నివ్వండి. నమ్మికమైన చిరునవ్వు. అది భద్రత మరియు తృప్తికి ఆధారం.

గరుడాయందు నమ్మకము యున్నచో మీ పెట్టుబడికి మంచిమొత్తం మరల మీకు లభించుట యన్న మాట. ఇప్పుడే పొదుపుచేయండి; నిజంగా అది మంచిది. ఆ తరువాయి మీకు కావలసిన సమయమందు తీసుకోవచ్చు.

CTC Garuda

గరుడాయందు మీ ప్రణాళిక కలను నిజం చేసుకోండి

గరుడా చిట్ అండ్ ట్రేడింగ్ కంపెనీ (ప్రై) లిడ్.

రిజిస్టర్డు ఆఫీసు : 86 హిల్ రోడ్డు, బాంద్ర బొంబాయి-400050
సెంట్రల్ ఆఫీసు: 115-డి మోబ్రేవరోడ్డు, మద్రాసు-600018

IMAC-G-3

ఆంధ్రప్రదేశ్‌లో గల మా బ్రాంచీలు :

★ ఆళ్లగడ్డ ★ చిత్తూరు ★ కడప ★ గుడివాడ ★ హైదరాబాద్ ★ నంద్యా
★ నెల్లూరు ★ ఒంగోలు ★ ప్రొద్దుటూరు ★ విజయవాడ.

శృంగార ఏక ఏవ రసః*

శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రి

చైతన్య స్వరూపములయిన సర్వభూతములయందును ఇంద్రియాలకు పనిచేయు లక్షణమున్నది. ఇంద్రియములకు తాను ప్రభువై ప్రవర్తించెడు మనస్సునకు మనుష్యులమీదనే అధికారము చేయుగలిదన్నకీర్తి వచ్చినది. ఆ మనస్సున కొక ధర్మముగలదు. దానిపేరు ఆస్వాదాంకుర కందము. అనుభవాభిముఖమై యుండెడు లక్షణము. అనుభవప్రాప్తి ధారావాహికముగా నుండును గనుక అది రసము. తదనుభవము వలన మనస్సుపొందిన యవస్థ ఆనందము. తదవస్థను మరల మరల పొందవలయునని మనసెప్పుడును సిద్ధముగా నుండుటచేత అది యెప్పుడును అనుభవాభిముఖమై యుండుననియు ఆ యుండుటయే దాని ఆస్వాదాంకుర కందలక్షణమనియు చెప్పుదురు.[1] అనుభవములను మోసికొని వచ్చెడు విభావాది సామగ్రినిబట్టి మనస్సు అనుభవ భేదములను గుర్తించగలదు. అందువల్లనె శృంగారాదులయిన రసభేదము లేర్పడినవి. ఏ రసానుభవమువల్లనైనను మనస్సు పొందెడు యవస్థ ఆనందమే గనుక కావ్యమున అంగిరసమేదైనను కావ్యపరమార్థ రూపమైన ప్రయోజనము ఆనందముగానే చెప్పబడుచున్నది.[2]

ఇది యేదైనను మనస్సునకు రసాస్వాద లక్షణమున్నది. దానికి స్వాదాత్మ యనిపేరు. మరియు నది కూటస్థరూపమనియు చెప్పబడును. అన్ని రసభావములను ఆస్వాదించుచున్నదికదా - అందుకని.

అసలు రసభావము లెన్నియనియు విచారింపవలయును. గట్టిగా నిలబడ గలిగినవి తొమ్మిది భావములు. వాటినిబట్టి వచ్చినవి తొమ్మిది రసములు. రసభావ ప్రపంచమదంతయును నింతేనా? ఇంతమాత్రము కూడా లేదని భరతుడు శృంగార—రౌద్ర—వీర—బీభత్సరసములను, రతి—క్రోధ—ఉత్సాహ—జుగుప్సా—భావములను మాత్రమే ప్రధానముచేసి చెప్పెను. ఇక మిగిలియున్నట్లు మన మనుకొనుచున్న హాస్య—కరుణ—అద్భుత—భయానక రసములును హాస—శోక-విస్మయ—భయ—భావములును వరుసగా ఆయా రసభావములనుండి సముత్పన్నములైనట్లు మహర్షి ప్రవచించెను [3]

రసభావ ప్రపంచ మనంతమన్న తెలివిలేక కాదిట్లు సంగ్రహించి చెప్పుట. ఉపదేశము సూత్రప్రాయముగానే ఉండవలయును. దీనిని మననము చేయుటచేత ఇక మిగిలిన సమస్తమును స్వయముగా తెలిసికొనవలయును. కానిచో అనంతమైన విజ్ఞానమున ప్రత్యంశమును ఉపదేశించుట సాధ్యమే కాదు. సీమితముగాని విజ్ఞానముయొక్క ఉపదేశము ముగియుట యెప్పుడు? జీవితమంతయు నుపదేశమే యైనచో ఇంక స్వయముగా ఆర్జించుకొనునదేమున్నది? స్వార్జితమును కూర్చిన చింతలేదన్నచో అసలుపదేశమెందుకు ? ఉపదేశమునకెప్పుడు ప్రేరక లక్షణమే కలదు. అది యెప్పుడును సూక్ష్మరూపమున నుండును. మరియు రహస్యముగా కూడ ఉండును. అందువలన మహర్షి చెప్పినట్లు రసభావము లట్లేయుండును.

మరియు నొక విషయము కలదు. ఆలంకారికులందరును విభావానుభావ సాత్త్విక సంచారీ భావస్థాయి భావములను సర్వరససాధారణములుగా చేసియు ఉపదేశించుటలేదు. ఒక్క శృంగార రసపరముగానే ఉదాహరణములమీద వివరించుచున్నారు. ఇతర రసములను స్మరించిన వారికి వివరింపవలయునని తెలియదా? ఇట్లే శృంగారమును తెలియ జెప్పినచో మిగిలిన రసభావవివేకమునందీ జ్ఞానమే దోహదము చేయగలదు. చేయగలుగుటకు మనము దానికి అవకాశమును కల్పింపవలయును. అనగా తెలియ జెప్పినదానిని స్వయముగా తెలిసికొనవలయును. అప్పుడది సమయమునకు సహాయము చేయును.

ఇంకొక్క ప్రశ్న. ఉపదేశమునకు శృంగారమును మాత్రమే ఎందుకు గ్రహింపవలయును? దేనిని గ్రహించినను ' ఈ ప్రశ్న దాని మీదనుపుట్టుటకు వీలున్నది. కనుక శృంగారము గ్రహింపబడినది.

ఇంతమాత్రమేకాదు. ఇంకను ఉన్నది.

II

అనుకూలపడిన అర్థవిశేషమునందు అనుభవాసక్తిని చెందు మనోలక్షణమునకు రతియనిపేరు. అన్నిరసముల యనుభవమునకు ఈ రతి మనోలక్షణమే కారణము. అలంకార కౌస్తుభ గ్రంథకారుడు చెప్పిన స్వాదాత్మ ఈ రతిరూపముగానే కనిపించుచున్నది. అగుచో రతి నొక్క శృంగారమునకు స్థాయిభావముగా చెప్పుటలోగల తాత్పర్యమును విచారింపవలయును. ఆలంబన విభావరూప ఉపాధి భేదములనుబట్టి రసములును రత్యాదులును నానాప్రకారముగా నగుచున్నవి. అనగా రసము ననుభవించు మనోలక్షణముపేరు రతి. రతి శృంగారమునకు స్థాయి. అగుచో శృంగారమే రసము కావలయును. రసోవైసః[4] నిష్కల బ్రహ్మము నామరూపాభివ్యక్తికొదిగి సకల బ్రహ్మమైనప్పుడు

సుకృతమనియు మరియు నది రసరూపమనియు చెప్పబడుచున్నది. ఏది స్వయంకర్తృకమో అది సుకృతము. వేదాంతవాక్య శ్రవణ మనన జనిత జ్ఞానముచేత ఆస్వాదనీయ మగుచుండుటచేత నా బ్రహ్మమును రస స్వరూపమనుచున్నారు. తృప్తిహేతువై ఆనందకరమయినప్పుడే ఆస్వాద నాసక్తి గలిగి స్వాదాత్మ ప్రవర్తించును. బ్రహ్మము ఆస్వాద్య మగుచుండుట వలన అది రసరూపమును ఆనందరూపమును లయి యున్నది. కనుక రసమనగా సకల బ్రహ్మము. తదనుభవాసక్తిగల మనో వృత్తి రూపజ్ఞానము రతి. శృంగారమే రసమయినచో శృంగారము సకల బ్రహ్మమును అగుచున్నది, అగుచో శృంగార మనగానేమి? వేదాంత ప్రసిద్ధిగల రస శబ్దమును కావ్యాత్మగా గ్రహించిన ఆలంకారి కులు శృంగార మనగా నేమని భావించిరో కూడా విచారింపవలయును. మొత్తముమీద భరతుని వద్దనుండియు ఈ శృంగారరసము నిండు యౌవనములో ఉన్న ఉత్తమ స్త్రీ పురుష ప్రకృతులకు సంబంధించి ఉండును [5] అన్న అభిప్రాయమే రకరకములుగా ఆలంకారికులయందు కనిపించుచున్నది. [6] ఆనందవర్ధన అభినవగుప్త పాదాచార్యులవంటి రాత్త్వికాలంకారికులును స్త్రీ పుంసయోగమునే శృంగారముగా ప్రవచించిరి [7]. సకల బ్రహ్మము స్త్రీ పుంసాత్మకముగా నుండును. ఉన్నదనగా జగద్రూపమున వ్యక్తమైనదని యర్థము. రసరూపమైన బ్రహ్మము జగద్రూపకముకాగా జగత్తును రసరూపమైనది. శృంగ మనగా రెండనియు. అరపదమునకు దళమనియు సౌభాగ్య భాస్కరము నందు భాష్యము వ్రాయబడియున్నది. [8] రసరూపమైన బ్రహ్మము రెండుదళములుగా నున్నది. అందుచేత సకల బ్రహ్మముశృంగారరసము. రసమునకు స్థాయి రతియే గనుక శృంగార రసమునకును స్థాయి అదియేయైనది. రసముయొక్క ప్రథమావతారము స్త్రీ పుం రూప మున రెండు దళములు. సంపృక్తములు. అందువలన రసమనగా స్త్రీపుంస యోగాత్మకమైన శృంగారమేగాని మరొకటికాదు. రసము యొక్క సంపూర్ణత్వము రెండు దళములుగా నున్నది. శృంగార రస సంపుర్ణా అన్నప్పుడు శ్రీ లలితాదేవి తాను స్త్రీ పుంసాత్మకమైన సకల బ్రహ్మముగా నున్నదని యర్థము. కనుక రసమనగా శృంగారమే రసము. రసం హ్యేవాయం లబ్ధ్వా ఆనందీ భవతి. ఆ రసమునుపొంది జీవకోటి ఆనందించుచున్నది. బ్రహ్మముయొక్కయు జగత్తు యొక్కయురూపము శృంగారరసముగానున్నది గనుక జగత్తును బ్రహ్మ మయము చేయుటకు కావ్యముదయించినది అనియును శృంగారరసము గానే ఉన్నది. సకల బ్రహ్మశృంగారము అరూపహార్యము. జగచ్ఛృంగా రము రూపహార్యము. అనగా బాహ్యరూపసాధనమువల్లనే ఆనందాను భవము. కావ్యశృంగారము బాహ్యానంద సాధనరహితమయ్యును విద్వ త్పరితోషహేతువుగా నున్నది. బాహ్యసాధనములమీద ఆధారపడిన విశ్వ మానవులు రసానందము విషయమున కామోపహతులగుచున్నారు. అందువలన మోద ప్రమోదములనే ఆనందమని భ్రమించిపోవు చున్నారు. వారిని శ్రేయోమార్గములకు త్రిప్పుటకే కావ్యమవతరించి నది. బాహ్యసాధనములు లేకుండ కావ్యరసములు విద్వాంసులను పరి తోషము పొందజేయుచున్నవి. నిత్యులయిందే సాధనము వారికి ఆనంద మును కూర్చుచున్నది. బాహ్యసాధనము ఉన్నచోట ఆనందము లేదు. ఉన్నను దుఃఖములతో కూడుకొనియున్నది. అది లౌకికరసము. లౌక ములోని రసము అస్వాదనుభవముటకేగాని నిర్వాణముచేయుటకుగాదు. కావ్యరసములు అలౌకిక రసములు. నిర్వాణము చేయువలసినవి. ఏ విధములయిన బాహ్యసాధనములును లేని సరసులయిన బ్రాహ్మ ణులా బ్రహ్మానందరసము ననుభవించుచున్నట్లే సహృదయులయిన విద్వాంసులును బాహ్యసాధనములను పరిత్యజించియే కావ్యరసము ననుభ వించుచున్నారు. వారికిని వీరికిని పెద్ద భేదమున్నట్లు లేదు. అందుకని కావ్యానందము బ్రహ్మానంద సహోదరము. కావ్యానందమును అనుభ వింప నేర్చినవాడు బ్రహ్మానందానుభవమునకు సన్నిహితుడుగా నున్నా డని యర్థము. విశ్వల నా విధముగా పరివర్తింపజేయుచున్నది గనుక కావ్యలక్ష్యము విశ్వశ్రేయమని చెప్పబడినది—ఇట్లు జీవబ్రహ్మైక్యము నకు సాధనముగానున్న రసము శృంగారమగుటచేత ఆలంకారికులు దాని విషయముననే విభావాను భావాదులను నిరూపించుచున్నారు. ఆస్వాద నీయ రసములలో శృంగారము కనిష్ఠ కాధిష్ఠితము.

శృంగార భేదములను చూచినను అదే రసముగా కనిపించు చున్నది. సంభోగము—విప్రలంభము —అని కదా! అవ్యాకృత పరబ్రహ్మ రసము సంభోగము. వ్యాకృత పరబ్రహ్మరసము విప్రలంభము. అవ్యా కృతము నిర్విశేషము. వ్యాకృతము సవిశేషము. పరబ్రహ్మము విశేష విధురముగా నుపలబ్ధముకాదు. అందువలన వ్యాకృత బ్రహ్మము నుపాసించి అవ్యాకృతమును పొందవలయును. శృంగారము నుపాసించి రసమును పొందవలయును. అనగా విప్రలంభము నుపాసించి సంభో గమును పొందవలయును. పరబ్రహ్మము బుద్ధి గుహా సంబంధము చేత వర్ణింపబడినట్లుగానే కావ్యమునందు రసము స్త్రీ పురుష సంబంధముచేత వర్ణింపబడుచున్నది. స్త్రీ పురుషాత్మకమైన ఉపాధి లేనిచోట రసోత్పత్తి లేదు. రస ప్రాప్తి లేదు. బిందు పీఠగత నిర్వి శేష బ్రహ్మాత్మక శ్రీమత్కామేశ్వరీ కామేశ్వర మిథునమే ప్రథమ మిథునము. బ్రహ్మము రసము. బ్రహ్మాత్మకమైన యా మిథునము శృంగార రసము.

III

ఇప్పు డితరరసము లెందుకు గ్రాహ్యములుకాలేదో కూడా విచా రింపవలయును. శృంగారము తప్ప మరొక్క రసమేదియును స్త్రీ పురుషులిద్దరును కలిసి అనుభవింపవలసినవికావు. స్త్రీ పుంసయోగమే పూర్ణత్వము. మిగిలినరసములయం దసంపూర్ణత్వమే మిగిలినది. ఇద్దరును కలిసి యనుభవింపని దానిని ఎవరికి ప్రదర్శింపవలయును?

శృంగార విలాసములయందు శృంగారరసమున్నది. హాస్య విభావములయందు హాస్యములేదు. శకుంతలా దుష్యంతులయందు శృంగార రసానుభవమున్నది. సీతారాములయందు కరుణరసానుభవమున్నది. విదూషకులయందు హాస్య రసానుభవములేదు. గిరీశమునందునులేదు. వారలు హాస్యము పుట్టుటకు పాత్రులు. అంతమాత్రమే. గిరీశము నాయకుడైనచో హాస్యనాయకునియందు హాస్యము లేదని చెప్పవలయును. రౌద్రము రాక్షస దానవ ప్రకృతులకు సంబంధించినది. మానవులలో ఉద్ధతులకు సంబంధించినను సర్వమానవ సాధారణముకాదు. అయిన క్రోధము రౌద్రముకాకపోదు. వీరముత్సాహ ప్రవృత్తికము గనుక ప్రకృతులందరకు నుపాదేయమైనది. దీనిని స్త్రీ పుంసాధారణముగా ప్రయోగించుటకు వీలున్నది. విశ్వమున కుత్సాహము ప్రేరకసాధనము. భయానకము సృష్టించి లోకమును ప్రదర్శింపవలసినంత అవసరమైనదికాదు. మరియు వీలయినంతవరకు నది తొలగింప దగినది. బీభత్సముకూడ భయానకము వంటిదే. లోకాతీతమైన వస్తువును ఆలంబనముచేసి కావ్యము వర్ణించి దానివల్ల లోకమునకు చేసెడు మేలులేదు. కావ్యవస్తువునందు లోకముండి తీరవలయును. పైమెట్టుకెక్కుచున్నట్టుండవలయును. విస్మయమును సృష్టించి చేయవలసినది లేదు. మానవులయందలి ఇచ్ఛాజ్ఞాన క్రియాశక్త్యంశములకు విశ్వశ్రేయస్సునకు ప్రేరకముగా కావ్యములు నిరూపింపవలయును. అందువలన శృంగారము స్త్రీ పురుష ప్రవృత్తి రసము. ప్రవృత్తి భంగమంతయు కరుణము. ప్రవృత్తి ధర్మబద్ధముగా నుండవలయుననుట వీరము. ప్రవృత్తి జీవుని నివృత్తి లక్షణమునకు దోహదముచేయుట శృంగారమును శాంతపదమునకు చేర్చుట. ప్రవృత్తి నివృత్తులు భగవదధీనములుగా నున్నట్లు శృంగారశాంతములు కావ్యములయందు మహాకవుల యధీనము నందున్నవి. రామాయణ మహాభారతములయిన పెద్దకావ్యములను కావ్యశృంగారమునకు త్రిప్పి శాంతమునకు చేర్చుటయే కావ్యప్రయోజనము. కావ్యశృంగారమే కావ్యరసము. అదే బ్రహ్మానంద సహోదరము. ఆలంకారికులు శృంగారము నొక్కదానినే లక్ష్య లక్షణములలో నెందుకు నిరూపించుటకు పూనుకొనిరో, ఇతర రసముల నెందుకందుకు గ్రహింపలేదో ఇప్పుడు తెలియవచ్చును.

IV

శృంగారమే ప్రధానముగా కావ్యములను కల్పించుటలో భారతీయ కవుల కంతగా అభినివేశమున్నట్లు కనిపించదు. శృంగారము వాచ్యముగాను, శాంతము ధ్వన్యర్థముగాను మనవారు కావ్యములను భావించిరి. అసలు శృంగారము వర్ణింపనే రాదనువాదమును కలదు. అలా వర్ణించేవారు మూఢులని కూడ చెప్పుదురు.[9] బ్రహ్మచర్యమే వ్రతముగా ఆచరింపదగినదన్న బ్రహ్మజిజ్ఞాస యెంతయున్నదో మన పూర్వులయందు ప్రజాతంతువును కొనసాగింపక త్రెంపివేయరాదను ప్రవృత్తి మార్గమున కర్మజిజ్ఞాసయు అంతయున్నది. అందువలన కావ్యములయందు కవులు ప్రవృత్తి నివృత్తి పక్షములను విడిచిపెట్టక జగన్మంగళమును కోరి ప్రవృత్తిని నివృత్తికి నిమిత్తముగాచేసి కావ్యము లను వెలయించిరి. అందువల్లనే కావ్యములు లోకమునకెంత సన్నిహితములుగా నున్నవో వేదాంతమునకును అంత సన్నిహితముగా నున్నవి. విశ్వశ్రేయోదాయిక లక్షణము కావ్యమునకు చెప్పిన లాక్షణికుని హృదయము నందీ యభిప్రాయము కూడ ఉన్నది.

జగత్తుయొక్క ఈ సాగుదలకు స్త్రీపురుష సంయోగ మావశ్యకమే యైనను అది మరొక దానికి సాధనమేగాని అదే సాధ్యవస్తువుకాదు. స్త్రీత్వ పుంస్త్వములతోడి దేహములకంటె తాము ఏకాకారమున వేరుగానున్న జ్ఞానము కలుగుట నుద్దేశించియే స్త్రీ పురుష యోగము ప్రారంభింపబడినది. ఈ మహాయోగమునందు సిద్ధిపొందిన సాధువుల జీవితమే జగత్తునకు ఆదర్శము గనుక వారినే కావ్య నాయకులుగాచేసి వర్ణించెదరు. అట్టిచో శృంగారముగా కనిపించునది శాంతముగా పరిణమించుచున్నది. ఈ విధముగా మహాకవులు కర్మమునకు బ్రహ్మమునకు పరిణామసిద్ధి చేత ఏకరూపతను సాధించి ప్రదర్శించిరి. మహాకవులు ఆహార నిద్రాభయమైథునములను వరులక్షణములను సూక్ష్మముగా విచారించి కర్మబ్రహ్మమీమాంసా వివాదమును తాము పరిష్కరించుటకు ఈ దేశమున నడుముకట్టిరి. మన భారతీయ మహాకవులు అంతటి ప్రజ్ఞావంతులు అనుభవజ్ఞులు గనుకనే వేదాంత విచారణావసరములయందు కాళిదాసాదుల వాక్యములను ప్రమాణముగా తాత్త్వికులు గ్రహించిరి.

జగదుత్పత్తి హేతువైన స్త్రీ పురుష సంయోగము సంయోగ శృంగారము. వియోగము వియోగ శృంగారము. శృంగార కావ్యమున మూడువంతుల మూడుపాళ్లు వియోగశృంగారమే వర్ణింపబడు చున్నది కదా! శృంగారముగదాయని సంయోగమును వర్ణించరేమి? అది సర్వజంతు సాధారణ కార్యము. దాని విషయమున మనదేశమున ప్రేరేపణ అక్కరలేదు. అక్కరలేని దానిని పదిమందిముందు చెప్పుట అసభ్యము. కవిత్వము కళకదా! అసభ్య విషయవర్ణనమునకు ఒక కళను కూడ జోడింపవలయునా? అందుకనియే మనకవులు వియోగ శృంగారమునే శృంగారముగా భావించిరి. నిజానికి ప్రపంచ సాహిత్యమునందు కూడ శృంగారమనగా సంభోగ శృంగారముకాదు.

వియోగమునందు మహాకవులు కావ్యనాయికా నాయకుల ముఖముగా జగదుత్పత్తి స్థితి సంహార కావ్యమీమాంస చేయించుచున్నారు. శృంగారమును శాంతమునకు పరిణమింపజేసిన మహాకవులందరును ధర్మజిజ్ఞాసాద్వారమున బ్రహ్మజిజ్ఞాసచేసి వదలినవారే. అందువల్లనే అక్కడి రసము శాంతము. శాంతము రసరాజముగా పరిగణనమునకు వచ్చుటకు కాళిదాసాది భారతీయ మహాకవులు

చూచుకొనుట ఆ విషయమున దృఢసంకల్పముతోను నిష్కృష్టమైన దర్శనముతోను దీక్ష వహించినట్లు రచించుటయే కారణము.

శాంతమే పరమమైన రసము. అదే ఆనందరసము — శాశ్వతమైన రసరాజముయొక్క వికాసమునకు శృంగారము వలన పోషణము చేయుచున్నది గనుకనే-మరియు ఆ ప్రేమ స్వరూప ప్రదర్శనముచేత బ్రహ్మైక్యమునందు జీవుని కభిలాషను పెంపొందించుచున్నది గనుకనే ఆనంద వర్ధనాచార్యులవారు శృంగారముయొక్క ప్రహ్లాదన లక్షణమును అంతగా కొనియాడినది.[10]

జగదుత్పత్తికి శృంగార మవసరమైనను జగత్తును నడిపించునది ధర్మము గనుక శృంగారమున కధిష్ఠానముకూడ ధర్మమే. ధర్మశృంగారమే శృంగారము.

V

ప్రకృతియందే జీవులను ఒకానొక నైతిక ధర్మమున కొదిగించి నడిపించు లక్షణమున్నది. ప్రకృతిగతమైన సృష్టిధర్మమే సర్వజీవుల యొక్కయు భౌతికాకారములను ఆయా విధములుగా స్త్రీ పుంసాత్మకముగా రూపొందించిన విధము కనిపించుచున్నది. శివధర్మమును గూర్చి ఆలోచనయు వివరణయును జగత్తున్నంతకాలము సుకరాలమున కొనసాగుచున్నది. శృంగారమును ప్రాణముగా నెంచుకొని పెట్టిన మహాకవుల రచనా శిల్పము ప్రపంచ సాహిత్యమునకు వన్నెవేయుచుండును. శృంగారమును ధర్మనిష్ఠమునకు తెలిసిన తీరునకు అనుకూలముగా రాధాతత్త్వమును నడిపించుటను మహాకావ్య శిల్పకళగ మన పూర్వ మహాకవులు భావించిరి. కొందరు సంక్షిప్తముగా తమ కావ్యములయందు నిరూపించిరి.

మనిషికి దాను కర్మచేయుటకు స్వాతంత్ర్యము యోగ్యతయని, ఆ యోగ్యతను నిరూపించుకొనుటలోనే తన మానవీయ లక్షణమున కభివ్యక్తియున్నదని ఎరిగి ప్రవర్తించుట యందభిలాషను పుట్టించుటకై కవులు కావ్యనాయకులను ధర్మనిష్ఠులుగా ప్రవర్తింతురు. విశ్వ మానవ సమాజములో తాను సమధికుడుగా నుండుటకు కర్మ నోపాదను చేయుచున్న తెలివి మనిషికి కలిగించుటచే శ్రేయోదాయకమైనది. ఈ విధముగా మానవజీవితమునకు ధర్మమును అధిష్ఠానముగా ప్రబోధించుటయే కావ్యలక్షణము.[11] ధర్మ రక్షణము మరియు జనరంజకము కావ్యలక్షణములు. జనరంజన మంతయును

ధర్మ సంరక్షణార్థమే. రాజు ప్రజలను రంజింపజేయుట యెంతు వసగా వారు వారి ధర్మములనుండి వైదొలగక ప్రవర్తింపుటకు. రాజధర్మము వంటిదే కవిధర్మముకూడ. అందువల్ల కవి తన కావ్యము నందు ధర్మ రక్షకుని ప్రధానముగా ప్రవర్తింపజేయును. తాదృశ ము సంబంధించిన శృంగారము ధర్మశృంగారముగానేయుండును. కావ్య నాయకుడు ధీరోదాత్తుడుగా నుండవలెనన్నప్పుడు లాక్షణికుని హృదయ ము వక్రరేమోదాయకమైన ధర్మరక్షకత్వము నాయకునియందు స్థాపించి ప్రవర్తింపవలయునని యున్నది. మహాకవులట్లే కావ్యములు రచించిరి. ధర్మరక్షకత్వమునే శ్రీరామునియందు విదభూతి లోకా రాధన మునినారు.[12] తాదృశమైన లోకోత్తర నాయకాశ్రయణము చేత శృంగారమును నిరూపింపవలయును. లోకమునందునురక్తులను-బలోపేతుడై గ్య్యము గలిగిన ఉత్తమ ప్రకృతులును అయిన నాయక పురుషునియొక్క శృంగారము నెందుకు వర్ణింప వలయుననగా ధర్మ కర్మలకు స్త్రీ పురుషుల అన్యోన్య లక్షణము కదా నిదానము'—అందు కని.

ధర్మనిష్ఠ కలిగిన మహా కవులు నాయికా నాయకులయందు అంతరంగికములయిన సంస్కార విశేషములను దర్శించి పరస్పరాను రక్తికి వాటిని హేతువులుగా కల్పించెదరు. అంతేగాని బహిరుపాధులను వర్ణించి అనురాగ హేతువులుగా కల్పించరు. కల్పించినచో ఉదాత్తత యుండదు. పరిణత మనస్కులయిన నాయికా నాయకు లెపుడును అంతర్ముఖులుగానే యుందురుగాని బహిర్ముఖులుకారు. బహిర్ముఖ త్వమునందు పరిణతిలేదు.

పరిణతులుకానివారియందు బాహ్యోపాధుల నాశ్రయించిన కామ ప్రవృత్తియుండును. కామాత్మత వర్ణింపదగినంత గొప్ప విషయము కాదు. లోకము నేర్చుకోదగినదానిని వర్ణింపవలయునుగాని నేర్చుకొన్న దానిని పిష్ట పేషణముచేసి యేమి ప్రయోజనము? అందుకనియే ధర్మప్రపంచము నానాప్రకారము గనుక దానిని ఒక లక్ష్యమునకు గురిచేసి కావ్యమునందు వర్ణింపవలయును. ధర్మమునవలంబించినందు వలన పురుషునకు సహజముగ కలిగెడు ఉత్సాహములోడి బలము కవులు తమకావ్య విశేషములచేత ప్రజలయందు పుట్టింపవలయుననగా కావ్యశృంగారమునకు ధర్మమధిష్ఠానము చేయబడవలయును. చేయ బడనిచో కావ్యా లాపాంశ్చ వర్జయేత్. ఎందుకు వర్జింప వలయు ననగా అదంతయు అనౌ చిత్యము.[13] ఉత్తమ నాయకత్వములేనిచోట వ్యవహారము రసాభాసమేకదా?

VI

అన్ని రసములయందును రసాభాసముండవచ్చును. అయినను శృంగారమునందే దానికి చలామణి ఎక్కువగా నున్నది. రసాభాసమనగా ఏమో తెలిసినను రసమనగా నిదిగదాయనియును తెలియును. రసముకాక రసమువలె ప్రకాశించునది రసాభాసము. అనగా రసము వలెనే అని తెలిసికొనుటలో భ్రమ ప్రమాదముల కవకాశమున్నది. విభావాది సామ గ్రిని పరిపూర్ణము చేసినప్పుడు రసముగాని. అసంపూర్ణములుగానున్నప్పు డెంతగా రసమును వర్ణించినను అది రసాభాసమేకాని రసముకాదు. మరియు అన్యోన్యాలంబనమైన ప్రేమలేనిచోట వెంత వర్ణించిన అంత రసాభాసము. తిర్యగతము నాయకా లంబనముగా ప్రేమవృత్తియందును ప్రవర్తింపజేసినచో అది రసాభాసము. ఏకపక్షముగా కొనసాగెడు ప్రేమ రూప చిత్తవృత్తిని వర్ణించినకొద్దియు, తదాలంబన విభావమును మూఢముగా ప్రదర్శించుటయే యగును. ఇంతచెప్పిన తరువాత ఇంకను ఇది కావ్యములయందు యుత్తమ తరగతి రసము కనుకూలమైనది కాదని చెప్పవలయునా?[14] దీనికిపలెనే బాహ్యాభ్యంతర శృంగారవిస్తారము యథేచ్ఛగా ఉపాధులయందారోపించి వర్ణించరాదు. బాహ్యసాధనములచేత లోకమున మనిషి ఎట్లును రమించుచునే యున్నాడు. సాధ్య సామ గ్రిని తొలగించి భావాంబర వీధులకు మనిషిని చెప్పుటకుకదా కావ్యము ఉద్దేశింపబడినవి? మరల అక్కడ కూడా సాధన సామగ్రిని వర్ణిం చుట వలన కావ్యోద్దేశ్యము దెబ్బతినుచున్నది. సాధన సామగ్రిని చూపిం చిన కొలదియు మనస్సు కామచారిణియగును. భావాంబరములకు ప్రసరించినచో నది లోకముహాతనై మహోదాత్తమైన స్వాదాత్మ కాగలదు.

అద్వితీయ పరబ్రహ్మమునకు సదసద్రూపము లున్నట్లు[15] కావ్యమునకును సదసల్లక్షణమున్నది. మరియు పరబ్రహ్మము తాను సృజించిన జగత్తును తానే ప్రవేశించి దానిని మూర్తామూర్తాదిక ముగా చేసినట్లు కవియును తాను సృజించిన కావ్యమునందు తన ప్రతిభా రూపమున తాను ప్రవేశించి వాచ్యార్థమును అప్రధానముగాను వ్యంగ్యా ర్థమును ప్రధానముగాను చేయుచున్నాడు. అసద్వాదార్థము సత్పదార్థ ప్రతీతికి దోహదము చేయుచున్నది. కావ్యముయొక్క అసల్లక్షణము దాని వాచ్యార్థమును ప్రసవించెడు శబ్దము నందున్నది. ఆ శబ్దమును పట్టుకొనియే కావ్యమున సత్పదార్థమైన ధ్వన్యర్థమును అనుభవము మీద తెలిసికొనవలయును. బ్రహ్మము అద్వితీయము కనుక శబ్దమును బ్రహ్మమే. బ్రహ్మజ్ఞానమున కదియే మార్గము. ముల్లును ముల్లుతో తీసికొన్నట్లు శబ్దబ్రహ్మమును పట్టుకొని సత్యజ్ఞానా నంతరూప బ్రహ్మమును తెలిసికొనవలయును.

దేవతలలో బ్రహ్మమైన పరమాత్మ కవులలో పదవియై యున్నాడు.[16] పదమనగా వ్యాకరణసిద్ధమైన సుశబ్దము. తాదృశ మైన సుమ్మపద ప్రయోగము నెరిగిన కవులు పదవికి తగినవారు. అనగా మహాకవులు. కవియు బ్రహ్మయు నొకటే. పరమేశ్వరునకు వలెనే కవియును విశ్వశంభువు.[17] జగత్తునకు వారు సుఖమును కలుగజేయుచున్నారు. కవి బ్రహ్మ—కావ్యము జగత్తు — కావ్యనందము

బ్రహ్మానందము – ఈ విధముగా బింబప్రతిబింబములన్నట్లుండుట చేత జగదాత్మయైన బ్రహ్మము రసరూపమైనట్లే కావ్యాత్మయైన జ్ఞానము రసరూపము.

జగత్ప్రవృత్తికి స్త్రీ పుంస యోగము హేతువు. ఆ యోగమే శృంగారము. అద్వితీయమైన రసముయొక్క ప్రథమావతారము శృంగారము. శృంగార రసమే ఉపాదేయము. ఇదిచాల ప్రమాద భూయిష్ఠమైనది. దీనియనుభవము వ్యష్టి విషయము. దీని యభివ్యక్తి సమిష్టి విషయము. సమిష్టితత్వమును తెలియని కవి చేతిలో పతనమును, తెలిసినకవి చేతిలో ఔన్నత్యమును పొందును. దీని యౌన్నత్యమువల్ల విశ్వమునకెంత మేలు చేకూరునో దీని పతనమువల్ల అంత కీడు మూడును. అందువల్ల రసమనగా శృంగారమే రసము.

అథో జ్ఞాపికలు

★ భోజ మహారాజు సరస్వతీ కంఠాభరణము.

1. కవికర్ణపూరగోస్వామి "అలంకార కౌస్తుభము."
2. సన్నిధానమువారి "కావ్యాలంకార సంగ్రహము." పుటలు. 313, 314.
3. శ్రీ పి. యస్. అప్పారావు. నాట్య శాస్త్రము. పుట. 200.
4. తైత్తిరీయోపనిషత్తు. అనువాకము. 7
5. శ్రీ పి. యస్. అప్పారావు. నాట్యశాస్త్రము. పుట. 202.
6. శ్రీ సన్నిధానమువారి కావ్యాలంకార సంగ్రహము పుటలు 317–320. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి వ్యాస రత్నావళి. పుట. 55.
7. స్త్రీ ఇతి నామాపి మధురం అభినవగుప్తుడు.
   శృంగార ఏవ మధురః పరః ప్రహ్లాదనోరసః
8. శ్రీ లలితా సహస్రనామ భాష్యమ్. నామసంఖ్య 376.
9. లాటీ నేత్రపుటీ పయోధరఘటీ రేవాతటీ నిష్కుటీ పాటీర ద్రుమ వర్మనైవ కవిభిః మూర్ధ్నైః దినం నీయతే.
10. శృంగార ఏవ మాధురః పరః ప్రహ్లాదనోరసః
11. The moral is the measure of health, and in the Voice of Genius I hear invariably the moral tone, even when it isdisowned in words; health, melody and wider horizon belong to moral sunrivility The finer the sense of Justice, the better poet. EMERSON.
12. స్నేహం దయాంచ ప్రీతించ యదివా జానకీ మపి ఆరాధనాయ లోకానాం ముంచతో నాస్తిమే వ్యథా.
   ఉత్తర రామచరిత్ర.

   క్రియాణాంఖలు ధర్మాణాం సత్పత్న్యో మూలకారణం.
   కాళిదాసు. కుమారసంభవము.
13. అనౌచిత్యాదృతేనాన్యత్ రసభంగస్య కారణం. ధ్వన్యా.
14. వ్యాసరత్నావళి. పు. 71.
15. ఏకం సత్ విప్రాబహుధావదంతి. ఋగ్వేదము. 1–164–46.
16. బ్రహ్మాదేవానాం పదవీః కవీనామ్. తైత్తిరీయ నారాయణ ప్రశ్న. 12 అను.
17. తైత్తిరీయోపనిషత్తు. నారాయణప్రశ్న. 13 అనువాకము.



ప్రాచీన భారత గణిత శాస్త్రజ్ఞులు

డా. విశ్వనాథ అరుణాచలం

భారతదేశంలో నాగరికత వికసించిన కాలంనుంచి శాస్త్రవిజ్ఞానం కూడా వెంపొందుతూ వస్తుందన్న విషయం అందరూ ఎరిగినదే. కానీ వేదకాలంనుంచి వివిధశాస్త్రాలు ఎట్లాగా మానవజీవితాలలో ముడివడి, అభివృద్ధి చెందుతూ వచ్చినవో కొంతవరకే తెలుసుకోవచ్చు. శాస్త్రజ్ఞుల జీవితాలకు సంబంధించిన వివరాలు, వారు పరిశోధనలలో ఏ ఏ కష్టాలను ఎదుర్కొవలసి వచ్చినవో ఆ వివరాలు ఏవీ మనకు సులక్షణమైన గ్రంథరూపంలో లభించవు గనుక భారతదేశ విజ్ఞాన శాస్త్ర వికాసచరిత్రను క్షుణ్ణంగా తెలుసుకోవటం సాధ్యంకాదు. ఈ వ్యాసంలో గణితశాస్త్ర వికాసానికి తోడ్పడిన ప్రాచీనకాల శాస్త్రజ్ఞులను గురించి కొంత ప్రస్తావిస్తాము.

బౌధాయనుడు (క్రీ. పూ. 500-425)

క్రీ. పూ. ఐదవశతాబ్దిలో జీవించి ఒక బృహద్గ్రంథాన్ని రచించి అఖండఖ్యాతిని ఆర్జించిన బౌధాయనుణ్ణి గురించిన వ్యక్తిగత జీవితవిశేషాలు తెలుసుకొనేందుకు ఆధారాలేవీ లేవు. అయితే బౌధాయనుడు రచించిన శుల్బసూత్రములు కృష్ణయజుర్వేద భాగంగా నేటికీ ప్రచారంలో ఉన్నవి. మూడు భాగాలుగా విభాజనమైన శుల్బసూత్రాలలో నిత్య కామ్యయజ్ఞకర్మలలో యజ్ఞవేదికల్ని రచించడానికి కావలసిన గణిత విజ్ఞానం పొందుపరచడమైనది.

భుజాలను నిర్దేశించినప్పుడు దీర్ఘచతురస్రాన్ని ఎట్లాగ నిర్మించడం, ద్విసమబాహు సమలంబ చతుర్భుజ నిర్మాణము, దత్త భుజాలగల చతురస్రాన్ని ఎట్లా నిర్మించడం, జ్యామితీయ వైశాల్యాలను, నిర్దేశించినట్లు వేర్వేరు రూపాలలో ఎలానిర్మించడం, పిథగోరస్ (Py hagoras) సిద్ధాంతమని ప్రఖ్యాతికెక్కిన లంబకోణ త్రిభుజానికి సంబంధించిన సిద్ధాంత నిరూపణ, మొదలైనవి బౌధాయన శుల్బసూత్రాలలో గ్రథితమైన విషయాలు — బౌధాయనుడే అంటాడు — "ఇవన్నీ నేను మొదటిసారిగా ప్రవచించిన రహస్యాలు కావు. నా కంటే ముందు గణితమేధావులు ప్రవచించిన సత్యాలను సిద్ధాంతాలను క్రోడీకరించి, అక్కడక్కడా క్రొత్తకోర్పులతో శుల్బసూత్రాలను రచించినాను. చాలచోట్ల తైత్తిరీయ సంహితలోని విషయాలను ధారాళంగా వాడుకొన్నాను".

గర్గ (క్రీ. పూ 300 ?)

సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, అందమైన చుక్కల్ని చూచిననాడే మానవునిలో ఖగోళరహస్యాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస పుట్టింది. అప్పటినుంచి నిర్విరామంగా కృషి చేస్తూనే ఉన్నాడు మానవుడు — వేదాలను ప్రమాణంగా తీసుకొంటే మొట్టమొదట నక్షత్రమండలాన్ని లెక్కించిన ఖ్యాతి గర్గ అనే ఖగోళ శాస్త్రజ్ఞునికి చెందుతుంది. గర్గ విజ్ఞానానికి సంబంధించిన వైయక్తిక విషయాలు లభించడం లేదు. వరాహమిహిరుని కంటే గర్గ పూర్వీకుడని వాదించేందుకు ఆధారాలు ఉన్నాయి. ఇతడు మహాభారతకాలంలోనివాడని చెప్పేందుకు కూడా ఆధారాలున్నాయి. భారతవీరుడైన అర్జునునకు జ్యోతిష్కుడుగా గర్గ ఉండినట్లు కొందరు ఊహిస్తున్నారు — శ్రీకృష్ణభగవానుడు జననకాలమప్పటి వివిధ గ్రహ, నక్షత్రముల ఉనికిని గర్గ చక్కగా వివరించినాడు.

క్రీస్తుశక ప్రారంభంలో క్రోడీకరింపబడి గ్రథితమైన గర్గ సంహితలో గర్గ బోధనలున్నాయి— కొన్ని చారిత్ర కాధారాలనుబట్టి గర్గ క్రీ. పూ. మూడవ శతాబ్దివాడని చెప్పవచ్చు.

లగధ (క్రీ. పూ. 900)

ప్రాచీన భారతదేశ గణితాన్ని గురించి ప్రస్తావించే ప్రతి ఒక్కరూ,

"యథాశిఖా మయూరాణాం నాగానాం మణయోయథా
తద్వత్ వేదాంగ శాస్త్రాణాం గణితం మూర్ధనిస్థితమ్".

అనే శ్లోకాన్ని వల్లిస్తారు. ఈ శ్లోకం వేదాంగ జ్యోతిషగ్రంథంలోనిది అంటారు— ఈ గ్రంథకర్త లగధఋషి. తన కాలంవరకూ అందరికీ తెలిసిన ఖగోళ శాస్త్రవిషయాలన్నిటినీ సేకరించి, వర్గీకరించి ప్రకటించిన విజ్ఞాని లగధ. విద్యావంతుడై వేద రహస్యాలను క్షుణ్ణంగా తెలుసుకోవడానికి అత్యవసరమైన అధ్యయన భాగాలలో ఖగోళశాస్త్ర మొక్కటని అందరినీ నమ్మించినవాడు లగధ. కాలమానాన్ని ప్రామాణీకరించిన ఖ్యాతి లగధకే లభిం[illegible] సంవత్సరాలు, మాసాలు, ముహూర్తాలు, లగ్నాలు, పర్వాలు [illegible].

ఋతువులు, అయనములు, ఇవన్నీ ఆ యుగ కాలంలోనే ప్రామాణ్యములయ్యాయి.

మేధాతిథి (క్రీ. పూ. 200 ?)

మేధాతిథి వేదకాలఋషి. సంఖ్యామానాన్ని సంస్కరించి, బృహత్సంఖ్యలకు మొట్టమొదట నామకరణం చేసిన గణితజ్ఞుడు మేధాతిథి. ఋక్, సామ, యజుర్వేదాలలో వందలకొలది వచనంలో మేధాతిథి ప్రస్తావన ఉన్నది. ఈయన కణ్వగోత్రీకుడట. ఏక, దశ, శత, సహస్ర, అయుత (10^4), నియుత (10^5) ప్రయుత (10^6), అర్బుద (10^7), న్యార్బుద (10^8), సముద్ర (10^9), మధ్య (10^{10}), అంత (10^{11}), పరార్ధ (10^{12}) మొదలైన సంఖ్యలను ఊహించి, పేరుపెట్టిన మొట్టమొదటివ్యక్తి మేధాతిథి. అంకెలకు స్థానముల ప్రకారం విలువలను కట్టి లాఘణికంగా సంఖ్యలను వ్రాసే పద్ధతి బాగా ప్రచారంలోకి వచ్చింది మేధాతిథి కృషివల్లనే అని చెప్పవచ్చు. భారతదేశంలో ప్రావిర్భవించిన దశాంశన గణనపద్ధతి ఖలీఫా అల్ మన్సూర్ పరిపాలన కాలంలో (క్రీ. శ. 753–774) అరబ్ దేశాలకు ప్రాకింది–

ఆర్యభట్టు (క్రీశ. 476-?)

భారతీయ మత విషయాలలో ముడివడి, వారి సాంస్కృతిక జీవితాలలో పెనవేసుకొని అభివృద్ధిచెందిన విజ్ఞానశాఖ ఖగోళ శాస్త్రము, సూర్యసిద్ధాంతాది శాస్త్రగ్రంథాలు గ్రహ పరిభ్రమణాలను గురించి, నక్షత్ర స్థానాలను గురించి వివరంగా చెబుతాయి ఆర్యభట్టు రచించిన ఆర్యభటీయం. ఆమూలాగ్రం మౌలిక గ్రంథంగా పరిగణింప బడనప్పటికీ, ఆర్యభట్టు నాటికి ప్రచారంలో ఉన్న సుపరిచిత ఖగోళశాస్త్ర సూత్రాల సంహితగా ఆర్యభటీయానికి సంక్రమించిన అఖండఖ్యాతి ఎన్నటికీ తరగదు.

నేటి పాట్నా సమీపంలో ప్రాచీన కాలంలో కుసుమపురం ఉండేది. ఆర్యభట్టు ఈ కుసుమ పురంలో నివసించినట్లు ఆధారాలున్నాయి– శాస్త్ర ప్రాచుర్యాన్నిబట్టి అతడు కేరళ దేశీయుడని, చాణక్యునివలె కేరళమునుండి పాటలీపుత్రమువైపు వెళ్ళి యశస్సు కెక్కిన పండితుడని పలువురు అభిప్రాయపడుతున్నారు.

భారతదేశచరిత్రలో స్వర్ణయుగమని ప్రశస్తిగాంచిన గుప్తుల రాజ్యపాలన కాలంలో ఆర్యభట్టు జీవించినాడు. శాస్త్ర రంగము, సాహిత్య రంగము, కళారంగము మూడు పువ్వులారు కాయలుగా ముమ్మరంగా వృద్ధిచెందినపుడు ఆర్యభట్టు విజ్ఞాన పరిశోధనలు ఫలప్రదములైనాయి. ఆర్యభటీయము నాల్గు భాగాలగ్రంథము. దశగీతిక, గణితపాద, కాలక్రియపాద, గోళపాదములు పేర్లతో ఆర్యభటీయము 118 శ్లోకాల గ్రంథముగా మనకు లభించినది. భూమి గోళాకారంగా ఉన్నదన్న విషయం గ్రంథస్థంగా మనకు ఆర్యభటీయములో లభిస్తుంది. రాహువు సూర్య చంద్రులను కబళించినప్పుడు గ్రహణాలు ఏర్పడుతుంటవనే మతవిశ్వాసాన్ని అధిగమించి, భూమి, చంద్రుల నీడలే ఈ గ్రహణాలకు కారణాలని ప్రభావితంచేసినాడు ఆర్యభట్టు. ఇంకా చంద్రుడు స్వయంగా ప్రకాశం లేనివాడని, సూర్యుని వెలుగు సోకడంవల్లనే తాను వెలుగుచున్నాడని స్పష్టంగా తెల్పి చెప్పినాడు. విషువత్తుల గమనాన్ని చర్చించినాడు. గ్రీకు శాస్త్రవేత్త టాలెమీ (Ptolemy) ప్రతిపాదించిన అధివృత్తాల (Epicycle) సిద్ధాంతాన్ని గూడా ఆర్యభట్టు స్వతంత్రంగా పరామర్శించినాడు.

బీజగణితంలోనూ, జ్యామితిలోనూ ఆర్యభట్టు కృషిచేసినాడు. 11 విలువను3.1416గా గణించినాడు. పిథాగోరస్‌పేర ప్రసిద్ధికెక్కిన జ్యామితీయ సిద్ధాంతము ఆర్యభట్టుకు తెలుసుననేందుకు ఆధారాలు ఆర్యభటీయంలో ఉన్నాయి. సంఖ్యలను అక్షరరూపంలో వ్రాయటాన్ని కూడా మొట్టమొదట ప్రవేశపెట్టినవాడు ఆర్యభట్టు. ప్రచార సాధనాలు ఏవీలేని ప్రాచీనకాలంలో భారతవిజ్ఞాన జ్యోతిని విదేశాలకు ప్రసరింపజేసిన మేధావులలో ఆర్యభట్టు ముఖ్యుడు. అరబ్‌దేశాలలో ఆర్యభట్టు సూత్రాలు బాగా ప్రచారంలోకి వచ్చినవి. వారు అర్జబ్ హర్ అని ఆర్యభట్టు పేరును పలికేవారు. అనిర్ధారిత సమీకరణాల సాధనలో Solutions of Indeterninate Equations గ్రీకు శాస్త్రవేత్త డయోఫాంటస్ Diophantus కంటే ఆర్యభట్టుకే ఎక్కువ విషయాలు తెలిసి ఉండినవని చెప్పేందుకు ఆధారాలు చాలా ఉన్నాయి. కాని మన దురదృష్టమేమో ఆర్యభట్టు రచించిన బీజ గణితసూత్రాలు మనకు ఇంతవరకూ దొరకలేదు.

శ్రీసేన (క్రీ. శ.400...)

సమకాలీన పాశ్చాత్య ఖగోళవిజ్ఞాన భాండాగారాన్ని అర్థం చేసుకొని సంస్కృత భాషలో పదిలపరచిన శ్రీసేన మహానుభావుడు క్రీ. శ. ఐదవ శతాబ్దిలో ఉండినట్లు ఊహింపబడుతున్నది. సార్థకంగా అతని గ్రంథానికి రోమక సిద్ధాంతమని నామకరణం చేసినాడు. రోమకసిద్ధాంతంలోని ముఖ్య సామగ్రి పాశ్చాత్య జనితమైనప్పటికీ, ప్రతి సూత్రమును గణించుటలో భారతీయ ఖగోళపద్ధతులను; సంప్రదాయములను విరివిగా వాడినాడు శ్రీసేన. సౌరమాన, చాంద్రమాస కాలగణనాన్ని అనుసరించినాడు. రోమకసిద్ధాంతం ప్రకారం 365 దినములు, 55 నిమిషములు, 12 సెకనుల కాలవ్యవధి ఒక సంవత్సరమవుతుంది. యుగప్రమాణ గణనపద్ధతిద్వారా సంవత్సర వ్యవధిని ఉత్పన్నం చేయవచ్చు. శ్రీసేన పూర్వసిద్ధాంతులు ఉజ్జయిని

అర్ధాంశాన్ని ప్రారంభ అక్షాంశంగా తీసుకొనేవారు. శ్రీసేన యువన పుర (అలెగ్జాండ్రియా) అక్షాంశాన్ని ప్రారంభ అక్షాంశంగా తీసు కొన్నారు. సూర్యోదయంనుంచి మరునాటి సూర్యోదయం వరకు భారతీయ సంప్రదాయప్రకారం దినపరిమాణం అయితే శ్రీసేన గ్రీకుల పద్ధతిని అనుసరించి సూర్యాస్తమయం నుంచి మరునటి సూర్యాస్తమయం వరకు గల వ్యవధిని ఒక దినంగా తీసుకొన్నాడు.

దురదృష్టవశాత్తు శ్రీసేన రోమక సిద్ధాంతగ్రంథం మనకు లభించడంలేదు. శ్రీసేనునికి తరువాతివాడైన వరాహమిహి రుని రచనలలో పంచసిద్ధాంతాలను పేర్కొన్నాడు. ఈ పంచ సిద్ధాంతాలలో రోమక సిద్ధాంతమొకటి. వరాహమిహిరుని రచనలనుంచి మనకు లభ్యమైనవే శ్రీసేనుని గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న విషయాలు. రోమక సిద్ధాంతమనే పేరుతో క్రీ. శ. 1600లో రచింపబడి ప్రస్తుతం లండన్‌నగరం, ఇండియా ఆఫీసు లైబ్రరీలో ఉండే గ్రంథం (ఇది అసలు మూలగ్రంథం కాదనే ఆక్షేపణ ఉన్నది) కూడా కొంత ఉపకరిస్తుంది.

వరాహమిహిరుడు (క్రీ శ. 499 587)

మగధసామ్రాజ్యకాలంలో ఉజ్జయినిలో వరాహమిహిరాచార్యుడు జన్మించినాడు. ఇతనితండ్రి ఆదిత్యదాసు. ఖగోళ జ్యోతిష్యమునందు అసమానపాండిత్యము సంపాదించినవరాహమిహిరుడు విశ్వవిఖ్యాతిగాంచిన ప్రాచీన భారతశాస్త్రజ్ఞులలో ఒకడు. పంచసిద్ధాంతభాగము ఇతని సుప్రసిద్ధ గ్రంథము. ఇతని రచనలలో మొదటి భాగముగా ఖగోళ శాస్త్రము మనకు లభిస్తుంది. మిగతా రెండవ, మూడవ భాగములు జ్యోతిషమునకు సంబంధించినవి—తన కాలంలో బహుళ ప్రచారము ప్రతిష్ఠ పొందిన పౌలిశ, రోమక, వాశిష్ఠ, సూర్య, పైతా మహ సిద్ధాంతాలను పంచసిద్ధాంతాలుగా పేర్కొని చక్కని ఖగోళవిజ్ఞానాన్ని గ్రథించినాడు వరాహమిహిరాచార్యుడు. ఈ పంచసిద్ధాంతాలలో లుప్తమైపోగా మిగిలింది సూర్య సిద్ధాంతమొక్కటి. ఆర్యభటీయ సూత్రాలను ప్రాతిపదికగా వరాహమిహిరుడు సూర్యసిద్ధాంతాన్ని ప్రవచించినాడు. కాలాన్ని యుగాలుగా, అయనాలుగా, ఋతువులుగా, నెలలుగా, పక్షాలుగా, దినములుగా, ముహూర్తములుగా, ఘడియ లుగా, విఘడియలుగా విభజించడాన్ని చక్కగా విపులీకరించినాడు వరాహమిహిరుడు. అధికమాసాలు ఎట్లాగా వస్తాయో, క్షీణమాసాలు ఎట్లా వస్తాయో సహేతుకంగా నిర్ణయించినాడు — సిద్ధాంత చర్చలలో సంశయాలు ఏర్పడినప్పుడు తద్వ్యుత్పత్తికి ప్రయోగాలు చేసే పద్ధతులను సూచించినాడు. గ్రహణాలను గురించి ఆమూలాగ్రంగా చర్చించినాడు. భూమినుండి ఇతరగ్రహాలు ఎంతెంతదూరంలో ఉన్నాయో యోజనాలద్వారా గణించినాడు. గ్రహాల పరిభ్రమణ పథాలను గురించికూడా ప్రస్తావించినాడు. అనాటి వివాదాంశములను గూర్చి కూలంకషంగా చర్చించి సోపపత్తికంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చినాడు. మనకున్న దృష్టాంతాలను బట్టి ఆధారంగా భూమి గోళాకారంగా ఉందని ప్రతిపాదించినప్పటికిని — కానీ భూమికి చలనం ఉన్న సంగతి అతనికి స్ఫురించలేదు, ఇది ఆర్యభటీయము.

వరాహమిహిరుని మరో రచన బృహజ్జాతకమనే పేర ప్రసిద్ధి కెక్కింది. ఇందులో 25 అధ్యాయాలున్నాయి. జ్యోతిషంలో జాతక భాగానికి సంబంధించిన విషయాలు సమగ్రంగా చర్చింపబడినాయి ఈ గ్రంథంలో. మనకు లభ్యమైన వరాహమిహిరరచనలలో ఇంకొకటి బృహత్సంహిత. ఇందులో వృక్షాయుర్వేద భాగము ప్రధానము—

బ్రహ్మగుప్తుడు (క్రీ.శ 598-674?)

ఆర్యభట్టు, వరాహమిహిరుల తరువాత విశ్వవిఖ్యాతి అందు కొన్న భారత విజ్ఞానవేత్త బ్రహ్మగుప్తుడు. పంజాబుగా నేడు ప్రసి ద్ధమయ్యే సీమలో భిన్నమల ప్రాంతంలో బ్రహ్మగుప్తుడు జన్మించి నాడు. ఆ నాటి గూర్జర రాజ్య ముఖ్యపట్టణాలలో భిన్నమల ఒకటి. ముప్పదియేండ్ల ప్రాయమునాడు, గణిత జ్యోతిషములను ఆపోశన పట్టి వ్యాఘ్రముఖుడనే రాజు పోషణక్రింద, బ్రహ్మస్ఫుట సిద్ధాంత మనే బృహద్గ్రంథాన్ని బ్రహ్మగుప్తుడు రచించినాడు. బ్రహ్మ సిద్ధాంతమనే పేరిట బహుళ ప్రచారంలో ఉండి, తరువాత పండితుల విమర్శలకు గురియై లోపభూయిష్ఠమై ఉండిన విజ్ఞాన కోశాన్ని సంస్కరించి బ్రహ్మగుప్తుడు, అధికారిక గ్రంథంగా రూపొందించి నందువల్ల ఆ గ్రంథానికి బ్రహ్మస్ఫుట సిద్ధాంతమనే పేరుఏర్పడింది. కరణఖండ ఖాద్యాయకమనే మరో గ్రంథాన్ని కూడా వ్రాసినాడు బ్రహ్మగుప్తుడు.

బ్రహ్మస్ఫుట సిద్ధాంతంలో బీజగణితము, అంకగణితము, జ్యామితి, ఖగోళ శాస్త్రాలు ఉన్నాయి. ఈ సిద్ధాంతాలను ప్రతిపా దించి కాలక్రమేణ తనకంటే ముందు, తద్విషయాలకు సంబం ధించిన ఫలితాలను ఎవరెవ్వరు ప్రతిపాదించినారో చెబుతూ, ఆ ఫలి తాలు ఏలా శ్రేష్ఠమైనవో సహేతుకంగా వివరించే పద్ధతిని బ్రహ్మ గుప్తుడు తన రచనలలో పాటించినాడు—మత విషయకమైన పౌరాణిక విశ్వాసములను కూడా కొన్నిచోట్ల శాస్త్రోక్తంగా కుదిరే వ్యాఖ్యా నంతో సమర్థించినాడు.

"భారతీయులు గణితశాస్త్ర వికాసానికి సమర్పించిన సామగ్రి సున్న" అని హేళనాత్మకంగా పాశ్చాత్యులు మనల్ని విమర్శిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. నిజంగా గణితంలో, గణిత విశ్లేషణంలో ప్రత్యేకించి, బ్రహ్మాండమైన పరిశోధనలకు పునుకల్పించిన "సున్న"

(Zero)ను ఒక అంకెగా మొట్టమొదట పరిశీలించినవారు భారతీయులే. అందుకే పైన పేర్కొన్న పాశ్చాత్య విమర్శను న్యాయసమ్మతంగా మనం తీసుకుంటాము. ఈ సున్నాను ప్రప్రథమంగా భావించినవాడు బ్రహ్మగుప్తుడు- సున్నను అంకముగా పరిగణించి, ఇతర అంకెలతో దీని గణిత ప్రక్రియలను సూత్రీకరించినాడు. అన్ని ప్రక్రియలను శాస్త్రబద్ధంగా నిర్వచించి, నిర్వహించినాడు. కాని సున్నను, సున్నలో భాగిస్తే భాగఫలం సున్న. ($\frac{0}{0}=0$) అని నిర్ణయించినాడు. కాని ఇది తప్పని ఈనాటి పాఠశాల విద్యార్థి కూడా చెబుతాడు. ($\frac{0}{0}$ ఒక అనిర్ధారిత (indeterneinate) సంఖ్య అని మనకందరికీ తెలుసు.)

ద్విపరిమాణ అనిర్ధారిత సమీకరణాలను ఎట్లా సాధించవలెనో బ్రహ్మగుప్తుడు వివరించినాడు. సరళసమీకరణాలను, వర్గ సమీకరణాలను కూడా చర్చించినాడు. ఖగోళశాస్త్ర విషయాల చర్చలకు బీజగణితాన్ని (కుట్టకాధ్యాయము) మొట్టమొదట విజయవంతంగా ఉపయోగించుకొన్నాడు. గణితాధ్యాయములో అంకగణితరహస్యాలను ప్రతిపాదించినాడు—సంకలన, వ్యవకలన,గుణకార, వర్గ, వర్గ మూలప్రక్రియ, ఘన, ఘనమూలప్రక్రియ, భిన్న, భాగప్రక్రియలను చక్కగా చర్చించినాడు. జ్యామితిలో బ్రహ్మగుప్తుడు అంత విశేషంగా కృషి చేయలేదు. లంబకోణత్రిభుజాలను వృత్తధర్మాలను, చక్రీయ చతురుభుజాలను కొంత ప్రస్తావించినాడు. వృత్తపైశాల్యము, వ్యాసముల నిష్పత్తి √10 అని పేర్కొన్నాడు. ఈ విలువ ఆర్యభట్టు ప్రకటించిన Π విలువ కన్న శ్రేష్ఠమైనదికాదు.

ఖగోళశాస్త్రంలో బ్రహ్మగుప్తుని కృషి ప్రశస్తంగా నిలిచి ఉంటుంది. భూగోళాకారసిద్ధాంతాన్నిదృఢంచేసినాడు బ్రహ్మగుప్తుడు. గ్రహణాలను గురించి హేతువాదానికి నిలిచే విషయాలను ప్రతిపాదించినాడు. భూమికి సహజంగా ఆకర్షణశక్తి ఉన్నదని ఊహించగలిగినాడు — జలమునకు ప్రవాహగుణము ఎట్లాగా సహజస్వభావమో భూమికి అన్నివస్తువులను ఆకర్షించడం సహజసిద్ధంగా అలవడిన లక్షణమని ప్రతిపాదించినాడు. కాని భూమి పరిభ్రమణాన్నిమాత్రం అంగీకరించక వరాహమిహిరుడు చేసిన తప్పిదాన్నే బ్రహ్మగుప్తుడు కూడా చేసినాడు.

మహావీరాచార్యుడు :

బ్రహ్మగుప్తుని తరువాత పేర్కొనదగిన గణితాచార్యులలో మహావీరాచార్యుడు ముఖ్యుడు. ఇతడు జైనమతస్థుడై నందువల్లనేమో లేక మరే ఇతర కారణంవల్లనో — ఇతని తరువాత సుప్రసిద్ధుడైన భాస్కరాచార్యుడు తన రచనలలో ఎక్కడా మహావీరాచార్యుని ప్రస్తావనే చేలేదు. దక్షిణదేశంలో బహుళ ప్రచారాన్ని పొందిన మహావీరాచార్యుని రచనలు ద్రావిడ భాషలలోనికి అనువదింపబడినాయి — ఉదాహరణకు రాజరాజ నరేంద్రునికాలంలో పావులూరి మల్లన మహావీరాచార్యుని గణిత సారసంగ్రహమనే రచనలను తెలుగులోనికి అనువదించినాడు–గణితసార సంగ్రహంలో 1, 10, 10^2, 10^3, 10^4, మొదలు 10^{23} వరకు గల సంఖ్యలను ప్రత్యేక నామములతో పేర్కొన్నాడు మహావీరాచార్యుడు. 10^{23}ను మహాక్షోభమని, 10^{22}ను క్షోభమని 10^{14}ను పద్మఅని,10^{15}ను మహాపద్మఅనిపేర్లు పెట్టుకొన్నాడు.

శ్రీపతి (క్రీ శ. 960-1028)

ఇతడు అనేక గణిత, జ్యోతిష సిద్ధాంతీకరణ భాగాలు వ్రాసినాడని ప్రతీతి కలదు. కానీ ఇతని అన్ని రచనలలోకల్లా ప్రసిద్ధమైనది సిద్ధాంతశేఖరమనే గ్రంథము. భాస్కరాచార్యుడు కూడా శ్రీపతిగణిత మేధా విభవాన్ని మెచ్చుకొన్నాడు. బ్రహ్మగుప్త, వరాహమిహిర ప్రభృతులకు తెలియని ముఖ్యసిద్ధాంతాలను శ్రీపతి తన రచనలలో ఉల్లేఖించి ఉన్నాడు. ముఖ్యంగా ఇతడు చంద్రగమనంలోని కొన్ని మార్పులను కనుక్కొన్నాడు ఉదయాంతర సమీకరణము (EquationOf time due to the obliquity ot Ectiptic), అగ్రాంతరనవరణ (Declinat:on of the Sun కు సంబంధించినవి) లను చర్చించినాడు.

భాస్కరాచార్యుడు (క్రీ. శ. 1114-1188)

ఆర్యభట్టు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుల కృషి ఫలితంగా భారత విజ్ఞానజ్యోతి విశ్వవ్యాప్తంగా ప్రసరించింది — తరువాత కొన్ని శతాబ్దాలవరకు సాంఘిక రాజకీయ కారణాలవల్ల దేశంలో ఒక నిర్లిప్తత, క్షీణత ప్రబలింది. ఈ అంధయుగంలో ఏ రంగంలోనూ అద్భుతమైన సృజనాత్మకమైన కృషి సాగలేదు. ఎక్కడో ఎడారులలో ఒయాసిస్సులలాగా ఒక్కరు, ఇద్దరూ మేధావులు ప్రభవించి భారత విజ్ఞానజీవితం పూర్తిగా హతమైపోలేదని ప్రకటిస్తూ వచ్చినారు. వారిలో భాస్కరాచార్యు లొక్కడు. పాశ్చాత్యదేశాలలో 17, 18వ శతాబ్దులనాటికి గాని గోచరించని గణితరహస్యాలు, భాస్కరాచార్యుని మేధస్సులో 12వ శతాబ్దిలోనే దోబూచులాడి రూపురేఖల్ని సంతరించుకొని ఆయన రచనలలో చిరస్థాయిగా నిలిచినవి. ప్రఖ్యాత బీజగణితవేత్తగా మనం ఈనాడు భాస్కరాచార్యునికి నివాళులర్పిస్తున్నాము.

నేటి మహారాష్ట్ర భూభాగంలో సహ్యాద్రి గుడిలో క్రీ. శ. 1114లో జన్మించినాడు భాస్కరాచార్యుడు. ఇతని తండ్రి మహేశ్వరుడు స్వయంగా గణితశాస్త్రవేత్త. తండ్రివద్దనే భాస్కరాచార్యుడు గణితశాస్త్రాన్ని అభ్యసించినాడు. వంశానుగతంగా వారు గణితశాస్త్ర పారంగతులని ఋజువుచేసుకొన్నారు. భాస్కరాచార్యుని కుమారుడు

లక్ష్మీధరుడు, మనుమడు గంగాదేవుడు కూడా సుప్రసిద్ధ జ్యోతిష్కులు. భాస్కరాచార్యుడు క్రీ. శ. 1150 లో తన సుప్రసిద్ధ గ్రంథము సిద్ధాంత శిరోమణిని పూర్తిచేసినాడు. తరువాత 1183–84లో కరణకౌతూహలమనే మరో గ్రంథాన్ని రచించినాడు.

సిద్ధాంత శిరోమణి నాలుగు భాగములు గల బృహద్గ్రంథము. మొదటి భాగములో అంక గణితమును గూర్చిన చర్చ ఉన్నది. దీని పేరు లీలావతి. రెండవ భాగము బీజగణితము, మూడవది గ్రహ గణితాధ్యాయము, నాల్గవది గోళాధ్యాయము. లీలావతి భాస్కరాచార్యుని కుమార్తె అని – ఆమె జ్ఞాపకార్థము తన మొదటి కృతి సంతానాన్ని లీలావతి అన్నాడు – అభాగ్య యయిన లీలావతి కథ ఇక్కడ అప్రస్తుతము –

తన కాలము వఱకు వెలసిన గణిత విజ్ఞానాన్ని బాగా శోధించి కొత్తవి కొన్నిటిని కనుక్కొని, గోళాల, శంకువుల, పిరమిడ్ల, ఘన పరిమాణములకు సూత్రాలను ప్రవేశపెట్టినాడు భాస్కరాచార్యుడు. ఒక సున్న కాని సంఖ్యను సున్నతో భాగించగా అనంతము ఏర్పడుతుంది కాని మరేసంఖ్య రాదని భాస్కరాచార్యుడు విశ్లేషించినాడు. అనంత రాశికి పరిమిత సంఖ్య చేర్చినప్పటికీ, తీసివేసినప్పటికీ ఫలితము అనంత రాశియే అని ప్రతిపాదించినాడు. అనిర్ధారిత సమీకరణాల సాధనకు బీజగణిత పద్ధతులతోబాటు జ్యామితీయ పద్ధతులను కూడా నిర్మించినాడు.

భాస్కరాచార్యుని కృషిలో ఒక విలక్షణమైన అంశము మనం ప్రస్తావించుకోవలె. అతనికి మునుపు గణితజ్ఞు లందరు గణిత సూత్రాలను ప్రతిపాదించటంలో విస్తృతంగా శ్లోకాలు, దీర్ఘ వాక్యాలు వాడుతూ వచ్చినారు. నేడు మనం గణితంలో ఎన్నో సంజ్ఞలను ప్రవేశపెట్టి సూత్రాలను సంజ్ఞాత్మకంగా వ్రాయడం అలవరచుకొన్నాము. ఈ ఛాయలు కనబడేటట్లు, మొట్టమొదట మన దేశంలో గణితాన్ని వ్రాసినవాడు భాస్కరాచార్యుడు. పూర్తిగా గణిత సంజ్ఞా తత్వాన్ని వాడుకొనక పోయినప్పటికీ అతి ప్రాచీనుల కంటే ఉత్తమంగా గణిత రచనా తత్వాన్ని అవగతం చేసుకొని ఆచరించి చూపినాడు భాస్కరాచార్యుడు.

సిద్ధాంత శిరోమణిలోని లీలావతి భాగాన్ని అక్బరు పాదుషా క్రీ. శ. 1587లో అబుల్ ఫజల్ సాయంతో పర్షియన్ భాషలోకి అనువదింప చేసినాడు –

వ్యాస రచనకు ఉపకరించిన గ్రంథాలు :

(i) వరాహమిహిరాచార్యుడు పంచసిద్ధాంతిక (**Lazarus & Co., Benaras, 1889**).

(ii) గణిత తిలకం – గైక్వాడ్ ఓరియంటల్ సిరీస్ – **Vol LXXVIII, Baroda, 1937.**

(iii) వేదాంగ జ్యోతిషము–శ్యామశాస్త్రి పరిష్కృతము–మైసూరు (1936)

(iv) ఆర్యభట్టు – మహా సిద్ధాంతము – బెనారసు సంస్కృత సీరీస్ **Nos. 148. 149, 150 [1910]**

(v) **Scientists of Ancient India by O. P. Jaggi AtmaRam & Co., 1966.**



బూచి

శ్రీ వాడపల్లి విజయభాస్కర రామారావు

[illegible] ప్రకాశిస్తున్న ప్రజ్వరిల్లిన పరిమితా, నేనుకూడ [illegible] అనుకోబడుతున్న ఏడు ఓటరు ప్రజాపతం [illegible] బిందువులా, పదిహేన్లు నెల్ల [illegible]. [illegible] వాస్తులా, బాధగా నడుస్తున్నాడు [illegible].

ముఖలింగానికి ఒకటి ఉన్నా, జేబు లెక్కలేదు. [illegible] ధనం.

అదే ఆ కుటుంబమే అంత. మతసామరస్యం తమ నమ్మకి [illegible] మొదటి బిడ్డకి ముఖలింగంగారి అని నామకరణం చేశారు. శైవవైష్ణవ భేదాలు మనం కల్పించుకున్నవే [illegible] అందరూ అనుకోవాలనే విశాలపు హృదయం వారిది.

[illegible] గృహస్థులంతా పాడు [illegible] కునుకు తీస్తున్నారు.

[illegible] మిలమిలా మెరుస్తోంది.

[illegible] కట్టుకున్న [illegible] 'మంచాలూ, మంచాలూ' [illegible] తగ్గిస్తున్నాడు. [illegible] కావిడి [illegible].

[illegible] వాసిక వేసిన గొడుగులో [illegible] తలుపులుకోసం చూడకుండా వాడిక ఇళ్ళు పూర్తి చేయడానికి తలుపుకొట్టి రోజులకొద్దీ భిక్ష సంపాదించుకుంటున్నాడు.

[illegible] ముఖలింగంగారి అదిగక్కో తలుపు గడియ [illegible] కొట్టాడు.

‘‘తలుపు తియ్యండర్రా! చిన్నబట్టతో ఉన్నాను.’’

[illegible] వంటింట్లోంచి ముందుగదిలోకి కేకేసింది.

‘‘వస్తున్నా!’’ పరుగున వెళ్ళి తలుపు తీశాడు చిరంజీవి [illegible].

‘‘వెధవల్లారా! ఎండబడివస్తే వెంటనే తలుపు తీయాలన్న జ్ఞానంలేదూ? కాళ్ళు మాడిపోయాయ్’’

—పాపం ముఖలింగంగారికి జోళ్ళు తొడుక్కునే అదృష్టం వంటి సుఖంలేదు. పావుకోళ్ళు వేసుకుంటే వింతగా చూస్తారు ప్రజ. రోజు జోళ్ళైతే కాళ్ళు మరదప్పుట్టడం, పాచిపోవడం, డాక్టర్లు ఎలక్ట్రీషియన్ ఇత్యాది బాధలతోపాటు పదో పాతికో మందులకి ఖర్చు.

మళ్ళా మరోసారి చెంబుడు నీళ్ళతో ముఖమూ కాళ్ళూ కడుక్కుని మడిపంచ కట్టుకుని పీటవాల్చుకు కూర్చున్నాడు ముఖలింగం.

[illegible] వీధివాకిట్లో కిటికీలో కూచుని రెయిలు ఆట ఆడుకుంటున్నారు.

‘‘అమ్మా! బిచ్చ వెయ్యండమ్మా!’’

కిటికీలోంచి చూశాడు చిరంజీవి.

‘‘అమ్మా! బూచి’’

—[illegible] తలుపు జేరవేశాడు.

‘‘ఏమా చూస్తున్నా బూచిని...’’

—లోపలే మంగతాయారు అడిగింది అనునయంగా.

‘‘అమ్మో! సంచిలో వేసుకు పట్టుకుపోడూ!’’

రోగిష్ఠిదాన్ని బాబూ! పిడికెడు గింజ లొడెయ్యండి, గంజి కాచుకుంటా!’’

‘‘వెళ్ళెళ్ళు, పనోకనోలేనట్టు’’ ఒక ఇల్లాలు కసిరి కొట్టింది.

[illegible] నాలిక పిడచకట్టుకుపోతోంది.

దాహం! దాహం!

కాసిని నీళ్ళైనా పోస్తే బాగుణ్ణు.

మున్సిపాలిటీ కుళాయివేపు జాలిగా చూసింది. మొండి చెయ్యిలా బుర్రలేని గొట్టం.

సాయంకాలం గంటతప్ప మరి పడదు. పళ్ళీ సాయంకాలం వరకూ అంతే. ఎక్కడా నీటి తడైనా లేదు.

సిమెంటు దిమ్మా, చప్టామాత్రం మన్నగా ఉన్నాయి. దిమ్మ

వెనకాల విత్తైన గోడమధ్య సన్నగా పాలరాయిమీద కొట్టవచ్చినట్టు కనపడుతున్నాయి అక్షరాలు.

బిచ్చగత్తె తెరిచిన వాకిళ్ళకోసం చూస్తోంది.

తలుపులు ఆన్నీ వేసే ఉన్నయ్.

కిటికీలోంచి పిల్లలు కనిపించారు.

"పాపా! కాసిని నీళ్ళు పొయ్యవూ! బాబూ, పేనం కడబంటి పోతుంది. బుక్కెడు నీళ్ళొయ్యవా! మాతల్లే, మాతండే!"

బూచి మెడలో ఇత్తడి విశ్వనంకే చూస్తున్నాడు తలుపు సందులోంచి బాబు.

కిటికీదగ్గరగా వచ్చి మళ్ళీ అడిగింది బిచ్చగత్తె.

లోపల భోజనానికి కూచున్న ముఖలింగానికి కోపం వచ్చింది,

"వెధవపోరు! వెధవపోరా అని. పిల్లల్నిటు పిలువ్. తలుపు తెసిఉంటె ఇదేగోడవ."

"ఒరేయ్, తాతగారు దెబ్బలాడుతున్నారు. తలుపులువేసి లోపలకు రండి."

కోమలవల్లి వెంటనే భర్త తాఖీదుని దహోత్రులకందజేసింది.

"బాబూ, బుక్కెడు నీళ్ళు...కళ్ళు పేలిపోతున్నాయి."

నడుం కిందనుంచి పిక్కలమీదివరకూ వింతైనా గుడ్డారు. పిదనొక జాకెట్టులాంటి చాలీ చాలని రవిక.

క్లాస్ ఎగొట్టి ఎండవేళ నిద్రపోడానికి ఇంటికివస్తున్న కాలేజీ కుర్రాడు బిచ్చగత్తెవైపు చూశాడు. హిందీసినిమాలో క్లబ్‌డాన్సర్ కాస్ట్యూమ్స్, టూపీస్‌డ్రెస్ ఇది చూసే డిజైన్ చేయబడిందేమో ననుకున్నాడు. డిజైనర్ నిజజీవితంలో ఏదీ చూడకుండా, ఏ నమూనా లేకుండా ఎలా డిజైన్ వెయ్యగలడు మరి!

విమెన్స్‌కాలేజీ అమ్మాయి అటే వస్తోంది.

వింతైన ప్రగాఢావంచేసి బిచ్చగత్తె కింద పడిపోయింది.

"అమ్మమ్మ, బూచి కిందపడిపోయింది."

—పాప లోపలికి దౌడుతీసింది.

కాలేజీ విద్యార్థిని అలా నుంచుండిపోయింది.

మూడు గజాలదూరంలో కిందపడి వింతగా అరుస్తోంది బిచ్చగత్తె —

ఆమె బిగువునే చూస్తోంది విద్యార్థిని.

వీళ్ళేం తింటారనీ, ఇంత బిగువుగ ఉంటారు? మూడేళ్ళ ప్రయత్నం చేస్తోంది, వివరం చెదిలె అ చిత్కా. ఏం ప్రయోజనం? కిందకు చూసుకుంది అందుకే తన వంక ఎవరూ చూడరు. పక్కా వాళ్ళ మేనల్లుడు, అదే అటూపోర్షన్లో...ఒక్కడే ఉన్నాడు ఇంట్లో. తన ఇంట్లోనివాళ్ళూ ఎక్కడికో వెళ్ళారు. రాత్రివేళ పిండారబోసి నట్టు వెన్నెల. పట్టెమంచంమీద తెల్లటి తలగడమీద తలపెట్టుకుని పడుకుంది. అసలు తనవంకైనా చూడకుండా అటువైపు మరో మంచంవేసుకుని పక్కన టెబుల్‌ల్యాంప్ పెట్టుకుని పుస్తకంలో మునిగి పోయాడు.

ఛీ! తన బ్రతుకు వ్యర్థం.

అటుపక్కనుంచి డాక్టరుగారి దగ్గర ప్రత్యేక సలహాకోసం రిక్షాలో వస్తున్న నగలవ్యాపారి అటుపోతున్న రిక్షావాడిని ఆపేశాడు. "డాక్టరుగారు మళ్ళీ ఇంటికి వచ్చేస్తారు. తొందరగాపద.

రిక్షావాడు రిక్షాదిగి పక్కనుంచి బండి లాగుకుపోయాడు. బిచ్చగత్తె వింతకేకలు గుండెల్లో దడపుట్టిస్తున్నాయ్.

చుట్టూ ఒక గుంపు చేరింది.

"నీళ్ళు! నీళ్ళు!"

అదరాబాదరా అటువచ్చిన ఒక యువకుడు.

"నీళ్ళు!" ఎన్నో గొంతులు.

ముఖలింగంగారు తలుపు తెరిచారు.

"నీళ్ళు కావాలి మాష్టారూ!"

"నీళ్ళెక్కడివి? సాయంకాలంవరకూ పంపురాదు. నూతిలో నీళ్ళు అమ్మాయి బట్టలు ఉతకడానికి తోడేసింది!"

"పోనీ తోడుకోమందురూ!" కోమలవల్లి మెత్తబడింది.

"ఎవరు తోడుతారు?"

"నేవెళ్ళి తోడుకువస్తా" లోపలకెళ్ళి బాల్చీనిండా నీళ్ళతోడుకు వచ్చి బిచ్చగత్తెమీద దిమ్మరించాడు.

బిచ్చగత్తె మెల్లగా కదిలింది.

"ఇంకొక్క బకెట్టు!" గుంపులోంచి ఉచిత సలహా.

పిల్లుకుచాక్కా ఆసామీ గుడ్లప్పగించి చూస్తున్నాడు.

తను బొంబాయినించి తెప్పించుకున్న పుస్తకం కళ్ళముందు మెదిలింది.

అబ్బ! ఎంతపొంకం! తన పుస్తకంలోని నూటఒక్క బొమ్మ ల్లోనూ ఇంత పట్టైన దెక్కడాలేదు.

మరో బాల్చీ, మరో బాల్చీ...

సంతలో మనుష్యులు ఉప్పుడు పడేస్తున్నారు.

పావలా, పదిపైసల్లా, ఐదుపైసల్లా, అర్ధరూపాయీ...

సంపుస దూరంనుంచి చూసిన ఐస్‌క్రీం అబ్బాయి గబగబా అటు వచ్చాడు.

ఉప్పుగొత్తైపట్టా పేరిన చిల్లర చూసి కళ్లు మిటకరించాడు.

"అబ్బ! రోజంతా ఎండలో సచ్చి అయిస్‌క్రీం అమ్మితే సాయంకాలానికి ముప్పావలా ఇవ్వడానికి షావుకారు సావుగంటు గునుస్తాడు".

మరోపావలా, మరో అర్ధరూపాయి...

మద మీద లెక్కపెడితేనే ఆరున్నర...తను వారంరోజులు తిరిగినా రాసంత...

ముఖం చిట్లించే ముఖలింగం బిచ్చగత్తెవైపు చూస్తున్నాడు.

"రండి లోపలికి...కోటివిద్యలూ కూటికోసమే. వెధవవేషాలు పెళ్ళలా ఉంది చూడడానికి, దీనికేం జబ్బు!"

తలుపు ధడేలున వేసింది కోమలవల్లి.

నిదురుంటి మీనాక్షమ్మ భర్తను జాగత్తపెట్టుకుంది.

"మీకింకా చిన్నతనం పోలా! ఏమిటా మాపు"—చిన్న సణుగు సణిగింది మరో ఆవిడ. తనకంటే ఎత్తరి, అజాను బాహువూ అయిన భర్తని చేతితోలాగే ధైర్యమూలేక, శక్తిచాలక తనుమాత్రం లోపలికి వెళ్ళిపోయింది.

"వెధవ ముండలకి తెలివితేటలకి లోపంలేదు"-పూర్వసువాసిని వెళ్ళిపోయింది.

చోద్యం చూడడం పూర్తయ్యింది.

గుంపు పలచబడిపోతూంది.

స్పృహలేని బిచ్చగత్తె, మొండి చెయ్యి, కుళాయిదిమ్మా, తంత్రేలు డొక్కూ ఇవే మిగిలాయి.

వైద్యవిద్యార్థి అటు వచ్చాడు.

ఇది ఏ రోగలక్షణం? ఎకడమిక్ ఇంటరెస్ట్ ముంచుకొచ్చింది. మెడిసిన్ ప్రొఫెసర్ వల్లించుతుండగా మింగేసిన నాలుగు ముక్కలూ నెమరు వేసుకున్నాడు...పెటిట్ మాల్. గ్రాండ్ మాల్, ఎపిలెప్సీ, వాసోవేగల్ ఎటాక్. ఇడియోపథిక్ కాజెస్.. ఓ సిగరెట్టు కాల్చుకోవాలనిపించి జేబులు తడుముకుని పెద్ద పెద్ద అంగలేసూ ముందుకు సాగాడు.

బాల్చీతో నీళ్లు తీసుకొచ్చిన యువకుడుమాత్రం మిగిలాడు. అంతా వెళ్ళిపోతుంటే తెల్లబోయి చూస్తూ.

ఎదురుగా కారు! ప్లస్ గుర్తు.

ప్లస్ అంటే చేర్పు! చేర్చడమే డాక్టర్లకి గుర్తు.

కారు ఆగిపోయింది. తోలేవాడు మనిషైతే చూస్తూ మనిషి మీదనుంచి ఎలా తోలేస్తాడూ?

"డాక్టరుగారూ! డాక్టరుగారూ! దయచేసి ఈమెనోసారి చూడండి," ఆవేశంగా అన్నాడు.

—ప్రొఫెషనల్ ఎథిక్స్-అనే వృత్తిపరమైన నడవడిక సూత్రాలు—ప్రొఫెసర్ ఇచ్చిన లెక్చర్ ఎందుకో గుర్తొచ్చింది డాక్టరుగారికి.

ఒకటే ఆరా మనుషులింకా అక్కడ ఉన్నారు. ఆ వీధిలో తన పరువేం కావాలి? డాక్టరు మంచిమనిషి అనిపించుకోకపోతే తన దగ్గరకు అంతమంది ఎలావస్తారు?

తలుపు తెరిచి దిగారు డాక్టరుగారు.

రోడ్డుమీదే స్టెతస్కోపుతో ఆమె గుండెనోకసారి పరీక్షచేసి నాడి చూసి, కనురెప్పకిందచూసి నోరువిప్పబోయి ఆగిపోయారు.

"ఈమెకు ఆక్సిజన్ ఇవ్వాలి. తొందరగా ఆస్పత్రికి చేర్చండి. నిముషాలు చాలా ముఖ్యం. పెద్దాసుపత్రికి తీసుకుపోండి."


"డ్రైవర్ కారు బ్యాక్ చెయ్యి!"

కారులోకెళ్లి కూచున్నారు.

తలుపు ధడేలున మూసుకుంది.

ముఖలింగంగారు మడిపంచె ఇప్పేసి లుంగీ చుట్టుకున్నారు. "అబ్బ! ఈ వెధవ పూతిక లొకటి. గొప్ప చికాకు" లుంగీ దులుపుకుంటున్నారు.

వీధి నిద్రపోయింది.



నే నెరిగిన మల్లంపల్లి శర్మగారు

శ్రీ తిరుమల రామచంద్ర

1923లో భారతి మాసపత్రిక రెండు రంగు బొమ్మలతో, వ్యాసాలతో, కవితలతో వచ్చేది. దాని మొదటి సంచికలో "రంగనాథ దేవాలయము" అనే వ్యాసం చూచాను. నా జన్మ స్థలం మా ఊరికి చేరువలోని కమలాపురం. విజయనగరరాజులు గజాల కోసం గుర్రాలు పెంచేవారు. మా స్వాతి చెరువులో అందుకే దానికి కమలాపురం అని పేరువచ్చిందట. ఆ ఊరి చుట్టూ పాడుపడిన దేవాలయాలే. శిథిలమైన రామాలయాలే. ఆ దేవాలయాలపై ఉత్సుకతతో ఆ వ్యాసం చదివాను. మన సంస్కృతికి, విజ్ఞాన ప్రగతికి కళంకమా, ధర్మప్రచారానికి దేవాలయాలే ఆధారాలని, ఇంకా ఏవేవో విషయాలు దానిలో ఉన్నాయి. నాకు సరిగా అర్థంకాకపోయినా, సారాంశం తెలిసింది. దానిని వ్రాసినవారు ఎవరా అని చూచాను; శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ అని వుంది. మరొక సంచికలో "కృష్ణదేవరాయలు" అనే వ్యాసం చూచాను. నాకు మరింత అభిమానం కలిగింది.

ఆ ఉత్సుకతతోనే మరొక సంచిక చూచాను. దానిలో "ప్రమద ప్రబోధము" అని ఒక మాలిక పడింది. పేరు మల్లంపల్లి సోమశేఖరశర్మ. నాకు చాలా కోపం వచ్చింది. కోపంలో చదివాను. నిక్కమైన మాలిక కవితాపరుడైనా! ప్రబంధాల బంధాల పర్యవేక్షణలేనా? చూడండి:

> పిల్లకాలు చల్లులు పెంచిపుచ్చ దోడిగా
> [illegible] పరుమొగ్గ చెన్నమీర
> మొలక నవ్వుల మొగ్గలు తొలకరించు
> [illegible] క్రొంగ్రొత్త కూర్పుతోని
> పదవె తుమ్మెద ఏ వంట వండెనేమొ."

ఈ విధంగా సాగింది గీత మాలిక. కవిత ఎంతో బాగుంది. ఇట్టే ఆయన కవితనే చేపట్టివుంటే గొప్పకవి అయ్యేవారు. అవార్డులు రివార్డులూ పొందేవారేమో! కాని మన అదృష్టం. ఆయన చరిత్ర రంగంలో పడ్డారు. తెలుగుదేశానికి అపూర్వమైన కానుక ఇచ్చారు.

తర్వాత పదేళ్ళకు 1933లో ఆంధ్రపత్రిక కార్యాలయంలో విజ్ఞాన సర్వస్వం సంపాదకులుగా ఆయన వున్నప్పుడు ఆయనను చూశాను. కొంచెం చనువు ఏర్పడిన తర్వాత, ఆయన భ్రమర ప్రబోధంపై నాకు కలిగిన కోపం సంగతి చెప్పాను. ఆయన చాల ఆనందించినారు. మందహాసంచేసి, "మీరు చాలా పొరపాటుపడ్డారు. కుతుబ్‌షా గోలకొండ సంస్థానంలో ఏమి జరుగుతున్నదంటే? కవిపుత్రకాయుడు సిరిసంపదనూ చేసినాడు, స్వరాలు ప్రక్కనేవారు. ఏ రాజు ఎక్కడ, ఎందుకు, ఎప్పుడు, ఎలా, దేనితో ఏమిటి? ఏ రాజుకు ఎందరు రాణులు వుండేవారు? — అని అంటారు జనం. కవి తనను తాను కోరిన ఊహాలోకాలలో తిరుగు వెళ్ళాడు కదా అని జనం అనుకుంటుంది" అన్నారు.

"మరి మీరు కవితను ఎందుకు వదిలారు" అని ప్రశ్నించాను. "కవిత పిచ్చి వారికి ఆనందం!" అన్నారు ముక్తసరిగా. కాని, నేను మాత్రం గట్టిగా చెప్పాను, "కాదు, మీరు ఉద్వేగ పూర్వకంగానే చరిత్రలో అడుగుపెట్టారు" అని.

'శారద' సంవత్సరాది పత్రిక ఆగిపోయింది. భారతి అనే పత్రికలో వచ్చింది 1924లో. ప్రారంభ సంచికలలోనే చాళుక్యరాజుల శిల్పాలు ప్రారంభమయ్యాయి. ఈ శాసనం గుంటూరు జిల్లాలో దొరికినట్లు ఫ్లీట్ తెలిపారు. ఇండియన్ యాంటిక్వెరీలో ప్రచురించారు. ఫ్లీట్ దీనిని తమిళభాష ఉన్నట్టి తమిళ శాసనాలలో చేర్చారు. ఈ శాసనం విజయాదిత్య భట్టారకుని కాలంనాటిదని (718–751) అని భావించారు; కాని, శర్మగారు కాలనిర్ణయాధారాలు లేనందున శాసనం సరైంది కాదని అంటున్నారు. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు దానిని పరిశోధించి అది తెలుగు శాసనమని నిర్ణయించినారు. నేటికి దీని పూర్తి అర్థం తెలియదు.

శ్రీ శర్మగారు 1922లో వెలువడిన రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచికలో "ప్రాచీనాంధ్ర భాషా స్వరూపము" అనే వ్యాసంలో దీని పదాల అర్థ చర్చ చేశారు. దానిపైన 1924లో భారతిలో గురువర్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు కొన్ని అభిప్రాయ భేదాలతో అర్థ నిర్ణయం చేశారు. అర్థాలసంగతి ఎట్లా వున్నా, అప్పుడు ప్రధానంగా ఒక అక్షరంపై వారిద్దరి చర్చ కేంద్రీకృతమైంది — ఆ అక్షరం ఱ అనేది. ఒకప్పుడు తెలుగులోవుంది, మధ్యకాలంవరకు కన్నడంలోనూవుంది. ప్రస్తుతం తమిళంలో మిగిలిపోయిన అక్షరమిది. ఇది మన భాషలో ర, ద, ల, ళ లుగా మారింది.

కోటి=కోళి=కోడి; నటి=నడి=నళి లాగ ఈ ఱ అక్షరంను గా పఠనా అని శ్రీ శాస్త్రిగారన్నారు. కాని, శర్మగారు, అది ఱ గానే పఠనా అని పది కారణాలు చెప్పారు. ఇవి, ఒకటిగాక రెండు పూర్ణానుస్వారాలు పక్కన పక్కన పెట్టినట్లో, రెండుకోడిపుట్లు నిలువుగా పెట్టినట్లో. రెండు బండిచక్రాలు పక్కప పక్కన ఇరికించి పెట్టినట్లు వున్నా, వీటికి ప్రధాన భేదం అడ్డగీతగాని, నిలువుగీతగాని వుండదు బండిరకు గీత నిలువుగానీ, అడ్డగానీ లిప్తక కనిపిస్తుంటుంది, ఱ కు వుండదని చెప్తుతూ ఎన్నో ఉదాహరణలు ప్రాచీనమైన శాసనాలనుండి ఇస్తూ వాదించారు. చిలుంబనారు, అవాఱు, అనేవాటిలోని ఒకటివేరు అ–ప్పినవారు, తాఱు మున్నా, చోళ మహారాజు వంటి పదాలలోని ఱకుగల భేదం—చూపారు. ఈ ఱను డగా చదువరాదనడానికి ఆ వున్న శాసనాలలోని పెరుమాడ్లు, దేవఱ్ఱ వంటి పదాలలోని ఱ స్పష్టంగా, ఱకు భిన్నంగావుండడం చూపారు. కఱుట అనేది కఱు శబ్దం సప్తమీ విభక్తి రూపమని, ఇలా ఎన్నో అనుబంధ విషయాలు తెలిపారు; విమర్శ, ప్రతి విమర్శ, ప్రతిసమర్థనార్థం మొదలయిన వ్యాసాలలో ఇంత వ్రాసిన, పొరపాట్లు సవరించుకొనడానికి ఎప్పుడూ సిద్ధమేనని వినయంగా వారివ్యాసాలు ఉపసంహరించారు. ఈ వాదంలో ఆయన శాసన పఠన పారీణత వ్యక్తమయింది.

నాకు తెలిసిన సమోవృద్ధులైన శాసన పఠితలలో ఉత్తరాన అగ్రగణ్యులు కె. పి. జయస్వాల్, రాహుల్ సాంకృత్యాయన్, దక్షిణాన ప్రభాకరులు, శర్మగారు. నా తరం వారిలో ప్రస్తుతం వున్నవారు గడియారం రామకృష్ణశర్మ. అయన వినయాదిత్యుని సత్యపాడు శాసనాన్ని పరిష్కరించి, ప్రచురించినందుకు ఎప్పటికీ చిరుదే ఇవ్వవచ్చు. అయన లిపి భాషా చరిత్రాది పాండిత్యానికి అతని పరిష్కారం నికషోపలం. తర్వాత ఈ రంగంలో ఏకాంగి వీరులుగా పరిశ్రమిస్తున్నవారు మిత్రులు శ్రీ పి. ఎన్. శాస్త్రిగారు. పురాతత్త్వశాఖలోని డాక్టర్ రాయ పోలు సుబ్రహ్మణ్యం, శ్రీ ఇంగువ కార్తికేయశర్మ. శ్రీ పరబ్రహ్మశాస్త్రి మున్నగువారున్నారు. శాఖా చంక్రమణం చేశాను.

శర్మగారు భారతీయచరిత్ర, వాస్తుపులను గురించి, ఆంధ్ర దేశ చరిత్రనుగురించి, బౌద్ధాన్నికూడాకొన్నివందల వ్యాసాలు వ్రాశారు. అమరావతినిగురించి అదృశ్యంగాయున్నవి నా లెక్కలో అన్నీ దాదాపు 30 వేలపుటలు.కొన్నివందల శాసనాలు ప్రచురించారు. ఒక్క భారతిలో ప్రచురించినవే రెండువందలుంటాయి. తెలుగుభాషా సమితి విజ్ఞాన సర్వస్వం సంస్కృతి సంపుటాలు రెండు ఆయన అశదృశమైన ఈవి. కాని వారు చరిత్ర తథాగతులుగ ఇచ్చినవి మూడురత్నాలు. తథాగతుడంటే సత్యమార్గంలో వెళ్లిన వారని అర్థం. అయన చరిత్రలో సత్యమార్గంలో వెళ్లారు గనుక చరిత్ర తథాగతుడన్నాను.

ఈ శతాబ్దంలో మొదటిది "హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్డం." అని రెడ్డిరాజుల పరిపాలన చరిత్ర మనకున్నది. ఇందులో రెడ్డిరాజుల సంగావిధమేకాక, ఆనాటి జన జీవితాన్ని శాసనాలు, కవితలు, సాహిత్యం ఆధారంగా వివరించారు.

(2) రెండవది "ది హిస్టరీ ఆఫ్ ఈస్టర్న్ చాళుక్యాస్ ఆఫ్ ది ఆంధ్ర దేశ్" ఆంధ్ర చరిత్రలో నిత్యపారాయణం అదిది.

మల్లికార్జునపూర్ దండనాయకుని కాకతీయ సామ్రాజ్యం నిష్పన్నమైంది. నాయంటుల వ్యాధిగాలుచ్చి మహమ్మదీయులకు సాలిపోయింది నరసాపురంగా పాలించసాగినారు. ఈ ముస్లిములను దేశాన్ని ఉద్ధరించినవారు ప్రోలయ నాయకుడు, అతని తమ్ముడు కాపయనాయకుడూను. శర్మగారు వీరిని గురించి 1929 లో రెడ్డిరాణి సంచికలో ఒక వ్యాసం మూలాయనా వ్రాశారు. కాని తగిన ఆధారాలు దొరకలేదు. కాకతీయులకీ సంబంధం తెలియలేదు. శ్రీ ప్రభాకరులు శృంగారశ్రీనాథంలో ప్రస్తావించవలెనని చెప్పి కలువచెఱు శాసనం ఆధారంగా అయిన ఈ సిద్ధాంతంచేశారు. ఇటీవలగా అదృష్టవశాత్తు విలస తామ్రశాసనం దొరికింది. ఇది 14 రేకుల శాసనం. ప్రోలయనాయకుడు అన్నయ అనే బ్రాహ్మణునికి గోదావరి లోని విలస అనే గ్రామాన్ని దానమిచ్చిన శాసనమిది. 1325–1336 మధ్య ఇది ఇవ్వబడివుంటుందని నిర్ణయం. ఇది సంస్కృతంలో చక్కని కావ్యంగా వున్నది.

ఈ శాసనం దొరికిన గాథకూడ అపూర్వం. ఇది ఒక విశేష స్థలం తవ్వుతుండగా దొరికింది. దీనిని ఒక వ్యక్తి రెండుగాపంచి, వరణంగారు పంచుకున్నారు. వరణంగారి భాగం మొదటిది నడుమ చరిత్రభాగం వున్నట్టిది. ఇది శర్మగారికి చేరిద్వారా చేరింది. తక్కిన నడు రేకులూ దొరికివుంటే బాగుండేది. కాని, నాటి ఆ వైద్యుడు తెంబుల పళ్ళేలు చేయించుకున్నాడన్నారు.

ఈ మొదటి నడు రేకుల విషయాన్ని ఆరు భాగాలుగా విభజించవచ్చు. 1) మొదటదేవత స్తుతి, 2) త్రిలింగదేశవర్ణనం, 3) కాకతి ప్రతాపరుద్రుని స్వర్గాంతరం, అతని పరాజయం, దేశం యవనాక్రాంతంకావడం, 4) త్రిలింగదేశంలో ముసల్మానుల దురాచారాలు; ప్రజల బాధలు, 5) ప్రోలయనాయకుని విజయం, త్రిలింగ విముక్తి. 6) దానం.

ముస్లిం చరిత్రకారులు ప్రోలయను, కాపయనాయకుణ్ణి సైతానులుగా చిత్రించారు కాపయను కాపయా, కాన్యా, కాపు, కాపు రాయ్ ఇత్యాదిగా పేర్లు పెట్టారు ఇంతవరకు చరిత్రకారులు ఈ నాయకరాజుల రాజధాని సంగతి తెలియదు. ఈ శాసనంలో రేకపల్లి రాజధాని అని స్పష్టమయి నది. దీనివల్ల భద్రాచలం

బాబూరావుతో వుంది. ఈ శాసనాన్ని శర్మగారు భారతిలోను, ఎపిగ్రాఫికా ఇండికా 32వ సంపుటంలోను ప్రచురించారు. దీనితో నిజంగానే ఆంధ్ర చరిత్రలో—దక్షిణ భారత చరిత్రలోనే ఒక పెద్ద అధ్యాయం మనకు పరిపూర్ణంగా లభించి చరిత్ర సంపూర్ణమయింది. వారిద్దరూ అన్నదమ్ములని, 72 మంది నాయకులు వారిని కొలిచేవారని స్పష్టమయింది.

(3) మొగల్రాజపురం అర్ధనారీశ్వర శిల్పచరిత్ర. అర్ధనారీశ్వరభావన మనకు కొన్నివేల ఏళ్ళుగా వుంది. గాథా సప్తశతిలో అర్ధనారీశ్వర స్తోత్రాలు రెండు మూడున్నాయి.

అర్ధనారీశ్వర భావనను గురించి కొంచెం వివరణ అవసరం. మన పూర్వులు ఏమి కనిపెట్టినా దానిని దైవదత్తమనో దైవమనో భావించడం అలవాటు. దేహంలో అన్నం జీర్ణమయ్యే పద్ధతిని తెలుసుకొన్న తర్వాత దానిని ఛందోబద్ధంచేసి, నిత్యజీవితంలో మననం చేసుకొన్నారు. అదే విష్ణుసూక్తం.

> "నీలతోయద మధ్యస్థాత్ విద్యుల్లేఖేవ భాస్వర,
> నీవార శూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా
> తస్యా శ్శిఖాయమధ్యే పరమాత్మా వ్యవస్థితః..."

అని. దానినే భగవంతుడుగా భావించారు. అట్లే, ఈ అర్ధనారీశ్వర భావనకూడ, జీవకణంలో స్త్రీ పురుషతత్త్వం సమానంగా ఉంటుందని, అది స్త్రీల గర్భాశయాండాల ప్రభావాన్నిబట్టి స్త్రీ పుం లింగ జననానికి కారణంగా వృద్ధి చెందుతుందని ఆయుర్వేదశాస్త్ర వివరణం; ఈ రహస్యాన్ని కూడా జీవితంలో మిళితం చేసుకొనడానికి ఏర్పడినదే అర్ధనారీ, అర్ధేశ్వర భావన. దీనినే మరొక విధంగా బ్రహ్మ తన భార్యను నోటిలో పెట్టుకొన్నాడని, విష్ణువు రొమ్మున పెట్టుకున్నాడని కథలుకట్టారు. అపూర్వ విషయాలను దైవ కథలుగాను జ్యోతిర్లోక సంబంధంతోను చెప్పడం ప్రతి ప్రాచీన సంస్కృతిలోను ఉంది. ఈ అర్ధనారీశ్వర భావన మన వాస్తుశిల్పాలలో మొదటిసారిగా కనిపిస్తున్నది. బాదామి గుహలలోనని గోపీనాథరావుగారు వ్రాశారు (ఇండియన్ ఐకనాగ్రఫీ) శ్రీ శర్మగారు దానిని కాదంటూ మొగల్రాజపురం గుహలు ఐదింటిలో మూడవదానిలో వున్నది అర్ధనారీశ్వర విగ్రహమని నిర్ణయించారు. మొగల్రాజపురం గుహలలో అస్పష్టంగావున్న ఈ భావన బాదామి గుహలలో స్పష్టరూపం దాల్చిందని, కనుక అర్ధనారీశ్వర శిల్పం మూలం విష్ణుకుండినుల కాలంలో ఐదవ శతాబ్దికే ఒకవిధంగా రూపుకట్టిందని; తర్వాత పల్లవులు, చాళుక్యులూ అనుసరించారనీ జర్నల్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ అండ్ కల్చర్ రెండవ సంచికలో "అర్ధనారీశ్వర ఇమేజ్ ఫ్రం మొగల్రాజపురం కేవ్స్" అని వ్యాసం వ్రాశారు. దీనివల్ల వాస్తుశిల్పాల చరిత్రలో కొత్త వెలుగు కలిగింది.

ఆయన ప్రజా సామాన్యంకోసం తెలుగు స్వతంత్రలో "ఒక రాయికథ" అని పురావస్తువులగురించి వ్రాయడం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1973లో ఆయన సేకరించిన తెలంగాణా శాసనాలను "కార్పస్ ఆఫ్ ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ తెలంగాణా డిస్ట్రిక్ట్స్" అనే పేర 4వ సంపుటంగా ప్రచురించింది.

ఆయన ఔదార్యం పావనోదార గౌదావరివలె అపారం. ఆయన సారస్వతంలో దక్షిణ నాయకుడు తన ఔదార్యంతోనే నా పుస్తకం "మన లిపి పుట్టు పూర్వోత్తరాలు" అంకితం పుచ్చుకొన్నారు... ముద్రించుముందు దానిని వినిపించాను. దానిలో వివాదాలుతీసి సిద్ధాంతాలు మాత్రమే వ్రాయమన్నారు. ఆయన 1891-12-24లో జన్మించారు. 1963-1-7లో అస్తమించారు. ఆయన ఈ 71.5 సంవత్సరాలూ సార్థకమని నా నమ్మకం. సుప్రసిద్ధ చరిత్రకారులు డాక్టర్ నేలటూరి వేంకటరమణయ్యగారి మాటలలో ఆయనను చెప్పడం సముచితంగాను, ప్రామాణికంగాను ఉంటుంది. ఆయన మాటలలో కొన్ని ఇవి :

> "ఉద్యోగధర్మముచేత పరిశోధనకు గడుపు విద్యాధికులవలెగాక శర్మగారికి చరిత్ర పరిశోధనము సహజకళ. శాసన పరిష్కార సుధీమాన విద్య. లిపి శాస్త్రమున వీరితో సమానమైన జ్ఞానము గలవారి సంఖ్య అత్యల్పము. లిపి మర్మవిచారదులగుటచే వెట్టి ప్రాచీన శాసనముయొక్క గుప్తార్థములు వీరికి బట్టబయలు. శర్మగారు సంపాదించి పరిష్కరించి ప్రచురించినన్ని శాసనములను మరి ఎవ్వరును ప్రకటించలేదు" (భారతి రజతోత్సవ సంచిక)

శర్మగారు మరొక గొప్పపని కూడా చేశారు. అది, తన విజ్ఞానానికి తన కుమారుని వారసుడుగా చేయడం. పలువురు పరిశోధకులు తమ కుమారులు డాక్టర్లు కావాలనో, ఇంజనీర్లు కావాలనో ఆరాటపడి తమ పరిశ్రమ తమతోనే పోయేట్లు చేసుకొంటారు. ఆయన అట్లాకాక తన కుమారుడు శ్రీ ఆదిత్యశర్మను తమ దారిలో నడిపించారు. శ్రీ ఆదిత్యశర్మ రాష్ట్ర ప్రభుత్వం ఆర్కియాలజీలో అసిస్టెంటు డైరెక్టరుగా వున్నారు. శర్మగారు ప్రకటించని శాసనాలను ప్రకటించి, ఆయన అసమగ్రంగా వదిలిన చరిత్ర, వ్యాసాలను పూరించి ధన్యులు కావాలని కోరుతున్నాను.

ఆంధ్ర శారదా!

శ్రీ బులుసు వేంకటేశ్వరులు

శ్రీల నెల్ల నిత్య మాలవాలమ్మగు
ఆంధ్ర భూమి యందు నవతరించి
విపుల లోక దివ్య విఖ్యాతిఁ గంటివి
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

అద్భుతంబు తావ కాష్టాదశ పురాణ
దివ్య కావ్య రూప తేజము కదు
శతక నాటక చయ సౌభాగ్యరూపము
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

దేశ భాషలన్ విదేశ భాషల నెల్ల
నిరుపమంబు తల్లి! నీదు సొగసు
నిన్ను సన్నుతించు నిఖిల ప్రపంచము
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

నియమవంతుఁడగుచు భయభక్తులం గల్గి
భారతంబు నీ కుపాయనముగ
నీయఁ గొంత గొంత వ్రాయఁడే నన్నయ్య
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

కొంత మాత్ర మేల కూర్చెనో నన్నయ్య
కడ వయస్సు నందుఁ గడఁగి వాఁడ?
రాచపనుల మునుఁగ వ్రాఁతయే సాఁగదో?
ఆంధ్ర శారదా! మదంబ నతులు.

పట్టు లేదతనికి భారతంబును బూర్తి
గా రచించి నట్టి ఘనత చూడ
నెంతవారికిని అదృష్టంబు ముఖ్యంబు
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

రాజ రాజు కొలువు రమ్యసత్కవి కేల?
ఎవరి నెవ్వరాశ్రయించినారొ
ఏమి జరిగినదియొ కింత వచింపుమా
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

ఎంత మంది భాగ్యవంతులు నీసుతుల్
సుకవి వరులు సకల శుభకరులును
నిరుపమాన భావనిధులు నిత్యులు నైరొ
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

పారమార్థికములు వారి భావములెల్ల
వారి వర్తనంబు పరమ భవ్య
మతుల నియమ ధనులు మతిమంతు లందఱు
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

నీదు దివ్యకవిత నిత్యోజ్జ్వలంబగు
నియమసమితి దాని నేర్చుఁ బ్రోవ
నియమ రహిత మగుచు నిలిచిన దెయ్యది!
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

సత్కవీశ్వరుండు సార్వభౌముని కన్న
మిన్న మణికిరీట మున్న లేక
యున్న నెన్నఁటికిని సన్నుతుం డతఁడౌను
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

చావు తెలిసి లవము నేవేళ దుష్కీర్తి
కనక యుండవలయు జనులటంచు
అల్లసాని పెద్దనార్యు నమృతవాక్కు
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

పుడమి పుట్టి పుట్టి పొరలుచుఁ జచ్చుచుఁ
బుట్టునేల మఱియు గిట్టునేల
పుట్టి గిట్టనట్టి పుంత పోతన చూపె
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

ఆపదలను ధైర్యమభ్యుదయంబున
నోర్పు మన కొసంగె నేర్పుమీఱ
అమరజీవి యైన ఆ భర్తృహరి కవి
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

తపము కలిగి నీతి ధర్మంబులం గని
దైవ కరుణ నంది తాఁ దరించి
పరులు దాటఁజూచు భగవంతుఁడే కవి
ఆంధ్ర శారదా! మదంబ! నతులు

కుందపుష్పవితతి సౌందర్యమున్ స్వచ్ఛ
తయును సౌరభంబు తనరు కవిత
కవిత కాని అన్యకవితలు కవితలా?
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

చదువఁ జదువఁ జదువఁ జవులూరఁ జేయుచు
చదువువారికి వివఁగదియు వారి
కమృతపదము నొసఁగు నట్టిదే సుకవిత
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

జీవితంబు పరమ పావన మౌ నీదు
పాదపద్మ సేవఁ బడయుచుండి
కడపు ధన్య జీవి కవి సార్వభౌముండు
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

పరమ పావనాత్మ భారతీ దేవిరో!
జ్ఞాన సారసూన సర్వగుచ్ఛ
దివ్య దీప్తిరో! నుతింతు! నిన్ను సతంబు
ఆంధ్ర శారదా! మదంబ! నతులు.

తలనొప్పా? చప్పున పోగొడుతుంది!



అమృతాంజన్

తలనొప్పి,
జలుబు
ఇతర బాధలను
నిరపాయంగా చప్పున
పోగొడుతుంది



తలనొప్పి, పళ్ళనొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, జలుబులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచో అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకే లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజన్ 10 ఔషధాలు కలిసినది

అమృతాంజన్ లిమిటెడ్

AM-1138

తెలుగు సాహిత్యంలో అస్తిత్వవాదం

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

వ్యక్తి ప్రవృత్తికీ వ్యవస్థకూ మధ్యగల అంతరము అనాదినుంచీ ఉన్నదే. సమాజంలో ఒకడై ఉంటున్న వ్యక్తి తన ప్రవృత్తిని వ్యవస్థాబద్ధం చేసుకొని ప్రవర్తనను రూపొందించుకోవాలని సమాజం నిర్దేశిస్తుంది. అందుకై రూపొందినవి విద్యాబోధ, ధర్మప్రబోధము, మత ప్రచారము, సంప్రదాయసిద్ధమైన ఆచారాలూ, కట్టుబాట్లు, వంశ గౌరవం, కుటుంబగౌరవం వంటివి. ఆచరణలో వ్యక్తి, వ్యవస్థ నిర్దేశించిన ఆదర్శాన్ని అందుకోలేకపోతాడు. అప్పుడు తీర్పు ఎలా వుంటుంది? ఎలా వుండాలి?

గీతాకారుడంటాడు —

"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్
స్వభావ నియతమ్ కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్"

ఇక్కడ స్వధర్మమంటే వ్యక్తి ధర్మము, పరధర్మమంటే వ్యవస్థ నిర్దేశించే ధర్మము. స్వభావనియతమైన విధంగా వ్యక్తి తన ధర్మాన్ని నిర్వర్తిస్తే దానిలో దోషం లేదనే అంటాడు. ఇది మానవవ్యక్తి యొక్క నైజాన్ని, వ్యక్తిలో పెరుగుదల, వికాసం ఎలా అయితే సాధ్యమో ఆ జీవరహస్యాన్ని తెలుసుకొని అన్నమాట.

అస్తిత్వవాదం (Existentialism) యిక్కడే ప్రారంభమౌతుంది. వ్యవస్థకంటె వ్యక్తిధర్మానికి—అంటే వ్యక్తి వైశిష్ట్యానికీ, స్వేచ్ఛకూ, సహజవికాసానికీ ప్రాధాన్యాన్నిస్తుంది అస్తిత్వవాదం.

కర్కెగార్డ్ (1813–55) యీ వాదానికి మూలపురుషుడు. రాజ్యవ్యవస్థలో, సాంఘిక వ్యవస్థలో, మతవ్యవస్థలో సృష్టిలో మానవుని ప్రతిపత్తిని గురించి మేధావంతులూ శాస్త్రజ్ఞులూ నిర్మిస్తున్న ఊహావ్యవస్థలలో, వ్యక్తి తాదాత్మ్యానికి ప్రయత్నించి, భంగపడి, వ్యక్తిగా ఆత్మవంచనకూ, ఆత్మనైచ్యానికీ పాల్పడ్డం ఆయన గుర్తించాడు. వ్యక్తి మాటలకూ చేతలకూ సంబంధంలేకపోవడం ఆయన గమనించాడు. "The philosepher of system is, as a man like someone who builds a castle, but lives next door in a shanty ... ... the thought of a man must be the house in which he lives or it will be come perverted" ఆలోచనకంటె అనుభూతి ప్రధానం. ఆ అనుభూతి స్వరూపాన్ని చిత్తశుద్ధితో గ్రహించే ఆత్మపరీక్ష ముఖ్యం. మనోవాక్కాయ కర్మల్లో ఏకత్వాన్ని సాధించడమే చిత్తశుద్ధితో జీవించడం (to live authentically) అదే వ్యక్తిగా రూపొందడం (to become a person). వ్యక్తి తన చేతలకు, నిర్ణయాలకు బాధ్యత వహించడం ఇక్కడ కీలకం. వ్యక్తికి ధర్మనిర్ణయం కర్మద్వారా తన అస్తిత్వ వైశిష్ట్యంమీద ఆధారపడాలికాని సిద్ధాంతంమీద, వ్యవస్థమీదకాదు. హేతుబద్ధమైన ఆలోచనమీదకాదు; తాత్కాలికమైన ప్రేరణమీదకాదు. ఇవన్నీ అస్తిత్వానికి ఉపాంగాలేతప్ప ప్రాథమికంకావు. వ్యక్తి అంతరాంతరాల్లోంచీ ఉద్భూతమై, వ్యక్తిని ముందుకు నడిపించే అతని వైశిష్ట్యాన్ని 'అస్తిత్వం' (existence) అన్నాడు కర్కెగార్డ్. ఈ అస్తిత్వ నిర్వచనం ఆయన చేసిందే. ఇటువంటి ఆత్మజ్ఞాన పరమైన అస్తిత్వం మనిషికే ఉన్నది. జంతువులకు లేదు.

కర్కెగార్డ్ ఆస్తికుడు, క్రైస్తవ సాధకుడు. భగవంతుడూ, క్రీస్తుమూర్తీ బయటలేరు. అంతర్యంలో అనుభూతిలోనే ఉన్నారు. భగవదన్వేషణా, వ్యక్తిజీవితమూ ఒక్కటేనని ఆయన అభిమతం. కర్కెగార్డ్ అంతర్ముఖత్వానికి ప్రాధాన్యం యిచ్చాడు.

నీట్షే (1844–1900) వ్యక్తి సంకల్పానికి (will) ఎక్కువ ప్రాధాన్యం యిచ్చాడు. సంకల్పాన్ని అస్తిత్వపు లోతుల్లోంచి దృఢపరచుకోవడంద్వారా వ్యక్తిధర్మానికి భిన్నమైన ధర్మాలను ఎదుర్కొని వాటికి లోబడక స్వధర్మ సాధన చెయ్యడానికి వీలవుతుందన్నాడు. కర్కెగార్డ్‌వలె నిజాయితీకి (antheuticit), స్వయంనిర్ణయత్వానికి ప్రాధాన్యంయిచ్చినా, అంతర్ముఖత్వానికి బదులు కార్యోన్ముఖతను నీట్షే బోధించాడు. సృజనాత్మకశక్తుల ద్వారా వియుక్తి తనదైన ప్రపంచాన్ని వ్యక్తి నిర్మించుకోవాలని ఆయన అభిమతం. నీతి, ధర్మం వ్యక్తి అస్తిత్వానికి సంబంధించిన అభివ్యక్తిమాత్రమే. వాటికి ప్రాథమికమైన విలువలేదు!

ఇరవయ్యో శతాబ్దపు అస్తిత్వవాదుల్లో మార్టిన్ హైడెగర్, యాస్పర్స్, సార్త్రే, కేమూ, పాల్‌టిల్లిచ్, గేబ్రియల్ మార్సెల్, బార్త్, మార్టిన్ బూబర్ ప్రముఖ దార్శనికులు. వీరిలో ఆస్తికులూ వున్నారు. నాస్తికులూ వున్నారు, సార్త్రే నాస్తికుడు, పాల్‌టిల్లిచ్ ఆస్తికుడు. వీరందరూ దార్శనిక గ్రంథాలు వ్రాసినవారు. కాని సాహిత్యపరంగా అస్తిత్వవాదానికి ప్రాభవాన్నీ ప్రాచుర్యాన్నీ తెచ్చిన రచయితలు సార్త్రే, కేమూ. ఇద్దరికీ నోబెల్ బహుమతి లభించింది. సార్త్రే బహుమతిని స్వీకరించలేదు.

సార్త్రే అస్తిత్వవాద దృక్పథంలో ప్రధానమైన అంశం వ్యక్తి స్వేచ్ఛ. సార్త్రే వ్యక్తి హృదయంలోని పారమార్థికాన్వేషణను గుర్తిస్తాడు, కాని యీ అన్వేషణకు గమ్యం లేదంటాడు. గమ్యమని ఊహించుకునే భగవంతుడు ఒక వ్యవస్థ, ఒక భావం, ఒక కల్పన. అందువల్ల అది మానవుని అస్తిత్వాన్నీ, దాని లక్షణమైన స్వేచ్ఛనీ భంగపరిచే ఆత్మవంచన తప్ప మరేమీ కాదంటాడు. అతనిదృష్టిలో అన్వేషణకు సార్థకత కేవలం అన్వేషణే తప్ప మరొకటికాదు. **'Man is a useless passion'** వ్యక్తిలో స్వేచ్ఛ ప్రధానం కాబట్టి, బాధ్యత, నిజాయితీ కూడా ప్రధానం అవుతాయి. నైతిక సూత్రాలు కాని, మానవత్వపు విలువలుకాని వ్యక్తి తన అస్తిత్వంనుంచీ కర్మల్నా సృష్టించుకునేవే! **(Existence precedes essence)**

అస్తిత్వాన్ని మూడు పొరలుగా విశ్లేషిస్తాడు సార్త్రే. **'Being in itself'** తనలో తను; **'Being for itself'** తనకై తను; **'Being for others'** ఇతరులకోసం తను. 'తనలో తను' అస్తిత్వంలో ఏకత్వం, అద్వైతం వున్నది. 'తనకై తను'లో ద్వైతం వున్నది. అంటే తన్ను వేరుగా ఒక వస్తువుగా చూడటం. ఇక్కడ తన్ను గూర్చిన ఆలోచనకు; ఊహకు, కల్పనకు అవకాశం ఉన్నది. ఇక్కడ ఆత్మజ్ఞానానికీ, ఆత్మవంచనకీ కూడా అవకాశం ఉన్నది. 'ఇతరులకోసం తను'లో ఇతరుల దృష్టిలో తన్ను గూర్చిన అభిప్రాయం ఏమి ఉన్నదో దాన్ని ఊహించడంవల్ల, దాని ప్రభావంవల్ల ప్రవర్తనను అలా రూపొందించుకోవటం. ఇక్కడ స్వేచ్ఛపోయి వ్యక్తికి జడత్వం **(becomes a thing)** బానిసత్వం, పరప్రత్యయనేయ బుద్ధివల్ల వినాశం, శైథిల్యం సంభవిస్తాయి. వ్యక్తి **(Being in itself)** తనలో తను స్థాయినుంచీ జీవించినప్పుడే నిజాయితీ, బాధ్యత, స్వేచ్ఛ అనే విలువలు సిద్ధిస్తాయి. సామాజికుడైన మానవునిలో ఈ మూడు పొరల అస్తిత్వమూ ఉంటూనే ఉన్నది. ఎవరూ దాన్ని తప్పించుకోలేరు. ఏది ప్రాధాన్యం వహిస్తున్నదన్న విషయమే కీలకం.

పాల్ టిల్లిచ్ అస్తిత్వవాదంలో మూడు రకాలైన అస్తిత్వ వేదనలను **(Existential Anxieties)** పేర్కొని, వాటికి ప్రాముఖ్యం యిస్తాడు. (1) విధి–మృత్యువు: ఎప్పుడు ఏమౌతుందో అన్న భయం, మృత్యువు తప్పదన్న స్పృహ (2) శూన్యము–విరర్థకత: ఎప్పుడూ ఏదో చెయ్యాలనే ఆదుర్దా, చేస్తున్న దానికి అర్థమేమిటన్న ప్రశ్న (3) పాపము—శిక్ష: చేస్తున్నది తప్పు, పాపం అనే ఆదుర్దా, దానికి శిక్ష ప్రత్యాఖ్యానము అనే భయం. ఈ మూడురకాల వేదనలూ వ్యక్తి అస్తిత్వానికి బంధనాలు. విముక్తిమార్గం, నమ్మకమూ ధైర్యమూ ఒకవైపు వేదనల్ని ఎదుర్కోవటంద్వారా, మనస్సుని భగవత్తత్త్వంవైపు మళ్లించడముద్వారా సిద్ధించే అస్తిత్వమే! అస్తిత్వ వేదనలే ద్వారం తెరిచి భగవత్సాక్షాత్కారం చేయిస్తాయి. వేదనా జన్యమైన నిరతిశయ దైన్యాన్ని **(despair)** ఆకళింపుకొని దానితో తాదాత్మ్యం పొందటం ద్వారా దాన్ని అధిగమించిన మానవ అస్తిత్వం భగవత్తత్త్వాన్ని చేరుకుంటుంది. భగవత్స్ఫూర్తిని ధ్యానించే స్థితి కేవలం మానసికమైనది. భగవద్దైక్యం పొందే అస్తిత్వం మనస్సును అధిగమించి మనస్సు ఆవలే ఉంటుంది. అది అనిర్వాచ్యము. దాన్నిలా వర్ణిస్తాడు టిల్లిచ్:

"It is both the courage of despair and the courage in and above every courage. It is not a place where one can live, it is without the safety of words and concepts, it is without a name, a church, a cult, a theology. But it is moving in the depth of all of them. It is a power of being in which they participate and of which they are fragmentary expression."

పాల్ టిల్లిచ్ దృక్పథంలో వ్యక్తికి ముఖ్యమైనవి ధైర్యమూ, విశ్వాసమూ. వాటిద్వారానే అస్తిత్వ సిద్ధి.

II

ప్రముఖ అస్తిత్వవాదుల వివరణలద్వారా యీ వాదంలో భిన్న దృక్పథాలకు ఎలా అవకాశం వున్నదో గమనించాము. వ్యక్తి వైశిష్ట్యాన్ని గుర్తించి, మానవుల్లో ఒక్కొక్క వ్యక్తికీ అనిర్వచనీయమైన వ్యక్తిత్వం ఉన్నదనీ, దాని అభివ్యక్తి భిన్నంగా ఉండక తప్పదనీ, తద్వారా వ్యక్తి జీవితమూ ప్రవర్తనా వ్యవస్థను వ్యతిరేకించినప్పుడు, వ్యక్తి ధర్మాన్నే ఉత్కృష్టమైన విలువగా అంగీకరించి, వ్యక్తినే సమర్థించడం అస్తిత్వవాద దృక్పథంయొక్క సారాంశం.

ఈ దృక్పథం క్రమంగా విస్తరించి ప్రస్ఫుటమై ఆధునిక సాహిత్యంలో ప్రాచుర్యాన్ని పొందటానికిగల కొన్ని కారణాల్ని పరామర్శ చేస్తాను. వైజ్ఞానిక విప్లవం (Scientific revolution), పారిశ్రామిక విప్లవం (Industrial revolution) వ్యాప్తి చెందడంతో సంప్రదాయబద్ధమైన మతవిశ్వాసాలూ, సామాజిక నియమాలూ సడలిపోయి శైథిల్యం చెందుతూవచ్చాయి. పూర్వయుగంలో మతంలో కాని సమాజంలోకాని వ్యవస్థా దృక్పథానికీ వ్యక్తిదృక్పథానికీ సమైక్యం (integration) విధాయకం. ఆ సమైక్యం విశ్వాసంమీదా, భక్తిప్రపత్తులమీదా, భయంమీదా ఆధారపడినది. దానికి హేతువాదంతో, వ్యక్తియొక్క స్వయం వివేచనతో పనిలేదు. ఒకవేళ ఉన్నా, అటువంటి హేతువివేచన, తర్కం సంప్రదాయానికి విధేయంగా జరగవలసిందే! అట్లా జరగని సందర్భాల్లో ఆ వ్యక్తి సమాజంనుంచి బహిష్కృతుడయ్యేవాడు, లేదా ఆ వ్యక్తి తన ప్రతిభతో సమాజాన్ని ఆకర్షించి, వ్యవస్థను సంస్కరించి, కొత్తబాటలువేసి పూజ్యుడయ్యేవాడు. ఏమైనా వ్యవస్థకూ వ్యక్తికీ భిన్నమైన దృక్పథాలు ఉండ

టానికి వీల్లేదు. వైజ్ఞానికయుగంలో హేతువాదం, స్వయం వివేచన ప్రాముఖ్యం వహించడంవల్ల ఒక వ్యక్తి మనస్సుకూ మరియొక వ్యక్తి మనస్సుకుసంబంధంవున్నా సమైక్యంలేదు. ఆధునిక సమాజంలో మనుష్యుల సంబంధాలు పారిశ్రామిక విప్లవంవల్లా, వాణిజ్య విస్తృతివల్లా మరీ క్లిష్టమై సంకీర్ణం కావడంతో, జీవన విధానంలో వైవిధ్యంతో బాటు పృథక్ భిన్నత్వమూ నిరవధికంగా పెరిగింది. ఈ పరిస్థితిలో జీవితాన్ని గూర్చి ఎవరి విశ్వాసాలూ విలువలూ వారివి అవుతున్నాయి. వాటికి తగినట్లే హేతువులు, వివేచనా, కర్తవ్యమూ ఉంటున్నాయి. ఇప్పుడు జీవితాన్నిగూర్చి సామాజిక దృక్పథానికి ఏకస్వరూపం అంటూ లేకుండా పోతున్నది. ఉన్నంతమాత్రంలో దానికీ వ్యక్తి దృక్పథానికీ సమైక్యం ఏర్పడ్డం అసాధ్యం అవుతున్నది. పైకి ఏర్పడినట్లు కనిపించినా ఆచరణా అనుభవమూ వేరుగానే ఉంటాయి.

నేటి సామాజిక దృక్పథంలో, ఉదాహరణగా ముఖ్య విలువలైన 'ప్రజాస్వామ్యాన్ని' 'మానవ సమానత్వాన్ని' తీసుకుంటే, ఇవి అందరూ అంగీకరించినవే. అయితేనేం! ఈ అంగీకారం కేవలం వివాదాలకు మాత్రమే పరిమితమనీ, ఆచరణలో ఒక్కొక్కవర్గం, ఒక్కొక్క వ్యక్తి వీటికి ప్రత్యేకమైన అర్థాన్ని ఆపాదిస్తున్నారనీ అందరికి తెలిసిన విషయమే! అలాగే సమాజంలో వివాహంవంటి వ్యవస్థగాని, ప్రేమవంటి ఆదర్శంగాని కొలబద్దగా తీసుకుని ఒక్కొక్క వ్యక్తి జీవితాన్నీ ఆచరణనూ పరామర్శించేందుకు పూనుకుంటే ఒకవ్యక్తి వికాసానికి సుఖసంతోషాలకు అవ్యవస్థ లేక ఆదర్శం అవకాశంకావచ్చు. మరోవ్యక్తికి అదే అవరోధమో శాపమో కావచ్చు. బయటినుండి స్థూలంగా అందరి వ్యక్తుల విషయంలోనూ ఒకే కొలబద్దలో నైతికమైన తీర్పుచెయ్యడం చాలసులువు. కాని వ్యక్తి వైశిష్ట్యాన్నీ ప్రత్యేకమైన పరిస్థితులనూ గూర్చిన అవగాహన లేనిదే మన నైతిక దృష్టికి తీర్పుకూ ఏమి విలువ ఉన్నట్లు?

సాహిత్యపరంగా ఒక వ్యక్తి అస్తిత్వానికి ఏ నవలలోనో కథలోనో ఆవిష్కరణ జరిగినప్పుడు మాత్రమే ఆ అవగాహన సాధ్యమౌతున్నది. అటువంటి అవగాహన, దాని ఫలితమైన విశాలదృష్టి, సహనమూ, సానుభూతీ, నేటి సమాజంలో వ్యక్తికీ వ్యక్తికీ మధ్య అవసరమౌతున్నది. ఏమంటే ఈ సమాజంలో పూర్వయుగపు సామాజిక సమైక్యమనఃఫలకము ముక్కలు ముక్కలై, నేడు వ్యక్తులకు ఎవరిముఖం వారి ముక్కలో కనిపించడమే తప్ప యితరుల ముఖాలు సష్టంగా కనిపించే మార్గంలేదు. ఒక వ్యక్తి అస్తిత్వానికి సంబంధించిన విలువలంటూ ఏవో ఉండవచ్చు అనే దృష్టి ముఖ్యమౌతోంది. ఒకవేళ సానుభూతిద్వారా ఆ వైయక్తికపు విలువల్ని గ్రహించే ఓపిక, ఆకాంక్ష లేకపోతే, కనీసం అవతలి వ్యక్తిని వ్యక్తిగా గౌరవించే దృక్పథమైనా నేడు అవసరం. సమాజం మారింది. జీవితంలో వైవిధ్యం ఎంతోఉన్నది. వ్యవస్థ గుర్తించిన జీవితమార్గాలే తప్ప తక్కినవి ఉండటానికి వీల్లేదనే మొండిపట్టుపట్టడంవల్ల సాధించేది ఏమీలేదు. ఇతరులను బాధపెట్టడమూ, తమ్ముతాము బాధపెట్టుకోవడమూ అవుతుందే తప్ప అది శాంతి మార్గమూ కాదు. బాధావిముక్తి మార్గమూ కాదు అస్తిత్వవాదదృక్పథంలో నేటి సమాజానికి ఉన్న అవసరం యిదే!

III

తెలుగు సాహిత్యంలో అస్తిత్వవాద దృక్పథం అభివ్యక్తమైన రచనల్ని పరామర్శించేముందు సార్త్రే రచించిన ఒక కథను ఉదాహరిస్తాను. ఈకథపేరు 'సాన్నిహిత్యం' (Intimacy) కథలో భార్యాభర్తలు. ఇద్దరికీ చాలా అన్యోన్యం. భర్త నపుంసకుడు. కాని వారి అన్యోన్యానికి యిదేమీ అడ్డురాదు. భార్యకు భర మీద ఎంతో ఆప్యాయత, ప్రేమ, జాలి. ఒకరినివిడిచి ఒకరు ఉండలేరు. ఈ సన్నివేశంలో భార్య స్నేహితురాలు ఆమెని విమర్శిస్తుంది. భర్తను వదలి తనకు తగిన మగవానితో లేచిపొమ్మని ప్రోత్సహిస్తుంది. జీవితాన్ని వ్యర్థంచేసుకోవద్దంటుంది. భార్యాభర్తలమధ్య ఒక చిన్న కలహం మూలంగా భార్యవెళ్లిపోతుంది. వివాహానికి మూలమైన శారీరక సంబంధం భార్యాభర్తలమధ్య లేకపోవడంవల్ల భార్య మరో పురుషుణ్ణి వరించడం సమర్థనీయమే! అది చట్టమూ, సమాజమూ అంగీకరించే ధర్మమే. కాని కథలో తన వేరే కావాలో ఆలోచించుకున్న ఆ భార్య చివరకు తన భర్తదగ్గరకే వచ్చివేస్తుంది. ఇక్కడ ఆమె భార్యగా కాక, స్త్రీగా కాక, విశిష్టమైన వ్యక్తిగా, చేసుకున్న నిర్ణయం మనకు గోచరిస్తుంది. వ్యక్తి ధర్మం జయించింది. తెలుగులో యిలాంటి రచయిత, వివాహవ్యవస్థమీద దండెత్తిన రచయిత యిలాంటి కథ వ్రాయగలడా? ఊహించండి. మన సంఘంలో వ్యవస్థా ధర్మమే ప్రాతి పత్యం కావడంవల్ల. పాతివ్రత్యానికంటే 'సెక్స్' మానవతా సహజ ధర్మం కాబట్టి ఆ భార్య వెళ్ళిపోయిందనడమే చలం కథ ధ్యేయం అవుతుంది; ఎందుకు చెప్పవలసి వస్తుందంటే 'సెక్స్' సంబంధాల్లో 'స్వేచ్ఛ' అనే వివాదాన్ని తన రచనల్లో మొదటినుంచీ చివరి దాకా ఉద్యమంగా ప్రచారంచేసిన చలం, రొమాంటిక్‌వాదీ, సంస్కర్తా తప్ప అస్తిత్వవాది కాదు. ఆయన సెక్స్ అనే సిద్ధాంతాన్ని చూచాడు. దాన్ని అందరికీ అన్వయించాడు కాని వ్యక్తి వైశిష్ట్యంలోగల భిన్నత్వాన్ని చూడలేదు. సమాజంలో మతం, నీతి, సంప్రదాయం, నిర్దేశించిన వ్యవస్థా ధర్మంకంటె మానవత్వం ప్రధానమనేది ఒకమెట్టు. కాని యీ మానవత్వం 'సెక్స్', 'ఆకలి'వంటి ఒక సామాన్య లక్షణాన్నో, ఒక సిద్ధాంతాన్నో ఆధారం చేసుకున్నది మాత్రమే. దానికంటె వ్యక్తి అస్తిత్వ వైశిష్ట్యం ముఖ్యం అంటుంది అస్తిత్వవాదం

ఆ వైశిష్ట్యం ఏ రూపంలోనైనా ఉండవచ్చు. అది స్వమనస్సును సమర్థించేది కావచ్చు, వ్యతిరేకించేది కావచ్చు!

1947 ప్రాంతాల వెలువడిన 'అల్పజీవి' (రా. వి. శాస్త్రి) నవలలో అక్కడ సుబ్బయ్య మనస్తత్వ చిత్రణలో ఉన్న పాత్రలు రచయిత సృష్టించినా, ఆ పాత్రలోని వ్యక్తి వైశిష్ట్యం, ఆ భావాల చిత్రణ, అస్తిత్వవాదాన్ని స్ఫురింపజేస్తాయి. సార్త్ర్ వ్యక్తి జీవితంలో అస్తిత్వపు రహస్యాన్ని గ్రహించే క్షణం మెలకువగా వ్యక్తి స్వాతంత్ర్యాలవంటి విశిష్టమైన అనుభవం ద్వారా పునర్జన్మ పొంది తనదైన జీవితాన్ని నిర్మించుకుంటాడు అంటాడు. భయంతో జీవించే ఎన్నో సుబ్బయ్యల్ని సుబ్బయ్య అనే పాత్ర ద్వారా ఈ నవల చూపిస్తుంది. బలవంతంగా రక్తంతో తడిసిన ప్రామిసరీనోటుమీద సంతకం చేయిస్తాడు. చదివిన సన్నివేశంలో సుబ్బయ్య భయం తార స్థాయినందుకుని కొన్ని క్షణాలు తను చచ్చిపోతున్నానని వ్యక్తిత్వపు పచ్చినంత అనుభూతికి లోనవుతాడు. ఇంటికి వచ్చిన తర్వాత భార్యతో నిజం చెప్పలేక, అబద్ధం చెబుతూ, ఒక గాఢమైన బాధకు లోనవుతాడు సుబ్బయ్య. తన అస్తిత్వపు సత్యాన్ని ఎదుర్కొని గుర్తించినట్లు సూచిస్తాడు రచయిత—

"చస్తున్నాను బాధపడుతున్నాను
చస్తూ బాధపడుతూ అబద్ధాలాడుతున్నాను
చావబోతూ అబద్ధం చెప్పేను
చెప్పేను అబద్ధం చెప్తూ చెప్తూ చస్తాను
చెప్పేది అబద్ధం. చావబోయేది నిజం
చావేకాదు ఈ బాధకూడా నిజం
నిజంచుకున్న నిజం చావుకున్న నిజం అబద్ధంచెప్పిననిజం ఈ బాధ
మనిషి మాట అబద్ధం మనిషి బాధ నిజం
మనిషి చావు నిజం
అబద్ధపు బ్రతుకు బ్రతుకుతూ నిజం బాధలుపడుతూ
అది నిజంగా చస్తాను''

ఈ చివరి వాక్యంలో వ్యక్తి సమాజంలో పొందే అస్తిత్వపు సంఘర్షణను గూర్చి అస్తిత్వవాదులు వివరించిన దర్శనాల సారాంశం అంతా ఇమిడి వుంది.

1947 ప్రాంతాల్లోనే వెలువడిన నవల బుచ్చిబాబు వ్రాసిన 'చివరకు మిగిలేది'. దీన్ని చాలా ఆసక్తిగా పాఠకలోకం చది

వారు. నవలలోని సందేశం ఏమిటో సరి ఏమిటో బోధపడక ఈ నవలలో మిగిలేదేమీలేదు, చివరకు అట్టలుకూడా మిగలవు అంటూ విమర్శించారు. దయానిధి పాత్ర ఫ్రాయిడ్ ఈడిపస్ కాంప్లెక్స్ సిద్ధాంతంమీద నిర్మింపబడిందనీ ఒక దృష్టితో వ్యాఖ్యానించవచ్చు. కాని ఆ సిద్ధాంతాన్ని, దాని తాలూకు న్యూరాసిస్‌ని అధిగమించిన అస్తిత్వ సత్యం దయానిధిపాత్రలో అభివ్యక్తమైంది. దయానిధి వ్యవస్థతోపడ్డ సంఘర్షణ స్వరూపం యిలావుంది—పుట్టుకతో అంగవైకల్యం కలిగినవ్యక్తి, తనకు అంగవైకల్యంలేదనీ, తను అందరిలాగే వున్నాననీ నమ్మటానికి ఎంతగా ప్రయత్నించినా అడుగడుగునా ఆ కఠినసత్యం గుర్తువస్తూనే వుంటుంది. చివరికి ఆ విషయాన్ని మనఃస్ఫూర్తిగా అంగీకరించి "అంగవైకల్యం వుంటేనేం? నేనూ మనిషినే" అన్న ఆత్మవిశ్వాసానికి రాగలిగినప్పుడు తనతో తను సమాధానపడటం జరుగుతుంది. దయానిధి సమస్య యిలాంటిదే. అతని తల్లి పతివ్రతకాదు. ఇది పోగొట్టుకోవడానికి వీల్లేని మచ్చ. భార్య ప్రవర్తన సరిగా లేకపోతే విడాకులిచ్చి సంబంధం లేదనవచ్చు. కాని తల్లి అటువంటి వ్యక్తి అయినప్పుడు, అది పుట్టుకతోవచ్చే అంగవైకల్యం వంటిది. దయానిధి చివరకు పతిత అయిన కోమలిని స్వీకరించడంతో తనతో తాను సమాధానపడి శాంతిని సాధిస్తాడు. ఈ స్వీకరించడం భార్యగాకాదు, ప్రేయసిగాకాదు, ఉంపుడుగత్తెగా కాదు. మనిషిని మనిషిగా. దయానిధి అన్వేషణలో, చేరిన గమ్యంలో వ్యవస్థలో యిమిడే సంగతులు లేనేలేవు. వ్యవస్థతోడి సంఘర్షణే అతణ్ణి గమ్యం చేర్చింది. సౌందర్యమూ సౌశీల్యమూ ఆభిజాత్యమూ ఏమీలేని కోమలి ఎందుకు తనని అందరికంటె ఎక్కువగా ఆకర్షిస్తున్నదో దయానిధికి అర్థంకాదు. అది శారీరకమైన వాంఛ అని తోచినా నిజానికి అదీ కాదు. నవల మొదట్లో దయానిధికి కోమలి అందుబాటులో ఉన్న క్షణాల్లో కూడా శరీరం తనతో యిలా అంటున్నట్లు తోస్తుంది: "ఇది అన్యాయం, నేనీ పని చెయ్యలేను, నేనే సౌందర్యం, నన్ను నేను ధ్వంసం చేసుకోలేను. ఇతరులనీ ధ్వంసం చెయ్యలేను, నన్నొదిలెయ్యి" నవల చివర ఆత్మపరీక్ష చేసుకున్న దయానిధి యిలా అంటాడు: "చూడు కోమలీ, నాకు ప్రేమంటే ఏమిటో యింతవరకు తెలిసింది కాదు. అందరిలాగా, శరీర వాంఛనే ప్రేమనుకొని నన్ను నేను దగా చేసుకోలేను. ఇతరులు ఎవరితోనూ, ఏ ఒక్కరితోనూ పంచుకోలేనిది నా ప్రేమ. అదొక దృష్టి—జీవితం అంతటినీ, తుదీ మొదలూ ముందూ వెనకా అన్నింటినీ దూరంగా చూచి అర్థం చేసుకునే ప్రపంచంపై ఒకచూపు...నీతో స్నేహంవల్ల ఆ దృష్టి పోతుంది" అంటాడు. దయానిధి తన ఏకాంతానికి తన అస్తిత్వానికి ప్రాథమిక విలువ యిస్తున్నాడు. శరీరవాంఛకూ ప్రేమకూ తన ద్వైత నిర్వచనాన్ని యిస్తున్నాడు. ఈ నవలలో 'అస్తిత్వం' ప్రధానంగాను సహజంగా జీవించే పాత్ర అమృతం. నవల చివర రచయిత గుర్తించిన సత్యం "ఏ ఒక్కరి పరిస్థితులూ బుద్ధివికాసాలూ మరొకరికిరావు. ఐనా వాళ్ళందరినీ ఒక ఫక్కీలో నడుచుకోమనడమే మన దౌర్భాగ్యం... మనం ముక్కలై 'నువ్వూ' 'నేనూ', అయి ఉత్తర దక్షిణాలకు ప్రయాణం చేసింది. 'అందరూ' మాత్రంలేరు. ఇది వ్యక్తి విశిష్టతను గుర్తించడం. "చివరికి మిగిలిందేమిటి?" అనే ప్రశ్నకు "తనతో తను సమాధానపడటం—అదే మిగిలింది" అని జవాబు. "ఆర్థిక, సాంఘిక, చారిత్రక వ్యత్యాసాల కతీతమై మనిషినీ మనిషినీ స్నేహపాశంలో బంధించివేసే మానవత్వంయొక్క శక్తుల్ని తరచి చూచినప్పుడు ఆ దృశ్యాన్ని తన్మయతలో అనుభవించగలం. కాని ఆ అనుభవాన్ని మాటల్లో చెప్పలేం. ఈ జీవిత రహస్యం—దాన్ని తెలుసుకోవడానికి మానవుడుచేసే యత్నం—ఏ గొప్ప గ్రంథానికైనా యివి పునాది. ఈ నవలకీ అదే పునాది" అంటూ రచయిత చెప్పుకున్న ముందుమాటలో అస్తిత్వవాద దృక్పథమే అభివ్యక్తమైంది.

1961లో గోపీచంద్ 'మెరుపుల మరకలు' అనే నవల వచ్చింది. అస్తిత్వ వాదదృక్పథం ఆధారంగా జీవితాన్ని పరిశీలిస్తున్నట్లు నవలలో ఒకచోట చెప్పుకున్నారు కూడా. ఉషారాణి విశిష్ట వ్యక్తిత్వ చిత్రణమే ఈ నవల వస్తువు; నైతిక వ్యవస్థదృష్ట్యా చూస్తే, ఉషారాణి వ్యభిచారిణి. ఆమెను మనోవైజ్ఞానిక శాస్త్ర దృష్ట్యా చూస్తే ఆమె **'nymphomanica'** అనాలి. కాని నిజానికి ఆమెలో **mania**—పిచ్చి న్యూరాసిస్‌వంటి లక్షణాలేవీలేవు. ఆమె నిజాయితీ, సాహసం, ఆమె ప్రియుళ్ళేకాదు. పాఠకుల్ని కూడా ఆశ్చర్యచకితుల్ని చేస్తాయి. ఆమె పోయిన పోకడలో ఆత్మవిశ్వాసం. స్వచ్ఛంద ప్రవృత్తి, స్నేహం, ఆప్యాయత ద్యోతకమౌతాయి. ఆమె అన్వేషణ వైరాగ్యంలో పర్యవసించిన క్షణంలో కూడా బాధ్యతతో భర్తదగ్గరకు వచ్చి, తన గత జీవితాన్ని దాపరికం లేకుండా చెప్పి క్షమాపణకోరి సెలవుతీసుకుని ఆధ్యాత్మిక జీవితం గడపటానికి వెళ్ళిపోతుంది ఉషారాణి. స్వధర్మం సెక్స్ ప్రవృత్తితో ప్రారంభమై తన అస్తిత్వానికి అర్థం ఏమిటి? తనెందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నది? అనే ప్రశ్నలతో ఒక కొలిక్కివచ్చి, అస్తిత్వపు ఏకాంతంనుంచి భగవత్తత్వమువైపు పయనిస్తుంది.

ఈ నవలలో ఒక ఆకర్షణీయమైన సన్నివేశం ఉషారాణికి చక్రవర్తి తర్వాత శ్రీకాంత్‌తో ఏర్పడిన స్నేహాన్నిగూర్చి చక్రవర్తి ఈర్ష్యతో ప్రవర్తించి ప్రశ్నించినప్పుడు ఆమె అతనికిచ్చిన సమాధానాలూ, అతణ్ణి పసిపిల్లవానిలా సాంత్వన పరచడమూ, ఇక్కడ చక్రవర్తి తనకు ఉషారాణిపట్ల అనన్య సామాన్యమైన ప్రేమ ఉన్నదన్నప్పుడు, "అభిప్రాయాలు వెలిబుచ్చడానికేం? శ్రీకాంత్‌కూడా అలానే అంటాడు" అంటుంది ఉషారాణి. "మా యిద్దరికీ వున్న తారతమ్యం నీ మనస్సుకు తెలీదా?" అని ప్రశ్నిస్తాడు చక్రవర్తి. "తెలీదు" అంటుంది ఉషారాణి. మాటల్లో బహిరుపాధుల్లో విరూపిత మయ్యే సత్యం స్థూలంగానే వుంటుంది. వాటికందని వైవిధ్యం,

వైశిష్ట్యం వ్యక్తి అంతర్యానికి సంబంధించినది. అది మరొకరికి సానుభూతిద్వారా తప్ప అందుబాటులోవుండదు. వ్యక్తి అంటే కేవలం ఏకాంతం. వాచ్యంగాకాక సాహిత్యంలో పాత్రచిత్రణద్వారా ధ్వని రూపేణా సూచించగలిగిన ఒకానొక వ్యక్తి అస్తిత్వంకూడా సానుభూతిద్వారానే గ్రాహ్యం. దాన్నే 'సహృదయత' అంటారు.

1960 లో భాస్కరభట్ల కృష్ణారావు అస్తిత్వవాద దృక్పథంతో నవలవ్రాసే ప్రయత్నంలో 'వెల్లువలో పూచికపుల్లలు' వ్రాశారు. శీర్షికలోనే భాస్కరరావు ఈ దృక్పథాన్ని గూర్చి పడిన అపోహ ఏమిటో తెలుస్తుంది. వ్యక్తి వెల్లువలో పూచికపుల్ల కాడు, కాకూడదనే అస్తిత్వవాదం నొక్కిచెబుతోంది. వ్యక్తిలో బాధ్యత, నిజాయితీ, ఆత్మపరీక్ష అనేవి అతని జీవితంలో అస్తిత్వదర్శనానికీ, విశిష్టమైన విలువల సృష్టికీ కీలకమైన గుణాలు. అవి లోపించిన వ్యక్తి వెల్లువలో పూచికపుల్లా, చరిత్రహీనుడూ అవుతాడు. ఈ నవలలో మధు సమస్యకూడా 'చివరకు మిగిలేది' లోని దయానిధి సమస్యే. తల్లి పతివ్రత కాకపోవడం. కాని మధు ఈ సత్యాన్ని ఎదుర్కొని అస్తిత్వాన్ని దర్శించేబదులు నిరీహుడై తన చేతలకు తాను బాధ్యత వహించడానికి నిరాకరిస్తాడు. ఫలితం ఏ విధంగానూ సమర్థనీయంకాని అతని నైతిక ప్రవర్తన. పాఠకుల సానుభూతిని పొందలేకపోతుంది. 1963లో పి. వి. సుబ్బారావు వ్రాసిన 'ఆమె చెప్పింది' అనే నవల కూడా అస్తిత్వ దృక్పథాన్ని ఉద్దేశించిన రచనే. "యదార్థాన్ని మించిన నీతిగాని మానవత్వాన్నిమించిన పవిత్రతగాని ఏ యుగంలోనూ లేదనుకుంటాను. ఉంటే అది నీతికాదు. అది పవిత్రతకాదు. ఆ నీతి మేడిపండు. ఆ పవిత్రత దానిలోని పురుగులు మాత్రమే" అన్న ముగింపు వాక్యాలతో తమ నవలలో చిత్రించిన మృణాళిని అనే సినిమా తారయొక్క సంప్రదాయ విముక్తమైన జీవితాన్ని సమర్థించే ప్రయత్నం చేశారు. ఈ నవలలో మృణాళినీ రజనీకాంతుల సంబంధం. సామాజిక వ్యవస్థ సూత్రాలకు అతీతమైన ఒక్క అనుబంధం. అసంభావ్యమేమీకాదు. కాని రచయిత మృణాళిని వ్యక్తిత్వం ఎలా అస్తిత్వపు ప్రాథమిక విలువలను స్పృశించిందో చిత్రించలేకపోయారు. ఇది శిల్పంలో లోపం.

అస్తిత్వవాద దృక్పథం అభివ్యక్తం కావటానికి పాత్ర చిత్రణలోగాని, సన్నివేశాల్లోగాని, ముగింపులోగాని ఎక్కడో ఒకచోట అస్తిత్వపు గాఢస్పర్శ. అనుభూతి పాఠకునికి అందాలి. ఇది ముఖ్యం. 'అల్పజీవి', 'చివరకు మిగిలేది', 'మెరుపుల మరకలు' నవలల్లో ఈ లక్షణం ఉన్నది. 'వెల్లువలో పూచికపుల్లలు' 'ఆమె చెప్పింది' నవలల్లో లేదు. వ్యవస్థతో వ్యక్తిధర్మానికి జరిగే సంఘర్షణ ఒక్కటే కాదు ముఖ్యం. ఆ సంఘర్షణలో, ఆ వ్యక్తి వేసే ప్రతి అడుగులో, పొర్లే పోకడలో, గాఢమైన అనుభూతి, చిత్తశుద్ధి, ఆత్మపరీక్షలలో అభివ్యక్తమయ్యే జీవితానికి వ్యవస్థాపరంగా, సిద్ధాంతపరంగా, సామాజికంగా, హేతుబద్ధంగా అర్థం లేకపోవచ్చు; అంతమాత్రాన అది అస్తిత్వవాద దృక్పథానికి అభివ్యక్తి కానేరదు. అస్తిత్వపు అనుభూతి రసధ్వనిగా అందడం ప్రధానం. అప్పుడే ఆ నవలకు ఆ పాత్రకు ప్రాణం వస్తుంది.

ఇంతవరకు వ్యవస్థతో సంఘర్షణపడి తద్వారా అస్తిత్వ దర్శనం పొందిన ప్రధాన పాత్రలుగల నవలల్ని పరామర్శించాను. ఇక్కడ వ్యక్తి తనతో తాను సమాధానపడటం ప్రధానమైన పర్యవసానం. అస్తిత్వవాద దృక్పథానికి యిదే మూసకాదు. వ్యక్తి వైశిష్ట్యం కారణంగా వ్యవస్థతో ఘర్షణపడటమే జీవితం కానక్కరలేదు. ఇంతవరకు పేర్కొన్న నవలల్లో జీవితమూ వ్యక్తిత్వమూ విడివిడిగా వుంటూ ఒకదానితో ఒకటి అవి ఎలా సంధిస్తున్నాయో చిత్రించడం కనిపిస్తుంది. ఇది ఒక పద్ధతి. ఇదికాక మరో పద్ధతి వుంది. జీవితం, విలువలు, వ్యక్తి—మూడు వేరు వేరు విషయాలుకావు. జీవించడంనుంచీ విలువలూ, వ్యక్తిత్వమూ సిద్ధిస్తాయి అనే అస్తిత్వవాద దృక్పథం నవల ఎత్తుగడలో, నడకలో, శిల్పంలోనే, ఆవిష్కృతం కావడం. ఈ రకంనవల ఒక విస్పష్టమైన వ్యక్తిత్వంతో ప్రారంభం కాదు. జీవితంతో ప్రారంభమౌతుంది. అంటే వ్యవస్థను అంగీకరించడంతోనే ప్రారంభమౌతుంది. అక్కడినుంచీ వ్యక్తిత్వమూ కొత్త విలువలూ జీవితంలోని వివిధ సంఘటనలు కారణంగా ప్రస్ఫుటమౌతూ వచ్చి, చివరకు జీవితంలో 'అస్తిత్వ'మే ప్రధానమైన విలువగా ధ్వనింపబడుతుంది. ఈ పద్ధతి నవలలు 'మళ్లీ వసంతం' (ఆర్. యస్. సుదర్శనం) 1960, 'తాగుబోతు' (వి. నాగరాజు) 1963, 'మైనా' (శీలా వీర్రాజు) 1964.

'మళ్లీ వసంతం' నవల ఊర్మిళ అనే పాత్ర తన జీవితాన్ని గూర్చి తాను చేసుకున్న పరామర్శ. నిశితమైన విశ్లేషణం. ఊర్మిళ తన జీవితంలో జరిగిన విశేషాలకూ, తనతో సంబంధంవున్న మనుష్యులకూ ఏ విలువనూ అర్థాన్నీ ఆపాదిస్తున్నదో ఆమె కథనం ద్వారానే మనం గుర్తించాలి. ఆమెకు వ్యవస్థతో సంఘర్షణలేదు. కాని వ్యవస్థ ఆమెను వంచిస్తూ వచ్చింది. గడచిన జీవితాన్ని ఆమె పరామర్శించడంలో, ఆమె కథనంలో, ఆలోచనా వైఖరిలో, ఆలోచించే గుణంలోనే ఆమె వ్యక్తిత్వంయొక్క ప్రత్యేకత మనకు గోచరమౌతుంది. ఎప్పటికప్పుడు ఆలోచిస్తూ, గతాన్నీ ప్రకృతాన్నీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం ఆమె ప్రవృత్తి. అందువల్ల నవలలో ఆమె జీవితానికీ వ్యక్తిత్వానికీ తాదాత్మ్యం ఉన్నది. ఊర్మిళ కథనంలో ఇతర పాత్రలు కన్పించినా వాళ్ళు ఆమె మనస్సు తాలే తప్ప వాళ్లకు ప్రత్యేకమైన అస్తిత్వం లేదు. నవలద్వారా మనకు గోచరమయ్యే ఊర్మిళ అస్తి

అనుకునే విలువల్ని మనం అంగీకరించవచ్చు, తిరస్కరించవచ్చు. కాని ఆమె జీవితంలో ఎదురుపడుతూ ఉంటుంది నవలచివర. ఆమెను గూర్చిన తీర్పు పాఠకులకే మిగిలివుంటుంది !

'కాలుబోటు' నవల చైతన్య స్రవంతి మార్గంలో వ్రాయబడింది. అందులో ముసలివాడైన కాలుబోటు గత జీవిత స్మృతులే అతని జీవితాన్ని వ్యక్తిత్వాన్ని అభివ్యక్తం చేస్తాయి; నాటి ధ్యానతోనే వాడు ప్రాణాలు విడుస్తాడు. ఆ ముసలివాడి జీవితం వ్యక్తిత్వం అర్థశూన్యమనీ, మనకు లభించిన విశేషమైన విలువలు అందులో కనిపించవని అనుకోవచ్చు. కాని కాలుబోటు పాత్ర చిత్రణ మనలో కలిగించె రసానుభూతిలోనే వాని అస్తిత్వపు ప్రాథమిక విలువ గోచరమౌతున్నది. అది అనుభూతికే తప్ప వ్యాఖ్యానానికి అందేదికాదు !

'మైనా' లో నాయకుడు సాయిబాబా, పోలీస్ కానిస్టేబిల్ ఈ నవలలో కదుపున్నా, కథా సంవిధానంలేదు, అందుకు కారణం సాయిబాబా జీవితానికీ వ్యక్తిత్వానికీ రచయిత సాధించిన తాదాత్మ్యం. ఆ వ్యక్తిత్వ ఒక దృక్పథాన్ని లేక కొన్ని విశ్వాసాలనూ ముందు పెట్టుకొని తమ్మాలంగా నడిచి, లేక నడవలేక బాధపడిన వ్యక్తిత్వంకాదు. కాని సాయిబాబా జీవించిన జీవితాన్నిబట్టిచూస్తే అందులో ఒక పొషన్, కొన్ని ముఖ్యమైన మలుపులూ గోచరమౌతాయి. అందు నుంచి ఉత్పన్నమయ్యే విలువల్నిగూర్చి ఎవరికివారు వ్యాఖ్యానమూ చేసుకోవచ్చు.

ఈ నవలల్లోవ్యక్తి జీవితంతో రాజీపడటం, జీవితాన్ని అంగీకరించడం అనే వర్ణనపాసంద్వారా అస్తిత్వపు స్పృహ అనుభూతమౌతున్నది.

ఇంతవరకూ పేర్కొన్న రెండు పద్ధతులూకాక మూడో పద్ధతి వుంది. నవలలో ఒక పాత్రద్వారాకాకుండా, యిద్దరు ముగ్గురు పాత్రలద్వారా వారి మనస్తత్వాలకూ అనుభూతులకీ, సాదృశ్యంలో భిన్నత్వం సూచించడంద్వారా, అస్తిత్వవాద దృక్పథాన్ని స్పష్టీకరించడం ఈమూడో పద్ధతి. 'అసురసంధ్య' (ఆర్. యస్. సుదర్శనం) 1965, 'హిమజ్వాల' (వడ్డెర చండీదాస్) 1974 ఈరకం నవలలు. 'అసుర సంధ్య' లో యిద్దరు పాత్రలున్నారు. నాగరాజ మొదటినుంచీ ఏరకమైన వ్యవస్థను అంగీకరించడు. జీవితంలో తాదాత్మ్యంచెంది తద్వారా విలువల్ని సృష్టించే దృక్పథం అతనిలో మొదటినుంచీవున్నది. శ్రీధర్‌పాత్ర అందుకు భిన్నం, అతను ఏవో విలువల్ని, ధర్మాల్ని, ఆదర్శాల్ని ముందుపెట్టుకొని అడుగులువేయబోయి మాటిమాటికీ తూలుతాడు. క్రమంగా జీవించడంనుంచే వ్యక్తిత్వమూ విలువలూ సిద్ధిస్తాయని గ్రహిస్తాడు. అలాగే చంద్రావతి పద్మమణి పాత్రలూ భిన్నత్వంకలిగి ఈ దృక్పథ నిరూపణకే తోడ్పడుతవి. స్త్రీ పురుష పాత్రల సాదృశ్యంలో భిన్నత్వంద్వారా ఈ నిరూపణజరిగింది. 'హిమజ్వాల' నవలలో కృష్ణచైతన్య, గీత అస్తిత్వవాద దృక్పథాన్ని అభివ్యక్తంచేసే ముఖ్యపాత్రలు. వారికీ విజయసారథి, నాదురి పాత్రలకు వవర్తనలో సాదృశ్యం కనిపించినా ఈ పాత్రల్లో అస్తిత్వపు అర్తీ, అన్వేషణా, కనీసం స్పృహా లేకపోవడం అనే భిన్నత్వాన్ని నిరూపించడంద్వారా ముఖ్యపాత్రల వైశిష్ట్యాన్ని స్పష్టం చేశారు రచయిత. కాని ఈ నవల ముగింపులో విశేషం, అస్తిత్వ జిజ్ఞాసతో అన్వేషించిన గీత మరణిస్తుంది. కృష్ణ చైతన్య జీవితం మళ్ళీ ఒక మలుపు తిరుగుతుంది. అతని అన్వేషణలో నరో అధ్యాయం ప్రారంభమయ్యే సూచనతో నవల ముగుస్తుంది. జీవితానికి ముగింపు లేదని ధ్వని.

IV

అస్తిత్వవాద లక్షణాల్ని కొన్నింటిని ప్రతిఫలించిన మొదటి కథలు నాకు తెలిసినంతవరకు పాలగుమ్మి పద్మరాజు వ్రాసిన 'గాలివాన' 'పడవప్రయాణం'; విశ్వనాథశాస్త్రి 'కార్నర్ సీట్' 'నీడలు'. జీవిత గాంభీర్యాన్ని అంటే ఎందుకు ? అనే ప్రశ్నకి లొంగని, వివరణకూ విశ్లేషణకూ అతీతమైన అస్తిత్వపు లోలోతుల రహస్యాన్ని హృదయస్పందిగా ఆవిష్కరించే రసధ్వని యీ కథల్లో ఉన్నది.

1965 లో నేను వ్రాసిన 'ఏకాంతం' అనే చిన్న కథను ఉదాహరిస్తాను. ఆనందరావు ఆరోగ్యం దృష్ట్యా సిగరెట్ మానెయ్యాలని డాక్టరు సలహా. మానెయ్యాలని ప్రయత్నించి విఫలుడై, ఎందుకు విఫలుడౌతున్నాడో జిజ్ఞాసచేస్తూ జీవితాన్ని తిరగవేస్తాడు. కథ ముగింపు; "సిగరెట్ కాలుస్తుండగా ఆనందరావుకు అర్థం స్ఫురించింది. హేతువాదం దృష్ట్యా, ఆరోగ్య సూత్రాల దృష్ట్యా, కుటుంబ బాధ్యత దృష్ట్యా వదలిపెట్టవలసిన సిగరెట్‌ని తను ఎందుకు వదలిపెట్టలేకుండావున్నాడో అర్థం తెలిసివచ్చింది. చీకటిలో మెరుస్తూ తన ఊపిరితోపాటు స్పందించే ఈ సిగరెట్‌కొన, ఈ నిప్పురవ్వ, వికసించి ముకుళించే యీ ఎర్రని పూమొగ్గ, ఇది తన ఏకాంతం, లోపలోని తన స్వరూపం. జీవితానుభవాలు అనే పూసలకి అర్థాన్ని ఆకారాన్ని కల్పిస్తున్న అంతస్సూత్రం ఏకాంతం. సిగరెట్ కాలుతూనేవుంది" అస్తిత్వపు అనుభూతి ఎప్పుడు దేనిలో ఎలా వస్తుందో చెప్పడం అసాధ్యం. అది కలిగినప్పుడు లభించే విముక్తి, స్వేచ్ఛ, జీవితంమీద కొత్తదృష్టి, దాన్ని నిరూపిస్తామేతప్ప, దాన్ని యిదమిద్ధమని ఉపాధులద్వారా వివరణద్వారా నిర్వచించడానికి వీల్లేదు.

'త్రిపుర' వ్రాసిన 'వంతెనలు' అనే కథలో అస్తిత్వపు లోలోతు తీవ్రమైన పరివేదన (Existential despair) చిత్రించబడింది. జీవితం అర్థంలేని కొన్ని సంఘటనల కూర్పు. ఆత్మాన్వేష

ణలో మనిషి జయించలేనపాటికే చిక్కిపడ్డాడు. ఎన్ని దాని వెదుక్కోవడంలో అనుభూతులమధ్య, ఆలోచనలమధ్య వంతెనలుకేవలం బుద్ధికల్పన. అవి దాంత్ర. చివరకు మిగిలేది ఏదో స్మరణ. కవా నాడు కుని మనస్సిద్ధిని సాధించా [illegible] మేరిలో స్ట్రాయర్‌ప్ప రివాల్యర్, గార్డినాల్ మాత్రలు చూపిస్తాయి.

నేను వ్రాసిన 'మధుర మీనాక్షి' అనే కథ వేదాంతపరమైన అస్తిత్వవాదానికి ఉదాహరణ. 'క్రైస్తవ పరమైన' అస్తిత్వవాదం' (కర్కెగార్డ్, సార్ మార్సెల్) ఒక దృక్పథం ఉన్నట్టే ఈ కథలోని దృక్పథాన్ని 'వేదాంతపరమైన అస్తిత్వవాదం' అనవచ్చును. సంప్రదాయంలో పరాశక్తి మాతృమూర్తి. ఇది ఒక ప్రతీక. ఒక దార్శనికమైన నిర్దేశం. భగవత్తత్వానికి లింగభేదంలేదు, వాసిరుసారేదు. ఈ కథలో మీనాక్షి ప్రియురాలిగా కథానాయకునికి అద్వైతానుభూతి ప్రసాదిస్తుంది. ఈ అనుభవం శారీరకంగా కనిపించినా పారలౌకికమైనది. కడలో దానికి తగిన ఉపపత్తి చేకూర్చబడింది. సంప్రదాయవాదులకు మీనాక్షిదేవి ప్రియురాలు కావడం 'షాకింగ్'గా వుండొచ్చు. ఇక్కడే అస్తిత్వవాద దృక్పథం వేదాంతపరంగా అభివ్యక్తమౌతుంది. ఈ సందర్భంలో ఒక ఐతిహ్యాన్ని ప్రస్తావిస్తాను. నా కథను ప్రభావితం చేసిన ఐతిహ్యం ఇదే. ధూర్జటి శృంగారప్రియుడు. అంతకంతె శివభక్తుడు. అందులో అసంగవనేమిటేదు అస్తిత్వవాది అనంగతం ఉండడని గ్రహించాలి. ధూర్జటి విహారంతా నిత్యసత్యంకంపించి ఉంది, దేవ్య స్తనాన్ని కెలికింగంగా అర్పిస్తాను. శ్రీ గౌరీ నరసింహశాస్త్రి వ్రాసిన 'ధూర్జటి' నవలలో, ధూర్జటిముక్తి ఈ వర్ణను చదువుతి [illegible] నాటికి [illegible] ధూర్జటి [illegible] వహాయం పొందుతున్న దృశ్యం ఒకటుంది. అస్తిత్వవాది అనుగానిలో పార్వతి స్తనక్షీరపానం మరోవిధంగా వుంటుందని వేరుగా చెప్పనక్కరలేదు. వేదాంతంలో భగవత్ప్రియ, జగన్మాత అనేదానికి సంప్రదాయం పరిహార్యమైనది. దానికి పరిమితి లేదు. వ్యక్తిత్వ వైశిష్ట్యాన్ని బట్టి ఆ ఎల అనుభూతిరం అప్పుడూ ఉంటుంది. ఇదే 'మధురమీనాక్షి' కథ ధ్వనిస్తుంది.

1973లో 'ఎదుపు' అనేకథ ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో ప్రచురితమైంది. ఈ కథలోని పాత్ర బుద్ధిజీవి. కథలో రాజ్యాల, నైతిక, సామాజిక, రాజకీయ సిద్ధాంతాలలో జీవితంలోని అనుభూతికీ, ఘటనకీ (chance) భాష్యం చెప్పుకోదానికి వీలుకాని స్థితి ఏర్పడటంది పాత్రకి. పాత్ర క్షయరోగి. వ్యాధి ఉద్ధృతంగాఉన్న కాలంలో అతని ప్రవృత్తికీ, అది తగ్గినట్లు తెలియగానే అతని ప్రవృత్తికీ ఎంతో తేడా కనిపిస్తుంది. అతణ్ణి ఆకర్షించిన రాజ్యలక్ష్మి అనని జీవితాన్ని అనుభూతి వైశిష్ట్యంలో మార్పిచేస్తుంది. వ్యాధి తిరగబడు

తుంది. అలాగే దేని అస్తిత్వపు రోమాన్ని సక్సెస్ ఉద్యోగంతో ఆమెను హత్యచేస్తాడు. 'మృత్యోర్మా–అమృతంగమయ' అనే వాక్యం లోని వ్యంగ్యంలో కథ సాగుతుంది. బుద్ధిజీవికి జీవితంలో వ్యవహా రించడం రాదు. అందుకు జీవితాన్ని హత్యచేస్తాడు.

ఒక్కొక్క ఉదాహరణ ప్రాయంగానే కొన్ని కథల్ని ప్రస్తా వించాను. అన్నింటినీ అందరు రచయితల్ని పేర్కొనడం సాధ్యంకాదు.

V

తెలుగు కవిత్వంలో అస్తిత్వవాదం ఎక్కడైనా కనిపిస్తుందా? 1965లో జనించి అనతి కాలంలోనే మాయమైంది, దిగంబరకవుల మొదటి సంపుటి. అస్తిత్వవాద దృక్పథాన్ని ధ్యేయంగా పెట్టుకునే అవతరించింది. రెండవ సంపుటినాటికి ఆ ధ్యేయం మారిపోయింది. "ఈ దేశంలో ఈ గోళంలో ఊపిరిపీల్చే ప్రతి మనిషికోసం తపనపడి, అతని భావికోసం వెక్కి వెక్కి ఏడ్చి, పిచ్చెత్తి ప్రవచించిన కవిత... నువ్వు లేవు. నీ అధికారంలేదు. నీ హోదాలేదు. నీ పంచజరీ అంచు లేదు...దేన్నీ నమ్మకు. నీ లోపల, ఈ ముసుగు లోపల, యీ వంచన అంచుల క్రిందపున్ననీఅసలు స్వరూపాన్ని,నీ'తనాన్ని' నమ్ముకో...ఒక్కటే గుర్తుంచుకో...అన్నివేల ముసుగు ముఖాలమధ్య ఊపిరి సలపనిని బతుకు పోరాటంమధ్య నువ్వెప్పుడూ ఏకాకివి. జనన మరణయాతనల మధ్య పోరుసల్పే సైనికుడివి...ప్రతిమనిషిలోనూ అతని అసలు స్వరూపం దీపంలా వెలుగుతూ వుంటుంది...నీ నిజస్వరూపంలో యీ ప్రపంచాన్ని పాలించుకో." ఇలా అస్తిత్వవాద దృక్పథాన్ని ప్రబో ధించారు మొదటి సంపుటిలో. రెండవ సంపుటినాటికి 'వ్యక్తి'కాదు, 'వ్యవస్థ'ధ్యేయం అన్నారు. "నేటి చెత్త వ్యవస్థని సమూలంగా తొల గించి నిత్యనూతన మహోత్తర వ్యవస్థకోసం తపనపడుతున్న దిగంబర కవులం" అన్నారు. అస్తిత్వవాదం సమాజ పరిణామం విషయంలో తాటస్థ్యం వహిస్తుందన్న సామాజికవాదుల విమర్శకు లొంగి, వీళ్ళు దిగంబర వాదాన్ని అంటే అస్తిత్వవాదాన్ని వదులుకొని, మార్క్సిస్టు లయ్యారు. "ఈ జీవితం తాటస్థ్యాన్ని వరించకూడదు. మనిషి జీవితం ద్వీపంలా కాకుండా లోటివారి ప్రేరణా ప్రోత్సాహంగావుండటం కావాలి" అన్నారు. కాని సామాజిక నియంతృత్వంలో వ్యక్తికి ప్రాధాన్యం ఉండదనీ వ్యక్తి నలిగిపోతాడనే గ్రహింపులో "మనిషిని కీలుబొమ్మగా, యంత్రపు విడిభాగంగా తయారుచేసే నియంతృత్వా నికి అది (మార్క్సిజమ్) మార్గంకారాదు" అని కూడా అన్నారు. అస్తిత్వవాదానికీ మార్క్సిజానికీ లంకె ఎక్కడో, అసలు సాధ్యమో కాదో, ఆలోచించే ఓపిక, జిజ్ఞాస, వీళ్లకు లేకపోయింది. తర్వాత వీళ్లు విప్లవ కవిత్వపు కాల్పనికతలోకి, నినాదాలలోకి జారిపోయారు. రాజకీయాలు వీళ్లని కబళించివేశాయి. మొదటి సంపుటిలోని ఖండిక లన్నీ ఒకస్థాయి కవిత్వంకాదు. వాటిలో అస్తిత్వ దృక్పథం స్వరూపం దిద్దుకున్న ఖండికలు తక్కువే ఉన్నాయి.

'గ్లానిర్భవతి భారత' అనే ఖండికలో మహాస్వప్న —

"మానవత మసిపాతలా మారిపోయినప్పుడు
మాసిపోయినప్పుడు
నేను వస్తున్నాను దిగంబర కవిని
స్తంభించిన కవితాస్తంభం బద్దలై పుట్టుకొస్తున్న
ఉగ్రనరసింహ నరకేసరిని
నా చేసిన చెట్లని నటింపించేందుకు
పాలేసిన గొర్రని వరికించేందుకు
వికృతాకారపు శిలల్ని మానవులుగా మలిచేందుకు
మరణించిన భగవంతుడికి ప్రాణంపోసేందుకు
నేను వస్తున్నాను దిగంబర కవిని—వాచవిని
రాత్రి ఉదయిస్తున్న ప్రతిభారవిని"

ఇది అస్తిత్వవాద దృక్పథాన్ని గురించిన మేనిఫెస్టో కవిత. మన కవుల్లో చాలమందికి ఏదృక్పథమైనాసరే ఆ దృక్పథాన్ని కవిత పేర వాచ్యంగా యథాతథంగా నినాదాలుగా వ్రాయడమే తెలుసుకాని, ఆ దృక్పథాన్ని అనుభూతిపరంగా, ధ్వనిపూర్వకంగా సృష్టించడం, రూపొందించడం తెలియదు. దిగంబరకవుల మొదటి సంపుటిలోనూ ఇటు వంటి మేనిఫెస్టో కవిత ఎక్కువ. కాని ఒకటిరెండు ఖండికల్లో మంచి ప్రయత్నం కనిపిస్తుంది. భైరవయ్య 'హూరే—హూరే', నగ్న ముని 'జైల్లో సముద్రం' అటువంటివి. జైల్లో సముద్రం యిలా ప్రారంభమౌతుంది-

"సూర్యుని కడ్డంగా నుంచున్న
ఆ మబ్బుతునక పేరేమిటి?"

ఇది అస్తిత్వపు అనుభూతిని ఆస్వాదించే హేతువును గూర్చిన జిజ్ఞాస'

"అర్థంకాని అనంత రహస్యం అంచుమీదకి
ఆకారంలేని కుర్చీనొకటి లాక్కుని
అర్థవంతమైన బతుకు వెన్నెల చుక్కల్ని కప్పులో వొంపి
ఒక్కొక్కక్షణం పెదవులకానించి
విషాదాన్ని ఆరాధిస్తూ వుంటానా
హొయలు హొయలుగా పొగలు పొగలుగా
కెరటు కెరటాలుగా కాలం
నా కాళ్లని ఘుంచెత్తుతూ వుంటుందా
ఎందుకో ఒక్కసారి ఏకాంతంలోకి
నిర్జనారణ్యాలు నడిచివస్తాయి.
నిబిడాంధకార గహ్వరాలు తెరుచుకుంటాయి..."

ఇలా నడుస్తుంది పద్యంలో అహంతకు ఒక కుర్చీ—చేతనలో ఊహలూ ఆలోచనలూ కాలగమనం—ఏకాంతంలో అవ్యక్త చేతనలోనుంచివచ్చే అర్థంకాని భయాలు – ఏకాంతంలో భయ విహ్వలితరూపం 'సిగరెట్టు చివర'-విడివిడి జ్ఞాపకాలు ముసురుకుంటాయి కాని అనుభూతినికూర్చిన జిజ్ఞాస అలానే మిగిలిపోతుంది. 'ద్దంకోసం' అంటే 'ఆత్మదర్శనం కోసం అన్వేషణ. 'మనసు మసీదు' 'మహిషం వేదం వల్లెవేయడం' మతవ్యవస్థల్ని చావుపుట్టుకల్ని ధ్వనిస్తాయి. 'మహాబోధి' 'నీరో' బౌద్ధ నాగరికతనూ, రోమన్ నాగరికతనూ సూచిస్తాయి. 'నగరం అస్థిపంజరం' వర్తమానకాలపు నాగరిక జీవనపు శూన్యాన్ని తెలుపుతుంది. 'జైల్లో బంధింపబడిన సముద్రం' అరికట్టబడిన స్వేచ్ఛ 'కూలుతున్న పిరమిడ్లు' పాపిస వ్యవస్థ వైఫల్యం 'రోదసీ ప్రయాణాలు' వైజ్ఞానిక విప్లవం చూపే ప్రగతి. 'శిశుగర్భంలో అణుకోర దిగింది' ఆ ప్రగతికి పరాకాష్ఠ. ఇంత పరామర్శ తర్వాత పశ్న ప్రశ్నగానే మిగిలింది. "ఏది అద్దం పరమార్థం?" "నీకూ నాకూ నడుమ, నాకూ యీ నటనకీ నడుమ, ప్రపంచ దేశాల ప్రళయ పరాచికాల నడుమ, సత్యానికీ సత్యానికీ నడుమ నిలుచున్న ఆ మబ్బుతునక పేరేమిటి?" అనే ప్రశ్నలోనే పద్యం ముగుస్తుంది. 'హి హి హీ నీపేరు ఈగ' అన్నట్టే ఆ మబ్బుతునకపేరు 'మేధ' అని సమాధానం మనం చెప్పుకోవచ్చును.

V

అస్తిత్వవాదం మేధావిన్యాసంచే కప్పబడిన అస్తిత్వపు అనుభూతినీ, దానినుంచీ రూపం దిద్దుకునే వైయక్తిక వైశిష్ట్యాన్ని ప్రాథమికమైన విలువలుగా ఎత్తిచూపుతుంది. మనిషిని జడవస్తువుగానో, యంత్రంగానో, ప్రకృతిలో, సమాజంలో ఒక ప్రయోజనానికి సాధనంగానో, ఉపలక్షించే దృక్పథాన్ని వ్యతిరేకిస్తుంది ఈ దృక్పథం. సామూహికమైన నినాదాలతో ఒత్తిడులతో మనిషిలోని సృజనాత్మక శక్తిని, నవ నవోన్మేషిత్వాన్ని అంతమొందింప జూచే ధోరణులను ప్రతిఘటిస్తుంది. పెట్టుబడిదారీవ్యవస్థగానీ, శ్రామిక వ్యవస్థగానీ, మరేవ్యవస్థగానీ—వ్యవస్థతో వ్యక్తికి సంభవించే ప్రతి సంఘర్షణలోనూ వ్యక్తినే సమర్థిస్తుంది. అందుకే యిది సామాజికమైన అభ్యుదయానికి తోడ్పడదని, తాటస్థ్యం వహిస్తుందని విమర్శ. సామాజికమైన అభ్యుదయాన్ని ఒక చట్రంలా ఊహించినప్పుడు, మానవుని సృజనాత్మకత దానిలో యిమిడేందుకు నిరాకరించకపోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు! సమాజానికీ వ్యక్తికీమధ్య యిచ్చి పుచ్చుకోవడమనే సంబంధాన్ని గుర్తించినప్పుడు రెండింటికీ ప్రాధాన్యంవుందనీ, వ్యక్తివినాశం సమాజ స్తబ్ధతకూ వినాశానికీ దారితీస్తుందనీ అంగీకరించక తప్పదు. మరొక్క విషయం గమనించాలి. సమాజ ప్రగతిని నిరోధించని, దాని జోలికిపోని అనుభూతిలోకం వ్యక్తిలో ఎంతో మేర వున్నది. రాజకీయ, సామాజిక వ్యవస్థ అనవసరంగా దానితో కల్పించుకోని, దాన్ని నియంత్రించి, శాసించేపనికి పూనుకోకపోతే చాలు! మనిషిలో సృజనాత్మకత నశిస్తే, మనిషి వ్యక్తిగానూ సామూహికంగానూకూడా మరణిస్తాడు! మనిషి చావకూడదు!

వాడుక మాటల్లో "మాట" వాడుక

శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న

మాటల సందర్భాన్నిబట్టి మాటకి అర్థం మారుతుంది. మాటకీ— అంటే ఉదాహరణకి అన్నమాట. నా మాట యేంచేసేవు పంతులుగారూ ఒక మాట అడిగినప్పుడు ఆ మాటకి విన్నపం అని అర్థం. ఆ మాగాడది మాటేమిటి అంటే ఆమె సంగతి (విషయం) అని స్ఫురిస్తుంది. "మాటమీద మాటొచ్చి" అలా అన్నానండీ అన్నప్పుడు ప్రసంగవశాత్తూ అని భావం. "వాడి మాటలకేమిటి" వెయ్యి ఉన్నాయో విసుగెత్తే ప్రసంగం అని ద్యోతకం. "మాటా మాటా" వచ్చి ఆ అన్నదమ్ములమధ్య సరి మాటల్లేకుండా పోయినాయి అన్నప్పుడు, వాగ్వాదన పెరిగి వైషమ్యం యేర్పడింది అని తెలియబరుస్తున్నాం అన్నమాట. మీ పెద్దాలికి పెళ్ళి నిశ్చయం అయిందన్నారు; "నిశ్చయం కానుకలమాట" యేమైనా చేసేరా అని అడిగితే ఆ బాపతు వివరాలు అడుగుతున్నాం అన్నమాట.

రాత్రే వాడికి "మాట" పడిపోయిందిట—సన్నిపాతం కమ్ముకుపోయిందని చెప్పడం. "ఏ మాట కామాటే చెప్పాలి" నిష్పాక్షికం ద్యోతకం. మంచి మనిషికో "మాటా", మంచి పశువుకో దెబ్బాను అన్నప్పుడు "సలహా" అన్న అర్థంలో వాడుతున్నాం.

నీతో "మంచిమాట" చెప్పనా అంటే సంతోష ప్రదమైన వార్త అన్నమాట. వాళ్ళు "భోజనానికి ఉండేమాటా, లేనిమాటా?" అని యిల్లాలు అడిగితే, అనిశ్చితార్థం వ్యక్తం అవుతుంది.

నలుగురిలో ఉన్నప్పుడు, యే ఒక్కవ్యక్తివేపో ఒక్కక్షణం చూపులో చూపు కలిపి చూసి "మాట!" అన్నాం అంటే ఆ వ్యక్తి ముందుకి లేచివస్తాడు ఏదో రహస్యం చెబుతారు కాబోలునని.

"అద్దదీమాట!" అని యేదో వాదం కొంత సాగేక అన్నాం అనుకోండి—ఇప్పుడు నువ్వన్నది యుక్తంగా ఉంది అని ధ్రువపరుస్తున్నాం అన్నమాట.

"ఎంతమాట! తమరలా సెలవియ్యవచ్చునా" అన్నప్పుడు గౌరవ ప్రపత్తి వ్యక్తం; "ఎంతలేసి మాటలన్నాడనుకున్నావ్, వేలంత లేడుగాని?" అన్నప్పుడు అగౌరవం స్ఫురింపజేస్తున్నాం.

"మాటలు కోటలు దాటతాయి. కాలు గడపదాటదు"— ప్రగల్భాలు పలకడం తేలిక, కార్యరూపంలో పని సాధించడం కష్టం అన్నది తెలియవస్తుంది "మాటకి మాట పెరుగూ, నీటికి నాచు తెగులూ" అన్న సామెతలో వాగ్వాదానికి మూలం తెలియవస్తుంది.

"మనలో మనమాట"—నలుగురితోనూ అనవలసిన విషయం కాదు అని అర్థం— "నీ మనస్సులోమాట యేదో చెప్పబాబూ" అన్నప్పుడు, గోప్యంగా ఉండిపోయిన విషయమేదో బహిర్గతం చెయ్యి అని అడుగుతున్నాం.

"నాతో మాటంటే మాటే" అన్నప్పుడు నిశ్చిత ప్రవర్తన నిరూపణం అవుతుంది—"ఆ మాటమీద నిలబడు" అంటే నీ వాదం నిలబెట్టుకో అని అర్థం. "ఆ మాట మరి లాభంలేదురా" ఆ వాదం నెగ్గదు అని భావం. "అదేమన్నమాట?" అని సవాలుచేస్తే, ఎందుక్కాకూడదూ అని అర్థం. ఘంటలు వాగుతూఉంటే, "ఏమాటా" అనవేంరా! అని ఘోషిస్తే, జవాబు చెప్పవేం అని గద్దిస్తున్నాం అన్నమాట. "వాడిమాట" ఇహ మరిచిపో—వాడు యింక అక్కరకు రాడు అని నిస్పృహ! "ఆ మాటకొస్తే" (ఆ పరిస్థితులలో) నీతో అసలు మాట్లాడగూడదు (ఏ సంబంధం పెట్టుకోకూడదు) ఇలా యెన్నో ఉన్నాయి.

అయితే, అన్ని మాటలూ పలికినట్టూ రాయలేం; రాసినట్టూ పలకలేంకూడాను. మచ్చుకి "తాటాకు" — దీని ధ్వని స్వరూపం "ఆ" "ఏ" లకీ మధ్యగా ఉంటుంది, వాడుకలో—దీన్ని యింగ్లీషులో Æ diphthong అంటారు. ఇంగ్లీషులో "Man" అన్నపదం ఉంది చూడండి! అది "మాన్" కాదు; "మేన్" కూడా కాదు, ఆ రెండింటికీ మధ్యది; అలాంటిదే మన "తాటాకు" కూడాను. "బేంకు" (బ్యాంక్), "మేనేజరు" (మ్యానేజర్), "కేష్" (క్యాష్) మొదలైన పదాలు యీ కోవకే చెందుతాయి.

ఇప్పుడు వ్యవహారంలోఉన్న కొన్ని ప్రయోగాలలో, అర్థసుబోధకంకోసం, కొన్ని కొత్త – పాత మాటల కలయిక కానవస్తూ ఉంటుంది – కాలక్రమేణ యీ రెండు మాటలకీ అర్థం ఒకటే అన్నది మరిచిపోయి, యీ కలగలుపు మాటలే, వాడుకలో మిగిల్చేసుకున్నాం. ఉదాహరణకి —"రహదారి"—రహా అంటేనేదారి. ఇప్పుడది

thorough fare అన్న అర్థంలో స్థిరపడిపోయింది – "No public thorough fare – ఇది రహదారికాదు". ఇలాంటిదే యింకో ప్రయోగం: "వాడి తదనంతరమందు–". తదనంతరం అంటే వాడి తరవాత అని అర్థంకదా, "వాడి తదనంతరం" · యేమిటి? అయినా యీ ప్రయోగం యిప్పటికీ "వీలునామా"ల్లో కనిపిస్తూనే ఉంటుంది. మీ నలభై యేళ్ళ క్రితం సంస్కృతంలో అట్టే పరిచయం లేనివాళ్ళు ఉత్తరాలు రాస్తూ శిష్ట వ్యావహారికం రాస్తున్నాం అనుకుని, "చిరంజీవి...కి ఆశీర్వచనములు. ఉభయకుశలోపరి, తరవాత-" అని వ్రాసేవారు, "ఉపరి" అంటేనే "తరవాత" అన్నది తెలియక.

సంస్కృతం మూలం తెలియక తప్పుగా వాడ లోకి వచ్చి నిలిచిపోయినవి మరికొన్ని మాటలు-

(1) గమనించడం=గమ్ (గచ్ఛ) to go అని సంస్కృతం. ఇప్పుడు, "ఈ విషయంమాత్రం గమనించుకోతగని (గమనించతగ్గది)" అంటే, మనస్సుకు పట్టించుకోతగ్గది అన్న అర్థం రూఢి అయిపోయింది.

(2) వృద్ధాప్యం=వృద్ధ్ (వర్ధ్) అని సంస్కృతం – దీని నుంచి వృద్ధత్వం అనికాని, వార్ధక్యం అనికాని అనాలి; కాని వృద్ధాప్యం అనేస్తున్నాం.

(3) తద్దినం – ఆరోజు అని అర్థం-ఇందులో ఆబ్దికం అయినది ఏదీ లేనప్పటికీ "ఆబ్దికం" "శ్రాద్ధం" అనే అర్థం నిలిచిపోయింది. అబ్దం అంటే ఏడాది అనిన్నీ, శ్రద్ధతోచేసేది శ్రాద్ధం అనిన్నీ కాబట్టి యీ మాటలూ అలాంటివే, స్వతః అసలు మాట చెప్పకుండా ఆ అర్థం స్ఫురింపజేసేవి.

(4) వక్క లేక చెక్క—కొన్ని ప్రాంతాల్లో "వక్క" వేసుకుంటారా అనీ మరికొన్ని ప్రాంతాల్లో "చెక్క" వేసుకుంటారా అని అడుగుతారు, ముఖ్యంగా భోజనానంతరం. "వక్క" అంటే ముక్క (a piece) – వాడి తల వేయి వ్రక్కలగుగాక అని శపించడం అని చదువుతాం—"చెక్క" అన్నా ముక్కే. భవతు. మరి "వక్క" అన్నా "చెక్క" అన్నా ముక్క అనే అర్థం అయినప్పుడు దేనితాలూకుది ఆ వక్కో చెక్కో? పోకవక్క (పోకచెక్క). అదీ అసలుమాట. అందులో పూర్వార్థంపోయి, ఉత్తరార్థమే వాడుకలో మిగిలిపోయింది.

(5) అస్తమానం – "మావాడు అస్తమానం ఆడతాడు; ఒక్కమాటైనా పుస్తకం ముట్టుకోడు" అని తల్లో తండ్రో చిరాకు పడగా వింటాం. వాళ్ల ఉద్దేశం 'పొద్దస్తమానం' అని. ఆ 'పొద్దు' తీసేస్తే యీ 'అస్తమానా'నికి అర్థం పూర్తికాదు. అయినా "అస్తమానం" అన్న మాట శిష్ట వ్యవహారంలోఉంది.

(6) విధవ = విధవాయాః అపత్యంపుమాన్ వైధవేయః. ఇది కొన్నాళ్ళ క్రితం "విధవాడు" గానూ, తరవాత "వెధవ" గా స్థిరపడిపోయింది. యిది ఉపయోగం అయిన తిట్టు. ఒక్కడే కొడుకుని "వెధవా" అంటే తన భార్యని తిడుతున్నాడన్నమాట.

(7) [illegible] : [illegible] "[illegible]" అంటే [illegible]. [illegible] "[illegible]" అన్నమాట తప్పుగానె వాడుకలోకి వచ్చింది. సంస్కృతంలో "[illegible]" అంటే "[illegible]" అని అర్థం – ఉన్నది "[illegible]" అని - అయినా "[illegible]" రూఢి అయిపోయింది మనకు: ఈ పదానికి సంస్కృతంలో "[illegible]"(limit) అని అర్థం. గౌరవం అను అర్థంలో వ్యవహారంలో ఈ పదాన్ని వాడుతున్నాం. ఉదా:- వేంకటాచలపతి అన్నది సంస్కృతం. అచలం అంటే కొండ-కాబట్టి "అచలపతి" అనాలి. కాని "చలపతి", "చలపతిరావు" అన్న మాటలు వ్యవహారంలో నిలిచిపోయాయి.

(8) ముష్టి: పిడికిలి అని అర్థం. ముష్టి పిడికెడు వేస్తాం కనక, ఆ వేసిన దానిని "ముష్టి" అంటున్నాం...(ఇంగ్లీషులో దీన్ని Metonymy అంటారు.) కాని ముష్టి వేసినవాడు మాత్రం "ముష్టివాడు" కాడు!

(9) మాండలికాలు : జ్ఞాపకం—గుర్తు—జ్ఞప్తికి తెచ్చేది జ్ఞాపకం. "నువ్వు కోరిన వస్తువ యివాళ తప్పకుండా తెస్తాను—జ్ఞాపకార్థం రుమాలు ముడివేసుకుంటున్నాను" అంటే రుమాలు ముడి ఆ వస్తువుని జ్ఞప్తికి తెచ్చేగుర్తు. ఈ అర్థంలో "జ్ఞాపకం" అన్న మాట ఉత్తర సర్కారు జిల్లాలో వ్యాప్తిలో ఉంది. కాబట్టి "జ్ఞాపకం" రాలేదు అన్న ప్రయోగం తప్పే. జ్ఞప్తికి రాలేదు అనాలి. అయినా "జ్ఞాపకం" రాలేదు అన్నదీ సువ్యాప్తంగా ఉంది.

బోధపడడం—అర్థంకావడం· బుధ్ (బోధ్) to understand లోంచి "బోధపడడం" వచ్చింది. అర్థం అయితేనేగాని అవగాహనకాదు గనక "అర్థంకాలేదు" అంటారు కొన్ని జిల్లాలవాళ్లు. ఇలాగే ఉత్తర సర్కారు జిల్లాల్లో ఉష్ణం అన్న పదానికి, మరికొన్ని జిల్లాల్లో "జొరం" అని వాడతారు. ఉష్ణం ఊష్టం అయిపోయినట్టే "జ్వరం" జొరం అయిపోయింది వాడుకలో.

అగ్నిహోత్రావధాన్లు చెప్పినట్టు "మాట భేదం కాని, ముక్కంతా వకటే"!

(క్రీ॥ శే॥ కళా ప్రపూర్ణ డా. గిడుగు సీతాపతి, D. Litt మా బావగారు. వారితో మాట్లాడుతున్నప్పుడు యిటువంటివి యెన్నో ప్రసంగవశాత్తూ దొర్లిపోయేవి! వారి సన్నిహిత సాహచర్యమే యీ వ్యాసానికి ఆధారం.)

20 వ శతాబ్ది కవి హృదయం - ఒక సృజనాత్మక ప్రయోగశాల

శ్రీ సోమసుందర్

యూరోపియన్ దేశాల లలిత కళల చరిత్రలో 20 వ శతాబ్దపు పూర్వార్ధంలో ప్రయోగాలు క్రిక్కిరిసినట్లు కనిపిస్తాయి. చిత్రలేఖనంలో, శిల్పంలో, గృహ నిర్మాణ కళలో, సంగీతంలో, కవిత్వంలో ఈ ప్రయోగశాలిత్వం స్థూల దృష్టికికూడా స్పష్టంగా దర్శన మిస్తుంది. 19 వ శతాబ్ది చివరి వరకూ గతానుగతికంగా అనుపూర్వికంగా సర్వజనామోదకర సాంప్రదాయక సంవిధానాలు, తీరుతెన్నులూ ప్రచలితంగా ఉంటూవచ్చాయి.

ఇరవయ్యవ శతాబ్ది ప్రవేశించేసరికి — మానవ జీవిత రంగాలన్నింటినీ వైజ్ఞానిక శాస్త్రం శాసించ నారంభించినది. నిత్య నైమిత్తిక జీవితంలో వైజ్ఞానిక శాస్త్రసిద్ధి సంపూర్ణ ప్రభావం కలిగించ నారంభించింది. జీవపరిణామ సిద్ధాంతమూ, సామాజిక ఆర్థిక రంగాలలో గతి తార్కిక సిద్ధాంతమూ, మనస్తత్వ శాస్త్ర పరిశోధనలో స్వాప్నిక మనోధర్మ సిద్ధాంతమూ, భౌతిక శాస్త్ర రంగంలో సాపేక్ష సిద్ధాంతమూ వంటివి, పాత యోచనా మార్గాలను ఎగరగొట్టి వేశాయి. కొత్త తెన్నులను నిర్ధరించ నారంభించాయి.

నవీన యోచనా మార్గాల ఆవిష్కరణ — సర్వ మేధారంగాల నూతన ప్రభావ పరిధిని విస్తరించ నారంభించింది. ముఖ్యంగా మనోజన్యాలైన కల్పనా కళలపై ఈ ప్రభావం మరింత విస్పష్టమవుతూ వచ్చింది. హస్త నైపుణ్యంపై ఆధారపడే అభ్యాస కళలలో గతానుగతికత్వం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. మనోజన్యాలైన సృజనాత్మక కళలపై వారసత్వ ప్రభావమేకాని, సంప్రదాయానుకరణం ప్రాధాన్యత వహించ నక్కరలేదు.

లలిత కళలకు వ్యక్తినిష్ఠమైన ప్రతిభ ముఖ్యం. ప్రతిభ నవనవోన్మేషశాలి; కనక తరంనుంచి తరానికీ — వ్యక్తినుంచి వ్యక్తికీ నవ్యతా ముద్రకోసం అన్వేషించడమే ప్రాణ భూతం, నవ్యతకై అన్వేషించడం సహజమేకాని అన్యంకాదు.

లలిత కళలను అనుభవించేవారు సహృదయులూ రసికులూను. ప్రతిభ కేవలం వ్యక్తిపరమేఅయినా సామాజికుల అభిరుచి ప్రభావం కళాకారునిపై ప్రసరించదనుకోవడం సత్య సమ్మతం కాదు. ప్రతి మానవుడు సామాజికుడే కావడంవల్ల, ప్రతిభావంతుడు కూడా సమాజంలో అవినాభావ సంబంధంతోనే అభివృద్ధి చెందుతాడు. ఎంత గొప్ప ప్రతిభావంతుడైనా ఒంటి స్తంభపు దంతాల మేడలోకూర్చుని తపస్సు చేస్తే ప్రతిభను ఆవిష్కరించుకోలేడు. కళాకారుడు ద్రష్ట; ద్రష్ట అంటేనే ఋషి అని అర్థంతప్ప మౌని అనికాని, తాపసి అనికాని అర్థం చేసుకోరాదు.

పైన పేర్కొన్న వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం సామాన్య ప్రజానీకపు అభిరుచిపై 19 వ శతాబ్ది అంతంవరకూ తగినంత మార్పు తీసుకురాలేకపోయింది. కనుకనే గతానుగతికత్వం స్థూలంగా ఆనాటి కళా స్వరూపాలను పాలిస్తూ వచ్చింది.

ఇరవయ్యో శతాబ్దారంభంలోనే జన జీవితంలో కొత్త రేకులు విచ్చుకున్నాయి. వైజ్ఞానికశాస్త్రం నిత్యజీవితంలో ప్రాధాన్యతవహించ నారంభించింది. మూఢవిశ్వాసాల స్థానే ప్రజానీకంలో హేత్వాధీన దృష్టి పెరగ నారంభించింది. శాస్త్రీయ సిద్ధాంతాలకూ మూఢ విశ్వాసాలకు మధ్య హెచ్చరిల్లిన ఘర్షణ మానవుని మనస్సులలో నూతనాభిరుచులకు భూమికను సిద్ధం చేసింది. ఈ సమాయత్త భూమిక వ్యక్తి ప్రతిభాప్రోక్తమైన సృజనాత్మక శక్తులకు ప్రేరణ కలిగించింది. కళాత్మక హృదయం ప్రయోగశాలగా మారిపోయింది. గతానుగతిక కళామార్గాలకు స్వస్తి చెప్పింది. నూత్న స్వరూపస్వభావాలను సంతరించుకుంది. అపూర్వ సంవిధానాలను స్వాధీనపరచుకుంది. ఈ ప్రయోగాల ఆవిష్కరణ తరుపుష్పన్యాయంగా చాలా సహజంగా జరిగింది.

సంవిధానంలోనూ, అభివ్యక్తిలోనూ నూత్నపథాలకోసం జరిగే అన్వేషణ అతి నిశితంగా జరిగింది. సాంప్రదాయకంగా స్థిరపడిఉన్న అభివ్యక్తి, పద్ధతులు నిష్కర్షగా సమాలోచించుకోబడ్డాయి. వినూత్న మార్గాలను ఆవిష్కరించుకుందుకు, ఆసక్తి పెంపొందింది. ఈ పిపాస కళాకారులందరికీ సాముదాయకంగా ఒకేకాలంలో జనించింది. అంటే ప్రతిభావంతులైన ఒకరిద్దరు కళాకారుల హృదయాలలోనే యిది బయల్దేరిందని చెప్పడం సబబుకాదు. ప్రతిభ వ్యక్తినిష్ఠమే కాని అన్వేషణ సామూహికమే. ఇలా ఎందు కనవలసివచ్చిందంటే — ప్రజా హృదయరంగస్థలిలో పాతపద్ధతులపట్ల విముఖత ఏర్పడింది. గతానుగతికత్వంపట్ల తూష్ణీభావం పెరిగింది. అభిరుచులలో మార్పుదండడించనారంభించింది. రసికుడూ, కళాస్రష్ట అనే రెండుశక్తులు పరస్పర విరుద్ధాలు కావుకదా! పైగా పరస్పర ఆధారాధేయాలే! విశాల సామాజికహృదయం కళాకారుల నూత్నమార్గాన్వేషణకు ప్రేరణ కలిగించింది.

కళాకారులు కేవలం సంప్రదాయవాదులే అయితే నూత్న మార్గావిష్కరణకు విముఖులైపోయేవారు. తద్వారా నడవగా నడవగా పాతగిల్లి, తుప్పుదుల్లి పనికిరాని పాతదారులు పట్టి గుడ్డిగాపోయి ఉండేవారు. అలాంటివారిని సామాజికహృదయం నిర్మోహమాటంగా తిరస్కరించి ఉండేది. లేదా కళలపట్లనే ఉదాసీన వైఖరి అవలంబించేది.

ఈ పరిస్థితి సరిగ్గా ఆంధ్రసాహిత్య చరిత్రకు వర్తిస్తుంది. 20 వ శతాబ్దిలో రచింపబడిన ప్రబంధాలెన్నో కుక్కచావు చచ్చాయి. ఈ వాస్తవిక జ్ఞానంలోనే ప్రతిభావంతులైన కవులు - గతాభివ్యక్తి పథాలను నిష్కర్షగా తిరస్కరించక తప్పలేదు. నూత్న సంవిధాన పద్ధతులను నిశిత సంశీలనలో అన్వేషించకనూ తప్పలేదు. వైవిధ్యంతో కూడిన కొత్తనిర్దేశాలను (aims) సాధించుకోవలసి వచ్చింది.

ఈదశలోనే విశాలమానవజీవిత జన్యాలైన సమస్యల బాహుళ్యాన్ని అవగతం చేసుకొని, ప్రతిధ్వనించవలసిన పూచీకూడా కళాకారుడు స్వీకరించాడు. ఐతే సమస్యలనేవి రెండురకాలు. భౌతిక పరిస్థితిని కలవరపరచేవి కొన్ని, మనోపరిధిని సంకటపరచేవికొన్నీను. అంటే వీటినే వాస్తవసమస్యలు, ఆంతరిక సమస్యలుగా విభాగించవచ్చు బాహ్య సమస్యల పరిష్కారమార్గాన్ని యితివృత్తంగా స్వీకరించే కళలు ఉపయోగాత్మక కళలు, వచ్చి ప్రబోధాత్మకకళలు బొత్తిగా నేలబారునైతే - ధ్వనింపచేసేవి ఉత్తమ ఉపదేశకళలు. మనోగత సమస్యల విచికిత్స ప్రధానేతి వృత్తమయ్యేవాటిని నిరంజన కళలు (pure art) అంటున్నారు.

ఈ శతాబ్ది ప్రథమపాదంనుంచే ముఖ్యంగా తెలుగు కవిత్వంలో పరిపూర్ణమైన మార్పులు సంభవించాయి. ఈ మార్పులు వస్తుగతమైనవీ, రీతిగతమైనవీకూడ ! ఈ మార్పులు అతివేలంగాకాకపోయినా అలవోకగానైనా సర్వత్రా గుర్తింపబడుతూనే ఉన్నాయి.

కాని కొందరు కవులు సంప్రదాయమార్గమే పరమ పదమని విశ్వసించారు. గతానుగతిక రీతులను ఆరాధించారు విగతజీవుల పురాణ పాత్రలకు, మళ్ళీ మళ్ళీ ప్రాణప్రతిష్ఠ చేయడానికి ప్రయత్నించారు. వెలసి తిరోహిత బుద్ధులైనారు. సనాతన పథాలద్వారా సాధింపవలసిన ఘనతర శోభలెన్నోకలవని గాఢంగా విశ్వసించారు. కాని పాపం కాలం కలిగించే మార్పును అంతతేలికగా విస్మరించడం సాధ్యంకాదని వారు గుర్తించలేకపోయారు.

ఈ శతాబ్దిలో వీచిన ప్రతివాతూల విఫలోన్ముఖ భావ విప్లవం ప్రసరించ నారంభించింది దాని ప్రభావం కవిత్వాభిప్రాయదయు జన్మారైస కళలకు అప్రత్యక్షంగా వీడునట్లు ఈ పరిస్థితే ఈయుగాన కవితా కంఠానికి అపూర్వ చైతన్యాన్ని ప్రసాదించింది. కనుకనే అనుపూర్వీక అభివ్యక్తి సాధనాలను విసర్జించడం తప్పనిసరి అయింది ఈ విసర్జన, ఒక్క మన యుగ సాహిత్యానికే ఒనగూడిన లక్షణంకాదు. ఈయుగ ధర్మమే యిదని స్పష్టంగా చెప్పుకోవచ్చు.

ఇలా సాధించబడిన సంవిధానాలు సామాజిక హృదయంలో నూత్న ఓజస్సును ప్రోది చేశాయి. అభివ్యక్తి సాధనాలలో సంభవించిన నూత్నోత్తేజం జనబాహుళ్యాన్ని ఆకర్షించింది. ఈ విధంగా కొత్త నీరు శక్తివంతంగా ఎక్కి రావారంభించింది. దీనికి కారణం జన హృదయం — యుగ వైలక్షణ్యంతో సంసిద్ధమై ఉండడమే

ఈ శతాబ్ది ఆరంభదశలో యించుమించు ఒకే కాలంలో, ఒకే ప్రదేశంలో భోగరాజు నారాయణమూర్తిగారూ, గురజాడ అప్పారావుగారూ కవితా కంఠాల నెత్తడం జరిగింది ఈ యిరువురి కవుల లోనూ ఈ వైరుధ్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది

బాహ్య వాస్తవికత పట్ల గురజాడగారికి అపార చైతన్యం ఉంది. సామాజిక దౌష్ట్యాలపట్ల తీవ్ర ద్వేషమూ ఉంది. ద్వంద్వ నీతుల్ని పరిమార్చి స్త్రీని బానిసత్వం నుండి సముద్ధరించాలనే తపన మిక్కుటంగానే ఉంది. కార్య నిర్వాహణ దీక్షా, ఎలాంటి కష్ట

సమగ్రంగానైనా ప్రత్యేకంగా వివరించాలనే సంకల్పమూ లేక ప్రయత్నంగానే ఉన్నాయి. వాస్తవంగా వైయక్తిక మూర్తిగా అవతరించిన వాదాలు. కాని చిహ్నాలు వరమ్మైన వస్తువై దృష్టి మాత్రం సంవిధాన విన్యాసాన్ని ప్రక్రియ లయనకు లోపించాయి. గనుక స్థిరపడిన కవితారీతులనే అయిన అనుసరించారు. కొత్త పానీయాలను పాత పాత్రలంలోకి జారి కలిపిన పూనుకున్నారు. సాధనలోని ఈ అసమన్వయంవల్ల ఆయన సాహిత్య పరంగా ఉత్తమ కళాప్రదర్శనాన్ని ఆవిష్కరించలేకపోయారు. సంస్కరణ సంస్కృతిని వరాడమిచ్చిన పిల్ల వైకునిగానే తప్ప ఉత్తమ నవ సాహిత్యసృష్టికారులేకపోయారు.

19వ శతాబ్దంనుంచి 20వ శతాబ్దికి మారిన కాలం—ఆంధ్ర సాహిత్యంలో బహుముఖ పరిణామాన్ని క్రమంగా స్థాపించ నారంభం చేసింది. ముఖ్యంగా తెలుగు కవిత్వంలో ఈ మార్పు మరీ విస్పష్ట మైంది. 1902 లో ఖండకావ్యాల లఘుపరిమితిలో బాహ్యవాస్తవికతను ప్రధమంగా ఇతివృత్తంగా స్వీకరించిన శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల కావ్య కుసుమావళి ప్రారంభమైంది. ఆంధ్ర సాహితీ రంగంలో అంతవరకూ మార్గదేశి రీతుల మధ్య వైరుధ్యం అఘాతంలా నోరు తెరుచుకునే ఉంది. ఈ అఘాతాన్ని పూడ్చడానికి తొలి ప్రయత్నాలు 20వ శతాబ్దారంభంలోనే ప్రారంభమై. స్థిరీభూతంగా ఉన్న సనాతన మార్గాలను సడలించ నారంభించాయి.ఈ నవికోనమే పుట్టాను నన్ను ప్ర్ర్రహా, — తనది ప్రజల ఉద్యమమని చెప్పుకున్న గురజాడ అప్పారావులో స్పష్టంగా కనిపిస్తుంది. మార్పు పొందుతున్న జీవితానికి కళలు దర్పణం పట్టాలనీ, మారిన యుగానికి పనికిరాకుండా పోయిన పాత ఆచారాలను తొలగించాలనీ, ఈ పనికే తాను అవతరించానని ఈ కారణ జన్మునికి సంపూర్ణ చైతన్యం ఉంది. కనుకనే ఆయన 19వ శతాబ్ది చివరి దశాబ్దంనుంచి ఆమరణాంతం (1915) వివిధ ఉదాహరణ కావ్య రూపాలను సంతరిస్తూనే ఉన్నారు.

శ్రీనాథుని కాలంనుంచి శేషం వెంకటకవివరకూ గతాను గతికంగా ప్రబంధమే రాజ్యమేలింది. ఫ్యూడల్ సమాజ కళా ప్రతిబింబంగా ఉద్భవించిన ఈ కవితాస్వరూపమే చరమ స్వరూపంగా భావించ బడుతూ వచ్చింది.మరీ అనుకరణ ప్రాయాలైన ప్రబంధాలను కాలం నాలికి ఎగరగొట్టివేసినా, "నావిష్ణుః పృథ్వీపతిః" అని నమ్మించబడిన లోకం ప్రబంధాన్నిసైతం సమాదరించడంలో అబ్బురమేమీలేదు. సుమారు నాలుగువందలఏళ్లలో పొడసూపని మార్పును—పంతొమ్మిదవ శతాబ్ది చివరి దశాబ్దం ప్రసవించనారంభించింది. ఈ మార్పు ఇరవయ్యోశతాబ్ది మొదటి దశాబ్దంలో మరింత స్పష్టపడింది. ఈ మార్పును సాధించిన యుగపురుషుడు గురజాడ క్రాంతదర్శియే! ఆయనే కవితా నిర్మాణంలో త్రిగుణాత్మకమైన నవీనమార్గాను సంధాత! ఆధునిక భావనాధారకు ఆయనే నిస్సందేహంగా ఆద్యుడు!

ఈ శతాబ్దపు తొలిదశాబ్దంలోనే గురజాడ వేంకట పార్వతీశ్వరకవులూ ఉద్యమ కాల్పనిక గానం సాగించారు. తరువాత కాలాన మనదేశంలో భావకవిత్వం పేరిట మహోద్యమంగా ఆవిర్భవించి విస్తృతి పొందింది. ఫ్యూడల్ సామాజిక నీతులమీదైనా, సాంప్రదాయకవిత్వమైనా తిరుగుబాటుగా ఆవిర్భవించిన భావకవిత్వంమీద ప్రత్యేకంగా ఛాందసులు విరోధమనవాదులూ నిరసన, నిందించి, అపవాదుల నుంచి రాళ్ళు దొర్లించి తమ అల్పసంతృప్తిని వెల్లడించుకున్నారు. దీనికి ప్రథమ కారణాలు రెండు: కాల్పనికవాదులైన కవులు స్థిరపడిన కవితారీతులను (Established Style) ధిక్కరించడమూ, వ్యక్తి స్వేచ్ఛకు మొదటిసారిగా సాహిత్యంలో ప్రాతినిధ్యం కల్పించి—ప్రయోగవాదానికి ప్రాణప్రతిష్ఠ చేయడమూనూ! ఆంధ్రసాహిత్యంలో కాల్పనిక వాదానికి-ఉత్తమ కవి, నవ్యతర కావ్యశ్రేణులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి శ్రీ రాయప్రోలు సుబ్బారావుగార్లు ప్రధానంగా ఆద్యులు.

సనాతనుల ప్రతిఘటనవల్లనూ, ఛాందసుల కుహనా విమర్శల ప్రచారంవల్లనూ, ఈ నూత్న ప్రయోగాలకు సామాజికుల ఆమోదం నిర్ద్వంద్వంగా లభించడంలో జాలయాపన జరిగింది. దానికి కారణం లేకపోలేదు. ఆంగ్లప్రభుత్వం తన సామ్రాజ్యాన్ని నిల్పుకుందుకు మన దేశంలో నిర్మించిన రైల్వేలవల్ల పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందేతప్ప—సామ్రాజ్యవాదానికి కొమ్ముకాసే సంస్థానాధీశుల ఆదరణ ఫ్యూడల్ విధానం ప్రాచీనంగా కొనసాగించబడుతూ వచ్చింది. పారిశ్రామిక విప్లవ చైతన్యంలో క్రాంతదర్శనం కలిగిన ప్రయోగవాదులైన కవులకూ, ఫ్యూడల్ భావ చేతనలో స్థిరపడిన సనాతనులకూ సంఘర్షణ తీవ్రతరమైంది. ఈ సంఘర్షణవల్ల—ప్రతిచర్యం సాధ్యమైకంగా సాగిన సాహిత్య పసురమే! సనాతనుల పక్షాన అక్కిరాజు ఉమాకాంతపండితుడూ, కాశీభొట్ల బ్రహ్మయ్యశాస్త్రి సోదరులూ, ఆనంతపంతుల రామలింగస్వామి ప్రభృతులతో నిలిచారు. ఈ సంఘర్షణ ప్రచారాన్ని అడ్డుకుంటిందే కాని, నూత్న ప్రయోగాలపట్ల స్వపరరేఖవైఖరికి నిర్ద్వంద్వంగా సామాజికామోదాన్ని కూరగొనలేకపోయింది. ఈ ప్రతివర్తనల్ల అభివృద్ధికి విలంబమే జరిగింది కాని, నిరోధం కలుగలేదు. పొందరగా సాగవలసిన పరిణామం కొంత మందకొడిగా సాగవలసి వచ్చింది. అంతే!

తెలుగు కవిత్వంలో వచ్చిన ఈ నూత్న ప్రయోగం ముందుగా ఆంగ్ల విద్యాభూషణులను ఆకర్షించింది. తద్వారా ఈ దేశపు మట్టిలోనికి లోతుగా వేళ్లను పారించుకో నారంభించింది. బహుముఖమైన నూత్నాభిరుచికి ఆకృష్టులై ఉన్న పాశ్చాత్య సాహితీప్రియంభావుకులు

మెచ్చుకోవడంలోగాని, సనాతన నిష్ఠ గరిష్ఠులైన గీర్వాణ పండితులే నూత్న ప్రయోగాలను పరిశీలించడంలోగాని ఆసహజత్వం లేదు. అయినా భావకవులు మొక్కవోని ధైర్యంతో పురోగమిస్తూనే ఉన్నారు. తాము నెలకొల్పవలసిన నవ్యపథాల పట్ల సంపూర్ణ చైతన్యం ప్రదర్శించారు. కల్పించవలసిన నూతనాభిరుచుల పట్ల సిద్ధాంతావగాహనతో పురోగమించారు.

ఈ పురోగతి- 1930 ప్రాంతంలో శ్రీరంగం సోదరులు తెలుగు కవిత్వంలో నూత్న ప్రమాణాలను (new dimonuons) పాదుకొల్ప నారంభించేవరకూ అప్రతిహతంగా కొనసాగుతూనే వచ్చింది.

ఐతే- కాల్పనిక కవులు ప్రదర్శించినంతటి సచేతన సాహితీ బాధ్యతను ఈ రెండవ తరం ప్రయోగవాద కవులు ప్రదర్శించగలిగారా అన్నది సందేహమే! వారి సాధనా మార్గాలపట్ల వారికే పరిపూర్ణ శాస్త్రీయ చైతన్యంకాని, బాహ్యవాస్తవికతా పరిశీలనం గాని పటిష్ఠంగా లేకపోయాయి. తాము ఆవిష్కరిస్తున్న నూత్న ప్రయోగాల విషయంలో గాని, తాము ఉపాసకత్వం చేస్తున్న నవీన మానవీయ సామాజికవాద సిద్ధాంతాల విషయంలోగాని పరిపూర్ణ అవగాహన లేకపోయింది. వారికి ప్రయోగాసక్తి ఉన్నంత ప్రబలంగా యుగధర్మ చైతన్యం నిండిఉన్నట్లు దాఖలాలు కనిపించవు. పాశ్చాత్యాధీన చిత్త వైకల్యంకూడా అడపా తడపా బయటపడుతూ వచ్చింది. కనుకనే వారి ప్రయోగాలు ఏదో విడివిడిగా సాగాయేగాని సిద్ధాంత ప్రేరక శక్తితో పురోగమించాయనడానికి ఎన్నో అభ్యంతరాలు వారి రచనలే కలిగిస్తాయి. వీరికి నవ్యతపట్ల ఉన్నంత మమకారం సభ్యత పట్లగాని, భవ్యతపట్లగాని లేకపోయింది. అందువల్లనే అట్టి వైరుధ్యంగా మన దేశీయ బాహ్య వాస్తవికతతో నిమిత్తంలేని అధివాస్తవికతా ప్రయోగాల అంట్లు కట్టుకోవడం కనిపిస్తుంది.

సృష్టిలో తియ్యనిది

ఆ క్రమ పరిణామంలో విజయవంతంగా పాఠక హృదయ ప్రవేశం చేసిన కవిత- ఒక్కొక్కమారు కవి ఊహించని విశిష్టార్థాలను సైతం అలవోకగా అందించవచ్చును. అది సహృదయుని సంస్కార స్థాయి ననుసరించీ, భావుకత్వశక్తి ననుసరించీ సంభవించేదే కాని- కవికి విపరీతార్థాలను ఆపాదించడం కాదు. పరిణత ప్రతిభుడైన కవి ప్రయత్నపూర్వకంగా కాని, అప్రయత్నంగా గాని వెలువడిన మనోహర భావజాలమంతా అతని సంస్కార భూమినుంచి ఉత్పాద్యమైందే! దానిని అందుకొన్న సహృదయ వ్యాఖ్యాత వివరిస్తున్నప్పుడు స్థూల దృష్టికి- ఇంతా కవి ఊహచేసినదేనా అనే సంశయం కలుగుతూ ఉంటుంది. కాని మౌలికంగా కవితా భూమికలో లేని ఏ వినూత్నార్థాలనూ సహృదయ వ్యాఖ్యాత వెలికి తోడడం సాధ్యం కాదు. అథవా అలాంటి ప్రయత్నం చేసినా ఆధారభూమి ప్రతికూలమై ఎదురు తిరుగుతుంది. వ్యాఖ్యానం హేతుబద్ధంగా ద్యోతకం కాదు. సకారణ వివరణంగా భాసించదు. అట్టి వ్యాఖ్యకు సహృదయాదరణ లభించదు. ఏ కవీ, ఏ విమర్శకుడూ ఏకాకి ద్వీపాంతరవాసి కాలేడు.

ఇక్కడే మరో ధర్మసూక్ష్మం వివరించుకోవలసిన అవసరం ఎదురవుతుంది. సహృదయ విమర్శకునికి స్ఫురించిన విశిష్టార్థాలు- కవి ఉద్దేశించినవే కావని దబాయించే పాషండు లెప్పుడూ ఉంటారు. వారు ప్రతి దానిని గురించీ సంశయించడమే ధ్యేయంగా పెట్టుకుంటారు. అలాంటి వారు కూడా నోరు మెదపడానికి వీలులేని విధంగా విమర్శకుడు తన వ్యాఖ్యానాన్ని హేతుబద్ధంగానూ, సోపపత్తికంగానూ అమర్చుకుందుకు జాగరూకత వహించి తీరాలి. అప్పుడే అది సర్వామోదకరంగా ఉంటుంది. ఒక కవి లేదా విమర్శకుడు సమకాలికు లందరి ప్రశంసలనూ చూరగొనలేడు. అతడెంత పరిణత ప్రతిభుడైనా సమకాలికుల ఈర్ష్యాసూయలకు గురి అవుతూనే వుంటాడు. అల్ప ప్రతిభులూ, అప్రతిభులూ సంశయాత్ములుగానూ, అసూయాగ్రస్తులుగానూ తలలెత్తుతూండడం సార్వకాలికమూ సార్వదేశికమూ కూడా !

కవిత్వం అక్షరబద్ధమైన ఇంద్రజాలమే:

అనవరత ప్రయోగశాలితలో ; నిరంతర కవిత్వాన్వేషణలో నిమగ్నమైన కవి హృదయంలో అసంఖ్యాక పద చిత్రాలు, భావ చిత్రాలూ సుప్త బీజాలవలె ప్రసరితమై ఉంటాయి. అక్షర రూపం పొంది, సమన్వయ రీతిలో అభివ్యక్తమైనప్పుడే కవితాస్వరూపంపొందుతాయి. ఆ క్రమవికసనంలో- అతని జాగ్రత హృదయానికి కూడా తెలియకుండానే- అంతశ్చైతన్యం ఒక ఇంద్రజాలిక శక్తిని ఆ పదాలకు ఆపాదిస్తుంది. ఈ మాట పైకి కేవలం భావవాదపు ప్రలాపంలా కనిపించవచ్చు. కాని ప్రపంచ మనస్తత్వ శాస్త్రవేత్తలంతా అంగీకరించినదే! అదే భావబీజం పాఠక హృదయ క్షేత్రంలోని సారభూత పరిసరాల ఆసరాతో అంకురించి శాఖోపశాఖల నెత్తవచ్చు. ఒక వట వృక్షమంతటి భావజాలాన్ని విస్తరింప చేయవచ్చును.

గిరిజనులకు ఆశాజనకమైన రోజులు

"ఇరుకు గోడల మధ్యలో స్వేచ్ఛా వాయువులు యింకా పీల్చకముందే, నా తండ్రి దేశాన్ని మేల్కొలిపినాడు" స్వేచ్ఛా భారత్‌ను గూర్చి బార్డ్ కన్న కలలు యివి. ఎంతోకాలం భారత దేశంలో మనిషికి మనిషికి మధ్య అడ్డుగోడలు విల్చివున్నాయి. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం బలహీన వర్గాలు, గిరిజనుల పట్ల నూతన దృక్పథము ఏర్పడింది.

గడచిన 20 సంవత్సరాల కాలములో, పంచ వర్ష ప్రణాళికలలో గిరిజనుల, కొండ జాతులవారి సంక్షేమానికి నిరంతరాయము ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కొండజాతులు, గిరిజనుల క్రమబద్ధమైన అభివృద్ధికి మొదటి పంచవర్ష ప్రణాళికలో రు. 188.77 లక్షల వ్యయం చేయబడింది. రెండవ ప్రణాళికలో ఉట్నూరు, అరకు, నరసంపేట, పాడేరులలో నాలుగు బహుళార్థ సాధక ప్రాజెక్టుల స్థాపనతో గిరిజన సంక్షేమం కార్యక్రమాలు ఒక మైలు రాయిని దాటింది.

మూడవ ప్రణాళికా కాలంలో, గిరిజన సంక్షేమ బ్లాకుల స్థాపనతో పతాకస్థాయి చేరుకొన్నది. నాలుగవ ప్రణాళిక కాలంలో, పెట్టుబడి వ్యయం రు. 774.03 లక్షలకు పెరగడంతో ఈ కార్యక్రమాలకు మరింత పూత వచ్చింది. ఐదవ ప్రణాళికా కాలంలో యివి మరింత త్వరితగతిన అమలు జరుగగలదని భావించబడుతోంది.

గిరిజనులకు ఋణ సదుపాయం, మార్కెటింగ్ వసతులు విస్తరింపబడటంతో, గిరిజన సహకార సంస్థ, ఎంతో ఫలవంతమైన కృషి సల్పుతోంది. ఈ సంస్థ కార్యకలాపాలు అన్ని జిల్లాలకు విస్తరించి వున్నది. ఈ సంస్థ రాష్ట్ర మంతటా విస్తరించియున్న 402 గృహ నవర డిపాజిట్లు తోనూ, 28 ప్రాథమిక సొసైటీలను అనుబంధముగ కలిపి పనిచేస్తున్నది.

కొన్ని ఎన్నిక చేసిన గిరిజన ప్రదేశాల శీఘ్రతర అభివృద్ధికిగాను రు. 150.00 లక్షల వ్యయం వ్యవసాయం ప్రాధాన్యత గల ఒక బృహత్తర ప్రాజెక్టు నొకదానిని, గిరిజన డెవలప్‌మెంట్ ఏజన్సీ పేరుతో ప్రారంభించబడినది. ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వము ఆర్థిక సహాయము అందజేస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ, పార్వతీపురం, సాలూరు, టెక్కలి, సోంపేట, పాతపట్నం తాలూకాలలోని షెడ్యూల్డు ప్రాంతాలు, నాన్ షెడ్యూల్డు ప్రాంతాలుకూడ ఈ ఏజన్సీ క్రింద పని చేస్తున్నవి. ఈ ప్రాజెకు అమలుకు 1170 చ. మైళ్ల విస్తీర్ణముగల ప్రాంతములో సుమారు 42300 గిరిజన కుటుంబాలు ఎన్నిక చేయబడినవి.

గిరిజనులు రేపటి ఉజ్వల భవిష్యత్‌కై కృతనిశ్చయంతోనూ, ఆత్మ విశ్వాసంతోనూ ఎదురు చూస్తున్నారు.

డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్.

DI R/27/76-77

ఒక మహత్తర భావ చిత్రాన్ని పాఠక హృదయంలో బీజ ప్రాయంగా ఆలోచన చేయగానే కల్పించే అంతర్గ సూక్ష్మ దృష్టిని ఇన్‌ట్యూషన్ (Intution) అంటారు. ఈ దృష్టి పాఠక హృదయాన్ని ఒక యంత్రజాలంలో ముంచి నడిపిస్తూ ఉంటుంది. కవిహృదయ పాఠక హృదయంలో కలిపిన గాఢత వ్యక్తమౌతూ భావాలోచనాన్ని కలిగిస్తుంది. అనుభూతి పారవశ్యతన్ని ఒక్కొక్కరూ గానిస్తూ, నిర్మల సత్యావిష్కరణాన్ని రాగా వ్యక్తమౌతూ కలిగిస్తుంది. నాదమైనా కవిత్వం ప్రతిపాదించే సమగ్ర నాదజాలం ద్వారా పాఠకుడు ఎదుటి చేస్తున్నాడు. అందుకే అతడు కవితో కలిసికొని సహృదయుడౌతున్నాడు.

తన కన్నులముందు ప్రత్యక్షమయ్యే నిత్య జీవన చిత్రాల వాస్తవాలనుంచి క్షణకాలం పై సురని, కవితాలోకంలో తాదాత్మ్య పొందుతాడు. అలౌకిక ఆనందంలో తన హృదయాన్ని విహరింప చేసుకుంటాడు. కవితాపరంగా జరిగే భ్రాంతిజాలమంటే ఇదే! పాఠకుడు తన మనోలోకంలో కళాన్వితమైన చిత్ర విచిత్రానుభూతుల్ని ఆ క్షణంలో పొందుతాడు. కాని అవి క్షణికాలుగా అంతర్ధానమౌక అతని సంస్కారంలో లీనమౌతాయి. ఉత్తమ సంగీతం కలిగించే నాద కళ్యాణ ప్రద్యుమ్నాన్ని మాదిరిగానే—ఉత్తమ కవిత్వం కూడా అలాంటి అతివేల ప్రభావాలను తత్‌క్షణమే నిర్వహించగలుగుతుంది.

పాఠకుని ఊహాశక్తీ, భావుకత్వమూ, ఆలోచనా పరత్వమూ మున్నగు సంస్కార సామగ్రి యావత్తూ పాఠభాగాన్ని ఏకంగా సహకరించవలసి ఉంటుందని మళ్ళీ చెప్పనక్కరలేదు. ఈ సామాజిక సంపత్తి కలిగినప్పుడే కవితామృతం పాఠకునికి ఆస్వాద్యమౌతుంది. శ్రోతకి సంగీత మాధుర్యాన్ని అనుభవించగలిగే సునిశిత కర్ణ పరిచయమూ, సంగీతజ్ఞానమూ, పరిచయపూర్వకమైన అవగాహనాశక్తి ఉండాలని కోరడం దురాశకాదు. ఇవన్నీ ఉండికూడా చిత్తస్వాస్థ్యం లేకుండా పోతే అతడు సంగీత స్వారస్యాన్ని అనుభవించలేడు. అలాంటి దశ రసజ్ఞుల మెప్పుకు సంబంధించిన కవితానుభవానికి కొన్ని ప్రాథమికావసరాలుండాలని కోరడం గొంతెమ్మ కోరిక కాదుకదా?!

జాగృత స్వప్న తరంగాలు :

పగలూ రాత్రీ ఎడతెగకుండా కవి మనస్సు విస్మయాన్ని స్వప్నాలను పరిగ్రక్కొంటూ ఉంటుంది. కొన్ని మరీ సుకుమారంగా ఉంటాయి. రాణివాసపు లలనలవలె నాజూకుగా నడుస్తూ, ఒయ్యారాలొలికిస్తాయి. ముట్టుకుంటే చాలు, కందిపోతాయో, నలిగిపోతాయో, వాడిపోతాయో అన్నంత సుకుమారాలై మెరుస్తాయి. శీతాకోక చిలుకల రెక్కలవలె సుకుమారంగా చలిస్తూంటాయి; మెరుపుల వెలుగుల వలె నేత్ర పర్వం చేస్తుంటాయి కొన్ని! గాలిలో తేలుతూ వడుస్తూంటాయి. హంసలవలె లాస్యం వేస్తూ విహరిస్తాయి కొన్ని!

అలసిన స్వప్నవదనాలతో కొన్ని స్వప్నాలు నను అయ్యో మందిరాలలోంచి ఒంటిపూరగా చీరనో, తువ్వాలునో చుట్టపెట్టుకుని చప్పున స్నానాగారాన్ని వెనుక్కుంటూ వెళ్ళిపోతున్నట్లనిపిస్తాయి!

మరికొన్ని స్వప్నాలు మరీ గడుసరివి...వసంత వన వీథులలో విహరించి విహరించి ఒడలనిండా మధూళీ మార్ధ్వీక రసమూ పులుముకొని గోముగా వస్తాయి. కొన్ని పుప్పొడి పూదేటులూ పూసుకుంటాయి. ఒంటి రంటుకున్నవాటిని దులుపుకొందుకు కూడా తీరిక లేనంత సోమరిగా, అంగలో లంగవేసుకుంటూ వడుస్తాయి. మలయ పవనాల తాకిడికి కంపించే కపోల పాలిస్తై కొన్ని స్వప్నాలు చిత్ర పత్రాలు లిఖించుకొని తాపీగా నిష్క్రాదినా వస్తాయి. తను వస్త్రాలస్తై హాయని చంద్రరేఖలతో అలాగే వస్తాయి కొన్ని! అలవోకగా నవ్వుతూ, హాలిగా నడుస్తాయి!

కేరువాసుతూ, తూలుతూ, గెంతుతూ, దైవపుల కనురెప్పల జరుపుకొని అర్థోన్మీలిత దాన్తా వస్తాయి కొన్ని కలలు! మరికొన్ని ఆకులన్నిటినీ విస్మరించుకున్న పలాశ కుసుమాలవలె నిరలంకార శోభ ఉట్టిపడేట్లు అగుపిస్తాయి! నాటి దూపరేఖా విలాసాలతో ఉన్న స్వప్నాలు—స్వప్నాలే!

కవి అంతఃకరణం ఒక అంతఃపురం వంటిది. శుద్ధాంతంలో నారీ జనసమూహం కదలాడుతుంది. దాసీపరిచారికాది పరివారాదులుంటూ ఉంటుంది. కవి అంతఃకరణలో సుందర స్వప్నాలు భావాంబరాలు ధరించి, రుచిర శబ్దాలతో నడుస్తాయి! సుకుమార పద చిత్రాలు కేళించుకుంటాయి. రసభావాల పన్నీటిలో జలక్రీడలాడతాయి. ప్రతి కళ ప్రేమ్నే పట్టుకుని ఒదుసుకుంటూ తిరుగుతాయి.

ఆ స్వప్న సుందరుల విపంచీ తంత్రులపై మైత్రీ వేయగల బాణులు!...కవిహృదయం — స్వప్నసారికా అనవరతం సంపత్తించే గంధర్వ వాటి! కోటి మధురనాదాల పద్ధంకోటి!

రెక్కలొచ్చిన పక్షి

శ్రీ వి. సంపత్కుమారాచార్య.

"శంకరంగారూ!... మీకో ఉత్తరం"

ఆత్రుతగా అందుకున్నాడు పోస్ట్‌మేన్ శంకరం విసుగులేకుండా ఉత్తరాలు సార్ట్ చేస్తున్న మరో పోస్ట్‌మేన్‌నించి. కవరుమీదఅడ్రసు రాసిన దస్తూరిని చూడగానే ప్రాణం లేచివచ్చినట్లయింది. త్వరత్వరంగా తన బీటుకి సంబంధించిన ఉత్తరాలనీ, పార్శిల్స్‌నీ సద్దుకున్నాడు. ఆనందంగా పోస్టాఫీసు బయటకువచ్చి కవరువిప్పి ఉత్తరం చదువుకున్నాడు. మొహంలో వున్న ఆనంద చిహ్నాలన్నీ ఒక్కొక్కటే మాయమయ్యాయి.

"ఇంతేరా...కని...పెంచి పెద్దచేసి...చదివించి...నీ మీద ఆశల్తో పెంచుకున్న నీ తల్లిదండ్రులకి నువ్వు చెయ్యవలసిన సేవ యింతేరా... మాకు తగిన బుద్ధే చెప్పావు..."

అనుకుంటూ నీరసంగా సైకిలెక్కి తన బీటుకి బయల్దేరాడు ఉత్తరాలివ్వడానికి.

శంకరం ఉత్తరాలివ్వవలసిన బీటులోనే అతని ఇల్లు ఉంది. ఇంటిముందు ఆపాడు. లోపలికి వెళ్ళి భార్యను పిలిచి కాసిని మంచి నీళ్ళిమ్మని అడిగాడు. నీళ్ళందిస్తున్న భార్య కళ్ళల్లో ఆత్రుత కని పెట్టి,

"ఇదిగో రాసేడే నీ ముద్దుల కొడుకు; రోజూ ఎదురు చూస్తున్నావుగా ఉత్తరం కోసం?... చదువుతా విను...

"ప్రియమైన నాన్నగారికి...

నేను మీ కెవరికీ చెప్పకుండా వెళ్ళిపోయానని కోపం వచ్చి ఉంటుంది. ఈ మూడు నెలలుగా ఉద్యోగ ప్రయత్నాలలోనేఉన్నాను. ఇంతవరకూ దొరకలేదు. అలాగని నేనేదో డబ్బుకోసం రాస్తున్నానని అనుకోవద్దు. మీరు అప్పో సప్పో చేసి పంపిస్తారని నాకు తెలుసు కాబట్టే నా అడ్రసు కూడా ఇవ్వడంలేదు. మన కష్టాలు తీర్చగలిగే స్తోమత కలిగేవరకూ... అక్కయ్యల పెళ్ళికి అయిన అప్పు తీర్చగలిగే తాహతు కలిగేవరకూ మీకు నా ముఖం చూపించదల్చుకోలేదు. ఎక్కడున్నా నేను క్షేమంగానే ఉంటాను. నా కోసం ఆందోళన వద్దు, అమ్మకి ధైర్యం చెప్పండి."

మీ
గోపి.

"విన్నావుగా...వీడు దేశాలు పట్టి వెళ్ళినందుకు ఏడవడమూ... ఏ అడ్రసూ కూడా రాయకుండా ఇన్నాళ్ళకి ఓ ఉత్తరం రాసి పడేసినందుకు సంతోషించడమూ?... చూడు...లోకంలో ఎంతమంది ఉన్నారో...అందరి కొడుకులూ ఇలాగే ఉన్నారా? వాడికి మన దరిద్రపు కొంపలో జీవితం నచ్చలేదు. హాయిగా రెక్కలాడించుకుంటూ వెళ్ళిపోయాడు. వాడికేం యువకుడు. సుఖంగా కాలం గడుపుతాడు. ముసలివాళ్ళజోలి వాడికెందుకు? పైగా మనల్ని ఉద్ధరించేందుకే వెళ్ళిపోయాట్ట..."

అంటూ అసలే కుమిలిపోతూన్న భార్యకేసి చూడలేక గబగబా సైకిలెక్కాడు శంకరం.

మనస్సంతా ఆందోళన నిండగా అలాగే యాంత్రికంగా ఉత్తరాలిస్తూ ఇంటింటికీ వెడుతున్నాడు.

సందు చివర ముసలావిడ పంపుదగ్గర నీళ్ళు పట్టుకుంటున్నదల్లా శంకరాన్ని చూడగానే ఆత్రుతగా ఎదురువచ్చి ప్రశ్నించింది,

"బాబూ... యివాళైనా మా వాడిదగ్గర్నించి డబ్బేమైనా వచ్చిందా? కనీసం ఓ ఉత్తరమ్ముక్క అయినా...?"

అలవాటుగా లేదని చెప్పబోయి ఆపి అడిగాడు, "ఏమమ్మా? మీ అబ్బాయిగారికి ఢిల్లీలో ఏం ఉద్యోగం ?"

"ఏదో పెద్ద ఉద్యోగమేబాబూ, దానిపేరు చెప్పడానికి నాకు నోరు తిరగదు. ఏం లాభం నాయనా?...తెలిసినవాడివి కాబట్టి నీతో చెప్తున్నాను. ఉద్యోగంలో ప్రవేశించి ఆర్నెల్లయిందా?—ఇంతవరకూ పైసాపంపలేదు. వెడుతూనే పెళ్ళాన్ని తీసుకెళ్ళాడు. వాళ్ళ షికార్లకి...సినిమాలకే చాలదు నాయనా...ఈ ముసలిముండని గుర్తుంచుకునే తీరికా ఓపికా వాళ్ళకేది బాబూ?...ఇంతకీ ఏమీ రావట్లేగా??"

అంటూ వెళ్ళిపోయింది నీళ్ళు నిండిన కళ్ళు తుడుచుకుంటూ.

"పోస్ట్‌మేన్‌గారండీ... మా అన్నయ్య దగ్గర్నించి ఉత్తరం వచ్చిందాండీ?"

ఆలోచిస్తూ ముసలావిడకేసే చూస్తూన్న శంకరం వెనుతిరిగి చూసేడు.

పదేళ్ళపిల్ల చేతిలో ఉత్తరాలకేసి ఆశగా చూస్తూ అడుగుతోంది. ఆ పిల్ల రోజూ అలాగే అడుగుతుంది. తను లేదనిచెప్తాడు. ఇవాళ కూడా అదే జవాబు ఎదురవడంతో ఆ పిల్ల బిక్కమొహం వేసుకుని వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి రిటైర్డ్ సెకండరీ గ్రేడు టీచరు వెంకట్రావుగారి నాలుగో కూతురు. ఆయన నానా బాధలూపడి ముగ్గురు

[illegible] చేసేడు. [illegible] ఉద్యోగం [illegible] [illegible] వెళ్ళిపోయాడు. [illegible] ఉన్నాడు. [illegible] ప్రతివాని [illegible] ఉద్యోగం వెయిస్తే ఆ తండ్రికి [illegible] [illegible] [illegible]. [illegible] కోసం [illegible] [illegible]. [illegible]... [illegible]... పుస్తకాలు... [illegible]... [illegible]... [illegible]... అన్నీ కొనుక్కోవచ్చునని [illegible]...

[illegible] కిటికీలోంచి [illegible] ఉత్తరాలవేపు చూస్తున్నాయి. [illegible] రెక్కలు నిరాశగా మూరపడ్డాయి...

"ప్రపంచంలో ఎన్ని సమస్యలు!... ప్రతి యింట్లోనూ ఏదో సమస్య... ప్రతి మనిషికీ ఏదో ఆవేదన... [illegible] ఇన్ని ఉత్తరాల్లో ఎన్ని జీవితాల ప్రశ్నలకి [illegible]... ఎన్ని శుభవార్తలు...... ఎన్ని విషాద వార్తలున్నాయో! ... మూణ్ణెల్ల క్రితం తనకు చెప్పకుండా వెళ్ళిపోయిన తన కొడుకు [illegible] వార్త కోసం ఎదురుచూసినట్లే ఎందరో ఎన్నో సమస్యలలో కొట్టు మిట్టాడుతూ... తాను వీధిలో కనిపించగానే చేస్తున్న పనులు వది లేసి ఎదురు వస్తారు. ఉత్తరాల్లేవని చెప్పగానే చిన్నబోయి [illegible] వెళ్ళిపోతారు."

అనుకుంటూ శంకరం [illegible] [illegible].

ఎదురుకుండా సేట్ బ్యాంక్ ఏజెంటుగారు [illegible].

"సార్!... మీకో ఉత్తరం సార్! ...[illegible] ఇదిగో..."

అంటూ కవరిచ్చి సాగిపోయాడు.

"ఇదిగో శంకరం ... మాట" అని వెనక్కి పిలిచిన ఏజెంటుగారి దగ్గిరకి మళ్ళీ వెళ్ళాడు.

"ఏజెంటుగారికి ఏదైనా రూపాయలు [illegible]. ఆ విషయం అడుగుతారేమో" అనుకుంటూ ఆయనకేసి చూసేడు.

"మీవాడూ మా వాడూ ఒకేరోజున కదోయ్ వెళ్ళిపోతా? మా వాడు రాసేడు. బెంగుళూరులో ఉన్నాట్ట. చదువులా [illegible]...డియర్ ఫాదర్... నేను ప్రస్తుతం బెంగుళూరులో ఉన్నాను. నమ్మర్‌లో కూడా చల్లగా హాయిగా ఉందిక్కడ. మీకు చెప్పకుండా వెళ్ళిపోయా నని బాధ పడద్దు. మీరు బీరువాలో దాచిన మూడు వేలూ [illegible] పోయానని కోపం వచ్చి ఉంటుంది. కాని ఏంచెయ్యను?...ఆ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంపాదిస్తున్నాను. [illegible] అయిపోయింది. [illegible] మీరు కోపగించుకోక [illegible] రూపాయలు పంపించండి. [illegible] [illegible]. [illegible] [illegible]... [illegible]... [illegible] [illegible]—"

"[illegible]... [illegible]... [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]... [illegible] [illegible]. [illegible]... [illegible] [illegible] ?"

[illegible] ఏజెంటుగారికి [illegible], [illegible] [illegible] శంకరం [illegible].

[illegible] [illegible] [illegible] చూసేడు.

భార్య వంటింట్లో [illegible].

[illegible] [illegible]...

"[illegible]... [illegible]...

[illegible]...[illegible]...[illegible]...[illegible]... [illegible] [illegible]. [illegible] సంపాదించి [illegible]. చూస్తాం... [illegible] ఉద్యోగం [illegible] [illegible]!...[illegible] [illegible]...[illegible] [illegible] [illegible]... [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]..."

అంటూ భార్యకన్నీళ్ళు తుడిచి, [illegible] ఉత్తరాల [illegible] [illegible] శంకరం.

కావ్యకంఠవాసిష్ఠ గణపతిముని స్వీయ కథా రచన

డా. గంటి శ్రీరామమూర్తి

'నాయన' గా ప్రసిద్ధి చెందిన కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని అనేకవిధాలుగా ప్రసిద్ధుడైన వ్యక్తి. మహాకవిగా, మహాపండితుడుగా, మహాతపస్విగా, జాతీయ నాయకుడుగా, సంఘసంస్కర్తగా, సకల కళాపారంగతుడుగ, మహామేధావిగా, ఇలా ఎన్నెన్నో విధాలుగా కీర్తి ప్రతిష్ఠల్ని సంపాదించుకున్న మహోన్నతమూర్తి గణపతిముని. ఆయన జీవితమే ఒక రసవత్కావ్యం. ఆయన జీవిత చరిత్రను 'నాయన' అన్న పేరుతో గుంటూరు లక్ష్మీకాంతం తెలుగులో ఆవిష్కరించినప్పుడు "ఆంధ్రప్రభ" ఆ గ్రంథాన్ని ఇలా సమీక్షించింది: ఇది ప్రత్యక్షర సత్యమని చదివిన వారంతా అంగీకరిస్తారు.

"ఈ సరస గ్రథనంలో అబ్బురపాటు కల్గించునవీ, జాలి అనిపించునవి, అబ్బో అనిపించునవి, ఆనందబాష్పములను రాల్పించునవి, ఆవేదనలో కనుల చెమరింపచేయునవి- అనేక సంఘటనలు కానవస్తాయి."

అందుకే అన్నారు నాయన చరిత్రను మొట్టమొదటి సారిగ సంస్కృతభాషలో 'వాసిష్ఠ వైభవం' అన్న పేరుతో రచించి లోకానికి మహోపకారం చేసిన కపాలిశాస్త్రి తన గ్రంథాదిలో-

"అభిగాయన్ గణపతిం నిష్క్రయాపనానిస్తరా
నాహి సిద్ధాయస్మే మునేర్ఋణ వతేకదా" అని

రసవంతమైన పై రెండు జీవిత చరిత్రలు రావడానికి ప్రధాన కారణం నాయనే అని చెప్పాలి. అయితే వారిద్దరు తమ గ్రంథాల్లో ఎక్కడా నాయన స్వీయ కథారచనకు ఉద్యమించినట్లుగాని, రచించినట్లుగాని చెప్పలేదు. అయినా వారిద్దరి గ్రంథాల నుంచి నాయన అలాంటి ప్రయత్నం చేసినట్లు బుజువౌతోంది. వాటిని ముందు పరిశీలిద్దాం.

'నాయన' అన్న పుస్తకంలో గుంటూరు వారు 'స్వీయ చరిత్ర వివరణము' అన్న శీర్షికలో ఒక అధ్యాయాన్ని రచించారు ఈ అధ్యాయంలో నాయన తన చరిత్రను సంస్కృతంలో గాని, తెలుగులో గాని రచించినట్లు చెప్పలేదు. కాని ఒకరడుగగా నాయన తన చరిత్రను వివరించినట్లు మాత్రం తెలుస్తోంది అంతకన్నా ముఖ్యంగా నాయన స్వీయ కథారచనకు ప్రేరణ ఏమిటో తెలుస్తోంది. నాయన తాను చాలా గొప్పవాడనని, ప్రపంచమంతా తన్ను అలా గుర్తించాలన్న ఆకాంక్షతో ఆత్మప్రత్యయంతో ఆత్మచరిత్ర రచనకు లేదా వివరణకు పూనుకొనలేదని స్పష్టమౌతోంది. గణపతిముని స్వీయ కథారచనకు సుముఖునిగాచేసి ఉద్యుక్తపరచింది కేవలం రమణమహర్షి సంకల్పమేనని కూడా విదితమౌతోంది.

1929 వ సంవత్సరంలో ఒక రోజున రమణ భక్తుడైన బి. వి. నరసింహస్వామి అనే న్యాయవాదికి భగవాన్ రమణమహర్షి జీవితాన్ని ఆంగ్లంలో రచించి లోకానికి సమర్పించాలన్న కోరికపుట్టింది. అతడు వెంటనే తిరువణ్ణామలై వెళ్ళి, రమణమహర్షిని దర్శించి, తన కోరికనుచెప్పి తనకు కావలసిన వృత్తాంతాన్ని వివరించమని అడిగాడు. రమణమహర్షి ముందుగా తనకు సోదరతుల్యుడైన కావ్యకంఠ వాసిష్ఠ గణపతిముని జీవిత చరిత్రను వ్రాయమని ఆదేశించారు. నరసింహస్వామికి రమణగణపతులిద్దరి మీద భక్తి సమానంగా ఉన్నా, రమణమహర్షి మీదగల ప్రత్యేకం గణపతిముని మీద లేదు. అయినా విధిలేక నాయన దగ్గరకువెళ్ళి విషయాన్ని విన్నవించాడు. ఆ సందర్భంలో నాయన తన జీవిత చరిత్రను వివరించడం జరిగింది. ఆ వివరణ తమిళభాషలో జరిగిందని, తమిళభాషలో ఆ విధంగా నరసింహస్వామి వ్రాసుకున్న 'నోట్సు' అతని నిజాభిప్రాయం గ్రహించిన రమణమహర్షి తాను పుచ్చుకుని తన దగ్గరే భద్రపరచాడని గుంటూరు వారు వ్రాశారు తరువాత నాయన నిర్యాణానంతరం వారి శిష్యుడైన కపాలిశాస్త్రి ఆ తమిళ మూలాన్ని యథాతథంగా సంస్కృతంలోకి అనువదించి 'వాసిష్ఠ వైభవం'లో ప్రథమ భాగంగా ప్రచురించారని కూడా వ్రాశారు. కాని 'వాసిష్ఠ వైభవం' చదివిన తరువాత ఈ అనువాద సిద్ధాంతం సరికాదనిపిస్తోంది. కారణం అది 'నోట్సు'గా కనిపించక పోవడం ఒకటి. రెండోది కపాలిశాస్త్రిగాని, ఆ గ్రంథాన్ని ప్రచురించిన శ్రీ ఎస్. పి. పండిట్‌గాని ఎక్కడా అది తమిళ మూలానికి తర్జుమా అని చెప్పక పోవడం. అంతేకాక తమిళంలో ఉన్న ఆ పత్రాలు నరసింహస్వామి వ్రాసుకున్నవికావని, రమణ గణపతులిద్దరికి ప్రీతిపాత్రుడైన శ్రీ ఆర్. విశ్వనాథం తయారు చేసినవని కూడా 'వాసిష్ఠ వైభవ' పీఠికవల్ల తెలుస్తోంది. 'వాసిష్ఠ వైభవ' రచనకు ఆధారాలను ఉట్టంకిస్తూ, శ్రీ పండిట్ ఇలా వ్రాశారు:

"A word about the material for the book is necessary. The author, disciple of the sage, knew his guru for more than a quarter of a century and had

heard from him self the life story on many occasions. This intimate knowledge constitutes the main basis for the structure of the book. But this is supplemented by many sources of help of which three deserve mention. Sri Daibarata of Gokaran gave us the use of his diary which amidst useful detail contained useful letters and papers referring to the last years of Vasistha Muni. Shri Viswanath of Tiruvannamalai, had prepared in Tamil a brief account of the incidents of the earlier years and this was frequently consulted especially for corroboration of dates and details The author had the benefit of receiving some letters from a few Andhras and information from disciples of Tamil Nad and Karnatak about the sage as they knew him''
[Publisher's Note, Vasistha Vaibhavam, P II]

పై వాక్యాలవల్ల 'వాసిష్ఠ వైభవం'లోని వివరాలు లభ్యమైనాదని తెలుస్తోంది. అందుకని 'వాసిష్ఠ వైభవం' ప్రధానంగా నాయన చెప్పిందేనని కూడా స్పష్టమే. అందులోని మొదటి పదహారు ప్రకరణాలు నాయన రచించినవే అని భావించవలసి ఉంటుంది. వాక్యాలూ, పద్యాలూ అన్నీ ఉత్తమ పురుష కథనంలోనే కనిపిస్తాయి. ఉదాహరణకు ఈ క్రిందిపంక్తులు చూడండి:

బాల క్రీడా స్వగాపి అహం కల్పిష్యామః సర్వత్రాపి క్రీడాయామేకస్య పక్షస్యాహం నేతా ... సాధు ... అయుర్వేదే ... వ్యవహార ... అధికారేణా గ్రామదేవ ... వాచ్యార్థ ... కథాద్వారా ... ప్రకాశాన్ ... స్మరామి; క్రీడావ్యసనేనైవ ... విద్యాయాం మాంద్యతః''

సంస్కృత భాషలో నాయన స్వీయకథారచన ప్రారంభించినట్లు కపాలిశాస్త్రి ఉదాహరించిన ఈ క్రింది పంక్తులవల్ల తెలుస్తోంది:

''వాసిష్ఠ ... సందృష్టిః - మమ పితుర్నామ నరసింహశాస్త్రీ మాతామహానాం ... భ్రాతా ... అస్యపత్నాస్త్రిత్వం పితామహస్య ...

త్యాగ్, గ్నేయనాస్త్రీత్యస్య భగిన్యస్మత్పూర్వా కనిష్ఠో భ్రాతా శివరామః పశ్చాత్త్వేన ప్రకాశ్రీతా స్వీకృతః మహాన్నః పితృవ్యః సకేశ్వరశాస్త్రీ తస్యపుత్రో మత్తో జ్యేష్ఠః సూర్యనారాయణః వయం అయ్యల సోమయాజ్యుపనామకాః పేరూరు ద్రావిడాభిజనాః, కౌండిన్య సగోత్రాః, కుండినాపు వసిష్ఠ శతివాసిష్ఠో గణపతిరిత్యహం దధామి నామ శ్రీః"।

అక్కడక్కడా కపాలిశాస్త్రి తీర్చిదిద్దినా, మొత్తంమీద మొదటి పదహారు ప్రకరణాలు గణపతిముని రచనగానే భావించడం సమంజసం. కపాలిశాస్త్రి దీన్నే వాచ్యంగా పద్యంలోను, గద్యంలోను కూడా చెప్పారు. ఈ క్రింది ప్రారంభ శ్లోకాలు గమనించండి:

> చారుపద్యేన పాటూనాం సిద్ధపద్యేన పద్మగాం ।
> ప్రవృత్తా సుదా పాతి గలిర్గాణా మునేశ్వరామ్॥
> క్షాపాగంగేన సింఘితా ద్యులోకాదవ తారితే
> ప్రేయం భూజాపాంగణ్యారీతిః కుల్యాంభ సామివ॥
> గురోర్గణపతే రేవగిర్వాలా సేవ లాసినీ
> ఇయం సరిస్వతీసిద్ధా తత్కథామృత వర్షిణీ॥ ।

పదిహేడవ ప్రకరణ ప్రారంభంలో కపాలి శాస్త్రి వ్రాసిన ఈ క్రింది వాక్యంకూడా గమనించదగ్గది:

[అతః పరం అస్మాద్యాక్త్యైరేవ వాసిష్ఠ వైభవ కథావళిః]

పైన వ్రాసిన దానినిబట్టి చూస్తే, గణపతిముని సంస్కృత భాషలో స్వీయకథారచన కుపక్రమించి, అసంపూర్ణంగా విడచిపెట్టి నట్లు అర్థమౌతుంది. సంస్కృత సాహిత్యంలో ఆత్మకథా రచన అన్న సాహిత్య ప్రక్రియ లేనిలోటును నాయన కొంతవరకు పూరించారని భావించి హర్షించాలి మనం.

వాసిష్ఠవైభవాంతర్గతమైన నాయన స్వీయచరిత్ర కేవలం చారిత్రకంగానేకాక ఇంకా ఎన్నో విధాల విశిష్టమైనది. శైలిమనో జ్ఞము, ఆపాత మధురము అన్న విషయం స్పష్టమే. గణపతిమునితో సమానమైన శైలీరమ్యతను ప్రదర్శించిన కపాలిశాస్త్రి బహుధా సంస్తవనీయుడు. 'వాసిష్ఠవైభవం' ఆధునిక సంస్కృత వచన శైలికి సర్వశ్రేష్ఠమైన ఉదాహరణ. విశ్వవిద్యాలయాలలో పాఠ్య గ్రంథం కాదగిన ఉత్తమ సాహిత్యఖండం వాసిష్ఠ వైభవం.

మరొక్క విశేషం. ఆధునిక స్వీయచరిత్రల్లో అత్యుత్తమమైన వాటిలో మాత్రమే కానుపించే వెరపెరుగని నిజాయితీ ఈ ఆత్మకథలో కనిపిస్తుంది. ఉదాహరణకు భారతీయు లెవ్వరూ–సత్యసంధులైనవారుకూడా–తమ కామ వాంఛలను గురించి బహిరంగంగా ప్రకటించడంగాని, వ్రాయడంగాని చేయరు. గాంధీ 'ఆత్మకథ'కు విశేష గౌరవం లభించడానికి ఒక ప్రధాన కారణం గోప్యమైన విషయాలను కూడా నిర్భయంగా పేర్కొనడమే అన్న సంగతి మనకు తెలుసు. అపురూపమైన ఈ లక్షణం గణపతిముని 'ఆత్మకథ'లో కనిపిస్తుంది. గాంధీ తన 'ఆత్మకథ'ను వ్రాయకముందే, గణపతిముని స్వీయకథా రచనకు పూనుకున్నారన్న విషయం గమనిస్తే, అతడెంతటి నవీన గుణసనాథుడో మనకు అర్థమౌతుంది. నాయన ప్రయాణంలోఉండగా ఒకసారి అకస్మికంగా కామప్రకోపం జరిగి, భార్యా గమనాభిలాష పెరిగిందట. వెంటనే స్వగ్రామం బయలుదేరాడట ఆయన. ఆ సందర్భంలో ఇలా వ్రాశారు నాయన:

> "తత్ర అనుదేవ సహ వసతోమమ కుతశ్చిత్ కుటుంబపాశేనా కృష్టస్య గృహగమనకాంక్షా తీవ్రా ప్రాసంజ మమజన్మని సకృదేవేత్థం దహోర్దాంగతం మామబాధిష్ట గృహవాసనా!!"

నవీనగుణ సనాథుడైన నాయన సంస్కృతంలో ఎంతటి ఉద్దండ పండితుడైనా, తెలుగును చిన్నచూపు చూడలేదు. ఆ రోజుల్లో సంస్కృత పండితులు సర్వసాధారణంగా తెలుగును చులకనగా చూసేవారు నాయన అలా చేయలేదు. సరిగదా, విశేషమైన ఆంధ్రాభిమానంతో తెలుగు సాహిత్యాన్ని ఆ మూల చూడం అధ్యయనం చేశారు. హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ రజతోత్సవాలకి అధ్యక్షతవహించి తెలుగు సాహిత్యాన్ని గురించి ఆంధ్రైక్యతను గురించి తెలుగు భాషలో ఎంతో ఆదరంతో, అధికారంతో ప్రసంగించారు. తెలుగులో స్వయంగా రచనలు చేశారు. 'పూర్ణ' అన్న పేరుతో తెలుగువారి తొలి సామ్రాజ్యాన్ని గురించి ఒక నవల వ్రాసి ప్రచురించారు. ఆ ఆంధ్రాభిమానంతోనే తన 'ఆత్మకథ'ను తెలుగులో కూడా వ్రాయాలని ప్రయత్నించారు. అయితే ఈ ప్రయత్నం కూడా అసమగ్రంగానే నిలిచిపోయింది. నేను 'శిరసి' గ్రామంలో వారి పత్రాలను పరిశీలించిన సందర్భంలో ఈ విషయం స్పష్టమైనది. నాకు లభ్యమైన భాగాన్ని యథాతథంగా ఈ కింద ప్రచురిస్తున్నాను. దాన్ని నాకిచ్చినందుకు శ్రీ డి. ఎస్. విశ్వమిత్ర (అడ్వకేట్, శిరసి) కు నా కృతజ్ఞత చెప్పుకుంటున్నాను.

గణపతి (ఆత్మచరిత్ర)

"ప్రథమ భాగము"

1 వ ప్రకరణము

— నేను పుట్టక ముందు —

* అయ్యల సోమయాజుల భీమశాస్త్రిగారు విశాఖపట్నం జిల్లా సాలూరు తాలూకా కలవరాయి అగ్రహారములో నొక సంపన్న గృహస్థుడు. కృష్ణారాయపురం కాపురస్థులగు అయ్య సోమయాజుల నరసయ్యగారి కుమారితె విశాలాక్షమ్మ నాతడు వివాహమాడెను. ఆ దంపతులకు నలుగురు కొమరితెలును, నలుగురు కుమారులును గలిగిరి.

భీమశాస్త్రిగారు గీర్వాణ భాషయందు మంచి వ్యుత్పన్నులు. వైద్య జ్యోతిష మంత్ర శాస్త్రములయందు పండితులు, అతని పుత్రులలో మూడవయతడు కృతదారుడై బాల్యమునందే కాలధర్మము నొందెను బాల్యమునందే దుర్భర వైధవ్యమును పొందిన యతని భార్య యిప్పటికినీ (19 10-29) జీవించియున్నది. ఈ కష్టమునకు తన కుమారునకు బాల్యవివాహము నాచరించిన భీమ

లకు ప్రోత్సహించే పరిస్థితులులేని వర్గ రాహిత్య సమాజము, పరస్పర సహకారాన్ని ప్రదర్శించే ప్రజాసమూహాలు, పరస్పర సంక్షేమాన్ని కాంక్షించే దృక్పథము, అందుకు తోడ్పడే ప్రవృత్తి అవసరము.

అసమానత్వాలు లేకుండా అందరికి సమాన అవకాశాలుండి సమానంగా జీవితంలో మెట్లు ఎక్కడానికి వీల్పున్నట్లయితే తమకు భద్రతలేదనే భావం మనుష్యులకు కలుగదు. అప్పుడు హింసాత్మకంగా గాని; మరోవిధంగా గాని పరులను కొల్లగొట్టడానికి, ఆస్తులు సంచయనం చేయడానికి గాని ప్రయత్నించరు. ఆవిధంగా హింసలేకపోతే ప్రతీకార చర్యగా, స్వీయ రక్షణార్థం, ప్రతిహింస నుపయోగించే అవసరంగాని, ప్రసక్తిగాని ఉండదు. అయితే చాలమంది మేధావులు, సక్రమమైన విద్యావ్యాప్తి జరిగి, కుల, మత, జాతి, తెగ, రంగు, ప్రాంతీయతలకు చెందిన హేతురహితమైన పాక్షిక దృక్పథాలు పటాపంచలయినట్లయితే హింసా ప్రతిహింసా దృక్పథాలు, తత్ఫలితంగా వచ్చే అశాంతి అంత రించిపోగలవని చెప్పడంలో కొంత సత్యం లేకపోలేదు. పాక్షిక దృక్పథం అంతరించగానే సహనదృష్టి, సహాయ సహకారదృష్టి, దోపిడిచేయుట తప్పు అనే భావము ఏర్పడి హింసాప్రయోగం ఆపివేయబడుతుంది. అందువల్ల ప్రపంచ వ్యాప్తంగాను, దేశీయ ప్రమాణంలోను శాంతి ఏర్పడడానికి తగిన విద్యావిధానము, సత్ప్రవర్తన, సంక్షేమదృష్టిగల ఉపాధ్యాయులు కూడా అత్యవసరమనే విషయం నిర్వివాదాంశం.

జర్మనీనుండి ఫ్రాన్సు బెల్జియంలమీదగా ఇంగ్లండు చేరిన మార్క్సు, ఏంజెల్సులతో కలిసి శాంతికి వర్గరాహిత్య సమాజాన్ని అనగా ఆస్తి ఆదాయాల్లో అసమానత్వాలులేని సంఘాన్ని అనగా సమాజం చేతుల్లోనే ఆస్తి అంతావుండి, అందరికి పని, ఆదాయము దొరికే అవకాశాలుగల సమాజాన్ని కోరాడు. భారతదేశంలో మహా వీరుడు, బుద్ధుడు యిందుకు అహింసా ప్రబోధాన్ని చేయగా వారి ప్రబోధనలు మతాలరూపాన్ని దాల్చినవి. బౌద్ధమతం వ్యాపించిన దేశాలు సహితము వ్యక్తిదోపిడిని ఆపలేదు. పాపం అవికూడా యుద్ధాలకు గురికావలసి వచ్చింది. ఒక్క అశోకుడు మాత్రమే తన దృక్పథ పరివర్తన ఫలితంగా తరువాత తన రాజ్యం యుద్ధంలో పాల్గొనకుండా తాను బ్రదికి వున్నన్నాళ్ళు మాత్రం చేయగల్గాడు. అయితే మార్క్సు సూత్రాల ననుసారంగా సమాజ నిర్మాణానికి పూనుకున్నదేశాలు సహితం వ్యక్తులమధ్యగల ఆదాయ వ్యత్యాసాలను సాంఘిక అంతస్థులను రాజకీయ అధికార అవకాశాల తారతమ్యాలను, వ్యతిరేకభావాలు గల వారిని హింసాత్మకంగా అణచివేయుటాన్ని, ప్రతిహింసకు పూనుకునే తిరుగుబాటులను లేకుండా చేయలేకపోతున్నవి. జైన, బౌద్ధవాదాలకు ఆర్థిక రాజకీయ కార్యక్రమాలు లేకపోవడము, మార్క్సును అనుస రించేవారు ప్రధానంగా హింసద్వారా శాంతిని స్థాపించడానికి ప్రయ త్నించడము వారి పరాజయాలకు కారణము.

అయితే మహాత్ముడుగా ప్రస్తుతించబడి, కర్మయోగిగా వర్ణించ బడ్డ గాంధి అహింసా ప్రబోధానికి; ఆర్థిక, రాజకీయ, సాంఘిక కార్య క్రమాలను కలిపాడు. ధనికులు తమ ఆస్తులకు ట్రస్టీలుగా పని చేస్తూ, వాటి ఫలితాలు ప్రజలకు ఉపయోగపడేటట్లు చెయ్యాలని, తప్పనిసరిగా ఉండవలసిన భారీ పరిశ్రమలు, పెద్ద ఉత్పత్తి సాధనాలు, పబ్లిక్ యుటిలిటి పరిశ్రమలు (విద్యుచ్ఛక్తి, రవాణా మొద లైనవి) ప్రభుత్వంద్వారా సమాజ యాజమాన్యంలో ఉండాలని, ప్రతి వ్యక్తికి పనిని, ఆదాయాన్ని, జీవన భద్రతను, హామీని సమకూర్చేం దుకు ప్రతి ఇల్లు ఒక చిన్న కుటీర పరిశ్రమగాను, ప్రతి కుటుంబము ఒక శ్రామిక యూనిట్‌గా ఉండాలని కులభేదాలు, అంటరానితనము, లైంగిక విభేదాల కారణంగా వ్యక్తుల ఆర్థిక రాజకీయ పరిస్థితు లలో అసమానత్వాలు ఉండరాదని, పారిశుద్ధ్యానికి ప్రధాన ప్రాధాన్యత నివ్వాలని, ఉన్నతమైన ఆలోచనలతో సాధారణ జీవనాన్ని గడి పేందుకు వినియోగాలను తగ్గించాలని, తద్వారా వనరులు త్వరగా ఖర్చయిపోయి భవిష్యత్ తరాలకు లోటురాకుండా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఉంటుందని, యీ దిశలో వ్యక్తులకు, కుటుంబాలకు, దేశానికి, ప్రపంచానికి జీవనం భారం కాకుండా ఉండేందుకు జనాభా నియంత్రణ అవసరమని, అందుకుగాను బ్రహ్మచర్యంవంటి అనేక నైతిక నియంత్రణ పద్ధతులద్వారా కుటుంబ నియంత్రణకు పూను కోవాలని చెప్పారు. అంతేగాక వ్యక్తుల అధిక ఆస్తులను సమాజపరం చేసేటపుడు ఆ పని ఒప్పించడంద్వారా (Persuasion) జరగాలని అప్పుడు హింసకు తావులేకుండా శాంతి ఏర్పడుతుందని చెప్పారు. అయితే ఆస్తులన్నిటిని రాజ్యాంగయంత్రం అధీనంలో ఉంచినట్లా యితే అదొక పీడించి, అణచివేసే నియంతృత్వ శక్తిగా తయా రవుతుంది కాబట్టి ప్రతివ్యక్తికి, లేక ప్రతి కుటుంబానికి ఒక చిన్న ఉత్పత్తి సాధనాన్నిచ్చి, నిరుద్యోగము, సోమరితనము, అసమానత్వము, దోపిడి లేకుండాచేసి అహింసాయుతంగా శాంతిసామరస్యాలను పంక్షే మాలను ఏర్పర్చాలని గాంధిజీ కోరారు.

రాజ్యాంగయంత్రం చేతుల్లో ఆస్తుల యాజమాన్యం కేంద్రీ కృతమైన దేశాల్లో ఆర్థిక అసమానత్వాలు అంతరించకపోగా, అధి కారవర్గాలు, మేనేజర్ వర్గాలు ఏర్పడటము, వాక్ పత్రికా స్వాతంత్ర్యాలను అణచడము, సైనిక బలంతో ఎదురు చెప్పినవారిని హింసాత్మకంగా అణగద్రొక్కడము, మహామేధావులను సైతము జైలుపాలు చేయడము, దేశంనుండి వెలుపలకు వెళ్ళగొట్టడము జరుగు తోంది. అందువల్ల సమానత్వము, శాంతి ఏర్పర్చడానికి రాజ్యాంగ యంత్ర యాజమాన్యంకంటె దోపిడికి ప్రోత్సహించని సహకార యాజ మాన్యము, చిన్న ఆస్తులతో కూడిన వ్యక్తిగత ఆస్తుల వ్యవస్థ అను కూలమైనవి. రష్యా, యుగోస్లావియాలలో వ్యవసాయదారుల కిచ్చిన చిన్న పరసనల్ కమతాలలో దోపిడిలేకుండా, హెచ్చు ఉత్పాద కతతో, పెద్ద రాబడి రావడి గిట్టడముపై అభిప్రాయాన్ని బలపరు స్తోంది. మార్క్సు దోపిడికి ప్రోత్సహించే పెద్ద ఆస్తులు ఉండకూడ దన్నాడే గాని దోపిడ లేకుండా హెచ్చు ఉత్పాదకతనిచ్చే చిన్న ఆస్తు లను అనగా పరసనల్ ఆస్తులను ఉండకూడదని చెప్పకపోగా ఉండ వచ్చునే అభిప్రాయాన్ని వ్యక్తం చేసాడు. అయితే చిన్న ఆస్తుల్లోని ఆదాయాలు ఉన్నత జీవన ప్రమాణానికి ప్రోత్సహించవుకదా అని అభ్యం తరం చెప్పవచ్చు. ఉన్నత భౌతిక జీవనానికి హద్దులులేవు. పైగా భౌతిక ఉన్నత జీవనంవల్ల వనరులు త్వరగా అంతరించిపోయి భావి తరాలవారికి వస్తువుల కొరత ఏర్పడే ప్రమాదం వుంది. అంతేగాక హద్దులేని ఉన్నత జీవన ప్రమాణం దురాశకు, దుర్బుద్ధికి, దుష్ప్ర వర్తనకు, దోపిడికి, హింసకు ప్రోత్సహించే అవకాశాలుండవచ్చు.

ఇంతేగాక ఆధునిక ప్రగతిశీల ఆలోచనా ధోరణులు గాంధీజీ నిజమైన నైతిక విలువను మరువకున్నాయని చెబుతున్నవి. గాంధీజీ భౌతిక జీవన ప్రమాణాలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని, ఆలోచనా, రచనా వాక్స్వాతంత్ర్యాలను అణచివేస్తాయి కాబట్టి, సోదరభావాన్ని, సమత్వాన్ని, నైతికవిలువలను అనగా మానవుని వ్యక్తిస్వేచ్ఛను(అనగా మానవుని ఏవస్తువూ నియంత్రణయుతమని ఎవ్వరర్థం చెప్పరాదు) కలిపే జీవన ప్రమాణాలు వ్యవస్థను నిర్మించినట్లయితే హింసకు, దోపిడీకి, అధిక ఉత్పాదనకు, అశాంతికి తావుండదు. దోపిడీ చేయవలసిన అవసరం లేనప్పుడు, పెద్ద పరిశ్రమల ఉత్పత్తిని ఇతర దేశాల్లో అమ్ముకోవలసిన అవసరం లేనప్పుడు యుద్ధాలు చేయవలసిన అవసరం ఉండదు. అప్పుడు ప్రపంచశాంతి, సాంఘికాభ్యుదయము, మానవ వికాసము ఏర్పడడానికి వీలుంది. చిన్న ఆస్తి వ్యక్తిచేతుల్లో ఉన్నట్లయితే ఉత్పత్తి చేసుకుని జీవనోపాధి పొందడానికి, స్వతంత్రంగా, సొంతగా, తన ఆలోచనలను వ్యాప్తి చేసుకునే అవకాశం లేకుండా ఉండటానికి వీలుంది. దోపిడీ చేయడానికి అవకాశం ఉండదు. అంతేగాక యితరుల పైన ఆధారపడకుండా, రాజ్యాంగ యంత్రానికి బానిసకాకుండా, వాక్స్వాతంత్ర్యం కల్గి స్వేచ్ఛతో బ్రతుకవచ్చు. వ్యక్తి వికాసానికి ఆహార మెంత ముఖ్యమో, ఆత్మాభిమానాన్ని వ్యక్తంచేసే స్వేచ్ఛకూడా అంతే ముఖ్యము; సమానత్వమెంతముఖ్యమో, వ్యక్తిస్వాతంత్ర్యము కూడా అంత ముఖ్యము. పశువునకు కేవలం తిండి చాలు; మానవునకు పని, తిండి, స్వేచ్ఛకావాలి. ఈ పరిస్థితుల్లో వ్యక్తుల వైషమ్యాలు, ద్వేషాలు, స్పర్ధలులేకుండా వికాసంపొందిన సాంఘికాభివృద్ధి, జాతీయ అంతర్జాతీయశాంతి ఏర్పడుతుంది. నిరాడంబర జీవనానికి అలవాటుపడ్డ ప్రజలు ఏ దేశంలోకూడా వాతావరణ కాలుష్యానికి తోడ్పడే కార్యకలాపాలకు పూనుకోరు. అందువల్ల ప్రజల ఆరోగ్యానికి భంగం రాదు. అందువల్ల వ్యక్తికి, జాతికి, ప్రపంచానికి శాంతి, వికాసము, అభ్యుదయము, స్వేచ్ఛ శాశ్వతంగా చేకూరడానికి గాంధీజీ అహింస, వికేంద్రీకరణ, కుటీర పరిశ్రమలు ఒప్పించి అమలు జరిపించే విధానము నిశ్చయంగా విజయాన్ని చేకూర్చగల మార్గాలు. ఇందుకుగాను సంఘటితమైన మానవుడు, వైషమ్యంలేని మేధాశక్తితో తనధర్మాన్ని (కర్తవ్యాన్ని) బుద్ధుడు చెప్పినట్లు నిర్వహించినట్లయితే సిసిరో చెప్పినట్లు పని చేసుకునే ఫలితం లభ్యమై సంక్షేమం చేకూరుతుంది. మానవులందరి సంక్షేమం కలసి మానవ వికాసం, ప్రపంచాభ్యుదయం అవుతాయి. ఈ సిద్ధాంత ధోరణికి ప్రోత్సహించిన మహామేధావుల ఆలోచనలను, వైఖరులను, సేవలను గురించి వివరిస్తూ సిద్ధాంత వాద పటిమకు బలం చేకూర్చదలిచాము. మేధావుల ఆలోచనల్ని చదవండి.

ప్లాటో (క్రీ. పూ. 427-347)

ప్లాటో 'రిపబ్లిక్' అనే తన గ్రంథంలో ఆదర్శరాజ్యం ఎలా ఉండాలో వివరించాడు. ఈ రాజ్యంలో బీదవారు, ధనికులు ఉండరు. పౌర సమాజం అతి జాగ్రత్తగా రూపొందించబడుతూ అభివృద్ధి చేయబడుతుంది. ప్రతి వ్యక్తికీ అతడు చేయగల్గిన పనికి తగినస్థానం ఇవ్వబడుతుంది. నియమబద్ధంగా తయారుచేయబడిన ప్రణాళికలను అమలుజరపడంద్వారా పరిపాలకులు ప్రతి ఒక్కరికి న్యాయం కలుగజేస్తారు. "రాజ్యాంగయంత్రం నిర్మాణంద్వారా, ఏ ఒక్క వర్గానికి మాత్రమే కాకుండా, సర్వజనులకు సౌఖ్యాన్ని గరిష్టంగా ఏర్పాటు చేయడమే మన ఆశయం; సర్వప్రజలకు మంచిని కలగజేయడానికి ఉద్దేశించి నిర్మించే రాజ్యంలో, న్యాయంజరగడానికి చాలా ఎక్కువగా వీలున్నదని మనం అనుకుంటున్నాము" అని ప్లాటో రిపబ్లిక్‌లో వ్రాశాడు. మేధావుల పరిపాలనను ప్లాటో కోరాడు. మేధావుల కులీన నియంతృత్వం (intellectual aristocratic dictatership) క్రింద ఒక కమ్యూనిజం నిర్మించబడాలని ప్లాటో కోరుకున్నాడు. ఆస్తిని స్త్రీలను జాతీయం చెయ్యాలని తన రిపబ్లిక్‌లో ప్లాటో చెప్పినా, ఆయన శిష్యుడు అరిస్టాటిల్ (క్రీ. పూ. 384 ·22) ఆ అభిప్రాయాలను వ్యతిరేకించగా, తరువాత తాను వ్రాసిన 'లాస్' (LAWS) అనే గ్రంథంలో ప్రయివేటు ఆస్తి, ఎవరి భార్యవారికి ఉండటానికి ప్లాటో సమ్మతించాడు. ప్రపంచ సంఘటనలవల్ల చెడిపోని నగరరాజ్యంలో కమ్యూనిజం అమలు జరగాలని ప్లాటో వాంఛ. ప్రజల సంతతినుండి తెలివిగలవారిని ప్రత్యేకించి పరిపాలకులు కావడానికి వీలయ్యేటట్లుగాను, భుజబలము, ధైర్యముగలవారిని ప్రత్యేకించి సైనికులు కావడానికి వీలయ్యేటట్లుగాను, యితరులకు వ్యవసాయం, చేతివృత్తులలోను ప్రత్యేక శిక్షణయిచ్చి, నైపుణ్యాలను పెంపొందించి తద్వారా పరిపాలనా సుస్థిరతను, శాంతిని ఏర్పర్చి వాటి మధ్య సంపదను అందరికి అందేటట్లుచేసి సుఖాన్ని పెంపొందించాలని ప్లాటో గట్టిగా చెప్పాడు. అయితే పరిపాలకులకు, సైనికులకు ప్రయివేటు ఆస్తి ఉండరాదని, రైతులకు, చేతిపనులవారికి పరిపాలనా సామర్థ్యం ఉండదనికూడా ప్లాటో చెప్పాడు అన్ని లక్షణాలు బాగా వున్న స్త్రీ పురుషుల్ని వీలైనంత హెచ్చుగా కలిపి మంచి సంతానాన్ని సృష్టించాలని, లక్షణాలు సరిగాలేని స్త్రీ పురుషుల కలయిక వీలైనంత తక్కువగా జరిగేటట్లు చేయడంద్వారా హీనగుణ సంతానం కల్గకుండా ఆపి మానవగుణ వైశిష్ట్యాన్ని పెంపొందించి తద్వారా సుఖ సంక్షేమాల పెరుగుదలకు మార్గాల నేర్పరచడం అవసరమని ప్లాటో అభిప్రాయం.

సెయింట్ ఆగస్టయిన్(354-430)

ఆగస్టయిన్ 'సిటీ ఆఫ్ గాడ్' (దేవుని నగరము) అనే గ్రంథం రచించాడు. ప్రజలను అణగద్రొక్కడంవల్ల, యుద్ధాలవల్ల ఏర్పడిన దుస్థితిని పరిశీలించిన దాని ఫలితమే యీ గ్రంథం. ఇహలోకాని కతీతమైన ఆధ్యాత్మిక ప్రపంచం ఉన్నదని, యీ రెంటికీ మధ్య దైవాంశ సంఘాతాలు, మంచివారు సంబంధాన్ని ఏర్పరుస్తారని చెప్పారు. థామస్ యాక్వినాస్ తన రచనల్లో యీయన్ను అనేకసార్లు ఉదహరించారు.

సెయింట్ థామస్ యాక్వినాస్ (1225-1274)

ఆర్థిక రంగంలో మనుష్యులు తగినట్లు ప్రవర్తించేటట్లు చేయడానికి యాక్వినాస్ ప్రామాణిక సూత్రాలను రూపొందించాడు. ఆర్థిక వ్యవహారాల్లో మనుష్యులు న్యాయంగాను, నిష్పక్షపాతంగాను

పడచుకోవాలని ఆయన కోరాడు. క్రైస్తవ సాంప్రదాయంలో నిష్పక్షపాతాన్ని, సమానత్వాన్ని సోదర ప్రేమను ఆయన వాంఛించాడు. ఆర్థిక అపచారాల్ని, తప్పుల్ని సరిదిద్దడానికాయన ప్రయత్నించాడు.

సర్ థామస్ మూర్ (1478-1535)

సోషలిస్టు సారస్వతంలో గొప్పదిగా పరిగణించబడుతున్న 'యుటోపియా' అనే గ్రంథాన్ని సర్ థామస్‌మూర్ రచించాడు. తరువాత ఊహావాదంపైన అనేక గ్రంథాలు యీ గ్రంథాన్ని నమూనాగా పెట్టుకొని రచించబడినాయి. ఇంగ్లండులోను, యూరోపులోను కన్పించిన అనేక ఆర్థిక అనర్థక పరిస్థితుల నాయన యీ గ్రంథంలో ఖండించాడు. ప్రయివేటు ఆస్తిని, సోమరి తనాన్ని, దుర్వ్యయాన్ని, పేదరికంలోనుండి భూమిని సాగుచేస్తున్న కౌలుదార్ల దుస్థితిని, ఆవరణోద్యమాన్ని (Enclosure system), ఆనాటి ఆర్థిక చట్టాన్ని మూర్ ఖండించాడు. పైచెప్పిన గ్రంథం రెండవభాగంలో 'రిపబ్లిక్'లో ప్లేటో కోరిన సమాజాన్ని పోలిన సమాజం నిర్మించబడాలని కోరాడు. ఆయన కోరిన యీ సమాజం ప్రాతిపదికంగా వ్యవసాయ సమాజము. ఇందులో ప్రతిపౌరుడు శ్రామికుడుగా ఉంటాడు. ప్రతిరోజు ప్రతి శ్రామికుడు ఆరుగంటలు పనిచేసి మిగతాకాలాన్ని విశ్రాంతికి సాంస్కృతికాభివృద్ధికి వినియోగిస్తాడు. సోమరితనం ఉండదు. పరిపాలనలో ప్రతివారికి భాగం ఉంటుంది. అనగా పరిపాలకులను ఎన్నుకొనడంలో ప్రతివారికి భాగస్వామ్యం ఉంటుంది. ఈ సమాజంలో అందరికి సుఖాన్ని కలుగజేయడమే అంతిమ ఆశయము. ఎవరికికూడా అవసరాన్ని మించిన సంపదగాని, దారిద్ర్యంగాని ఉండదు. ఇటువంటి సమాజ నిర్మాణానికి పారిశ్రామిక సంస్కరణలు అవసరము. శుద్ధ హేతువాద పరిధిలో యీ సమాజం ఆదర్శరాజ్యంగా ఉంటుందని చెప్పవచ్చు. ఈవిధంగా చెబుతూ సమాజంలోని లోపాలను ప్రత్యక్షంగా చూపి, వాటిని సరిదిద్దుకోమని మూర్ ప్రతి వారిని కోరారు. దాంతో ఆయన తర్వాత సాంఘిక సంస్కరణలమీద చాలా సారస్వతం వెలువడింది. విమర్శకులు మాత్రం యీ ఊహా ప్రస్తుతానికి కల అని, అయితే చాలాకాలం తర్వాత యీ కల నిజమౌతుందని, అయితే యీ పూర్ణ స్వప్నం చివరకు పెరు అసలు జరుపవలసిన అర్ధస్వప్నాలు అసలు జరగడంద్వారా వాస్తవిక మౌతుందని అన్నారు.

ఫ్రెంచి ఊహావాదులు : అసోసియేషనిస్టులు

ఫ్రాంకాయిస్ బాబుఫ్ [1764-1797]

పద్నాల్గవ లూయీ (1643-1715)కు పదిహేనవ

లాంగు(1715-1774)[illegible] చేశాడు. [illegible] (ప్రాంకాయిస్ బాబుస్ [illegible]) "[illegible] సమానత్వం" సిద్ధాంతాన్ని ప్రబోధించాడు. "సమాజం ఉద్దేశం అందరికి సుఖం కల్గాలని, సమత్వంవల్లనే సుఖం కల్గుతుంది" అని బాబుస్ [illegible] చాటాడు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కోరాడు. మొట్టమొదటి [illegible] [illegible] 'ది ట్రిబ్యూన్ ఆఫ్ ది పీపుల్'ను నడిపి లూయిూ [illegible] ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారంచేసి, తద్వారా అనేకవేలమంది అనుచరుల్ని పొందిన ఫలితంగా గిలెటిన్ [illegible] [illegible] బడింది.

ఇటి ఎన్నె కాబెట్ (1788-1856):

కాబెట్ 1840లో 'వాయేజ్ టు ఇకారియా' అనే గ్రంథం వ్రాసాడు. దీనికి 'సోషల్ రొమాన్స్' అనే పేరు వచ్చింది. [illegible] [illegible] [illegible] భావాలు యిందులో [illegible]. రాబర్ట్ ఓవెన్‌కు అనుచరుడుగావుంటూ [illegible] యింగ్లండులో రహస్య జీవితం గడిపాడు. మూర్ వ్రాసిన 'యుటోపియా' చదివిన పిదపనే 'ది వాయేజ్ టు ఇకారియా' వ్రాసాడు. [illegible] అభిప్రాయాలను ఆచరణలో [illegible] [illegible] 'ఇకేరియన్స్'ను తయారుచేసి టెక్సాస్‌లోని '[illegible]' [illegible] గంలో వ్యవసాయంచేస్తూ నివసించడానికి ప్రయాణం కట్టారు. అంతఃకలహాల కారణంగా వారు టెక్సాస్ చేరకుండా '[illegible]' 'నావాకు' చేరారు. అనైకమత్యం, వారిద్వర్య, మరింతగా [illegible] చీలిపోయారు. ఇంతలోనే కాబెట్ 'మిస్సోరి'లోని 'సెయింట్ లూయిస్'లో మరణించాడు. [illegible] "సాంఘిక యాజమాన్యంలోవున్న ఆస్తి క్రింద అందరికి సమమైన హక్కు" అనే [illegible] సూత్రంపైన సమాజ నిర్మాణం జరపడానికి తొలి ప్రయత్నాలు చేసినవారిలో కాబెట్ ఒకరు.

కౌమ్టె హెన్రీ డి సెయింట్-సైమన్ [1760-1825]

సెయింట్ సైమన్ ఛార్లెమాన్ సంతతి వాడినని చెప్పుకున్న తిక్కతత్వంగల జమీందారు యార్క్ పట్టణం ముట్టడిలో పాల్గొన్నాడు. ఫ్రెంచి, అమెరికా సైన్యాల్లో పనిచేసాడు. సైనిక జీవితం నచ్చక సాంఘిక సంస్కరణోద్యమానికి, విప్లవ కార్యక్రమ నిర్వహణకు పూనుకున్నాడు. వీటికి శక్తి నంతా సమర్పిస్తూ చాలా ఆస్తిపోగొట్టుకున్నాడు. చివరిరోజుల్లో పాపం పేదరికంతో బాధపడ్డాడు. సైమ[illegible] [illegible] [illegible] (సమిష్టివాది) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్థాపించాలని కోరాడు.

సెయింట్-సైమన్ అనుచరులైన ఎన్‌ఫాంటిన్, బజార్డు [illegible] బుట్టలాగా సాగాలని పేర్కొన్నారు.

ఛార్లెస్‌ఫోరియర్ [1772-1837]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అభిప్రాయాల్లో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అన్నారు. చాలా చిన్న వయస్సులోనే అందరిలాగే [illegible] [illegible] వాణిజ్య పద్ధతుల్ని [illegible] [illegible] [illegible] సంస్కరణకు తీవ్రంగా పూనుకున్నారు. [illegible] [illegible] [illegible] పొందలేదు. ప్రపంచంలో సర్వదా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సాంఘిక [illegible] [illegible] [illegible] [illegible] 'ఫెలాంక్స్' ([illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] 'సోషలిస్టు యూనిట్' రూపంలో సాంఘిక [illegible] ఏర్పరుస్తుందని ఫోరియర్ ఉద్ఘాటించారు. ఈ ఫెలాంక్స్‌లో నాల్గువందలనుండి రెండువేల వరకు సభ్యులుంటారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉత్పాదకత పెరుగు తుంది. శ్రామికుడు తన పదైనిమిదవ సంవత్సరంనుండి ఇరవై ఎనిమిదవ సంవత్సరం వరకు చేసిన ఉత్పత్తి మిగతా జీవితమంతా సుఖంగా, విశ్రాంతిలో బ్రదకడానికి సరిపోతుంది. ఉత్పాదకత పెరగడంవల్ల ప్రతి ఆర్థిక యూనిట్‌లోను తగినంత మిగులు ఏర్పడుతుందని, అందులో 5/12 వ వంతు శ్రామికులకు, 4/12వ

వంతు మూలధనానికి (పెట్టుబడిదారునకు); మిగతా 3/12వ వంతు మేధావులకు (కార్యకలాపాల నిర్వాహకులకు) పంచవచ్చునని ఫోరియర్ చెప్పాడు. ఎక్కువ శ్రమలో నడిచే ప్రభుత్వం అవసరం లేదని చెప్పాడు. సమాజంలోని ఫలాంక్స్'లన్నీ కాన్‌స్టాంటినోపిల్‌లో సమావేశమై ప్రపంచ కార్యక్రమానికి సంబంధించిన నిర్ణయాలు చేస్తాయని కూడా చెప్పాడు. భవిష్యత్తులో వివాహాలు, కుటుంబాలు లేని వ్యవస్థ ఏర్పడుతుందని నమ్మాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో జరిగే వృధా వ్యయాన్ని, శ్రామికుల కష్టాలను, సహకార విధానం విజయవంతం కావడానికున్న అవకాశాలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించాడు. వ్యవసాయోత్పత్తికి ప్రథమ ప్రాధాన్యత, పారిశ్రామికోత్పత్తికి ద్వితీయ ప్రాధాన్యత అనే ప్రాతిపదికమీద "వెనుదిరిగి పొలాలలోకి వెళ్ళండి" అనే ఉద్యమాన్ని నడిపాడు

లూయిస్ బ్లాంక్ [1813-1882]

తన కాలంలోని రాజకీయ సంస్థల (institutions) ద్వారా సంస్కరణలను అమలుజరపడానికి ప్రయత్నించిన మొదటి సోషలిస్టు లూయిస్ బ్లాంక్ 1848లో ఏర్పడిన (పారిస్ కమ్యూన్) తాత్కాలిక ప్రభుత్వంలో సభ్యుడుగావుండి 'లేబర్ అండ్ ప్రోగ్రెస్' అనే మంత్రిత్వశాఖను ఏర్పర్చవలసిందిగా గట్టిగా వాదించాడు. ఇతరచోట్ల ఉద్యోగాలు దొరకని వారికి మంత్రిత్వశాఖ ఉద్యోగం ఏర్పర్చాలని కోరాడు. ప్రతివానికి పనిచేసే అవకాశం కల్గాలని. యీ అవకాశం సంపూర్ణంగా మేధస్సు, నైతికశక్తి, శారీరక ప్రమాణము పెంపొందడానికి తోడ్పడే కార్యక్రమంలో భాగం కావాలని వాంఛించాడు. కాని యిట్టి అవకాశం 'నాశికారి' పెట్టుబడిదారీ పోటీ వ్యవస్థ ఫలితంగా వచ్చే లేమి, దైన్యస్థితివల్ల రాకుండా పోతుంది అని చెప్పాడు.

ప్రజల అవసరాలను తీర్చే ఉత్పత్తిని చెయ్యడానికి 'సోషల్ వర్క్‌షాప్' లు ఏర్పర్చి ప్రతివానికి పని కల్గే గ్యారంటీ నివ్వాలని బ్లాంక్ వాదించాడు. ప్రయివేటు మూలధనము, ప్రయివేటు ఉత్పత్తిదారులు యీ ఏర్పాటులో భాగస్వాములు కావచ్చునన్నాడు. అందుకు వారిని ప్రోత్సహించవచ్చు. వారికి పోటీచేసే అవకాశం వుండదు కాబట్టి కొంతకాలానికి వారే కనుమరుగైపోతారు. కాబట్టి యిలా ప్రోత్సహించినా ప్రమాదంలేదు. కొంతకాలంలో సోషలిస్టు రాజ్యం వస్తుంది కాబట్టి భవిష్యత్తులో మరల ప్రయివేటు పెట్టుబడిదారులు తలెత్తగలరనే భయంలేదు.

"శ్రామికులందరి ఉత్పాదకత సమంగా ఉండదు. అయితే ప్రతివారినుండి చేయగలిగిన పని తీసుకుని, వారికి కావలసింది వారికివ్వాలి" అని బ్లాంక్ చెప్పాడు. ప్రజలు కలిసి పనిచేసి, కలిసి జీవించగలరు. రాజ్యాంగయంత్రం వారికి బ్యాంకువలె తోడ్పడుతూ 'సహకార సాంఘిక వర్క్‌షాప్' మేనేజర్‌గా పనిచెయ్యాలి. రాజ్యాంగ యంత్రం ఉద్యమదారు (Entrepreneur కాదు కాని పరిశ్రమను క్రమబద్ధం చేస్తుంది అని చెబుతూ, సంస్కరణ త్వరగానే అసలు జరుగుతుందని, రాజ్యాంగ యంత్రం సార్వత్రిక ఓటింగ్ ద్వారా సంస్కరణలు జరగడం సంభవమని అందువల్ల ప్రజలు ఉద్యోగాలు కల్పించే అవకాశము లభ్యమౌతాయని చెప్పాడు. బ్లాంక్ సిద్ధాంతం ప్రతిపాదించిన తర్వాత ప్రభుత్వం రాజకీయాలలో ప్రత్యక్షంగా జోక్యం గమనార్హము.

పియర్రె-జోసఫ్ ప్రౌధాన్ [1809-1865]

ప్రౌధాన్ అనేక నవ్వుని ప్రతి విషయాన్ని గ్రంథంగా వ్రాసి ప్రచురించేవాడు. అరాజకవాదిగాను, ఆర్థిక సిద్ధాంతకర్తగాను, సాధారణంగా విప్లవవాదిగాను పరిగణింపబడ్డాడు. రాజ్యం, ఆధ్యాత్మిక సంస్థ అనే గాక, అధికారాన్ని ఏరూపంలోవున్నా వ్యతిరేకించాడు. సోషలిస్టు ఆలోచనా స్రవంతిమీద యితని ప్రభావం చాలా గొప్పగా పడింది.

న్యాయస్థాపన అతని అంతిమ ఆశయం. పేదరికం, అన్యాయానికి మూలకారణమనే కారణంగా ప్రయివేటు ఆస్తిని వ్యతిరేకించాడు. అసమానత్వానికి ప్రయివేటు ఆస్తి మూలకారణమన్నాడు. ప్రయివేటు ఆస్తిని రక్షించడానికి, అందుకుగాను వ్యక్తిస్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రభుత్వాన్ని, అధికారాన్ని ప్రయివేటు ఆస్తి సంస్థ అధికారంలోకి తెచ్చింది. ప్రయివేటు ఆస్తి దొంగిలించబడ్డ సంపాదించబడిన ఆస్తి. ఇది ముఖ్యంగా వారసత్వంవల్ల చేకూరుతుంది. అనేక విధాలుగా దీన్ని దుర్వినియోగించి నష్టాలు కల్గించడానికి వీలుంది కాబట్టి ఆదర్శ సమాజంలో దీనికి తావులేదన్నాడు. ప్రయివేటు ఆస్తి నుపయోగించి యితరులు కష్టించి సంపాదించిన ఆదాయాన్ని తీసుకోవడం అన్యాయం గాబట్టి ఆదర్శ రాజ్యంలో దీన్ని తొలగించవలెనుగాక. ఆస్తి నుండి వచ్చే రాబడిని ఏకస్వామ్యం కిందికి పోకుండా చేసి, సంఘానికంతకు చెందే ప్రతిఫలంగా చేయడం జరుగుతుంది. ఉత్పత్తి చేయబడిన వస్తువు విలువ శ్రామికుడు దాన్ని ఉత్పత్తి చేయడానికుపయోగించే గంటలరూపంలో కొలవబడుతుంది.

భూస్వామివలెనే పెట్టుబడిదారుడైన యజమానుడు కూడా వస్తూత్పత్తికొరకు చేసిన ఖర్చుకంటె చాల ఎక్కువ మొత్తాన్ని ధర ద్వారా తీసుకుంటున్నాడు. ఈవిధంగా వస్తువుల ధరలకారాన్ని పెంచి దోపిడీ చేస్తున్నాడు శ్రామిక విలువ సిద్ధాంతాన్ని పని చేయించడానికి శ్రమ వినిమయ బ్యాంకును స్థాపించాలని ఆయన కోరాడు. ద్రవ్యరూపంలో ధర చెల్లించకుండా పనిచేసిన గంటలనుచెప్పే కార్డును యివ్వడంద్వారా, యీ బ్యాంకులో నిల్వచేయబడిన వస్తువులను కొనుగోలు చేయవచ్చు. ఉత్పత్తి చేయబడిన వస్తువులన్ని యీ బ్యాంకు శాఖలలో నిల్వచేయబడతాయి. ఒక వస్తువును తయారు చేయడానికి ఎన్నిగంటలు పడుతుందో, అన్నిగంటలుగల శ్రమకార్డును (యిదే ఆ బ్యాంకు కరెన్సీ నోటు) ఆ బ్యాంకుకిచ్చి ఆ వస్తువును పొందవచ్చు. ఈ బ్యాంకును నడపడానికవసరమైన మూలధనాన్ని చేకూర్చడానికి ఆస్థులపైన పన్ను వెయ్యాలని, ప్రభుత్వోద్యోగుల రాబడులమీద పురోగామిక పన్ను విధించాలని ఆయన కోరారు. శ్రమ

నివిమయ బ్యాంకు మొదట ఉత్పాదక శక్తిని ఉద్భవింపజేసి, కొంతకాలం మీద ఉచితంగా అప్పులిస్తుంది. ఈ బ్యాంకు పోషకుడు గ్రామీణుడు. అతడు తన శ్రమగంటల కార్డును ఇచ్చి అందుకు పూర్తిగా సమానమైన శ్రమగంటల విలువగల వస్తువులను పొందుటానికి వీలైన పూర్తి న్యాయం సమకూడుతుంది.

స్వేచ్ఛాయుతంగా ఒప్పందాలలోకి వచ్చే సమాజం సిద్ధాంతాలలోను, నిర్మాణంలోను ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. అతడు కోరే సంపూర్ణ సంతోషదాయక సమాజంలో రాజ్యాంగ యంత్రము, యజమాని ఉండరు. అధికారాన్ని నమ్మకుండా ఎనార్కిజమునిస్ట్‌గా అతడు ప్రచారం చేశాడు "స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వము" అను ప్రచారం చేసినా ఆ సూత్రములను అనుసరించాల్సి ఉన్నదన్నాడు. "అత్యున్నతమైన సంస్కృతి, స్వాతంత్ర్య, యానార్కీ (అరాజకవాదమని చెప్పబడుతోంది)ల కలయికలో లభిస్తుంది" అని చెప్పిన ప్రూధాన్ బాంబులు విసరకుండా స్ఫురించే యానార్కిస్టుగా పరిగణించబడ్డాడు. ప్రభుత్వం ఏ రూపంలో ఉన్నా, ఎవరి చేతుల్లోకి వచ్చినా చెడుగానే ఉంటుందని ప్రూధాన్ వాదన. 1840లో "ఫిలాసఫీ ఆఫ్ పావర్టీ" (పేదరికంయొక్క తత్వము) అనే గ్రంథంలో ప్రూధాన్ సోషలిస్టు, కమ్యూనిస్టు సిద్ధాంతాలను తీవ్రంగా విమర్శించగా, కారల్ మార్క్స్ తన "పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ" (తత్వముయొక్క పేదరికం) అనే గ్రంథంలో ప్రూధాన్ వాదాన్ని ఖండిస్తూ నాటినుండి హెగెల్ వాదంతో తన సంబంధాలను పూర్తిగా తెంచివేసుకున్నాడు. అప్పటికున్న సంస్థలన్నింటిని ఖండిస్తూ విశాలంగా విధ్వంసాత్మకంగా చెప్పిన అతని వాదనను ఉన్మత్తమైన పింగాణీపాత్రల షాపులో దూరబడిన ఆబోతని విమర్శకులు కొందరన్నారు. అయినా విప్లవకారులెవరూ ఆయన్ను మరచిపోలేదు.

బ్రిటిష్ సోషలిస్టులు : రాబర్ట్ ఓవెన్ [1771-1858]

బ్రిటిష్ సోషలిస్టుల ఆలోచనను ఫ్రెంచి సోషలిస్టుల ఆలోచనా ధోరణినుండి విడదీయరాదు. నిజానికి యుటోపియనిజము, అసోసియేషనిజము కలసి బ్రిటిష్, ఫ్రెంచి సోషలిస్టు ఆలోచనా ధోరణులను ప్రభావితంచేసినాయి. రాబర్ట్ ఓవెన్ నుండి జాన్ స్టూవర్ట్ మిల్ వరకుగల ఆలోచనా పరంపరలు సెయింట్ సైమన్ భావాలవల్ల ప్రభావితమైనాయి. బ్రిటిష్ పారిశ్రామిక విప్లవంలోను, ఫ్రెంచి రాజకీయ విప్లవంలోనుకూడా అతిగాపోయిన ప్రవృత్తులు కల్పించినాయి. ఇంగ్లండులోని భావాలను పొంగేవరకు మధించిన రాబర్ట్ ఓవెన్ ఆలోచనలు ఫ్రెంచి సోషలిస్టు ఆలోచన అంత ప్రాముఖ్యంగలవి.

ఓవెన్ పారిశ్రామిక యజమాని. వేల్సులోపుట్టి ఇంగ్లండు, స్కాట్లండ్లలో జయప్రదంగా వ్యాపారాన్ని నిర్వహించాడు. ఈయన్ను "ఇంగ్లీషు సోషలిజంపిత" గా పరిగణిస్తారు. పారిశ్రామిక వేత్తగా ప్రఖ్యాతిపొందిన యితడు సాంఘిక సంస్కరణోద్యమం నడపడానికి అనేకవేల డాలర్లు త్యాగంచేసాడు. తన న్యూలానార్క్ మిల్లులో తన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. స్కాట్లాండ్‌లోవున్న తన మిల్లులోని కార్మికుల జీవితాలను మిల్లులోపల, వారియిండ్లలోను, సమాజంలోను అభివృద్ధి పర్చడానికి యీయన కృషి చేసారు. ఇంగ్లండులో తన ప్రయోగం జయప్రదంకాకపోవడంతో అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి ముప్పై వేల ఎకరాల భూమినికొని 'న్యూహార్మనీ' (నూతన సామరస్యం) సమాజాన్ని నిర్మించడానికి పూనుకుని అక్కడకూడా విఫలమై ద్రవ్యాన్ని నష్టపోయాడు.

తోటి మానవులకు సుఖాన్వేషణానికి కృషి చేసిన అతని తత్వంలోని ప్రధానాంశాలివి : మానవుడు సహజంగా మంచివాడు. సాంఘిక, ఆర్థిక చెడుకంతకు పెట్టుబడిదారీ విధానమే చాలవరకు కారణము. ప్రజల్ని విద్యావంతులుగాను, జ్ఞానవంతులుగాను చేసి సహకార సంఘాలుగా ఏర్పాటుచేసి, సంయుక్తంగా ఉత్పత్తిని సాగించేటట్లుచేసి, అందరు ఆ ఉత్పత్తిని పంచుకునేటట్లు చేయవచ్చు. వ్యాపారపోటీ సమాజం అత్యధిక ప్రయోజనానికి తోడ్పడదు. లాభాలు తీసుకోరాదు. వస్తువుల ధర ఉత్పాదన ఖర్చులకు సమంగా ఉండాలి. వినిమయాన్ని నిర్వహించడానికి మాత్రమే ద్రవ్యాన్ని ఉపయోగించాలి. వట్టావ్యాపారానికి ద్రవ్యాన్ని ఉపయోగించరాదు బంగారాన్ని, వెండిని ద్రవ్యంగా ఉపయోగించరాదు. శ్రమ కరెన్సీ నోట్లను శ్రమగంటల యూనిట్లలో తయారుచేసి ఉపయోగించవలెను.

1821 తరువాత ఓవెన్ భావాలు కమ్యూనిస్టు భావాలుగా మారినాయి. ప్రయివేటు ఆస్తి, ధన సంచయము అసౌఖ్యమునకు, దుఃఖమునకు ప్రాతిపదిక కారణాలని ఓవెన్ వాటిని ఖండించాడు. పెట్టుబడిదారీ విధానం క్రింద తలఎత్తిన అసమానతాలను సమానత్వమే తొలగించ గలదని సమానులందరు సమాజంగా ఏర్పడితే సమస్య సులభంగా పరిష్కారమౌతుందని చెప్పాడు. అయితే తన చివరి రోజుల్లో కమ్యూనిస్టు భావాల జోరు అతనిలో తగ్గిపోయింది.

పెట్టుబడిదారీ విధానంలో చాలా దుర్వ్యయము, దారిద్ర్యం, నిరుద్యోగిత స్థితి వున్నవి కాబట్టి ఉత్పత్తిని, పంపిణీని సహకార పద్ధతి మీద సాగించాలని అతడు చేసిన వాదము ప్రయోజనం లేకుండా పోలేదు. ఈ ఆందోళన ఫలితంగానే ఇంగ్లండులో 1844 ఫ్యాక్టరీ యాక్టు ప్యాసయ్యి, అమలులోకి వచ్చింది. భూమిని, పరిశ్రమను సమాన ప్రాధాన్యతనిస్తూ సంతులిత ఆర్థిక వ్యవస్థ నితడు వాంఛించాడు. సాంఘిక సంస్కరణలు రావడానికాయన ఆలోచన మార్గాన్ని సుగమం చేసింది. ఆయన మరణానంతరం, ఆయన్ను అభ్యుదయ సంస్కరణ వాదిగా ప్రస్తుతించడం జరిగింది.

రికార్డియన్ సోషలిస్టులు : ఛార్లెస్‌హాల్ [1745-1825] :

రికార్డియన్ సోషలిస్టులను మార్క్సుకు ముందున్న సోషలిస్టులని కూడా అంటారు. వీరికి ఫ్రెంచి అసోసియేషనిస్టులకు, ఓవెన్

అనుసరించిన యుటోపియన్ సోషలిస్టులకు సంబంధము లేదు. రికార్డియన్ సోషలిస్టులు (ఎలాగూ కాదా విలువను శ్రమ యూనిట్ ప్రమాణంతో కొలవాలని చెబుతూ మార్క్సు) విలువ విలువ సిద్ధాంతానికి బాటలు వేశారు. ఒక వస్తువు విలువకు విలువ రావడానికి 'శ్రమ' కారణమని; ఆ విలువను విలువకు చాలా అనుకూలమైన ఉత్పాదన పద్ధతుల క్రింద ఆ వస్తువు ఉత్పత్తి చెయ్యడానికవసరమైన శ్రమ గంటలతో కొలుస్తారని చెప్పిన వారంతా రికార్డియన్ సోషలిస్టులుగా పరిగణింపబడుతారు. రికార్డో వేతన సిద్ధాంతాన్ని పూర్తిగా గాక; యదార్థమని అంగీకరిస్తారు. వేతనాలు శ్రామికుల ఉత్పాదకతను ప్రతిబింబాలుగా లేవని, వేతనాలు ఉత్పాదకతతోపాటు పెరగాలని, వారి జీవనం పెరగడానికి వీలున్నదని, అయినప్పటికీ కార్మికుల ఉదరపోషణ స్థాయికి (subsistence level) దిగగొట్టబడతాయని. శ్రామికుల సంఖ్య పెరగడానికిగాని, తరగడానికిగాని వీలు లేకుండా ఉంటుందని రికార్డియన్ సోషలిస్టులు చెబుతున్నారు. రికార్డో చెప్పిన పై రెండు ప్రతిపత్తులు సోషలిస్టు సిద్ధాంతం భావాలలో ప్రధానమైనవి.

చార్లెస్‌హాల్ సొంత హక్కులుగల మైనారిటీ వర్గానికి వ్యతిరేకంగా అత్యధికసంఖ్యాలోవున్న శ్రామికులను సమర్థించే భావాలను వెలువరించాడు. పేదలకు, ధనికులకు మధ్య ఆర్థిక వ్యత్యాసం నానాటికి పెరుగుతున్నదని, అన్యాయానికి, యుద్ధానికి, దైన్యస్థితికి, బాధకు అసమానత్వాలు కారణమని నిందించాడు. సంపదంలోవున్న తీవ్రవ్యత్యాసాలను సరిదిద్దడానికి భూమిని జాతీయం చెయ్యాలన్నాడు. వ్యవసాయాన్ని ప్రాతిపదిక పరిశ్రమ చేసినట్లయితే పేదవారిని పరింత జీవవారుగాచేసి పెట్టుబడిదారునిమీద ఆధారపడేటట్లు చేసిన ఫ్యాక్టరీ వ్యవస్థవల్ల వచ్చిన అనర్థకాలు అంతరిస్తాయన్నాడు. అప్పుడే మానవుడు తాను ఉత్పత్తి చేసినది తనకు దక్కించుకోగలడు. పరిమితంగా సాగే ఫ్యాక్టరీ ఉత్పత్తి మాత్రమే మానవసౌఖ్యానికి తోడ్పడగలదని చెబుతూ పేదరికం విరగ్గొట్టడానికి నివారణోపాయాలను సూచించుచున్నట్లు చెప్పాడు.

విలియం థాంప్సన్ [1785-1883]:

తొలి సోషలిస్టు సారస్వతంలో హాల్‌కంటె థాంప్సన్‌కు ఎక్కువ ప్రాముఖ్యతఉంది. ఈయన "యాన్ ఎంక్వయిరీ ఇన్‌టు ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ ది డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వెల్త్ మోస్ట్ కండ్యూసివ్ టు హ్యూమన్ హేపీనెస్" (లండన్, 1824) అనే గ్రంథాన్ని, తరువాత హాడ్జ్‌స్కిన్ వ్రాసిన 'లేబర్ డిఫెండెడ్' అనే గ్రంథానికి జవాబుగా 'లేబర్ రివార్డెడ్' (లండన్, 1827) అనే గ్రంథాన్ని వ్రాసాడు. రికార్డో ఆర్థిక సూత్రాలకీయన యుటిలిటేరియన్ (ఉపయోగితా) దృష్టితో భాష్యం వ్రాసాడు. 'అత్యధిక సంఖ్యకు అత్యధిక సుఖము' అనే సూత్రము వీరి ఆర్థిక భావాలకు ప్రారంభస్థానము. శ్రమ 'సంపద జన్మకు ఏకైక పితృమూర్తి' అని వీరి అభిప్రాయము.

విలువకు శ్రమయే కారణం కాబట్టి, శ్రామికుని ఉత్పత్తి అంతా అతనికే చెందాలి. పెట్టుబడిదారు యిందులో భాగం తీసుకోవడం వల్ల పెట్టుబడిదారీ సమాజంలో ఆ విధంగా జరగడంలేదు. ఉత్పత్తి చేయడానికుపయోగించిన మూలధనము ఉత్పత్తి చేయబడిన వస్తువుల విలువను పెంచుతోంది. కాని పెట్టుబడి దారుడు అదనపు విలువను తీసుకోరాదు. మార్క్స్ తదుపరి పరిశుద్ధంగా వ్రాసిన 'మిగులు విలువ' సిద్ధాంతాన్ని యీయన ముందుగానే వ్రాసినట్టు తెలుస్తోంది. పెట్టుబడిదరుల చేతుల్లో సంపదంతా సంచయం కావడంవల్ల మిగులు విలువను వారు తమకే అట్టిపెట్టుకోగల్గుతున్నారు. అందువల్ల తక్కువ అదృష్టవంతులుగా వున్న శ్రామికులకు వారి శ్రమ ఫలితం కొంతవరకు మాత్రమే అందుతోంది. ఆర్థిక సమస్యలకు సహకార విధానం పరిష్కార మార్గమని, ఓవెన్ వలె, యీయన నమ్మాడు. ఈ విషయాన్నే 'లేబర్ రివార్డెడ్' అనే గ్రంథంలో వ్రాసి, లాభము ఎవరికి చేకూరరాదని హాడ్జ్‌స్కిన్ వ్రాసిన దానికి, సమాధానంగా వ్రాసాడు. ఉత్పాదనలో మూలధనం ఒక ఏజెంటుగా అవసరమని, దాని యజమాని అయిన పెట్టుబడి దారుడు కూడా అవసరమని కూడా థాంపసన్ వ్రాసాడు. పెట్టుబడి దారుడు సహకార విధానం మీద నడిస్తే సమస్యకు సమాధానం లభ్యమౌతుందనే అభిప్రాయాన్నాయన వెలిబుచ్చారు.

థామస్ హాడ్జ్‌స్కిన్ [1787-1869]:

హాడ్జ్‌స్కిన్ మార్క్స్ కు [illegible] ముందుగా వచ్చి త్రోవచూపిన గొప్ప సోషలిస్టు ఆలోచకుడు. 1825 లో మూలధనం హక్కులకు వ్యతిరేకంగా 'లేబర్ డిఫెండెడ్' అనే గ్రంథాన్ని వ్రాసాడు. పెట్టుబడి దారులు తమవద్ద నుండి తీసుకున్నదాన్ని తిరిగి పట్టుకోదలచినట్లయితే ఆయన శ్రామికుల సంఘటనను, సంస్థలను బలపర్చాడు. మూలధనం అనుత్పాదకమని ఆయన అన్నాడు. స్థిరమూలధనం 'నిల్వచేయబడిన శ్రమ' (శ్రమవల్ల వచ్చిన విలువను నిల్వజేయుట); చరమూలధనం శ్రామికులతోపాటుగా వస్తున్న శ్రమ (వర్తమాన కాలంలోని శ్రామికులు తయారుచేసిన విలువ) అని హాడ్జ్‌స్కిన్ అన్నారు. పెట్టుబడిదారుడు శ్రామికునకు అతడు తయారుచేసిన వస్తువుకు మధ్య నిలబడి తనకు చెందనిదానిని తీసుకుంటున్నాడు. పెట్టుబడిదారీ విధానం క్రింద వేతనం పెరగడానికి వీలుపడని రికార్డో అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు. పెట్టుబడిదారుడు శ్రామికుడు చేసిన ఉత్పత్తి నంతను తనకుగాను తీసివేసుకోగల స్థితిలో ఉన్నాడు. ఇతని అభిప్రాయాలు మంచి ప్రభావాన్నే ఏర్పర్చినాయిగాని, విజయం పొందలేక పోయినవి. ఇతరులు వాటిని సోషలిస్టు రూపంలోకి తేవలసి వచ్చింది.

జాన్ గ్రే (1799-1850):

జాన్ గ్రే 1825 లో 'ఎ లెక్చర్ ఆన్ హ్యూమన్ హ్యాపీనెస్' అనే గ్రంథాన్ని వ్రాసారు. మానవుడు తన శ్రమతో ఉత్పత్తిచేసిన దానిని యితర మానవుడు అందుకు సమానమైన శ్రమతో ఉత్పత్తి చేసుకున్న దానితో మార్పిడి (వినిమయం) చేసుకోవాలనే ప్రవృత్తిని కన్పరుస్తున్నాడు. ఉత్పత్తికి శ్రామికుడే పూర్తి కారణం. ప్రస్తుత సమాజంలో శ్రామికునకు తానుత్పత్తిచేసిన దాంట్లో కొద్దిభాగం మాత్రమే లభ్యమౌతోంది. పనిచేయకుండా వడ్డీ, భాటకము, లాభాలను వసూలుచేసుకునేవారు "పరాన్న భోజులు" అని యీయన చెప్పాడు. సమకాలీన దోపిడీ విధానం ఉన్నంతకాలము శ్రామికుడు తన స్థితిని మెరుగుపర్చుకోలేడని గ్రే ఘంటాపథంగా చెప్పాడు.

జాన్ ఫ్రాన్సిస్ బ్రే [1809-1895]:

మార్క్స్ వాదానికి దగ్గరగా వచ్చిన బ్రిటిషు సోషలిస్టుల్లో జాన్ ఫ్రాన్సిస్ బ్రే ఒకరు. 1839 లో లండన్‌లో 'లేబర్స్ రాంగ్స్ అండ్ లేబర్స్ రెమెడీస్' అనే గ్రంథాన్ని వ్రాసి ప్రచురించాడు. గాడ్విన్, ఓవెన్, యుటిలిటేరియన్, మార్క్సియన్ అభిప్రాయాలీయన ఆలోచనలో కన్పిస్తున్నాయి. పరిసరాలవల్ల, వాతావరణం వల్ల మానవ ప్రవృత్తి ప్రభావిత మౌతుందని యీయన చెప్పాడు. ఈయన చెప్పిన సమానత్వ సిద్ధాంతం ప్రకారము పయివేటు ఆస్తి సంచయం కావడానికి వీలులేదు. ప్రతి శ్రామికునకు అతడు శ్రమించిన కాలానికి సమమైన విలువ ప్రతిఫలంగా లభ్యం కావాలి. అన్యాయంతోకూడిన వినిమయం (మారకము) సాంఘిక అనర్థాలకు కారణము. శ్రామిక సమూహాలుగాని, శ్రామిక సంఘాలుగాని చెలామణిలోకి తెచ్చిన కాగితం కరెన్సీద్వారా జరిగే విశ్వవ్యాపిత, విశ్వజనామోదమారక పద్ధతి మీదనే ఆర్థిక 'లావాదేవీలు' జరగాలి. సమాజం పూర్వదశలో అనేక వినిమయ యూనిట్లు పనిచేస్తూ ఉంటాయి. వీరు ఒకరికొరకొకరు, ఉత్పత్తిని, వినిమయాన్ని నిర్వహిస్తూ శ్రమించుతారు. బ్రే వాదంలో వాస్తవికతకంటె అవాస్తవికత హెచ్చుగావున్నా సోషలిస్టు సిద్ధాంతానికి వాదము పిండిమరను చేకూర్చిందని విమర్శకులన్నారు.

స్టేట్ సోషలిస్టులు :
జోహాన్ కారల్ రోడ్ బర్టెస్ [1805-1875]:

కారల్ మార్క్స్ అభిప్రాయాలకంటె జోహాన్ కారల్‌రోడ్ బర్టెస్ అభిప్రాయాలె పదునుగా ప్రజల్లో చొరబడినవి. అయితే చైతన్య సోషలిజం పోరాటం జరుపుతున్న యుద్ధభూమికి దూరంగా ప్రశాంతంగావుంటూ తన అభిప్రాయాలను వెలిబుచ్చాడు. న్యాయవాదిగా పనిజేసి, ఎస్టేటుకొని భూస్వామిగా పనిచేస్తున్నా, అయిదు లేక ఆరు వందల సంవత్సరాల్లో ప్రపంచాన్ని మెరుగుపర్చాలనే అభిప్రాయాలను విడనాడకుండా పనిచేసాడు. 1848లో ప్రష్యాజాతీయ అసెంబ్లీలో సభ్యుడుగా ఉన్నాడు. రికార్డో వేతన సిద్ధాంతాన్ని నమ్మి వేతనాలు హెచ్చుకాలం ఉదర పోషణ స్థాయికి పైనుండవని వ్రాసాడు. జాతీయాదాయం పెరుగుతూఉన్నస్థితిలో, వేతనాలు ఉదర పోషణ స్థాయిదగ్గర స్థిరపడి ఉండటంవల్ల, జాతీయాదాయంనుండి వేతన

బిల్లు చెల్లింపుకు పోయే భాగంయొక్క అనుపాతం తగ్గిపోతోంది. ఇదే యితని క్షీణ వేతన భాగ సూత్రము. జనాభా పెరుగుతూన్న కొలది శ్రామికుల సంఖ్య పెరుగుతోంది. ఇందువల్ల వేతనబిల్లు పెరిగినా, జాతీయాదాయంలో అనుపాతంగా మాత్రం అది తరుగుతోంది. పోనుపోను శ్రామికుల వేతనాలు తగ్గిపోతాయి. (ఇందుకు భిన్నంగాను, అనుకూలంగాను ఉదాహరణలు చూపుతూ అనేక అభిప్రాయాలు వెలువరించబడినాయి—రచయిత)

ఉత్పాదన కేవలం లాభం కొరకే జరుగుతోంది. ఉత్పత్తి అంతా శ్రామికుల ప్రత్యక్ష, అప్రత్యక్ష చర్యల ద్వారా మాత్రమే వస్తోంది. ఈ ప్రమాణిక సోషలిస్టు సూత్రాన్ని అతని నమ్మకాంతో కలపడంవల్ల అతని "సంకటాల సిద్ధాంతము" ఏర్పడింది. శ్రామికుని వేతన భాగం తగ్గిపోతూవుండటంవల్ల తానుత్పత్తి చేసినవస్తువు లన్నింటిని అతను కొనుగోలు చేయలేక పోతున్నాడు. వస్తువులు మార్కెట్లలోకి వరదల్లాగా వచ్చిపడుతున్నాయి. ధరలు పడిపోతూ ఉన్నవి. తత్కారణంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడంచే నిరుద్యోగం ప్రబలుతుంది. ఈ స్థితి ఆర్థిక సంకటం రూపం దాలుస్తుంది. అందువల్ల మిల్లుల్ని రాజ్యాంగయంత్రం తన యాజమాన్యంలోకి తీసకుంటే సమస్య పరిష్కారమౌతుంది. ఈ అభిప్రాయం వెలిబుచ్చిన రోడ్ బర్టెస్‌ను స్టేట్ సోషలిస్టు అని అన్నారు.

భూమి, మూలధనము ప్రయివేటు యాజమాన్యం క్రింద ఉన్నందువల్ల అనర్థాలకు మూలమౌతున్నవి. భూమి, మూలధనము మొదలైన ఉత్పత్తి సాధనాలను శ్రమచేసే ప్రజలు వశపర్చుకున్నట్లయితే, వారుచేసే ఉత్పత్తంతా వారికి దక్కుతుంది. ఈస్థితి అయిదారు శతాబ్దాలలో నెమ్మదిగా పరిణామ క్రమంలో ఏర్పడుతుంది.

ఇది అతని దీర్ఘకాలిక పరిణామానికి చెందిన అభిప్రాయమైనప్పటికీ, స్వల్పకాలిక వ్యవధిలో రాజ్యాంగ యంత్రం సంస్కరణలను అమలుజరిపినట్లయితే పరిస్థితులు మెరుగుపడగలవని చెప్పాడు. రాజ్యాంగ యంత్రమే శ్రామికుడు చేయవలసిన పని రాశిని, రోజులోని పని గంటల సంఖ్యను నిర్ణయించవలెను. ఇందువల్ల శ్రమనంతా ఒకే స్థాయికి తెచ్చి సమత్వం ఏర్పర్చవచ్చు, శ్రామికుడు చేసిన పనిని, చేసిన ఉత్పత్తిని చెప్పే 'కార్డు' ప్రతిఫలంగా యివ్వబడుతుంది. ఇది ద్రవ్యంలాగా పని చేయడమేగాక, యీ కొనుగోలు శక్తి త్వరగా చేతి కంది తొందరగా వినిమయం జరగడానికి వీలు ఏర్పడుతుంది. ఈ కార్డుతో సమాన ఉత్పాదకతతోను, కాలంతోను ఉత్పత్తి చేయబడ్డ వస్తువుల్ని కొనుగోలు చేసుకోవచ్చు. ఇందువల్ల ధరలను నిర్ణయించినట్లవుతుంది. ఈ ఏర్పాటువల్ల భూస్వామికి, పెట్టుబడి దారునకు ప్రస్తుతమున్న "ఈక్విటీలు" ఆలాగే వుంటాయి కాని శ్రమచేసే జనానికి హెచ్చు ప్రతిఫలం గిడుతుంది.

రోడ్‌బర్టెస్ బాగా చదువుకున్నాడు. ప్రజలు అతని రచనల్ని హెచ్చుగా చదివారు. యాడంస్మిత్ చెప్పిన స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతాన్ని, వ్యాపార పోటీని అతడు తీవ్రంగా నిరసించాడు. ప్రాచీన రాజ్యంలో స్మిత్ ఉంటుందని చెప్పిన సహజ సామరస్యం ఉండదని చెబుతూ, ఆ సామరస్యము, అసమానత్వము ఉన్నట్లు చరిత్ర చూపుతోందని చెప్పాడు. విప్లవమంటే చాలా భయపడ్డ అతడు మానవజాతి ప్రశాంత పద్ధతులతో సాంఘిక వ్యవస్థలో మెరుగుదలను తెస్తుందని గట్టిగా చెప్పాడు. నియంతృత్వ చక్రవర్తిత్వాన్ని వ్యతిరేకించినా, చివరకు బిస్మార్క్ విధానాన్ని అంగీకరించాడు. కాని పడక కుర్చీ సోషలిస్టులతో కలవలేదు. నిజమైన సాంఘిక సంస్కరణలను కోరిన మార్క్సు వంటివారు, రోడ్ బర్టెస్ అటువంటి సొంత అభిప్రాయాలను అంగీకరించలేదు గాని రోడ్‌బర్టెస్ సోషలిజానికిచ్చిన ఊపును, శక్తిని మరచి పోవడానికి వీలులేదు.

ఫెర్డినాండ్ లాసెల్లె [1825-1864]

లాసెల్లె అనే పదాన్ని లాస్సల్ అని ఉచ్చరిస్తారు. ఇతను యూది జాతికి చెందినవాడు. పదిమందిని ఆకర్షించే లక్షణాలు గల వాడు. 23 సంవత్సరాల వయస్సులో క్రియాశీల మార్క్సిస్టు రాజకీయ ఆందోళనలో పాల్గొన్నాడు. బ్రెస్లా, బెర్లిన్‌లలో న్యాయ శాస్త్రం అభ్యసించాడు. చాలా తెలివిగలవాడు. ఒకొప్పుడు ఇతని ప్రవర్తనలో సమతౌల్యం కన్పించేది కాదు. 1861 లో 'ది సిస్టమ్ ఆఫ్ ఎక్వయిర్‌డ్ రైట్స్' వ్రాసి లీప్‌జిగ్ నుండి ప్రచురించాడు. మంచి భవిష్యత్తుకు త్రోవ తీయగల పాండిత్యాన్ని ప్రదర్శించేవాడు. ఇందువల్ల సోషలిజం, రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగింది. 1848 లో మార్క్సుతోను, కమ్యూనిస్టు మానిఫెస్టోతోను సంబంధంకల్గి, మార్క్సియన్‌గా పని చేసినా కొన్ని విషయాల్లో మార్క్సుతో భేదించాడు. తన విప్లవాభిప్రాయాలను మార్క్సిస్టు సూత్రాలతో కలిపి ప్రజలకు చెప్పేవాడు. కార్మిక సమూహాల నుద్దేశించి యితడు చేసిన ప్రసంగ పాఠాలు మార్క్సువాదంతో కూడి ఉన్నయ్యి. మార్క్సు వ్రాసిన 'దాస్ కేపిటల్' 1867లో రాగా, లాస్సల్ 1864 లో మరణించాడు. మార్క్సు నుండి ప్రత్యక్షంగా మార్క్సిజం నేర్చుకున్న శ్రద్ధగల శిష్యుడు.

లాసెల్లె కాలంలో చాలా శ్రామిక సంఘాలు జర్మనీలో పని చేసినై. సాంఘిక సంస్కరణలను గురించి వారికి ప్రత్యక్షంగా వివతి చేసేవాడు. శ్రామిక సంఘ నాయకుడు, లిబరల్ పార్టీ సభ్యుడు, అర్థ ధర్మ కార్యనిర్వాహకుడు, ఆర్థిక శాస్త్రవేత్త, ప్రజాహిత కార్యకారి షుల్జె-డెలిట్ష్ లాసెల్లెకి పైకి రావడానికి తోడ్పడ్డాడు. వీరి నాయకత్వాన 'జెనరల్ ఎసోసియేషన్ ఆఫ్ జర్మన్ వర్కర్స్' కొంతకాలం తర్వాత, మార్క్సిస్టుగా పని చేయడానికి పూనుకున్న జర్మన్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీగా మారింది. కొంతకాలం తర్వాత లాసెల్లె డెలిట్ష్‌తో భేదించాడు.

లాసెల్లె రికార్డో వేతన సిద్ధాంతాన్ని అంగీకరిస్తూ, శ్రామికునకు కేవలం ఉదర పోషణకు సమానమైన వేతనం మాత్రమే లభ్యమై అతడు చేసిన ఉత్పత్తిలోని మిగతా విలువ పెట్టుబడి దారునకు పోతోందని చెప్పాడు. దీన్నే ఈయన ఇనుపవేతన సిద్ధాంతం (పెరగని వేతనానికి సంబంధించిన గట్టిగా వుండే సిద్ధాంతము అని

జని పేరుకు) లని నిర్వాహ శ్రామికులకు ఇంకా పరిణామం బాగా పట్టింది. ఈ సిద్ధాంతానికి రికార్డో ఒక ప్రత్యేకంగా రూపొందించాడు. మాల్థస్ జనాభా పెరుగుదల అని చెప్పినట్టి విషయము; శ్రామికుల సంఖ్య, డిమాండ్ కన్నా పెరిగితే ఉత్పత్తి పెరిగిన వేతనము శ్రామికులు తాము బతకడానికి వస్తువుల కొన ఆధారపడే ప్రమాదకరంగా ఏర్పడుతోందనే విషయము ఆధారము. శ్రామికులు 'ఉప్పు లేంది సౌఖ్యముండా' సత్యము అమ్మేట్టి నిలబడి పుంజేసుకుని వేయడాని అవసరమైన దానికంటె వేతనము ఎప్పుడూ హెచ్చుగా ఉండదు లాసెల్లె తన వక్తృత్వ చాతుర్యంలో యీ అభిప్రాయాన్ని శ్రామికులకు ఉద్బోధించడంలో ప్రత్యేకంగా పనిచేసింది.

యస్. ఉబుర్ సెనియర్ వ్రాసిన "పరిత్యాగ సిద్ధాంతాన్ని"– పెట్టుబడి తను ఖర్చు పెట్టకుండా మిగుల్చుకుంటున్న మూలధనం ఏర్పడుతోంది అనే సిద్ధాంతాన్ని) – లాసెల్లె ఖండించాడు. పెట్టుబడిదారుల హేతుదూరమైన ధారావాహిక ఉపన్యాసంలో కూడ ప్రవృత్తికి "పరిత్యాగ సిద్ధాంతము" నిదర్శనమని లాసెల్లె అన్నారు. పెట్టుబడిదారుల్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇలా విశదంగా చెప్పాడు: "మూలధనానికి మూల్యం లాభము పరిత్యాగానికిచ్చే వేతనము. సంతోషం, విరుపలేని విరచన! భారతదేశంలో తను తపస్సు చేసు పోవడానికి తపస్సుచేసేవారివలె లేదా స్తంభపు యోగులవలె వారు నిలబడతారు; ఒకే కాలుమీద. ఎదరి నిలువుపోటులో వారు. పయుత్న పూర్వకంగా చేయిచాచి, పక్కకు వంగి ఊగుతున్న దేహంతో, వెళ్ళిపోయిన చూపులలో, తమ పరిత్యాగానికి ప్రజలని వసూలు చేసుకునేందుకు ప్రజలవైపుకు పళ్ళెం పట్టుకొని, నిలబడతారు. వారి మధ్యన, తన సహచరులకంటె ఎక్కువగా, తపస్సుచేసేవారి నాయకునివలె, సన్యాసిగా, ఒంటి కాలిపైన రాత్‌స్చైల్డ్ నిలబడి ఉన్నాడు. ఇది సమాజం స్థితి; నేనెప్పుడైనా వీరినెలా అర్థం చేసుకోగలను ?"

నిజమైన, సరైన సిద్ధాంతాలమీద మార్క్స్, లాసెల్లె ఏకీభవించారు కాని రాజ్యాంగయంత్రం కార్యకలాపాలమీద వీరికి భేదాలున్నాయి. షుల్జ్–డిలెట్జ్ శ్రామికుల కొరకు సూచించిన సహకార సంఘాలు, పరపతి సంఘాలు తాత్కాలిక నివారణలు మాత్రమే నని, సమగ్రమైనవి కావని లాసెల్లె వాటిని తిరస్కరించాడు. శ్రామికులకు వారి మొత్తం ఉత్పాదకతను యిచ్చేటటువంటి శ్రామిక వర్గ సంస్థ కావాలని ఆయన కోరాడు. ఇటువంటి దాన్ని సమకూర్చడానికి రాజ్యాంగ యంత్రము బాగా తగినటువంటి ఏదెన్నీ. శ్రామికులే రాజ్యాంగ యంత్రమని, వారా విధంగానే పనిచేయ్యాలని ఆయన ప్రబోధించారు. రాజ్యాంగ యంత్రము ప్రజలను రక్షించే కాపలాదారు అనే అభిప్రాయాన్ని ఆయన ఖండించాడు. అయితే ప్రష్యన్ రాజ్యాంగయంత్రాన్ని కూలద్రోయాలనిగాని, అది పండుటాకువలె రాలిపోతుందనిగాని ఆయన చెప్పలేదు. మార్క్స్ కోరిన శ్రామిక నియంతృత్వాన్ని లాసెల్లె కోరలేదు. లాసెల్లె సోషలిస్టు సిద్ధాంతానికి క్రొత్త విషయాన్ని సమకూర్చలేదు; సోషలిస్టు కార్యాచరణను మాత్రం తోడ్పడ్డాడు జెనరల్ ఎసోసియేషన్ ఆఫ్ జర్మన్ వర్కర్స్ దేశమంతటా స్థాపించి వ్యాపింపజేసాడు. దీనిలోనుండే జర్మన్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ పెరిగింది. అయితే యీ పార్టీ కాలువ వాడుకుడు కాలేకపోయాడు. మార్క్స్ శాస్త్రీయ సోషలిజం ఆయన్ని కప్పివేసింది. ఆర్థిక పదజాలాన్ని ఏర్పాటు చేయడంలోను, స్థైర్యవంతుడైన ప్రచారకుడుగాను, ప్రచారంచేయడంలో పర ప్రమాదం ఉన్న సహజశక్తిసంపన్నుడుగాను ఆయనతో సరితూగగలవాళ్ళు లేరు.

కారల్ మార్క్స్ (5-5-1818 - 14-3-1888)

కారల్ మార్క్స్‌కు ప్రియ సహచరుడు ఫ్రెడరిక్ ఏంగెల్స్ (1820-1895) 1844 లో ప్యారిస్‌లో కలిసి పనిచేయడం ఏర్పర్చుకున్న తర్వాత వీరిద్దరూ ఆత్మమిత్రులు, సహచరులు, కమ్యూనిస్టు నాయకులు అయ్యారు. జర్మన్ భాషలో మార్క్స్ వ్రాసిన కమ్యూనిస్టు మానిఫెస్టోను సామ్యూల్ మూర్ ఇంగ్లీషులోకి అనువదించగా (1888 లో), ఏంగెల్సు ఆ అనువాద ప్రతికి సంపాదకుడుగా ఉన్నారు. ఈ గ్రంథానికి వివిధ భాషల్లో వెలువడిన తర్జుమాలకు మార్క్స్ వ్రాసిన ఉపోద్ఘాతాలకు కూడా ఏంగెల్సు సంపాదకుడుగా ఉన్నారు. వీరిద్దరి అభిప్రాయాలు పూర్తిగా ఒకటే 1883 లో మార్క్స్ చనిపోయిన తర్వాత, మార్క్స్ వ్రాసిన 'దాస్' కేపిటల్' రెండవ, మూడవ భాగాలకు ఏంగెల్సు సంపాదకత్వం వహించి వరుసగా వాటిని 1885, 1804వ సంవత్సరాలలో ప్రచురించాడు.

మార్క్స్ 1843 అక్టోబరులో ప్యారిస్ నుంచి 'ఫ్రెంచ్ జర్మన్ ఇయ్యర్ బుక్' తొలి సంచికకు సంపాదకత్వం వహించాడు. అందులో ఆయన వ్రాసిన వ్యాసమే జీవితాంతంవరకు మార్క్స్, ఏంగెల్సులను ప్రాణస్నేహితులుగా ఉంచింది. ప్రతి సంవత్సరం కొంత ద్రవ్యాన్నిస్తూ ఏంగెల్సు, మార్క్స్, ఆయన కుటుంబ పోషణకు తోడ్పడ్డాడు.

1841 లో మార్క్స్ జీనా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ తీసుకున్నాడు. బాన్‌లో యూనివర్సిటీ టీచింగ్ ఉద్యోగం పొందాలనుకుని విఫలుడయ్యాడు. తరువాత "రైనిష్ జైటుంగ్" అనే కొలోన్ పత్రికకు సంపాదకుడుగా 1842 అక్టోబరు 1వ తేదీనుండి పనిచేసాడు. 1843 మార్చిలో ప్రష్యన్ ప్రభుత్వం దాన్ని నిషేధించింది. తరువాత ప్రీవి కౌన్సిలర్ కుమార్తె జెన్నీవాన్ వెస్ట్ ఫాలెన్‌ను వివాహం చేసుకున్నాడు. కాని జీవనానికి కావలసిన ఆదాయం పొందడం జీవిత కాలమంతా ఆయనకు సమస్యగానే మిగిలింది.

1843లో హెగెలియన్ ఫిలాసఫీని తిరస్కరించి, మానవాళిని శాశ్వత బానిసత్వంలో ఉంచుతోందనుకున్న మతాన్ని మత్తు మందుగా వర్ణించాడు. ఇయ్యర్ బుక్‌కు ఆయన "ఇంట్రొడక్షన్ టు ఎ క్రిటిక్ ఆఫ్ ది హెగెలియన్ ఫిలాసఫీ ఆఫ్ రైట్" అనే వ్యాసం

యిహా అందరో యిలా వ్రాశాడు: "సంపద అణగద్రొక్కబడిన మానవుడి నిట్టూర్పు, హృదయంలేని ప్రపంచపు భావము, ప్రాణం లేని పరిస్థితుల కది ప్రాణంలాగా ఉన్నది. అది ప్రజలపాలిట నల్ల (మత్తు) మందు" హెగెల్ తత్వంనుండి విడిపోతూ విప్లవ ప్రతిఘాతకుల బంధ హస్తాలనుండి (రాజకీయ) విముక్తి చేయడానికి గతంలోని మహాసిద్ధాంతాలనుండి దానిని తప్పించడానికి విప్లవసిద్ధాంతాన్ని ప్రతిపాదించేస్తూ పారిస్‌లో వుండగా సోషలిజాన్ని చూస్తూ, దాన్ని బాగా మనసుకు పట్టించుకున్నాడు.

తరువాత ప్రష్యన్ పోలీసుల యత్నం పారిస్‌నుండి తరిమివేయగా బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌కు వెళ్ళి, 1848లో పారిస్ కమ్యూన్ విప్లవం ప్రారంభమయ్యేవరకు అక్కడనే ఉన్నాడు. బ్రస్సెల్స్‌నుండి తరిమివేయగా పారిస్ వెళ్ళి కొద్ది రోజులుండి రైన్‌ల్యాండ్‌లోని 'కొలోన్'కు వెళ్ళి 'న్యూ రైనిష్ జైటుంగ్' అనే పత్రికలో పనిచేసి, అక్కడ నుంచి ఒక సంవత్సరం లోపలనే పోలీసులచే తరిమివేయబడి 1849 జూన్‌లో మరల పారిస్ వచ్చాడు. అక్కడనుండి మరల తరిమివేయబడి 'గ్రేట్ బ్రిటాని' అనే చక్కటిచోటుకు వెళ్ళాడు. కాని అక్కడ విప్లవపరిస్థితులు లేని కారణంగా ఉండలేక లండన్ వెళ్ళి 1883లో మరణించేవరకు అక్కడేవుంటూ బ్రిటిషు మ్యూజియంలో పరిశోధన నిరంతరం సాగిస్తూ కమ్యూనిస్టు మానిఫెస్టోను, దాస్ కేపిటల్ అనే గ్రంథాన్ని వ్రాశాడు. మార్క్స్ అతని కుటుంబము వరుసగా ఆహారంలేక బాధపడ్డారు. అయిన విప్లవ భావాలను విడనాడలేదు. లండన్‌లోనే ఉంటూ 'న్యూయార్క్ ట్రిబ్యూన్' పత్రికకు వ్రాసేవాడుగాని, వారిచ్చే ప్రతిఫలం చాలా తక్కువగ వుండి చాలేదికాదు. ఏంగెల్సు మాత్రం ఆర్థికంగా ఆదుకున్నాడుగాని, ఒక కుటుంబ పోషణను ఒకరిచ్చేది చాలుతుందా? లండన్‌లో ఉన్నప్పుడు అక్కడున్న విప్లవకారుల్ని, ముఖ్యంగా బకునిన్‌ను నమ్మేవాడుకాదు.

1847లో ప్రౌధాన్ వ్రాసిన 'ఫిలసఫీ ఆఫ్ పావర్టీ' (పేదరికంయొక్క తత్వము) అనే పుస్తకానికి జవాబుగా 'ది పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ' (తత్వముయొక్క పేదరికం) అనే గ్రంథాన్ని వ్రాశాడు. ప్రౌధాన్ రచనలు అర్ధ ఊహావాదాలని, అతను చరిత్ర చెబుతున్న పరిణామంయొక్క ప్రభావాన్ని, వర్గపోరాటం తప్పనిసరి అనేవిషయాన్ని గమనించలేదని మార్క్స్ తన గ్రంథంలో వ్రాశాడు. ఇదే గ్రంథంలో సాంఘిక పరిణామము, ఆర్థిక విప్లవము అనివార్యములని వ్రాశాడు.

1836 నుండి 'లీగ్ ఆఫ్ ది జస్ట్' అనే పేరుతో ఒక జర్మన్ శ్రామికసంస్థ వివిధ యూరోపియన్ పట్టణాలలో శాఖలు ఏర్పరచి పనిచేస్తూ 1847 వేసవిలో లండన్‌లో తన ప్రథమ మహాసభను జరుపుకుంది. ఏంగెల్సు నాయకత్వాన యీ సంస్థ 'కమ్యూనిస్టు లీగ్' గా తన పేరుమార్చుకుని 1847డిసెంబర్‌లో, లండన్‌లో

తన రెండవ మహా సభను జరుపుతుంది. ఈ సభకు విధాన సూత్రాలను, కార్యక్రమాన్ని తయారుచేయవలసిందిగా మార్క్సును, ఏంగెల్సును కోరారు. తత్ఫలితంగా, 1848 జనవరిలో పారిస్ కమ్యూన్ విప్లవానికి ముందు మార్క్సు కమ్యూనిస్టు మానిఫెస్టోను రచించి యివ్వగా, దాన్ని వెంటనే ప్రచురించారు. కమ్యూనిస్టు మానిఫెస్టోలో మార్క్సు యీ క్రింది విధంగా తన భావాలను వివరించాడు:

ఇంతవరకూవున్న చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రే. స్వేచ్ఛగల మనిషి, సేవకుడు; ప్యాట్రీషియన్ (రోమన్ జమీందారు) ప్లిబియన్ (రోమన్ సామాన్యుడు); జమీందారు Lord) దాస్యంచేసేవాడు (Serf); గిల్డ్ మాస్టర్ జర్నీమన్ ఒక్క మాటలో అణగద్రొక్కేవాడు అణగద్రొక్కబడినవాడు, ఒకరి కొకరు వ్యతిరేకంగా నిలబడ్డారు: ఒకప్పుడు చాటుగాను, మరొకప్పుడు బహిరంగంగాను ఎడతెగని పోరాటం చేశారు. పోరాటం విప్లవాత్మకంగా సమాజ పునర్నిర్మాణం జరగడంలోగాని, అప్పుడుండే సంఘర్షణ చెందినవారి వినాశనం జరగడంలోగాని పరిసమాప్తి అయిపోయింది. ప్రస్తుత సమాజం బూర్జువాలు (పెట్టుబడి దారులు) ప్రోలిటేరియట్ (శ్రామికులు) అనే రెండు గొప్ప పరస్పర వ్యతిరేక వర్గ శిబిరాలుగా విడిపోతోంది. అమెరికాను కనుగొనడంవల్ల ఆధునిక పరిశ్రమ ప్రపంచ మార్కెట్‌ను (విశ్వవిపణి) ఏర్పరచింది. ఇండియా, చైనా, అమెరికాలు వలస రాజ్యాలుగాను మార్కెట్లుగాను మార్చబడినాయి. పరిశ్రమల్లో వస్తువులను తయారుచేస్తున్న బూర్జువాలు యీ మార్కెట్లను ఏర్పరచగా, యీ మార్కెట్లు పరిశ్రమలు, వాణిజ్యము, ఓడల ద్వారా రవాణా, రైల్వేలు, పెట్టుబడిధనము పెరగడానికి లాభాల నందించి బూర్జువాలను మరింత ధనికుల్ని చేసినాయి. ఉత్పత్తి పద్ధతుల్లోను, వినిమయాల్లోను వరుసగా కొన్ని విప్లవాత్మకమైన మార్పులు రావడంవల్లనే ఆధునిక బూర్జువా ఉత్పన్నమయ్యింది. బూర్జువాల అభివృద్ధి కనుసారంగా వారి రాజకీయ అధికారం ఎక్కువ అయ్యింది. ఆధునిక పరిశ్రమలు, ప్రపంచ మార్కెట్లు బలపడి బూర్జువాల ఆర్థిక అధికారం పెరగడంలో ఆధునిక రాజ్యాంగ యంత్రం వారికి పూర్తిగా స్వాధీనమయ్యింది. ఆధునిక రాజ్యాంగ యంత్రంలోని కార్యకారిణి సంఘము (Executive) మొత్తం బూర్జువా వర్గానికి చెందిన ఒకేరకపు వ్యవహారాలను నిర్వహించే కమిటీ మాత్రమే. అయితే చారిత్రకంగా చూచినట్లయితే బూర్జువా వర్గము అత్యంత విప్లవాత్మకమైన పాత్రను నిర్వహించింది. తనకు ఆధిక్యత దొరికిన ప్రతిచోటున బూర్జువావర్గం జమీందారుల (feudal), తెగల అధిపతుల, అనాగరిక జీవితము, ఏర్పర్చిన సంబంధాలను అంతమొందించింది. మనిషికి మనిషికి మధ్య నగ్న స్వీయ ప్రయోజనాన్ని దయారహితమైన "ద్రవ్యపు చెల్లింపు" ను (నగదు చెల్లింపు) సంబంధంగా ఏర్పర్చింది. మత భీరుత్వాన్ని, ఏదో ఘనమైన రక్షణ కార్యాన్ని నిర్వహించాలనే ఔత్సాహికతను, యితర మతాలను అణచాలనే నమ్మకాలను పటాపంచలు చేసింది. వ్యక్తిగత సుగుణాలను వినిమయ విలువ (మారకపు విలువ)గా మార్చి, అనేక ఒప్పందపు స్వేచ్ఛల స్థానంలో స్వేచ్ఛావ్యాపారం అనే నిర్హేతుకంగాని స్వేచ్ఛను నెలకొల్పారు. మత, రాజకీయ ముసుగులో దాగివున్న దోపిడి స్థానంలో "నగ్నమైన, సిగ్గులేని, ప్రత్యక్ష, పశుబలంతో కూడిన దోపిడిని" ఏర్పర్చారు. ఇంతవరకు గౌరవింపబడుతూ, పూజింపబడి ఆశ్చర్యాన్ని కలుగజేస్తున్న వృత్తులు చుట్టూవున్న కాంతులను తొలగించారు. వైద్యుని, న్యాయవాదిని, పురోహితుని, కవిని, సైంటిస్టును వేతనం తీసుకునే శ్రామికులుగా మార్చారు. ఇదే బూర్జువా వర్గం కుటుంబాన్ని గురించి ఏర్పడ్డుకున్న మనోభావాల ముసుగును చించివేసి, కుటుంబ సంబంధాలను కేవలం డబ్బు సంబంధంగా మార్చింది. మానవ కార్యం తేగల ఫలితాలను చూపింది. ఈజిప్షియన్ పిరమిడ్లను, రోమన్ యాక్విడక్ట్‌లను, గోథిక్ కాథెడ్రల్సును మించిపోయిన ఆశ్చర్యకరమైన పనులను చేసింది; ఇంత వరకు జరిగిన దేశాలు, మతాలు చేసిన దండయాత్రలను మరపించే కార్య సాధనోద్దేశ్య సమన్వితమైన యాత్రలను జరిపింది. ఉత్పత్తి సాధనాలలో నిరంతరము విప్లవాత్మకమైన మార్పు చేయందే, తద్వారా ఉత్పత్తి సంబంధాలలోను, వాటితోపాటు మొత్తం సామాజిక సంబంధాలలో మార్పులేకుండా బూర్జువావర్గము మనజాలదు. నిరంతరము ఉత్పత్తిని విప్లవాత్మకంగా మార్చడము, సాంఘిక పరిస్థితుల్లో ఎడతెగకుండా కల్లోలము లేవడము, ఏప్పుడూ అనిశ్చితత, ఆందోళన ఉండటము బూర్జువా సాంఘిక ఆర్థిక వ్యవస్థ లక్షణంగాగా ఏర్పడి యింతకు ముందున్న సమాజాలకంటె భిన్నంగా కన్పిస్తోంది. ప్రపంచమార్కెట్లను దోయడంద్వారా బూర్జువా వర్గం ప్రతి దేశం లోను ఉత్పత్తికి, వినియోగానికి అంతర్జాతీయ లక్షణాన్ని విశ్వగుణ సంభరితమైన) సమకూర్చింది. పూర్వకాలంనుండివున్న పరిశ్రమలను నాశనం చేసింది, రోజూ నాశనం చేస్తూనేవున్నది. నాగరిక దేశాలకు నూతన పరిశ్రమల స్థాపన జీవన్మరణ సమస్య అయ్యింది. ఈ ఆధునిక పరిశ్రమలు దేశీయ ముడి పదార్థాలతో గాక విదేశాలనుంచి తెచ్చిన ముడిసరుకులతో పనిచేస్తుండగా, అవి తయారుచేసిన సరుకులు దేశంలోనేగాక యితర దేశాల్లో వినియోగించబడుతున్నాయి. దేశీయ వస్తువులు తీర్చగల పాతకోర్కెలు పోయి, యితరదేశాలనుండి వచ్చే వస్తువులు సంతృప్తి పర్చగల కోర్కెలు తలఎత్తుతున్నాయి. స్థానిక ఏకాకిత్వం, జాతీయ, స్వయంసమృద్ధి స్థానంలో అంతర్జాతీయ సహ సంబంధంద్వారా ఏర్పడిన విశ్వవ్యాపమైన జాతుల పరస్పరాధారత ఏర్పడింది. భౌతికోత్పత్తిలో కానవచ్చే మార్పు మేధాపరులుచేసే ఉత్పత్తుల్లో (రచనలు, భావాలు, నవకల్పనలు, విజ్ఞానము) కూడా కన్పిస్తోంది. పాక్షిక జాతీయ దృక్పథము, సంకుచిత మనస్తత్వము నానాటికి హెచ్చుగా అసంభవమౌతున్నవి. అనేకంగాఉన్న జాతీయ, స్థానిక సారస్వతాలనుండి ప్రపంచసారస్వతం పుట్టి పెరుగుతోంది.

ఉత్పత్తి సాధనాలను చాలా త్వరితంగా మెరుగుపర్చడం ద్వారాను, ప్రసారసాధనాలను (communications) అద్భుతంగా ఏర్పర్చడంద్వారాను, బూర్జువాలు చాలా వెనకబడివున్న దేశాలను సహితం నాగరికతలోకి తెచ్చారు. బూర్జువా ఉత్పత్తి విధానాలను అవలంబించకపోతే నాశనమైపోతారని చెప్పి నమ్మించి వివిధ దేశాలచే బూర్జువా ఉత్పత్తి విధానాలను, నాగరికతను అవలంబింపజేసి, ఆదేశాలనే బూర్జువాలుగా మార్చారు. నిజానికి వారి రూపంలో వుండే ప్రపంచాన్ని బూర్జువాలు నిర్మించారు. అజ్ఞానంలోఉన్న గ్రామీణ జీవితాన్ని ప్రజలను, పట్టణ జీవితంలోకి

మార్చారు. నాగరికతలేని దేశాలను, నాగరికతా రాహిత్యత కొంతవరకున్న దేశాలను నాగరిక దేశాలపై ఆధారపడేటట్లు, బూర్జువా దేశాలమీద రైతుదేశాలు, పశ్చిమదేశాలమీద తూర్పుదేశాలు ఆధారపడేటట్లు చేసారు. చెల్లాచెదురుగా ఉన్న ప్రజలను, ఉత్పత్తి సాధనాలను ఒకచోటుకు చేర్చి ఆస్తిని కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం చేసారు. ఇందువల్ల రాజకీయ కేంద్రీకృతంకూడా ఏర్పడింది.

గత తరాల వారందరూ కలిసి సృష్టించిన ఉత్పత్తి సాధనాలకంటె తమ మొదటి వందసంవత్సరాల ఆధిపత్యంలో -గొప్ప ఉత్పత్తి సాధనాలను, చాలా హెచ్చు ఉత్పత్తి సాధనాలను బూర్జువాలు సృష్టించారు. ప్రకృతిశక్తులు మానవునకు, యంత్రానికి లొంగిపోయేటట్లు చేసారు. రసాయనిక శాస్త్రాన్ని పరిశ్రమలకు, వ్యవసాయానికి అనువర్తింపచేయడమేగాక, ఆవిరి పడవలను, రైళ్లను, విద్యుచ్ఛక్తితో నడిచే టెలిగ్రాఫ్‌ను ఏర్పర్చారు. అనేక ఖండాల్లో పుట్టలను, పొదలను తొలగించి విస్తృతంగా వ్యవసాయం సాగించారు. నదులనుండి కాల్వలను త్రవ్వి సేద్యాన్ని సంఘటం చేసారు. సాంఘిక దాస్యంలో నిద్రపోతున్న ఉత్పాదన శక్తుల్ని మేల్కొల్పి పనిలో ప్రవేశపెట్టారు.

అయితే యిప్పుడు బూర్జువాలు తాము సృష్టించిన ఉత్పాదన శక్తుల్ని తామే నియంత్రణ చేయలేకపోతున్నారు. ఇప్పుడు ఆధునిక ఉత్పాదనశక్తులు ఆధునిక ఉత్పాదన పరిస్థితులమీద బూర్జువాల అస్తిత్వానికి, పరిపాలనకు ఆధారభూతమైన ఆస్తిసంబంధాలమీద తిరుగుబాటు చేస్తున్నవని పారిశ్రామిక వాణిజ్యముల చరిత్రలు చెబుతున్నాయి. నియమిత కాలవ్యవధుల్లో వస్తున్న వాణిజ్య సంకటాలు [illegible] ఒకటి బూర్జువా సమాజాన్ని హెచ్చుగా తీవ్ర ప్రమాదంలో పెడుతున్నవి. ఈ సంకటాల సమయంలో తయారు చేయబడిన వస్తువులేగాక యింతకుముందే సృష్టించబడిన ఉత్పాదక శక్తులు నాశనం చేయబడుతున్నవి. అధికోత్పత్తి పెద్ద అంటు వ్యాధిలాగా యీ సంకటాల వ్యవధుల్లో పనిచేస్తోంది. హఠాత్తుగా సమాజం దర్వసంబంధమైన అనాగరికస్థితిలో పడినట్లు అనుభవం పొందుతోంది. ఒక పెద్ద క్షామము, విశ్వవ్యాప్తమైన వినాశనాన్ని కలుగజేసే యుద్ధము వచ్చి ఆహారంగా ఉపయోగించే ప్రతివస్తువు సరఫరాను అంతంచేసినట్లు కన్పిస్తోంది. పరిశ్రమలు, వ్యాపారము నాశనం చేయబడినట్లు కన్పిస్తోంది. ఎందువల్ల? చాలా ఎక్కువగా నాగరికత, ఆహార పదార్థాలు, పరిశ్రమలు, వాణిజ్యం ఉండటం వల్లనా? సంఘం చేతుల్లో ఉన్న ఉత్పాదకశక్తులు బూర్జువా ఆస్తి పరిస్థితుల్ని ఏమాత్రం కూడా పెంచే ప్రవృత్తిని చూపడంలేదు. కాగా యీ ఆస్తి పరిస్థితులకంటె ఆ ఉత్పాదక శక్తుల శక్తి హెచ్చుగా ఉంది. ఆ శక్తి ఆ శక్తుల్ని కట్టివేస్తోంది ఈ బంధాలు తెగిపోగానే బూర్జువా సమాజంలో కల్లోలం చెలరేగుతుంది. దాంతో బూర్జువాల ఆస్తి ప్రమాదంలో పడుతుంది. బూర్జువాలు సృష్టించిన ఆస్తిని ఉంచడానికి వీలులేనంత ఇరుకుగా బూర్జువా సమాజం కన్పిస్తోంది. ఈ సంకటాలను బూర్జువాలు ఎలా అధిగమిస్తారు? ఉత్పాదకశక్తుల్లో చాలావాటిని నాశనం చేసా? కొత్త మార్కెట్లను జయించా? పాత మార్కెట్లను యింకా హెచ్చుగా దోపిడిచేసా? అంటే యింకా హెచ్చు విస్తృతంగా పనిచేసే హెచ్చు వినాశనకర సంకటాలను సృష్టించడానికి మార్గాన్ని ఏర్పర్చా? సంకటాలను నివారించే మార్గాలను తగ్గేట్లు చేసా?

జమీందారీ విధానాన్ని పడగొట్టడానికి బూర్జువాలు ఉపయోగించిన ఆయుధాలిప్పుడు బూర్జువాలమీదనే ఎదురు తిరిగినాయి. బూర్జువాలు తమను చంపే ఆయుధాలనేగాక, వాటిని ఉపయోగించే ఆధునిక శ్రామికవర్గాన్ని అనగా ప్రోలెటేరియన్సును కూడా సృష్టించారు. శ్రామికులు కూడా ఒక వస్తువే. అన్ని వస్తువులవలె వారు వ్యాపార పోటీలోపడి, మార్కెట్ హెచ్చుతగ్గులకు గురిఅవుతున్నారు. యంత్రాలను విస్తృతంగా వాడటంవల్ల, శ్రమవిభజన పద్ధతి ఏర్పడడంవల్ల, శ్రామికుని పనిలో వైయక్తిక లక్షణం నశించింది. అందువల్ల పనిలో మనోహరత్వము లేకుండా పోయింది. అందువల్ల శ్రామికుడు యంత్రానికి అనుబంధంగా తయారయ్యాడు. అందువల్ల అతనికి చాలా సాధారణంగాను, చాలా సులభంగాను, చాలా తేలికగా సంపాదించడానికి వీలుగాను ఉండే నేర్పు లేక నైపుణ్యము ఉంటే చాలు. అందువల్ల కార్మికుని ఉత్పత్తిచేసే ఖర్చు తగ్గింది. ఆ ఖర్చు అతని ఉదరపోషణకు, శ్రామిక జాతిని భవిష్యత్తులో నిలబెట్టేందుకు సంతానాన్నికనడానికి అవసరమైన [illegible] దాని కవసరమైన శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవడానికయ్యే ఖర్చుకు సమానమయింది. అందువల్ల వస్తువుధర శ్రామికుని ధరగానూ వారిని ఉత్పత్తి చేయడానికయ్యే ఖర్చుకు సమానమైనవి. అందువల్ల పని ఎడ అయిష్టత పెరిగిన అనుపాతంలో వేతనం తగ్గుతుంది. యంత్రాలను, శ్రమవిభజన పద్ధతిని ఉపయోగించడం హెచ్చవుతోంది ఆ అనుపాతంలో వేతనం తగ్గుతుంది. ఈ అనుపాతంలో పనివల్ల కష్టంకూడా పెరుగుతుంది. పనిగంటలు పెరగడంవల్ల ఒక ప్రత్యేక కాలంలో చేయించే పని పెరగడంవల్ల యంత్రాలు వేగంగా తిరగడంవల్ల యీ కష్టం పెరుగుతుంది. శ్రామికుల్ని సైనికులలాగా ఉపయోగిస్తున్నారు. శ్రామికులు బూర్జువా వర్గానికి, బూర్జువా రాజ్యాంగయంత్రానికి సేవకులుగా చేయబడ్డారు. యంత్రాల, పర్యవేక్షకులు, బూర్జువా శ్రామికుల్ని ప్రతిరోజూ, ప్రతి గంటా బానిసలుగా చేస్తున్నారు. లాభమే తన లక్ష్యమని యీ నియంతృత్వం చెబుతున్నకొలదీ దానియొక్క వ్యతిరేకభావం పెరుగుతోంది. ఆధునిక పరిశ్రమ పెరుగుతున్న కొలది హెచ్చుమంది పురుషుల్ని తొలగించి వారి స్థానంలో స్త్రీలచే పనిచేయిస్తున్నారు. వయస్సును, లైంగిక స్థితిని గమనించడంలేదు. దోపిడి చేసినంతవరకు ఈ శ్రామికునకు జీతం ఇవ్వగానే, భూస్వామి, దుకాణదారుడు, తాకట్టు పెట్టుకున్న వ్యక్తి మొదలైన యితర బూర్జువాలు దోపిడి చేయడానికి సిద్ధమై వస్తున్నారు. తమ దగ్గరున్న పెట్టుబడి ధనం ఆధునిక పరిశ్రమను నడపడానికి చాలనందువల్ల, పెద్ద పెట్టుబడిదారులు అధిగమించిన నిరాయుధుల్ని చేయడంవల్ల, తమ వద్దనున్న ప్రత్యేక కార్యనిర్వహణ నైపుణ్యాలు పనికిరాకుండాపోవడంవల్ల, మధ్యతరగతిలోని క్రిందివర్గాలకు చెందిన చిన్న వ్యాపారులు, దుకాణదారులు, వ్యాపారంనుండి విరమించుకున్నవారు, చేతిపనులు చేసేవారు, రైతులు నెమ్మదిగా శ్రామికులుగా మారిపోతున్నారు. అందువల్ల శ్రామికవర్గాలు బూర్జువాలు నెలకొల్పిన పరిస్థితులమీదనేగాక

బూర్జువాల చేతుల్లో ఉన్న ఉత్పత్తి సాధనాలనుకూడ నాశనం చేయ డానికి పూనుకున్నారు. మొదట్లో శ్రామికులు చెల్లాచెదురుగానే ఉన్న ప్పటికి బూర్జువాలు తమ రాజకీయ లక్ష్యాల సాధనకు శ్రామికుల్ని ఒకచోటకు చేర్చడంవల్ల, శ్రామికులు తమ శత్రువులైన బూర్జువా లకు వ్యతిరేకంగా పనిచేసే జమీందారీ వర్గానికి చెందిన బూర్జువాల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడతారు. ఈ ప్రక్రియలో సమకూరే ప్రతి విజయంకూడా బూర్జువా విజయమే. అయితే యీ ప్రక్రి యలో శ్రామికులు కూడా కొంతవరకు తమలో ఐకమత్యాన్ని ఏర్పర్చు కుంటారు.

పారిశ్రామికాభి పురోగమనంతో శ్రామికుల సంఖ్య పెరగడమే గాక, వారు కేంద్రీకృతం కావడము, వారి శక్తి పెరగడము, తమశక్తి పెరిగిందని వారు తెలుసుకోవడము జరుగుతుంది. యంత్రాలు పని లోకి రావడంవల్ల శ్రామికుల్లోవున్న అంతరాలు సమసిపోతూవుండగా, అదే అనుపాతంలో శ్రామికుల వివిధ ప్రయోజనాలు, వారి జీవిత పరి స్థితులు ఒకేరకంగా తయారుకావడమేగాక, వారి వేతనస్థాయి ప్రతి చోట ఒకేరకంగా క్రిందికి వస్తుంది. బూర్జువాలమధ్య వ్యాపారపోటీ పెరగడంవల్ల, తత్కారణంగా వ్యాపార సంకటాలు రావడంవల్ల, శ్రామికుల వేతనాలు మరింతగా ఎగుడు దిగుళ్ళకు గురిఅవుతాయి. యంత్రాలు మెరుగై, త్వరితంగా పెరిగినకొద్దీ శ్రామికుల సంపాదన తరిగి, బూర్జువా శ్రామికుల వ్యక్తిగత తగాయిదాలు ఏర్పడి, చివరి కవి వారిమధ్య వ్యతిరేకవర్గాలమధ్య జరిగే పోరాటాలుగా మారతాయి. వెంటనే శ్రామికులు తమ వేతనాలు పడిపోకుండా చూసుకోవడానికి శాశ్వతంగా ఉండే తమ సంఘాల నేర్పర్చుకుని అప్పుడప్పుడు జరిగే తిరుగుబాట్లకు సిద్ధమవ్వగా, ఆ పరిస్థితి వర్గ సంఘర్షణలోకి దిగుతుంది.

అయితే యీ సంఘర్షణలవల్ల కలిగేలాభం తక్షణ ఫలితాల్లో గాక, శ్రామికవర్గాల ఐక్య సంఘటన నిరంతరం పెరగడంలో ఉంటుంది రాకపోకల సాధనాలు, వార్తాప్రసార సాధనాలు అభివృద్ధి చెందినకొలది ఈ ఐక్యత పెరుగుతుంది. చిన్న చిన్న స్థానిక పోరా టాలు కలిసి ఒకరోజున జాతీయ పోరాటం ఏర్పడుతుంది ప్రతివర్గ సంఘర్షణకూడా ఒక రాజకీయ పోరాటమే. అయితే శ్రామికుల్లో పోటీ ఉండటంవల్ల వారు వర్గంగా ఏర్పడటానికి, దానిద్వారా ఒక రాజకీయపార్టీగా ఏర్పడటానికి అంతరాయం కల్గుతుంది. ఎన్ని అవాం తరాలొచ్చినా శ్రామికులు నిలబడి, బలపడి, దృఢచిత్తంతో గొప్ప శక్తి కాగల్గుతారు. దాంతో శ్రామికుల పని పరిస్థితుల్ని, జీవన పరి స్థితుల్ని మెరుగుపర్చే శాసనాలు, ఒప్పందాలలోలాగా, అమలులోకి వస్తాయి. శ్రామికశక్తి బలపడుతూ విప్లవాత్మకమార్పు దరిదాపుకు వచ్చే సమయం ఆసన్నమయ్యే సరికి, యిదివరకు జమీందారీవర్గంలో వున్న కొందరు తమవర్గాన్ని వదలి తమవర్గంతో పోరాడుతున్న బూర్జువా వర్గంలో కలిసిపోయినట్లు, బూర్జువాలలోని కొందరు తమ వర్గంనుండి విడిపోయి చరిత్ర నడకతీరును గమనించటంవల్ల—

శ్రామికవర్గంతో కలిసిపోతారు. బూర్జువాలకు వ్యతిరేకంగా నిలబడిన వర్గాలలో శ్రామిక వర్గమొక్కటే (Proletariat) విప్లవకరమైన వర్గము. ఇతర వర్గాలన్నీ అంతరించిపోతాయి. తత్ఫలితంగా, ప్రత్యేకంగా, తప్పనిసరిగా ప్రోలెటేరియట్ ఏర్పడుతోంది. అయితే క్రింది వర్గాలలో ఆర్థికంగా బాధపడుతున్న కొంతమంది—"ప్రమాదపు వర్గము," అపరిశుద్ధులు (the social scum)—లంచానికి లొంగి విప్లవ ప్రతిఘాతకుల కుట్రలకు ఉపయోగపడే ఆయుధంగా పనిచేయవచ్చు. శ్రామికులు తమ పూర్వపు 'తమదిగా చేసుకునే పద్ధతిని' (appropriation) యితర 'తమదిగా చేసుకునే పద్ధతుల్ని' రద్దుచేస్తే తప్ప, సమాజంలోని ఉత్పాదకశక్తులకు యజమానులు (masters) కాలేరు. తాము బలపర్చేందుకు శ్రామికులకు తమదనేదేమీలేదు, అందువల్ల వారు గతంలో వ్యక్తిగత ఆస్తికి (individual proper y అనగా ప్రయివేటు ఆస్తి-పర్సనల్ ఆస్తికాదు వ్యాసరచయిత) ఉన్న హామీలను, సంరక్షణను తొలగించవలెను. గతంలో జరిగిన చారిత్రక ఉద్యమాలన్నీ మైనారిటీల ప్రయోజనంకొరకు జరిగిన మైనారిటీ ఉద్యమాలు. అయితే శ్రామికవర్గ ఉద్యమంమాత్రం అత్యధిక మెజారిటీకి చెంది తనను తాను అర్థంచేసుకున్న, స్వతంత్ర ఉద్యమం.

బూర్జువాతో శ్రామికులు జరిపే పోరాటం, మొదట్లో విషయాత్మకంగా కాకపోయినా, రూపంలో జాతీయ పోరాటము. ప్రతి దేశంలోను శ్రామికులు మొదట్లో తమ దేశంలోని బూర్జువా వర్గంతో విషయాన్ని తేల్చివేసుకోవాలి. ఈ విషయాన్ని వర్గసంఘర్షణ తేల్చివేసి బూర్జువాలు క్రిందికి త్రోయబడగానే, శ్రామికుల ఆధిపత్యం ఏర్పడుతుంది. ఇంతవరకున్న ప్రతి సమాజంకూడా పీడిత, పీడక వర్గాలమధ్య నున్న వ్యతిరేకతమీదనే ఆధారపడింది. బూర్జువా వర్గం యికను పరిపాలించడానికి తగదు. శ్రామికవర్గంచేత పోషింపబడటానికి బదులు, శ్రామికవర్గాన్ని పోషించాలి అనేటప్పటికి. ఆధునిక శ్రామికుణ్ణి అతని వర స్థితికంటె కూడా క్రిందికి త్రోసివేసింది. అతన్ని 'పాపర్'గా చేసింది. జనాభాకంటె, సంపదకంటె పాపరిజం వేగంగా పెరుగుతుంది. అందువల్ల బూర్జువా మనుగడ సాంఘిక పురోగమనానికి అనుకూలంకాదు. బూర్జువా ఆధిపత్యానికి మూలధన ఏర్పాటు, దాని పెరుగుదల కారణంకాగా అందుకు వేతనం తీసుకునే శ్రామికుడు పనిచెయ్యాలి. వేతన శ్రమ శ్రామికులమధ్యనున్న పోటీమీద ఆధారపడి ఉంటుంది. కాని ఆధునిక పారిశ్రామిక పురోగమనము పోటీవల్ల ఏర్పడే శ్రామికుల ఏకాకిత్వం స్థానంలో — అనగా శ్రామిక అనైక్యత స్థానంలో — వారి సంఘటనవల్ల ఏర్పడిన విప్లవ కలయికను నెలకొల్పింది. బూర్జువాకు వస్తూత్పత్తి చేయడానికి, వస్తువులను తనవిగా చేసుకోవడానికి పునాదిగా ఉపయోగపడే స్థితిని, ఆధునిక పరిశ్రమాభివృద్ధి, పాదాల క్రిందనుండి తెగగొట్టింది. అనగా ఆధునిక పారిశ్రామికాభివృద్ధి శ్రామిక ఐక్యతను తొలగించింది. అందుచేత బూర్జువా తన 'సమాధి గొయ్యిని' త్రవ్వేవారిని సృష్టించుకుంటుంది. "బూర్జువావర్గ పతనము, ప్రొలిటేరియట్ (శ్రామిక వర్గ) విజయం సమానంగానే తథ్యము."

శాస్త్రీయ సోషలిజంగా తాను వర్ణించిన కమ్యూనిజాన్ని అనుసరించే రాజకీయ కార్యకర్తల విధులనుగూర్చి మార్క్సు యిలా చెప్పాడు: (1) ఇతర శ్రామికవర్గం పార్టీలకు వ్యతిరేకమైన పార్టీని ఏర్పర్చరు. (2) మొత్తం శ్రామికవర్గం ప్రయోజనాలు కాని ప్రయోజనాలు, శ్రామికవర్గ ప్రయోజనాలకు దూరంగా వుండే ప్రయోజనాలు వారికి ఉండవు. (3) వారు వారి మూత సిద్ధాంతాలను నెలకొల్పి, శ్రామిక ఉద్యమాన్ని రూపొందించడానికి, మలచడానికి ప్రయత్నించరు.

ఇతర రాజకీయ పార్టీలతో తన కమ్యూనిజాన్ని అమలు జరిపే వారి విభేదాలను గురించి ఆయన యీ విధంగా చెప్పాడు: (1) వివిధ దేశాలలో శ్రామిక వర్గం జరిపే పోరాటాలలో, జాతీయతతో ఏమాత్రం సంబంధంలేకుండా మొత్తం శ్రామికవర్గ ప్రయోజనాలను రంగంలో కురికింపుతారు. (2) బూర్జువావర్గానికి వ్యతిరేకంగా శ్రామికవర్గం జరిపే పోరాటం వివిధ దశల్లో, ప్రతిచోట, ఎప్పుడూకూడా మొత్తం శ్రామికవర్గం ప్రయోజనాలకు వారు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇంకా మార్క్సు ఆర్థిక, సాంఘిక, రాజకీయ విషయాలను గురించి యీ విధంగా చెప్పాడు: పాతవున్న ఆస్తి సంబంధాలను రద్దు చేయడం కమ్యూనిజం ప్రత్యేక లక్షణంకాదు. చారిత్రక పరిస్థితుల్లో వచ్చిన మార్పుల ఫలితంగా, గతంలో, ఆస్తి సంబంధాలు చారిత్రకంగా మారుతూనే వచ్చాయి. ఫ్రెంచి విప్లవం బూర్జువా ఆస్తికి అనుకూలంగా జమీందారీ ఆస్తిని రద్దు చేసింది. సాధారణంగా ఆస్తులన్నింటిని రద్దు చేయడంగాక, బూర్జువా ఆస్తిని రద్దు చేయడం కమ్యూనిజం ప్రత్యేక లక్షణము. అయితే ఆధునిక బూర్జువా, ప్రయివేటు ఆస్తి ఉత్పత్తిచేసే వ్యవస్థకు, వస్తువులను తనవి చేసుకోడానికి అత్యంత ప్రత్యక్ష నిదర్శనము. ఈ బూర్జువా ఆస్తి, వర్గ వ్యతిరేకతలపైన మానవులందర్ని కొద్దిమంది దోయడంపైన ఆధారపడి ఉన్నది. ఈ అర్థంలో ప్రయివేటు ఆస్తి రద్దు చేయబడుతుంది. మానవుని పర్సనల్ స్వేచ్ఛకు, కార్యాచరణకు, స్వాతంత్ర్యానికి ఆధారంగా వుండే పర్సనల్ ఆస్తిని మానవశ్రమతో సంపాదించుకు ఉంచుకునే హక్కును రద్దు చేస్తామని మమ్మల్ని నిందిస్తున్నారు. బూర్జువా ఆస్తికంటె ముందునుండి ఉన్న చిన్న చేతిపనివారి ఆస్తిని. చిన్న రైతు ఆస్తిని పారిశ్రామికాభివృద్ధి యిదివరకే నాశనం చేయడమేగాక, ప్రతిరోజూ యిప్పుడుకూడా నాశనం చేస్తూ ఉండటంవల్ల దానిని నాశనం చేయవలసిన పనిలేదు. వేతనం మీద పనిచేసే శ్రామికుడు తనకు ఒక ముక్క ఆస్తికూడా సంపాదించుకోకుండా, తనను దోపిడిచేయడానికి ఉపయోగించే మూలధనాన్ని సృష్టిస్తున్నాడు. ఈ మూలధనం యింకా కొంతమంది శ్రామికుల్ని దోపిడిచేస్తే తప్ప పెరగదు. పెట్టుబడిదారుడుగావుండడం కేవలం పర్సనల్ విషయంకాదు. ఉత్పత్తిలో అదొక సాంఘిక దర్జా. అదొక సమష్టి ఉత్పత్తి. చాలామంది కలిసి, అంతేకాదు; సమాజ సభ్యులంతా కలిసి ఉత్పత్తిచేసి, మూలధనాన్ని, కార్యరంగంలో ఉంచారు. అందువల్ల మూలధనము పర్సనల్ శక్తికాదు, సాంఘిక శక్తి మాత్రమే. అందువల్ల మూలధనాన్ని అందరికి చెందే సమాజ సభ్యుల ఆస్తిగా మార్చినట్లయితే పర్సనల్ ఆస్తిని సాంఘిక ఆస్తిగా మార్చినట్లు కాదు; ఆస్తికి చెందిన సాంఘిక లక్షణం మాత్రమే మారుతుంది. అప్పుడు ఆస్తికున్న వర్గ లక్షణం పోతుంది. శ్రామికుడు కేవలం తన మనుగడకు కావలసినంత మాత్రమే తీసుకుంటు

శాస్త్రిగారి సత్వరవాదిగా చెప్పఁబడెను. సంఘ పరిస్థితులట్లుండినవి. అతఁడు వాటిననుసరించి నడిచెను. తన పిల్లలు ఎనమండ్రుగురకుఁ గూడ అతఁడు బాల్యవివాహమునే చేసెను. ఒక దానితో మాత్రము పరిణామము దారుణమయ్యెను. అనేక నవీన పండితులు ఇట్టి కష్టములకెల్ల బాల్యవివాహాచారమే కారణమని చెప్పెదరుగాని నిర్బంధ వైధవ్యాచారమే కారణమని మా యభిప్రాయము.

తనయేఁబది యారవయేట భావ సం॥ర భాద్రపద శుద్ధ ద్వాదశి నాడు భీమశాస్త్రిగారు స్వర్గతులైరి. మిగిలిన ముగ్గురు కుమారులలో పెద్దవానిక్కగికిని చక్కగా విద్యాబుద్ధులను గఱపి ఋణమేమియునుండక దౌహిత్రీ దౌహిత్ర సందర్శన తృప్తుఁడై కాలధర్మము నొందిన యతఁడు చాలావరకు అశోచనీయుఁడుగానే యుండెను.

తండ్రిగారి యనంతరము అతని పెద్దకుమారుఁడు నరసింహశాస్త్రి కుటుంబ భారమును వహించెను. అప్పటికి అతని వయస్సు ఇరువదియేఁడు సంవత్సరములు. అతని భార్యపేరు నరసమ్మ. అప్పటికి ఆమె వయస్సు ఇరువది మూఁడు సంవత్సరములు. ఆ దంపతులకు అప్పటికి తొమ్మిది మాసముల వయస్సుగల ఒక కుమారుఁడుండెను. అతఁడు తన తాతగారి పేరింటివాఁడు. మఱిమూఁడు సంవత్సరములలో భీమశాస్త్రిగారి రెండవ కుమారుఁడు సర్వేశ్వరశాస్త్రి గూడా పురుష సంతానవంతుఁడయ్యెను. ఇది నేను పుట్టక ముందు మా కుటుంబస్థితి. అప్పటికేర్పడిన భీమశాస్త్రిగారి సంపూర్ణ వంశవృక్షమునిచ్చి యీ ప్రకరణమును ముగించుచున్నాము. ముగించుటకు ముందు ఒక సంగతి మాత్రము పాఠకులకు చెప్పవలసియున్నది. అప్పటికి నరసింహశాస్త్రిగారి జ్యేష్ఠసోదరి గంటి నరసమ్మ కాలధర్మము నొందినందున ఆమె కుమారుఁడు మాతుల గృహమునకు వచ్చిచేరెను.

భీమశాస్త్రి

1. నరసమ్మ + గంటి భవానీ శంకరం (బొవ్వన్న)
2. అన్నమ్మ + ఆ. సో. జగన్నాథం
   - అన్నపూర్ణ + వడ్లమాని సూరన్న
   - భీమశాస్త్రి
   - వీరేశ
   - సూర్యనారాయణ
3. నరసింహశాస్త్రి + పప్పు అప్పన్న కుమార్తె నరసమ్మ
   - భీమశాస్త్రి (నాన్నయ్య)
4. వీరమ్మ + పప్పు పేరయ్య
   - వెంకటేశ
5. సర్వేశ్వరశాస్త్రి + విశ్వనాథ సర్వయ్య కుమార్తె పాపమ్మ
   - సూర్యనారాయణ
6. సూరమ్మ + ఆ. సో. కామన్న
7. ప్రకాశం + పప్పు చలమయ్య కుమార్తె నరసమ్మ

ఈ 'ఆత్మచరిత్ర' అసమగ్రమైనా, చాలా విలువైనది. దానినిబట్టి నాయన స్వీయ చరిత్రను వ్రాయడం 29.10.1929 తేదీని ప్రారంభించారని ఖచ్చితంగా తెలుస్తోంది. అంతకు కొద్ది నెలలు ముందుగానే నరసింహస్వామి రమణ మహర్షి జీవితచరిత్ర వ్రాయసమకట్టి నాయనను కలుసుకొని వివరాలు సంగ్రహించినట్లు మనకుతెలిసిన విషయమే. ఈ రెండింటిని సమన్వయపరచి చూస్తే, గణపతిముని తన వృత్తాంతాన్ని నరసింహస్వామికి వివరించడంతో తృప్తి చెందక రమణ మహర్షి ఇచ్చిన స్ఫూర్తితో, ఆ ఊపుతో 'గణపతి' అన్న పేరుతో స్వీయ కథారచనకుపక్రమించారని ద్యోతకమౌతుంది. అదే సమయంలో సంస్కృతంలోకూడా కొంతవరకు వ్రాసి ఉండవచ్చును. సంస్కృతంలోవలెనే తెలుగులో కూడ నాయన సరళము, దీర్ఘ సమాస రహితము అయిన శైలిని ఎన్నుకోవడం గమనించదగ్గ విషయం. సూటితనం, నిశితమైన విమర్శనా ధోరణి, స్వతంత్రాలోచనా ఫణితి కూడ ఈ రచనలో ప్రతిబింబిస్తున్నాయని చదువరులు తప్పక గ్రహించగలరు. 'ఆత్మచరిత్ర' అసంపూర్ణంగా ఉండిపోవడం నిజంగా శోచనీయమైన విషయం.

* అయ్యల సోమయాజులవారు పేరూరు ద్రావిడ శాఖకు చెందిన బ్రాహ్మణులు. వారిది కౌండిన్య గోత్రము. కౌండిన్య గోత్రమనునది వసిష్ఠ గోత్రాంతర్గతమగు నొక శాఖాగోత్రము. పేరూరు ద్రావిడులలో ఈ అయ్యల సోమయాజులవారు మాత్రము ఋగ్వేదులు.

క్రీస్తు 973 నాటి ఆంధ్రదేశ రాజకీయ కల్లోలము

శ్రీ పి. వి. పరబ్రహ్మశాస్త్రి

తెలుగు దేశానికే కాదు మొత్తం దక్షిణ భారత దేశానికే క్రీస్తు 973 ఒక గడ్డు సంవత్సరమైంది. రాజ్యాలు తలక్రిందైనవి. రాజులు మారిపోయినారు. కొంతకాలంపాటు ఏ ప్రాంతాని కెవరు రాజో తెలియకుండా గడిచింది. ఆ నాటి మన రాజకీయ పరిస్థితిని గూర్చి తెలుపుటయే యిచటి ముఖ్యోద్దేశము.

దక్షిణ దేశములో చాలాకాలము రాష్ట్రకూటులు ఆధికారములో నుండెను. వారిలో మూడవ కృష్ణుడు కడపటి గొప్ప రాజు. ఇతనికి అకాలవర్షుడు, కన్నరవల్లభుడు అను ముఖ్య బిరుద నామములు కూడ కలవు. క్రీస్తు 939 నుండి 967 వరకు ఇతడు నిర్వ్యక్రమరాజ్యములో రాష్ట్రకూట సామ్రాజ్యములో నలుదిక్కుల తన యధికారమును నెట్టుకొనెను. సమకాలికుడైన చోళరాజధానులైన కంచి, తంజాపురములను గెలిచి 'కంచియుమ్-తంజయుమ్‌గొండ' అను బిరుదము గొనెను. రామేశ్వరము వరకు గల దక్షిణ దేశము నంతటను విజయ యాత్రలు చేసి రామేశ్వరములో తన కీర్తిని చాటుటకై దేవాలయములు నిర్మించెను. ఇంతియేగాక అప్పుడే ఉన్నతస్థితి నందుకొన్న చోళ రాజ్యమును ఛిన్నాభిన్నమొనర్చి తొండై మండలమును పూర్తిగా తన రాజ్యములో కలుపుకొనెను. గంగవాడి రాజ్యములో తన బావమఱది యగు రెండవ బూతుగుని రాజుగచేసి తన సామంతునిగ నుంచుకొనెను. అట్లే తెలింగాణములో వేములవాడ చాళుక్య రాజైన ఇమ్మడి యరికేసరిని కూడ తన కళ్యాంరాప్తునిగ చేసికొనెను. రేనాడు, పొత్తపి మండలములతో గూడిన తెలుగు దేశము కూడ రాష్ట్రకూట పరిపాలన యందే యుండెను. ఈ విధముగ తెలుగు దేశములో సగభాగము పూర్తిగా రాష్ట్రకూట రాజ్యాంతర్గతమై యుండెను. ఇంక మిగిలిన భాగములో వేంగి, కొరవి, యేఱువ మండలాలు చేరియున్నవి. వీటికి సంబంధించిన ఆనాటి రాజకీయాలను కొంతవరకే విధంగా చెప్ప వచ్చును,

వేంగి రాజ్యము :

ఉత్తరమున ఎలమంచిలి నుండి దక్షిణమున పెన్న వరకు గల కోస్తా మండలము ఆ నాడు వేంగి రాజ్యములో జేరి యుండెను. ఈ రాజ్యముపై ధారావర్ష, నిరుపమ ధ్రువుని నుండి (క్రీ. 780) రాష్ట్రకూట రాజులెల్లరు కన్నువైచి యుండిరి. ధారావర్షుడు వేంగీశ్వరుడైన నాల్గవ విష్ణువర్ధనుని ఓడించి వాని కూతురగు శీలమహాదేవిని బలిమియుపాదెను. కాని తర్వాత తరములో విష్ణువర్ధనుని కొడుకగు రెండవ విజయాదిత్యుడు ధారావర్షుని కొడుకైన మూడవ గోవిందుని నెదిర్చి వేంగి స్వాతంత్ర్యమును తిరిగి స్థాపించెను. గోవిందుని పాల గోలినందుకు చిహ్నముగా అతని వల్లభ నరేంద్ర బిరుదమునకు పోటీగా 'నరేంద్ర మృగరాజ' (వల్లభ నరేంద్రునికి సింహము) అను బిరుదమును తాను వహించి ఆ పేరుతో నూట యెనిమిది శివ దేవాలయములు కట్టించెను. తర్వాత తరములో మూడవ గోవిందుని కొడుకు అమోఘవర్ష నృపతుంగుడు (814-880) నరేంద్ర మృగరాజ మనుమడైన గుణగవిజయాదిత్యుని (848-892) ఓడించి తన కధీనునిగా చేసుకొనెను. కాని అమోఘ వర్షుడు గతించి వాని కొడుకు రెండవ కృష్ణవల్లభుడు 880లో రాజుకాగానే గుణగవిజయాదిత్యుడు వాని నెదిర్చి వాని మరదియు చేదియువరాజుడైన సహాంగేశ్వరుడును ఓడించి రాజధానియగు కిరణ పురమును కాల్చి వారిమన్నిపై గొప్ప విజయమును సాధించెను. అప్రతిహతముగ గంగా-యమునా చిహ్నములను 'వల్లభ' బిరుదమును స్వీకరించెను. తర్వాత కృష్ణుడనేకమార్లు వేంగిపై దండయాత్రలు సలిపినను చాళుక్య భీముడు ప్రతిఘటించెను. నాల్గవ గోవిందుడు (927-934) వేంగి సింహాసనమునకు అధికారముతెలి యుద్ధ మల్లుని రాజుగ జేసి వానిచే ఆయిదారేండ్లు అతి కష్టముతో రాజ్యము చేయించెను. క్రీస్తు 934లో వాని చంపి చాళుక్య రెండవ భీముడు వేంగి సింహాసనమధిష్ఠించెను. అదే సమయములో నాల్గవ గోవిందుని పినతండ్రి బద్దెగ అమోఘవర్షుడు రాష్ట్రకూట సింహాసన మాక్రమించెను. ఇతని కొడుకే పైన చెప్పిన మూడవ కృష్ణ వల్లభుడు. వేంగిలో రెండవ భీముడు గతించి వాని కొడుకు రెండవ అమ్మరాజు బాల్యమునందే 945లో రాజయ్యెను. ఇతనికంటె పెద్దవాడు దానార్ణవుడను సవతి సోదరుడు అధికారమునకై తిరుగు బాటు చేయ నుద్యుక్తుడగుచుండెను. దీనికి తోడు 934లో రాజ్యాధి కారము కోల్పోయిన రెండవ యుద్ధమల్లుడి కొడుకులు బాడపుడు-తాళరాజు అను నిరువురు సోదరులుకూడ తిరుగుబాటునకు సిద్ధముగ నుండిరి. ఈ అవకాశమును కనిపెట్టి రాష్ట్రకూట కృష్ణుడు వీరికి సహాయము నంపెను. వేంగి రాజ్యములో గట్టి ప్రభుత్వము లేకుండ చేయుటమే అతని లక్ష్యము. అందుకుగాను ముందుగా తన సేనానియగు కాకత్యగుండ్యనచేత వేంగినుండి రెండవ అమ్మరాజును

వెడలగొట్టించెను. అతను ఈ తిరుగుబాటుకు తట్టుకోలేక తన రాజ్యములో ఉత్తర భాగమైన కళింగమునకు పారిపోయి తల దాచుకొనెను.

కృష్ణుడు దానార్ణవునిచేత వేంగి మండలములోను అదే సమయమందు బాడపునిచేత నెల్లూరులోను రాజ్యము చేయింప మొదలిడెను. అందువేంగి రాజ్యాన్ని కళింగము, వేంగి, నెల్లూరు అనె మూడు భాగాలుగా చీల్చి ముగ్గురి యధీనములో నుండునట్లు పన్నుగడ పన్నెను. ఇది క్రీస్తు 955 56 నాటి కథ. ఈ ముగ్గురిలో దానార్ణవుడు, బాడపుడు మొదటినుండి రాష్ట్రకూట సైన్యబలముతోనే తమ తిరుగుబాటులను సాగించుచుంటిమని తమ శాసనాల్లో చెప్పుకొన్నారు.

[సూనుస్తస్యామ్మరాజ స్ఫురదతి విభవః పల్లవాద్యో భవి త్రిం
శద్వర్షైకాదశాబ్దాన్నృతరిపు రగమ ద్క్రృష్ణకోపా త్కళింగాన్
తస్యాద్వైమాతురః స్మి సకలజనముదే వల్లభావాప్త రాజ్యో
భ్రామే దానార్ణవేరోప్యవని మమనయా దంతిదేవీ చిరాజః]

అని దానార్ణవుడు తన మాంగల్లు శాసనంలోను[1]

[శ్రీ విక్రమార్క రాజాధ్యవల్లభం బాడపాధిపః
విరిరమ్యుత్తతం దేశా దమ్మరాజాఖ్యమూర్జితమ్॥]

అని బాడపుడు తన అరుంబాక శాసనంలోను[2] చెప్పుకొనిరి. కాని త్వరలోనే అమ్మరాజు కళింగమునుండి బలము సేకరించుకొని వచ్చి దానార్ణవుని తరిమివేసి వేంగిలో నిలబడగలిగెను. బాడపుడు, అతని తమ్ముడు తాడరాజు చంపబడి యుండురు. అప్పటికి తిరుగుబాటు కొంత తగ్గింది. కాని దానార్ణవుడు రాష్ట్రకూటరాజు నాశ్రయించుకొని వాని దండయాత్రల్లో పాల్గొంటూ సమయం చూచి అమ్మరాజును పూర్తిగా తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈలోగా కృష్ణవల్లభుడు తొండై మండలాన్ని ఆక్రమించుకొనే ప్రయత్నాలలో వానికి చాలా సహాయం చేశాడు. కొన్నాళ్ళు ఆ మండలానికి తనే వాని పక్షమున ప్రతినిధిగా రాజ్యముకూడా చేసెనేమో. క్రీ. 967లో కృష్ణుడు చనిపోయెను. అతని తమ్ముడు ఖొట్టిగుడు రాజయ్యెను. దానార్ణవుడు కొంత బలాన్ని బహుశ కళింగమునుండి, రాష్ట్రకూటులనుండి కూర్చుకొని 970లో అమ్మరాజును చంపి వేంగి సింహాసనాన్ని ఆక్రమించుకొన్నాడు. ఈ విధంగా రాష్ట్రకూటరాజులు నిరంతరము వేంగి వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటూ అనధికారులైన రాజకుమారులను పురికొల్పి వారిచేత తిరుగుబాట్లు చేయిస్తూ దేశానికి శాంతి భద్రతలు లేకుండా పీడిస్తూ వుండేవారు. 973 నాటికి వేంగి సింహాసనం పైన రాష్ట్రకూటానుయాయియై తిరుగుబాటోనర్చిన దానార్ణవుడు రాజుగ నుండెను.

కొరవిరాజ్యము :

ప్రస్తుత ఖమ్మంమెట్టు జిల్లా పూర్తిగను, వరంగల్లు జిల్లా దక్షిణ భాగంలో నున్న కొరవి పరిసరములు కలిసియున్న మండలాన్ని కొంత మంది కొండ విషయమని, గోదావరి నంటియున్న మరికొంత భాగాన్ని విసురునాడని పూర్వం వ్యవహరించెడివారు. బాదామి చాళుక్యుడైన రెండవ పులకేశి వేంగిని 24 లో పూర్తిగ జయించినపుడే యీ భాగం కూడ తన రాజ్యంలో చేరి యుండును. ఆ రాజ కుటుంబమునకు చెందిన రణమర్దుడనే వాడు దీనికి పాలకుడుగ నియమింపబడెను. అతని వంశమువారే చిరకాలము దీనిని పాలించుచు వచ్చిరి. వీరిని ముదుగొండ చాళుక్యులని చెప్పుదురు. రాష్ట్రకూట రాజులు వేంగిపై దాడి వెడలునపుడల్లా యీ మండలంలో నుండియే పోవలసి వచ్చేది. వీరు తమ అనాది వంశ సంబంధమును బట్టి వేంగి చాళుక్యుల అండదండలలో నుండెడివారు. ఆ కారణమున రాష్ట్రకూటుల బెడద వీరికి అనివార్యమయ్యెను. మొదటిసారిగ అట్టి యుపద్రవము క్రీ. 892 ప్రాంత రెండవ కృష్ణవల్లభుడు మొదటి చాళుక్య భీమునిపై దండెత్తి వెళ్ళినపుడు సంభవించెను. ఆ సందర్భమున కుసుమాయుధుడను పేరుగల ముదుగొండ చాళుక్య రాజొకడు మరణించెను. గొణంగయ్య అనే అతని కొడుకు చాళుక్య భీముని సహాయమున రాష్ట్రకూటులకు కోల్పోయిన రాజ్యభాగాన్ని తిరిగి సంపాదించుకొనెను. అట్లే క్రీ. 927 లో రాష్ట్రకూట నాల్గవ గోవిందుడు వేంగిలో యుద్ధమల్లుని పక్షమున తిరుగుబాటు జరిపించినపుడు లోపల నున్న ముదుగొండ చాళుక్య గొణగయ్యను వెడలించి తరిమివేసి ఈ రాజ్యాన్ని ఆక్రమించుకొన్నాడు. గొణగయ్య దిక్కుతోచక వేములవాడ రాజైన రెండవ అరికేసరి ప్రాపుచేరి యచ్చట స్థిరపడెను. తర్వాత కొంది కాలమునకే చాళుక్య రెండవ భీముడు 934లో యుద్ధమల్లుని తొలగించి వేంగి సింహాసన మెక్కుట, నాల్గవ గోవిందుని తొలగించి బద్దెగ అమోఘవర్షుడు రాష్ట్రకూట సింహాసనాన్ని ఆక్రమించుకొనుట జరుగుతుంది. ఆ సమయంలో గొణగయ్య తమ్ముడు నిరవద్యుడను వాడు రెండవ చాళుక్య భీముని పక్షముచేరి వాని సహాయమున కొరవిరాజ్యాన్ని తాను పొందును. మరల 956 లో రాష్ట్రకూట మూడవ కృష్ణుడు దానార్ణవుడికి సహాయంగా తన సేనాని యగు కాకర్త్య గుండ్యనను పంపి అమ్మరాజును వేంగి నుండి వెడలించెను. అందుకు ప్రతిఫలముగ కొరవి నుండి ముదుగొండ రాజును తొలగించి ఆ రాజ్యము కాకర్త్య గుండ్యన కీయబడెను. అప్పటి నుండి ఈ ముదుగొండ రాజులు బొట్టు అనే పేరుగలచోట తలదాచుకొనుచుండిరి. ఈ గ్రామ మెచ్చట నుండెడిదో తెలియదు. గోదావరి ప్రాంతపు విసురునాడులోని అరణ్యములందెచ్చటనో యుండి యుండును. అప్పటినుండి వీరిని ముదుగొండరాజులనేందుకు బదులుగా బొట్టురాజులని శాసనములందు పేర్కొనుట కానవగును. కనుక మనం సమీక్షించుచున్న 973 నాటికి కొరవి ప్రాంతము రాష్ట్రకూట సేనానియగు గుండ్యన యధీనములోను, విసురునాడు బొట్టురాజుల యధీనములోను ఉండెను.

ఏఱువ మండలము :

ప్రస్తుతపు ప్రకాశం జిల్లాలోని పశ్చిమోత్తర భాగమైన గిద్దలూరు, మార్కాపురం, పొదిలి, దర్శితాలూకాలు, కర్నూలుజిల్లా

లోని కొన్నిభాగాలు కలిసి పూర్వము ఏలువాడని చెప్పబడెడిది. వేనాటి పోటులనాడు పేరాత ప్రాచీన చోళరాజ వారి ప్రాంతమును ఏలుకొని యుండిరి. వారిని యేలువచోళులనెదరు. వీరి రాజధాని కొండవీడు పరిసరములోను ఉర్వాల కర్నూలు మండలములో పెదకల్లులోను ఉన్నట్లు తెలియుచున్నది. కొంత సీమవలె ఏలువచ్చు మండలముకూడా వేంగి రాజ్యానికి రాష్ట్రకూట రాజ్యానికి సరిహద్దుల్లో నుండెను. అందువల్ల వీరు రాష్ట్రకూటుల అగ్రహారము గ్రహించుటలో బడి యుండవలసివచ్చెడిది. బాదామి చాళుక్యుల రోజుల కొంతకాలముండి వారితర్వాత చాలకాలము స్వతంత్రులుగ నుండిరి. రాష్ట్రకూట ఇంద్ర నరేంద్రునికి క్రీ 920 ప్రాంతములో లోబడి సామంతులైరి. కాని తూర్పు చాళుక్యులతో వీరు వివాహ సంబంధములు కలిగియుండిరి. కొల్లభిగండ విజయాదిత్యుని (922) కుమారి తను జటాచోడుడనె యేలువ చోళరాజు వివాహ మాడెను. మరల యితని కూతురిని రెండవ అమ్మరాజునకిచ్చి వివాహము చేసియుండునని డా. నేలటూరి వెంకట రమణయ్యగారు చెప్పిరి. [3] దాని కాధారముగ జటాచోడుని కొడుకైన జటాచోడ భీముడు పంచి కైలాసనాథాలయములో వేయించిన శిలాశాసనమును చూపిరి. అందువలన రాష్ట్రకూటులకు లాల్యాధికముగసామంతులై యున్నను వీరు బాంధవ్యమును పురస్కరించుకొని వేంగిరాజులపైపే తమ యభిమానమును చూపుచుండిరి. ముఖ్యముగ జటాచోడ భీముడు తన సోదరి భర్తయగు అమ్మరాజును చంపి సింహాసన మాక్రమించిన దానార్ణవునియెడ వైరమూని కక్ష సాధించుటకై యనువగు సమయము వెదకుచుండెను.

చోళరాజగు పరాంతకుడు 955లో మరణించెను. అతని పెదకొడుకు రాజాదిత్యుడు ముందుగనె గతించుటచే చోళ సింహాసనానికి తగవులు బయల్దేరెను. మూడవ కొడుకు అరింజయుడు, అతని కొడుకు సుందరచోళుడు వరుసగ రాజులైరి. ఈ లోగా పరాంతకుని రెండవ కొడుకైన గండరాదిత్యుని కొడుకైన ఉత్తమ చోడుడు తిరుగుబాటు లేవదీయ నుద్యమించు చుండెను. అదివరకే కృష్ణుడి దురాక్రమణకు లోనై కొంత రాజ్యాన్ని కోల్పోయిన చోళులను యీ అంతః కలహము ఇంకను బలహీన పరచెను.

కృష్ణుడి తర్వాత రాష్ట్రకూట రాజ్యస్థితి:

క్రీ. 967లో మూడవ కృష్ణుడు చనిపోయెను. అతని పుటుడిదివరకే మృతి నొందుటచేతను సవతియైన నాల్గవ ఇంద్రుడు పిన్నవాడగుటచేతను కృష్ణుని తమ్ముడగు ఖొట్టిగుడు రాజయ్యెను. కృష్ణుడిదివరలో చేసిన దురాక్రమణల ఫలితముగ ఇరుగు పొరుగు రాజులనేకులు శత్రువులైరి. అట్టి వారిలో ఉజ్జయిని రాజగు మాళవాధీశ్వరుడు సీయకుడు ముఖ్యుడు కృష్ణుడు 964 లో మాళవరాజ్యంపై దండెత్తి ఉజ్జయినిని పట్టుకొని సీయకుడిని బలవంతముగ సామంతుడుగ చేసుకొనెను. అందుకు ప్రతీకారముగ సీయకుడు 972 లో రాష్ట్రకూట రాజధాని యగు మాన్యఖేడమును దోచుకొని తగులబెట్టెను. రెండు శతాబ్దుల విచ్ఛిన్నముగ దేదీప్యమానముగా వెలిగిన రాష్ట్రకూటుల ప్రతిష్ఠ దీనితో అడుగంటెను. ఇది జరిగిన కొద్ది రోజులకే ఖొట్టిగుడు మరణించెను. కృష్ణుని మనుమడైన నాల్గవ ఇంద్రునికి రాజ్యం సంక్రమించకుండ ఖొట్టిగుని తమ్ముని కొడుకైన కర్కరాజు రాజ్యమపహరించెను. కాని ఇంద్రుని పక్షమున వాని మేనమామ యగు గంగరాజైన మారసింహుడు ప్రతిఘటించెను. రాజ్యములో పలువురు సామంతులిదివరకే తమ వ్యతిరేకతను తెలుపుచుండిరి. ఈ యదను చూచి చాళుక్య వంశజుడైన రెండవ తైలపుడు రాష్ట్రకూట రాజ్యాధికారమును త్రోసిపుచ్చుటకు ద్యమించెను.

విప్లవము:

క్రీస్తు 973 నాటికి దక్షిణ దేశములోని రాజ్యములన్ని యేదోయొక విధంగా రాజకీయ కల్లోలానికి గురియై యున్నవని యింతవరకు చెప్పినదాన్నిబట్టి తెలుసుకొన్నాము. తైలపుడపుడు బీజాపురం ప్రాంతములో బాగెవాడి యను చోట మహాసామంతాధిపతిగ నుండెను. తను బాదామి చాళుక్య వంశములోనివాడనని చెప్పుకొనెను గాని దాని కాధారము లేదని చరిత్రకారులు త్రోసిపుచ్చుదురు కాని యిటీవల వెలుగులోకి వచ్చిన బీజాపురం జిల్లాలోని యాగి గ్రామములోని శిలా శాసనమునుబట్టి తైలపుని వంశక్రమము యీ విధముగ తెలియుచున్నది. మొదటి పులికేశి, కీర్తివర్మ I, రెండవ పులికేశి, విక్రమాదిత్య, యుద్ధమల్ల (వినయాదిత్య). నిరవద్య వినయాదిత్య, కొక్కుళి విక్రమాదిత్య (II), అతని తమ్ముడు భీమపరాక్రమ. అతని కొడుకు కీర్తివర్మ (II), మొదటి తైలప, విక్రమాదిత్య (III), అర్మకొండెయ భీమరస అయ్యణ విక్రమాదిత్య (IV) అహవమల్ల తైలప (II), [4]

ఇందు చివరివాడైన ఆహవమల్ల తైలపుడు 973 నాటి విప్లవ నాయకుడు. ఇతడు బాదామిచాళుక్యుల సంతతివాడని స్పష్టముగ చెప్పబడెను. ఇతని విప్లవము తెలుగు దేశములో ఎట్టి సంబంధము కలిగి యుండెనో తెలిసికొనవలెను. జైన రచయిత మేరుతుంగాచార్యుడు తన ప్రబంధ చింతామణి గ్రంథములో ఈ తైలపుని త్రిలింగ దేశాధిపతియని చెప్పెను. శాసనాలలోకూడ నిట్లే చెప్పబడినట్లు శ్రీ వేదం వెంకటరాయశాస్త్రిగారు తెలుగు విజ్ఞానసర్వస్వము (III) లో తమరు వ్రాసిన పశ్చిమ చాళుక్య అధ్యాయములో తెలిపిరి. తైలపునికి (II) తెలుగు దేశముతో సంబంధమెట్టిదో పై వంశావళినిబట్టి స్పష్టమగుచున్నది. ఇతని నాలుగవ తరము తాత అర్మకొండెయ భీమరసుడని పేర్కొనబడెను. ఈ భీమరసుని శాసనమొకటి కాజీపేటలో దొరికెను. అది వరంగల్లు జిల్లా శాసన సంపుటిలో 1వ నెంబరుగల శాసనముగా ప్రకటించబడెను. చాళుక్య ప్రశస్తియగు సత్యాశ్రయ బిరుదుతో కూడిన ఈ భీమరసుడు రాష్ట్రకూట చక్రవర్తియైన మొదటి అమోఘవర్షునికి మహాసామంతాధిపతిగ క్రీ. 872లో అర్మకొండ విషయము నేలుచున్నట్లు ఆ శాసనము తెలుపుచున్నది. ఇతని సంతతివారు మరికొందరు అనుమకొండలో రాష్ట్రకూటుల క్రింద సామంతులుగ నుండి యుందురు. అందుచే వీరికి త్రిలింగ దేశాధీశ్వరులనే పదము చెల్లుచుండెననుటలో సందియము లేదు. అంతేగాక తైలపుడు తిరుగు

బాయి చేయువాడు కర్ణాటక దేశములో సామంతుడుగ నున్నను వాని రాజధానియందే ఉండుటచే గ్రంథములో కొంత స్థానిక గౌరవమున్నదని తోస్తుంది. ఈ తైలపుడే రాష్ట్రకూట మూడవ కృష్ణుని అత్త అయినందున వానినుండి తర్దవాడి విషయమును అనుభవిస్తున్నా[5] వేంగి తెలంగాణమునుండి పాలించుచుండెను. వీరికి తోడు రాష్ట్రకూటుల వంశములోని ఒక రాజకుమారిని పరిణయమాడి వారికి బంధువుగూడ నయ్యెను. తన వేములవాడ చాళుక్యులను పాలించుచున్న రాజా లోగడ కృష్ణునిచె సత్కరింపబడి తైలపునకు బలమొసగెను. అదే సమయములో రాష్ట్రకూటుల యొక్క సింహాసనము, బంధువున్నైన వస్తువు నందరాజా మారసింహుడు అను వారున్నాడు, కృష్ణుని మనుమడు అయిన వాళ్ళకు ఇంద్రుడు, విషయము వాళ్ళను తొలగించు యత్నము చేయు చుండెను. కనుక ఈ యలజడిలో దేశములో సామంతులనుండియు రాజు రాజ్యాధినేతలనుండి మద్దతును పరిపూర్ణముగ పొందగలవాడే రాష్ట్రకూట సింహాసనాన్ని ఆక్రమింప గలుగువాడు. కర్ణి మహాప్రభులను ఇదివరకు సింహాసనాన్నాక్రమించుకొన్న ఖొట్టిగుడిని కన్నులంటి రెండవ మారసింహుడు కర్కరాజు 972 లో మాన్యఖేటను దోచుకొనుటలో వ్యక్తమయ్యెను. నాలుగవ ఇంద్రునికి మారసింహుడు మామయైనను అతను నేతృత్వము లేదు సరిగదా వాని రాజ్యము మూడవ కృష్ణుడు తనకు మేనమామ రాజాధి రాజుగా ఇతని ప్రభుత్వమున సాగించెను. రాష్ట్రకూట సంరాజ్యమునకు పోయాలనే ద్వేషము తో వరుసగ నాటకమాడి యున్నది. ఈ సమయాన్ని చాళుక్య రెండవ తైలపుడు చక్కగా ఉపయోగించు కొన్నాడు.

రాష్ట్రకూటుల కర్కుని చివరి శాసనము క్రీ. 973 జూలై నెల నాటిది అనుచు డా. ఆల్తేకరు రాష్ట్రకూటుల చరిత్రలో వ్రాసిరి. అంతకుముందే తైలపుడు తెలంగాణములో నుండగా స్వాతంత్ర్యము ప్రకటించెను. నిజామాబాదు కొర్పోలు గ్రామములో నున్న క్రీస్తు 973, ఫిబ్రవరి నాటి శాసనములో మహారాజాధిరాజ పరమేశ్వర బిరుదులున్నవని అహవమల్ల చాళుక్యాభరణ[6] శ్రీమదాహవ మల్లదేవ తైలపుడు ప్రశంసింపబడుట గానవచ్చుచున్నది. ఇదియే తైలపుని స్వతంత్ర రాజుగ చేర్కొను మొట్టమొదటి శాసనము. దీనినిబట్టి అనుకొంటే నిస్సందేహము స్వయముగనో, పరోక్షముగనో అతని వశములో నున్నదని భావింపవలెను. జనగాం తాలూక లోని ఇదుమూరు, కమ్మెడి గ్రామాల్లో అ నాటి రెండు శాసనాల్లోను, ఆకురుషుడు శాసనంలోను ఇంకను సింహరుపుడను రాష్ట్రకూట సామంతుడుగానవచ్చుచున్నాడు.[7] అతడు ఏపేరిలో రాష్ట్రకూటుల చక్రవర్తి పేరు తెలుపలేదు. దీన్నిబట్టి తైలపుడికి అనుకూలుడనే తోస్తుంది. ఇంక వేములవాడ చాళుక్యులలో తుదివాడైన మూడవ అరికేసరిఅప్పటివాడే.కాని యితనిని గూర్చిన విశేషములేవియు తెలియవు. ఇంతకు రాష్ట్రకూట సింహాసనంపై నున్నది రాజ్యానికి అధికారములేని కర్కుడిడి విషయంలో నెవ్వరికి ఇష్టముండి యుండదు. వారిని తైలపుడు తన వైపుకి తీసుకొనుటలో నెగ్గి యుండును. వేంగి రాజకీయాలు వానికి మిక్కిలి అనుకూలంగా నున్నవి. రాష్ట్రకూటానుయాయులైన దానార్ణవుని కడుప్పుటినే వాడు. దానికి పిలువబోలు రాజైన జటాచోడ భీముడు ఇదివరకే సిద్ధముగా నున్నాడు. కనుక వానికే కొంత సహాయం చేసి 973 లోని ఒక్క పూర్తిచేయుంచి యుండును. అదే సమయంలో సొప్పసి, ఆ నాటి సంవత్సరములలో తైలపుని రాజైన ధనవ ప్రసిద్ధుడు ఏక్రమించుకొన్నట్టు వాని మంత్రులు ప్యాటియందు వ్రాసి నాటకము, ఉప్పరపల్లి శాసనాలనుబట్టి తెలియుచున్నది[8]. ఇతని రాష్ట్రకూటానుయాయులైన బాణరాజులు కూడ పూర్వపాడి నుండి (కడప మండలమునుంచి) తొలగించబడినట్లు తెలుస్తుంది. ఈ విధంగా తెలుగు దేశములోని ఉత్తర ప్రాంతాల్లోను ఒక్కుమ్మడిగా రాష్ట్రకూటాధిపత్యాన్ని తైలపుడు కాలదోయంటి యుండు సమయము ఆధారము కనుపించుచున్నది. ఇంక యుద్ధం మిగిలింది కొరవి రాజ్యము. మూడవ కృష్ణుడి కాలంలో ఒకటి పాకనాడైన ముదుగొండ చాళుక్యులను వదలి కాకర్త్యగుండన కొరవి నాక్రమించు కొన్నాడు. వారు అడవుల్లోకి పారిపోయి బొట్టు అనుచోట తల దాచుకున్నారు. వారిప్పుడు తమ వంశవారైన తైలపుడితో తమ మద్దతును తెలియజేశారు. గుండన సంగతేమిటో ముందు చెప్ప వలసింది. తైలపునినిజంగా ముందు వేములవాడ అండను సంపాదించుకొని 973 జులై తర్వాత కర్కుడిని పారద్రోలి సార్వభౌమ సింహాసనాన్ని ఆక్రమించాడు.

వేంగి దేశములో దానార్ణవుడు మరణమైన పిదప వాని పుత్రులిద్దరు శక్తివర్మ, విమలాదిత్యుడు అనువారు దేశం విడిచి పారిపోయిరి. మొదటినుండి స్వతంత్ర రాజ్యంగా వస్తున్నదగుటచేత జటాచోడ భీముడచట స్థిరపడలేకపోయెను. అందుచేత తర్వాత చాళుక్య శాసనాల్లో దానార్ణవుని తర్వాత 27 సంవత్సరాల కాలమును 'సకలింగ మూర్త్య మంటలప్స్వామిత'[9] 'వేంగిమండల మనాయకం' 'వేంగీ మహీర నాయికా' ఇత్యాదిగా దాటవేయబడుతోంది. తైలపుడికి కూడ తన పదవి స్థిరపరచుకొనుటలోనే కొంతకాలం పట్టింది. ఈ లోగా చోళరాజ్యానికి రాజరాజ 985లో రాజైనాడు. శక్తివర్మ విమలాదిత్యులు అతని అండచేరి బలం కూర్చుకొని అతి కష్టం తో 999 నాటికి తిరిగి తమ వేంగి రాజ్యాన్ని పొందకలిగిరి.

ఇంక కొరవి సంగతి. నిజంగా బలపరాక్రమాలతోనే కాకర్త్య గుండన దీన్ని ముదుగొండ చాళుక్యులనుండి లాక్కొన్నాడు. వేంగిలో తన మిత్రుడైన దానార్ణవుడు చంపబడ్డాడు. రాష్ట్రకూట రాజ్యం కూలద్రోయబడింది. చిన్నకొరవి మండలంలో తానెంతకాలం స్వతంత్రుడుగ నుండగలడు. ఈలోగా ఇతని ప్రత్యర్థులయిన బొట్టురాజులు తైలపుడికి తమ మద్దతును తెలియజేసి అందుకు ప్రతిఫలంగా తమ కొరవిని తమకిప్పించవలని అతన్ని కోరుకొన్నారు. తన వంశమువారైన చాళుక్యులను అచట మరల స్థాపించి రాష్ట్ర కూటానుయాయులైన కాకతీయులను తొలగించుట మంచిదనే తలంపులో తైలపుడు బొట్టు బేతరాజుకి సహాయ మందజేసెను. విరియాల వంశజుడైన ఎఱ్ఱనయను నాయకుడిందు ప్రముఖ పాత్ర వహించి యుద్ధములో కాకతీయ గుండనను చంపి బొట్టు బేతరాజును

కొరవిలో తిరిగి నెలకొల్పెను. దీనితో చాళుక్య చక్రవర్తియైన తైలపుని యొద్ద విరియాల వెలసిన పలుకుబడి హెచ్చెను. ఈ యెఱబడిలో కొలదికాలము క్రిందనే తెలుగు దేశములో కాలూనిన కాకతీయులకు నానకూపాలు లేకుండా పోయే క్లిష్టదశ యేర్పడింది. గుండన చంపబడ్డాడు. ఉన్న కొద్ది కొరవి రాజ్యముకూడ పోయింది. ఎఱ గొందరైన గుండవేదరాజు చిన్నవాడుట. అయినా వారిని తిరిగి నిలబెట్టటానికై రెండు విషయాలు తోడ్పడ్డాయి. వారు మొదటి నుండి పేరు ప్రఖ్యాతులు పొందిన సేనాధిపతులై రాష్ట్రకూటుల కనేక విజయాలు సాధించిపెట్టారు. కనుక అట్టి విఖ్యాత సేనా పతుల వంశాన్ని వదిలి ఉపయోగించుకొనుటయే మంచిదని పలువురు భావించారు ఈ విషయాన్ని తైలప చక్రవర్తికి విన్నవించేందుకు విరి యాల ప్రసిద్ధ భార్యయైన కామసాని తన పెనిమిటి పలుకుబడితో తోడ్పడుట రెండవ విషయము. ఆమె కాకతీయుల ఆడపడుచని కొందరు తలంతురు. నిజమైనను కావచ్చును. లేనిచో బాలుడగు కాకతి బేతరాజును తిరిగి అధికారములో నిలబెట్టునంత ఆసక్తి సహజ ముగ నుండదు. ఏదైనను తైలపుడు బేతరాజును అనుమకొండ విష యానికి మండలేశ్వరునిగ నియమించి తనకు సామంతునిగ జేసెను. దీనిలో కాకతీయులు రాష్ట్రకూటాభిమానము వదిలిపెట్టి చాళు క్యులకు విధేయ సామంతులైరి. ఇదియంతయు క్రీస్తు 1000 నాటికి ముందు జరిగెను.

ఈ విధముగ మొత్తము దక్షిణదేశములో క్రొత్త రాజ్యాలు వెలికొన్నవి. కాని యీ పర్యాలోచనవల్ల తెలియవచ్చు విషయా లేమనగా,

1. రాష్ట్రకూట మూడవ కృష్ణుడు తోటి రాజుల విషయమై చూపిన దమన విధానము ఈ యెఱబడికంతకు మూల కారణమయ్యెను. ఎంత బల ప్రయోగముతో త్రొక్కియుంచినను పరాక్రమ శాలురగు శత్రువులు సమయముచూచి ప్రతీకార మొనర్పక మానరు.

2. వేంగి విషయములో రాష్ట్రకూటుల రాజనీతి పూర్తిగ విఫలమయ్యెను. నరేంద్ర మృగరాజు. గుణగ విజయా దిత్యుడు వారి నోడించి స్వాతంత్ర్యమును నిలబెట్టగలి గెను. అప్పు మొదటి చాళుక్యభీముడు రెండవ కృష్ణు నికి పోటీగ నిలబడగలిగెను. రాష్ట్రకూటరాజులెవ్వరు అధికారమునకు అర్హులుగాని వారిని పురిగొల్పి తిరుగు బాటును లేవదీయుటతప్ప తాము స్వయముగ వేంగిని ఆక్రమించుకొనే యత్నము చేయుండలేదు.

3. ఈ రాష్ట్రకూటుల సంబంధమువలన తెలుగుదేశానికి మిగిలింది కాకతీయులు. తమ పరాక్రమ విశేషముచేతనే రాజ్యాలు సాధించి తాము నిలబడగలిగిరి.

అథోజ్ఞాపికలు

1 ఎపి. ఆంధ్రా I, పు. 67 68

2 ఎపి. ఇండికా XIX పు. 137 148.

3 Eastern Chalukyas of Vengi. పు. 200

4 ద హిం. రా. XX, 19.

5 డి. యజ్దాని Early Hist. of the Deccan P. 319.

6 ఆం. ప్ర. ఆర్కి. సిరీస్ 3, No. Md. 5. P. 48.

7 వరంగల్లుజిల్లా శాసనాలు, ౨, ౩; కడపెండి శాసనము ప్రకటింపబడలేదు. ఈ శంకర గండునిదే వేరొక శాసనము నల్గొండజిల్లా తుమ్మలగూడెంలో కలదు.

8 ఎపి. ఇండికా XXVIII పు. 67; 1905 ఎపి రిపోర్టు నెం. 325.

9 Eastern Chalukyas of Vengi — Appendix — పెన్నేరు శాసనము.



యవ్వనం

శ్రీ కొడవంటి లీలామోహనరావు

ఈ నిముషం కదం తొక్కుతూ
మరు నిముషం ఉరకలేస్తూ
ఏరులన్నీ దాటుకొని
పైరులన్నీ చుట్టుకొని
కొండలనే మెట్టుకొని
భూమండలమే తనదని
నా అశ్వం పోతున్నది
నను మోసుకుపోతున్నది.

కళ్ళేలను వదిలాను
నీ కిష్టమే టన్నాను
తనువు మరచి పోయాను
నేల కొరిగి పోయాను.

ఆర్ద్రమైన కంటిచూపు
మసక మసక ఐతేను
క్రుంగిన జవ సత్వాలు
తిరుగుబాటు చేస్తేను
విశ్వాన్నే ఏలిన అహం
మన్ను కరచి పోతేను
కళ్ళు చించుకొని చూశాను
గొంతు చించుకొని పిలిచాను.

దూరంగా దూరంగా
పరుగే తన ధ్యేయంగా
గెంతుకుంటు ఎగురుకుంటు
పగలబడి నవ్వుకుంటు
పక్షివలె అమ్మవలె
నింగిలోని మేఘం వలె
నా అశ్వం పోతున్నది
నన్ను విడిచి పోతున్నది.

—:0:—



కొండపల్లి శేషగిరిరావుగారు

"రేఖార్ణవం అనే పుస్తకం రాయటం మొదలుపెట్టాను! ఆకారం స్వరూపం లేనిది. రేఖలు రూపాన్ని ఇస్తాయి. అటువంటి నా భావాలన్నిటినీ చిత్రాలలో వివరిస్తున్నాను....." అన్నారు హైదరాబాదు లలితకళల కళాశాల అధ్యాపకులు శ్రీ కొండపల్లి శేషగిరిరావు. మేము వెళ్ళేప్పటికి రాతలో మునిగివున్నారు. గదినిండా పటాలు, పుస్తకాలు, చిందరవందరగా ఉన్నట్టు తోచలేదు! మాకోసమని బనీనులోఉన్న ఆయన కుర్తా వేసుకున్నాడు.

రేఖార్ణవం వ్రాతప్రతి చూపించారు. తమ భావనాశక్తి ఎటువంటిదో కొంత సూచించగలిగారు! రచనకి నానమామలై సోదరులు తోడుపడుతున్నట్టు కూడా చెప్పారు... [పుస్తకంపేరు మార్చవచ్చునని అన్నారు!]

[illegible]లో ఉండేవాటన్నిటికీ కళాస్వరూపం ఉంటుందని శ్రీ శేషగిరిరావు తమ సిద్ధాంతాన్ని ఎన్నోబొమ్మలలో నిరూపించారు, నిరూపిస్తారు ...

ఉగాది సంచికకి బొమ్మ ఇవ్వమని అడగగా ఒకక్షణం ఆలోచించి ఒక కట్ట విప్పారు. దానిలో ఎన్నో బొమ్మలు. ఒకరు పోతన, మరొకరు నన్నయ, అన్నమాచార్యులు, రామానుజాచార్యులవారు... "ఈమె రుద్రమదేవి! కాని కొంచెం శృంగారరసం ఎక్కువగా ఉందేమో..." అన్నారు నవ్వుతూ. అదేమీ లేదని ఆ బొమ్మనే తీసుకున్నాము. అదే అట్టమీది బొమ్మ.

"ఈ బొమ్మలన్నీ తెలుగు మహిళలకని వేశాను. అన్నీ ప్రచురణ కాలేదు..."

తాంత్రిక చిత్రాలకి వెనుక అర్థాలని శ్రీ శేషగిరిరావు అనుశీలిస్తున్నారు. అనతి కాలంలోనే ఆయన పరిశోధన గ్రంథ రూపంలో ఫలించగలదని ఆశించాలి! (ఆంధ్రపత్రిక ప్రతినిధి)

—:0:—

ఉగాది

శ్రీ దిలావర్

ఏగడలో కొట్టుకుపోయే జనాన్ని
 హెలీకాప్టర్లోంచి చూసే పుణ్యాత్ముల్లా
ఎంత దయ తలచి వచ్చావు ఉగాదీ!

అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న అని
నీ అందాల డ్రైవరు మన్మథరావు

వసంతం విస్కీ మత్తులో తన్మయత్వం చెందుతూ
ట్రాఫిక్ రూల్సు గంగలో కలుపుతూ

వినిపించీ వినిపించని కోయిలల హారన్ వొత్తుతూ
నువ్వు ఎక్కి వస్తున్న చైత్ర శకటాన్ని

కామం హైవేస్‌మీద పల్టీలు కొట్టిస్తూ
జన మ్మీదికి పూల చక్రాలు
ఎంత మెల్లగా ఎక్కిస్తున్నాడు !
ఎంత అందంగా జనాభాను తగ్గిస్తున్నాడు !

అయినా...

ఉండబట్టలేక మేం ఆడిపోసుకోడమే కాని
ఇవన్నీ పట్టించుకునేందుకు నీకున్న తీరిక మాత్రం ఏది?

ఎన్నెన్ని ఎంగేజిమెంటు !
పై అంతస్తు నుంచి దిగిరావాలంటే
మధ్యన ఎన్ని అవాంతరాల మెట్లు!
ఓ ఉగాదీ !

స్తోత్ర పాఠాల బాబా భజంత్రీలతో
బ్రహ్మరథం పట్టే కాకారాయుళ్ళ నగరి
పూరిగుడిసెల గుండెమీద కొండల్లా లేచిన
భారీ హర్మ్యాల విలాసాలు విడిచి

అట్టడుగున మట్టిగరుస్తున్న ఈ దీనులను చూడు
పుడమి తల్లి కడుపునంట పచ్చదనం కోసం

చెమట కాల్వలతో నేల తడుపుతున్న కర్షకులను చూడు
మండుటెండల్లో బండల పొట్టలు చీల్చి

తిండికోసం వెతుక్కుంటున్న శ్రమజీవుల్ని చూడు
కార్ఖానా పొగల్లో, బొగ్గు గనుల సెగల్లో
ఆవిరులవుతున్న ఈ కార్మికులను చూడు

ఓ ఉగాదీ !

నీ వసంతం కండిషన్డ్ చైత్ర శకట విహారం మాని
ఈ మండే గుండెల గ్రీష్మంలోకి

ఇరుకు సందుల బతుకు బాటలోకి
ముసురుకుంటున్న నిరాశా చీకట్లలోకి

బతుకుల అతుకుల్లోకి, ఈ గతుకుల్లోకి
ఒక్కసారి నడిచిరా !

ఖండాంతరాలు పాకిన నీ పేరు
ఈ కటిక దరిద్రులకు తెలుసేమో అడిగిచూడు

ధన పిశాచాల మాయ కౌగిలింతలు వీడి
సామాన్యులలో నువ్వు కలిసినవాడు

సంకుచిత దేవాలయాల చెరసాల వీడి
సకల జనుల గుండెల గుడిలో నువ్వు వెలసినవాడు

ఓ ఉగాదీ !

ఆ నాడు నువ్వు నిజంగా నవ యుగానికి ఆదివి!
లేకపోతే ...
నువ్వో పెద్ద రాజకీయ వాదివి...!

శ్రీహరి చరితం

(ఆంధ్ర విద్వత్కవికృత సంస్కృత మహాకావ్యము)

శ్రీ బులుసు వేంకటరమణయ్య

శ్రీహరి చరితం ఆంధ్ర విద్వత్కవి హరి-పద్మనాభశాస్త్రిగారు రచించిన మహాకావ్యం. ఇందులో రామాయణ కథ ఉత్తరకాండ కథతో సహా సమగ్రంగా వున్నది. తెలుగువారు సంస్కృతంలో రచించిన సమగ్రమై, ఉపలబ్ధంగానున్న రామాయణ కథాకావ్యం కొంత ప్రాచీనమైనది – 18వ శతాబ్ది చివరి కాలంనాటిది. ఇది ఒక్కటే కానవస్తున్నది. అంతేకాదు ఉత్తరకాండ కథతో కూడిన కావ్యం మరొకటి కానరాదు. సుప్రసిద్ధమైన భట్టి కావ్యంలోను, కుమారదాసుని జానకీహరణ కావ్యంలోను, అభినందుని రామచరిత కావ్యంలోను ఉత్తరకాండ కథ లేదు. తంజావూరు పాలించిన రఘునాథనాయకుని తెలుగు రామాయణానికి అతని ఆస్థాన విద్వత్కవయిత్రి మధురవాణి సంస్కృతీకరించిన రామాయణసారం ఒకటి వున్నది. కాని అది హ్రాగాంవలెనే అసమగ్రంగానే లభించి ముద్రితమయింది. అందులోని కథ యుద్ధకాండలో కొంతవరకు మాత్రమే కానవస్తున్నది.

రామాయణ కథను వివరించే కావ్యానికి "శ్రీహరి చరిత" అనే పేరు పెట్టడం కొంత వింతగానే కానవస్తుంది. హరి వంశంలో శ్రీకృష్ణుని కథయే కానవస్తుంది. ప్రథమ పరమేశ్వరుడు రచించిన హరి చరితంలో శ్రీకృష్ణుని కథే వున్నది. అది 248 శ్లోకాల చిన్న గ్రంథం. అడయార్ లైబ్రరీవారు దీనిని ప్రకటించారు. చతుర్భుజ కవి రచితమైన హరి చరితం మరొకటి వున్నది. దానిని బెంగాల్ ఏషియాటిక్ సొసైటీవారు ప్రకటించారు. అది 994 శ్లోకాలున్న 13 సర్గల కావ్యం. అందలి విషయమున్నూ శ్రీకృష్ణుని ఉదంతమే! శ్రీహరి చరితంలోని తొలి సర్గ మూడవ శ్లోకంలో గ్రంథకర్త "శ్రీహరి చరిత ముదారం రచయితు మనసః–" అని శ్రీరాముడు శ్రీహరి అవతారమనే విషయాన్ని వ్యక్తం చేశారు. అందువల్ల శ్రీహరి చరితమనే కొత్త పేరు వచ్చింది. రచయిత యింటి పేరు హరివారు కాబట్టి, ఆ పేరు కూడా గ్రంథానికి వుండాలనే సంకల్పంకూడా వున్నట్లు ఊహించవచ్చును.

హరి పద్మనాభశాస్త్రిగారు తూర్పు గోదావరిజిల్లా కోటిపల్లి నివాసులు. తండ్రి కామశాస్త్రి. తాత పద్మనాభశాస్త్రి. ముత్తాత మల్లావధాని. శ్రీహరి చరితకర్త అక్కడి సోమేశ్వరుని ఉత్సవ సందర్భంలో త్రిపుర విజయ వ్యాయోగాన్ని రచించినట్లు తెలుస్తున్నది.

మదనలీలాదర్పణ భాణాన్ని రచించిన పద్మనాభశాస్త్రి ఈ కుటుంబంలోనివారు మరొకరున్నారు. ఆయన ఇతనికంటె ప్రాచీనుడు.

శ్రీహరి చరితం దేవనాగరి లిపిలో 1972లో అడయార్ లైబ్రరీవారు ఎంతో అందంగా ముద్రించి, ప్రకటించారు. దానిని కనడా – టొరంటో యూనివర్సిటీలో సంస్కృత విభాగంలో ప్రొఫెసరుగా వున్న టి. వెంకటాచార్యగారు అమూల్యమైన పీఠికతోను, నోట్సుతోను ఎడిట్ చేశారు. ఆయన పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం నివాసులు. వేమూరి రామచంద్రశాస్త్రిగారి మూలంగా తెలుగు లిపిలో వున్న తాటాకు ప్రతులు రెండింటిని సంపాదించారు. రామచంద్రశాస్త్రిగారు సుప్రసిద్ధ సంస్కృత పండితులు, ఆలంకారికులు అయిన రామగోవిందశాస్త్రిగారి కుమారులు. పండిత కుటుంబంలోనివారు కాబట్టి దీన్ని భద్రంగా కాపాడారు. ఎడిటర్‌కు లభించిన రెండు ప్రతులలోనూ ఒక్కటే సమగ్రంగా వుండినది. రెండవదానిలో శైథిల్యం ఎక్కువగా వున్నదట!

దీని సర్గల చివరనున్న గద్యలలో "ఇతి శ్రీహరి పద్మనాభ శాస్త్రి విరచితే శ్రీహరి చరితే మహాకావ్యే" అని ఉంటున్నది. ఒక్క పధ్నాలుగవ సర్గ గద్య మాత్రం "ఇతి శ్రీహరి కులతిలక పద్మనాభ శాస్త్రి విరచితే" అని వున్నది. సంపాదకులు వెంకటాచార్యగారు శ్రీహరి కులమంటే విష్ణువునకు సంబంధించిన కులమనీ – అంటే యితడు వైష్ణవుడనీ, 'శాస్త్రి' నామం శాస్త్ర పాండిత్యంవల్ల బిరుదుగా వుండవచ్చుననీ అభిప్రాయపడినట్లు వారి ఆంగ్లోపోద్ఘాతం వల్ల తెలుస్తున్నది. 'హరి' అనేది యింటి పేరు గాని మతాన్ని సూచించే పదం కాదు. హరివారు వెలనాటి వైదిక కుటుంబానికి చెందినవారు. వారి వంశంలో వేద శాస్త్రాలలోనూ, సంగీత సాహిత్యాలలోనూ పేరుపడిన విద్వాంసులు నాటికీ, నేటికి వున్నారు. ఈ కావ్యకర్త మొదటి శ్లోకంలో "వితరతు మతి మతివిమలాం సోమా సోమావతంస వామాంగమ్" అని పార్వతీదేవిని, రెండో శ్లోకంలో "కరివదనం తం కలయే" అని గణపతిని స్తుతించి తర్వాత సరస్వతిని స్తుతిస్తూ శ్రీహరిచరిత మనే పేరుతో రామాయణ కథను వ్రాస్తున్నట్లు చెప్పి నాలుగో శ్లోకంలో కథను ప్రారంభించాడు.

శ్రీహరి చరితం పదహారు సర్గల మహాకావ్యం. కాళిదాసాది మహాకవులు తమ కావ్యాలలో ఒక్కొక్క సర్గకు ఒక్కొక్క ఛందస్సును వాడుతూ, చివర మాత్రం విభిన్న వృత్తాలను వాడినారు. ఇంచుమించు మహాకావ్యాలన్నీ ఈ పద్ధతిలోనే వున్నవి. ఈ కావ్యంలో

మా .ం అతిశయోక్తి అలంకారంగా లక్ష్మి సర్గలలోనూ అర్థాంతరన్యాస వాడబడింది. చివరి శ్లోకం ఒక్కటి మాత్రం వృత్త్యంతరంగా వుంటున్నవి. ఇందులో ఈ నియమం చక్కగా పాటించబడింది.

ఇందులోని మొదటి పదమూడు సర్గలలోనూ రామాయణం లోని యుద్ధకాండ అంతంవరకూ — శ్రీరామ పట్టాభిషేకాంతం వరకూ కథ గానం చేయబడింది. తర్వాతి మూడు సర్గలలో ఉత్తరకాండ కథ వున్నది. గ్రంథారంభంలో ఈ కథ వినాలని కోరికమీద వినిపించినట్లు చెప్పలేదు. కాని, ఉత్తరకాండ కథ ప్రారంభించినప్పుడు పద్నాలుగవ సర్గ ప్రారంభంలో పార్వతీదేవి పరమేశ్వరుణ్ణి రామ రాజ్యాన్ని గురించి ప్రశ్నించినట్లు—

"శ్రీశైలనాథ నాథం శ్రీశైశ్వర్యం సముత్సుకాః ప్రోతుమీ
ఆహా శ్రవణయుగ్మెనాహా మహాత్మ్యం బ్రూహి రామరాజ్యస్య"

అనే ప్రథమ శ్లోకంవల్లనే తెలుస్తున్నది.

పద్నాలుగవ సర్గలో వున్న కథ యిది — శ్రీరాముడు రాజ్యం చేస్తున్నప్పుడు ఒకప్పుడు అగస్త్యాది మహామునులు అతని దగ్గరకు వచ్చి లోకకంటకుడైన రావణునీ, జయింపనలవికాని అతని పుత్రుడు ఇంద్రజిత్తునూ, యితర రాక్షసవీరులనూ వధింపజేసిన అతని పరాక్రమాన్ని ప్రశంసించారు. పిదప శ్రీరాముని కోరికపై రావణుని వృత్తాంతాన్ని సమగ్రంగా యిలా వివరించారు: "రావణుడు ఘోర మైన తపస్సు చేసి బ్రహ్మవల్ల వరాలు పొంది తన్ను ఎదిరించేవాడు లేక విచ్చలవిడిగా విహరించేవాడు. కుబేరుణ్ణి లంకనుంచి తరిమి, అతని రాజ్యం ఆక్రమించుకొని, పుష్పక విమానాన్ని అపహరించాడు. ఇంద్రునివల్ల పరాభవం పొందగా ఇంద్రజిత్తు తపస్సువల్ల బ్రహ్మ నుంచి వరం పొంది ఇంద్రుని ఓడించాడు. మహాహంకారి అయిన రావణుడు కైలాసాన్ని కదిపి, శివునివల్ల గర్వభంగం పొంది, తర్వాత అతనిని స్తుతించి ఆ మహాదేవుని అనుగ్రహం పొందాడు. చంద్రహాసాన్ని కూడా సంపాదించాడు. వేదవతివల్ల శాపం పొందాడు. ఒక మునివల్ల శాపం పొందాడు. అయినా దుశ్చేష్టితాలు తగ్గలేదు. ఇంద్రాదులను హింసించాలు చేశాడు."

అగస్త్యుడు యిలా చెప్పుతూ పదిహేనవ సర్గలో కూడా రావణుని గురించి మరికొంత చెప్పాడు. ఆ వృత్తాంతాలలో వాలి సుగ్రీవుల వృత్తాంతం, వాలివల్ల రావణునికి కలిగిన పరాభవం, రావణుడు బలివద్దకు పోవడం, రాక్షసులకు నాయకత్వం వహించవలెనని ప్రార్థించడం, బలి తిరస్కృతి, శ్రీహరివల్ల పరాభవం వున్నవి. ఇలా చెప్పి అగస్త్యుడు రామాజ్ఞను పొంది మునిగణంతో కూడా వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత ప్ సర్గలో కథ యిలా వున్నది — శ్రీరాముని రాజ్యకాలంలో ధర్మం నాలుగు పాదాలతో నడుస్తూ వుండేవది. (శంబూకుడనే) శూద్ర ముని తపస్సు చెయ్యడంవల్ల బ్రాహ్మణ పుత్రుడు మరణించగా, శ్రీరాముడా మునిని చంపి బ్రాహ్మణ బాలుణ్ణి బ్రతికించాడు. విజయుడనే మంత్రివల్ల జనాపవాదు తెలుసుకుని రాముడు సీతను పరిత్యజించాడు. ఆమెను వాల్మీకి మహర్షి ఆదరించాడు. జానకీదేవికి లక్కడ కుశలవులు జన్మించారు. వాల్మీకి వారికి జాతకర్మాదులు నిర్వర్తించి, తాను రచించిన రామాయణాన్ని బోధించాడు.

శ్రీరాముని తీర్పును వివరిస్తూ చెప్పిన చిత్రమైన కథ యీ సర్గలో గమనింపదగినది. సముద్రతీరాన వున్న ఒక చెట్టుమీద నివసిస్తున్న ఒక కాకి, ఒక గ్రద్ద నివాసాన్ని గూర్చి తగవులాడుకొని తీర్పుకోసం శ్రీరాముని దగ్గరకు వచ్చాయి. తాను చాలా కాలంనుంచీ ఆ చెట్టుమీది గూటిలో వుంటున్నాననే ధోరణిలో కాకి — సముద్ర, పర్వతాలు ఏర్పడినప్పటినుంచీ వున్నవో అప్పట్నుంచీ వుంటున్నానని చెప్పింది. గ్రద్ద మాత్రం అక్కడ వృక్షం పెరిగిన దగ్గర్నుంచీ గూడు కట్టుకుని నివసిస్తున్నట్లు చెప్పింది. శ్రీరాముడు ఒక్క క్షణం ఆలోచించి గ్రద్ద పక్షమే తీర్పు చెప్పాడు. కాకి అసత్యవాది అని తేలింది. అతని తీర్పు యుక్తమైనదే! చెట్టు ఏర్పడక పూర్వం నుంచీ కాకి వున్నట్లయితే అది వేరేచోట గూడు కట్టుకొని వుండాలిగదా! చెట్టుమీద గూడు దానిది ఎలా అవుతుంది?

లవణాసురుడు మునులను బాధిస్తూ వుండగా శత్రుఘ్నుడు ఆ రాక్షసుని సంహరించుట, భరతుడు గంధర్వుల నోడించుట, భరతుని పుత్రులైన పుష్కల తక్షులు మొదలగువారల రాజ్యాధికారాన్ని స్వీకరించుట, రామాశ్వమేధం, యాగాశ్వం వాల్మీకి ఆశ్రమం ప్రవేశించగా అప్పుడు దానిని బంధించుట, రామాదుల రాక, కుశుని యుద్ధ కుశలత, శ్రీరాముని మూర్ఛ, సీత యాగాశ్వాన్ని విడిపించి కుశలవు లను ఆశ్రమంలోకి తీసుకొనిపోవుట, రామాదులు మూర్ఛ తేలి, ప్రతి పదులను విడుట కావక యాగాశ్వంతో, అయోధ్యకు పోవుట, వాల్మీకి మహర్షి కుశలవులతో యాగమునకు వచ్చుట, వాల్మీకి సీతాదేవి పవిత్రతను నిండు సభలో వెల్లడించుట. సీత భూదేవితో సహా తిరోధానం పొందుట, వశిష్ఠాదులు శ్రీరాముని ఓదార్చుట, అవతారం చాలించవలెనని శ్రీరాముణ్ణి ప్రబోధించుటకై దేవతలు కాలుణ్ణి పంపుట, బ్రాహ్మణ రూపం ధరించిన కాలుడు రహస్యంగా రామునితో దేవతల సందేశాన్ని చెప్పుట, దుర్వాసుని రాక, లక్ష్మణుడు దుర్వాసాగమనాన్ని రామునికి చెప్పి, తాను నియమభంగం చేసినందున లక్ష్మణుడు దేహత్యాగం చేయుట, కుశలవులకు రాజ్యాన్ని అప్పగించి శ్రీరాముడు స్వర్గ ప్రస్థానం చెయ్యటం చివరి సర్గలోని కథాంశాలు.

ఈ విద్వన్మహాకవి కొన్ని విషయాలను సంగ్రహించి, కొన్నిటిని విపులీకరించి యిందులో కూర్చినట్లున్నది. బాలకాండ కథలో పుత్రకామేష్టిని గురించి వున్నదికాని అశ్వమేధ వృత్తాంతం లేదు. యుద్ధకాండలో కాలనేమిని గురించి చెప్పినప్పుడు విపులంగా తోస్తున్నది.

ఈయన శబ్దాలంకారప్రియుడు ఇందుమూలంగా ప్రతి శ్లోకంలోనూ అనుప్రాస కానవస్తూనే వుంటుంది. రచన వింతో సరళంగా వుండుటవల్ల ఆ అలంకారాలు సుస్పష్టంగానే కానవచ్చాయి

గాని కటువుగా తోచవు. క్రియాపద ప్రయోగంతో వీటితో పేర్పు కానవస్తుంది.

రచనా వైశిష్ట్యాన్ని చూపడానికి ఒక్క ఉదాహరణ చాలు —

"స్మృత్వా యదా రామస్త్వం దాశరథః పాదపంకజేన తదా,
శాపాంతస్తే పునరపి శాపాంతే మామువైష్యసి వృష్టి".

[ద్వితీయ సర్గ-17 శ్లో.]

అహల్యను శపించిన గౌతముడు ఆమెకు శాపాంతాన్ని తెలియజేసిన సందర్భంలో ఈ శ్లోకం వున్నది. ఈ రీతినే యిందలి శ్లోకాలన్నీ సరళశైలిలో వుండి సులభంగా అర్థమౌతూ వుంటాయి.

ప్రొఫెసర్ వేంకటాచార్యగారు శ్రద్ధ తీసుకోకపోతే యీ గ్రంథం యింత వేగంగా వెలుగులోకి వచ్చేది కాదు. వారి పీఠికా అనువాదాలు కల్గిన సంపాదకులకు, పరిశోధకులకూ ఎంతో ఉపయుక్తమైనవి. దీన్ని అడయార్‌లోని వసంత ముద్రణాలయంవారు ఎంతో చక్కగా ముద్రించారు.

మరుగునపడివున్న ఒక అంధ విద్వన్మహాకవి కావ్యాన్ని యావద్భారతంలోనే కాకుండా ఖండాంతరాలలోకూడా వ్యాప్తికి తెచ్చిన వారికుల యొక్కయు, సంపాదకుల యొక్కయు ప్రయత్నం ప్రశంసనీయం.

మహారాజవరదైనా సూట్ట్ ఉత్తమ గ్రంథానికి 'ముందుమాట' వ్రాస్తూ — "ఇట్టి విలువైన గ్రంథాన్ని పరిష్కరించి ప్రకటింపజేసిన సంపాదకులు అదృష్టవంతులు" అని వ్రాసివుండేవారు. దీనికి మున్నుడి వ్రాసిన విదేశీయ విద్వాంసులు టొరంటో విశ్వవిద్యాలయంలో భారతీయ భాషల విభాగానికి అధ్యక్షులూ, సంస్కృత విభాగంలో ప్రొఫెసరూ అయిన ఎ. కె. వార్డరు దొరగారు "ఇట్టి సంపాదకుడు తన గ్రంథానికి లభించి నందున అమరలోక నివాసియైన గ్రంథకర్త ఎంతో అదృష్టవంతుడని చెప్పవలసి ఉన్నది" అన్నారు. ఆ మాటమ్మాటికీ సత్యం.

విధి వక్రిస్తే

శ్రీ వసంతరావు వేంకటరావు

ఆత్మార్పణ మిచ్చి
ఆశ మద్దు లగులు,
ఆశలు చిక్కింపు నవు
దాత్రీం పిలువు.

విశ్వాస మిచ్చి పలుక
ప్రవృత్తి యోచించ,
సంశయాలోకప పంచ
సంస్థిత పెట్టు.

మనసు నిలుపుదువ్వైన
చుట్టుకొన్నయపుడు,
చివరి దుష్కృతము పైపై
క్షేమముగ పరు.

మనసు కేంద్రీకరణ,
మొహరించుపుడు,
పాపాలు పెక్కిపై
పై పెరిగించు.

మనసు పరిపక్వ సి
ద్ధ మిదో తెలియు,
మదిమమ్మర్థ్యాం
మొహరించ లేరు.

శాంతి వాళించి వి
శ్రాంతి కోరంగ,
భ్రమలు వ్యాపించి వి
భ్రాంతి కలిగించు.

ప్రాణమై కూర్చున్న
పుణ్య పనియాస,

భోగలాలసత నిం
పూర్ణముగ పట్టు.

మంచి చే దామంటె
ముందడుగు వేయ
కెంచి యిప్పుడు పేచ
మించుకయు పోదు.

చెడు జేరితే వెళ్ళ
బాధమునకొత్త,
పడిపడిగ అటు పైపై
పడి చెడిపోవు మనసు.

అలవుగా మంచి చే
ష్టల తెప్పుడు చరుచు
పరాకా న మంచి
పొందు నునదయము.

నిజాయితీ

శ్రీ పి. యస్. శాస్త్రి

"బాబూ వెళ్ళిన పని ఏమైందిరా?" సుందరమ్మగారు కొడుకు రామచంద్రాన్ని ప్రశ్నించారు.

"ఏమవుతుంది? నా మొహం అయింది. ఇది మామూలు తతంగమే! ఈయనగారు ఆ ఇంటర్వ్యూ చేసే ఆఫీసరుగారి కొడుక్కి కాలేజీలో సీటు కోసం సిఫారసు చెయ్యలేదు! ఇప్పుడా కక్ష తీర్చుకున్నారు! ఉద్యోగం రాదు చూస్తూండండి!" రామచంద్రం అక్కసుగా అని లోపలికి వెళ్ళాడు.

కొడుకు యీ ఇంటర్వ్యూలోనైనా నెగ్గి యే ఉద్యోగంలో స్థిరపడగలడని ఆశించిన పరమేశ్వరరావుగారు తల్లీ కొడుకుల సంభాషణ విని నిట్టూర్చారు.

పెద్దకొడుకు రామం చిన్న వయస్సులోనే పోయాడు. వాడికంత లోకజ్ఞానం వుంది. ఇప్పుడుంటే వాడికి ఉద్యోగం దొరికి వుండేదని తాను అనుకోలేని క్షణం లేదు! బతికి వున్న కొడుకు జీవితం మీద ప్రభావం చూపించకపోవడం బాధగా వుండేదాయనకి.

పరమేశ్వరరావుగారు చాలా పెద్ద ఉద్యోగం చేసి రిటైరయ్యారు. ఉద్యోగిగా నిప్పులాంటి మనిషని పేరు తెచ్చుకున్నారు. తన వాళ్ళు, ఆశ్రితులు అని పక్షపాతం చూపకుండా ఉద్యోగ జీవితం గడపటం ఆయనకే చెల్లింది. అందుకే చేతనైనప్పుడు పై లంచాల ఆశకు గురయ్యి, [illegible] ప్రదేశాలకు బదిలీ చేయటానికి ఉద్యోగస్థు [illegible]. ప్రభుత్వ సర్వీసు కాలంలోనే పొదుపుగా వాడుకుని, రిటైర్మెంటుకి కొద్దిగా మాత్రమే డబ్బు మిగుల్చుకోగలిగారు. ప్రస్తుతం అంతో ఇంతో సంసారం గడపడానికి ఉపయోగపడుతోంది. కొడుక్కి ఉద్యోగం దొరక్కపోతే ఆది తొందరలోనే ఖర్చయిపోతుంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్న యీ రోజుల్లో వచ్చే కొద్దిపాటి పెన్షన్ డబ్బులు యేమూలకి? పైగా వయసొచ్చిన కుమార్తె వివాహం ఒకటి చెయ్యాలి! అందుకే కనిపించిన ప్రతి ఉద్యోగ ప్రకటనకూ కొడుకుచేత అప్లికేషను పడేయిస్తున్నారు.

"భోజనానికి రండి. తరవాత తీరిగ్గా కూర్చుని ఆలోచించుకుందురుగాని!" సుందరమ్మగారు నవ్వుతూ అంది.

"చిన్నబ్బాయి యింకా రాలేదా? అమ్మాయి యెక్కడకు వెళ్ళింది?" పరమేశ్వరరావుగారు ప్రశ్నించారు.

"చిన్నాడు బాపిరాజుగారింటికి వెళ్ళాడు. వాళ్ళమ్మాయి పుట్టిన రోజట. ఆలస్యంగా వస్తానన్నాడు. అమ్మాయి [illegible]గారమ్మాయితో కలిసి సినిమాకి వెళ్ళింది." సుందరమ్మగారు వివరించారు. ఏదో ఆలోచిస్తూ లేచారు పరమేశ్వరరావుగారు.

చిన్నవాడు కుమార్ బియ్యస్సీ ఫైనల్ చదువుతున్నాడు. [illegible] చదివింది హైస్కూలు దియ్యాస్సీ అయినా నాగరికత, [illegible]. ధనికుల విలాస జీవితాలు చూసి తమకీ అలాగే వుండాలన్నది వాటి కోరిక. ఆ లక్ష్యం ఎప్పుడూ వాటి కళ్ళల్లో మెరుస్తూ వుంటుంది. చాలీచాలని తన [illegible] ప్రయత్నం చేశాడు. కాని ప్రయోజనం లేకపోయింది.

[illegible] కలుగుతుంది అదో [illegible] చూస్తూ వుంటుంది. [illegible] ఎవ్వరికీ తెలియకున్నారు. అప్పుడప్పుడూ [illegible] [illegible] కాలం [illegible] [illegible] తరంగాల [illegible] [illegible] అను [illegible]...

భోజనం చేస్తున్న పరమేశ్వరరావుగారి మనస్సు [illegible] ఆలోచిస్తోంది. [illegible] పిల్లలందరి [illegible] చాలా [illegible] వుండేవాడు. [illegible] అనుకుంటూ వుండేవాడు. కాని పెద్దవాడు [illegible] పిల్లలంతా [illegible].

"[illegible] లేరా [illegible]?" సుందరమ్మగారు [illegible] ప్రశ్నించింది.

"లేస్తున్నా. లేస్తున్నా" తడబడుతూ బయటకు వెళ్ళి చెయ్యి కడుక్కున్నారు.

తరువాత మంచంమీద పడుకున్నా ఆయనకి ఆలోచనలు వదలలేదు. చిన్న ఉద్యోగంలో చేరిన తను నిజాయితీ, ప్రతిభల ఆధారంగా పెద్ద ఉద్యోగంలోకొచ్చాడు. తన పిల్లలందరికీ నిజాయితీ ఎంతో పవిత్రమైనదనీ, ఆరాధించవలసిందనీ నూరిపోశాడు. తను ఇన్నాళ్ళు ఆరాధించిన నిజాయితీ యీ కాలానికి పనికిరాదా? పోటీపడి పనులు తీస్తూ విలాసాలు, భోగాలూ, ధనం, సుఖం సంపాదించుకోగలుగుతున్న నేటి సమాజంలో నిజాయితీ మనిషికి గుదిబండలా [illegible]

రవుతుందా? తను ఎప్పుడో సీటుకు రికమెండు చెయ్యలేదని తన కొడుకు ప్రతిభనీ, యోగ్యతల్నీ కాదనటం యే యుగ ధర్మం? రాత్రి అంతా పరమేశ్వరరావుగారికి సరిగా నిద్రపట్టలేదు.

మర్నాడు ఉదయమే బజారుకు కూరలకు బయలుదేరిన పర మేశ్వరరావుగార్ని కారాపి పలకరించాడు, ఆయన క్రింద పని చేసిన వెంకటరావు.

"బావున్నారా పరమేశ్వరరావుగారూ? మీ పెద్దబ్బాయి ఏం చేస్తున్నాడు? చిన్నవాడు ఏం చదువుతున్నాడు? మీ అమ్మాయి పెళ్ళి చేశారా లేదా?" అన్నాడు.

తనని కారులోకి రమ్మనకుండా. తానూ కారు దిగక పళ్ళు ఇకిలిస్తున్న వెంకటరావు, కుసంస్కారానికి పరమేశ్వరరావు గారి ఒళ్ళు భగ్గుమంది. అయినా అణచుకున్న కోపంతోటే, మర్యాదగా జవా బిచ్చాడు.

"ఏదేమిటీ మీ వాళ్ళని డిగ్రీతోనే ఆపేశారా? చాలా 'ఇంటెలి జెంట్ చాప్' కాదండీ? అరెరే! అలా చేశారేమిటి? మా అబ్బాయిని ఫారెన్ పంపించా. అమ్మాయి యం. బి. ఫైనల్‌లో కొచ్చింది" అన్నాడు వెంకటరావు ముసిముసి నవ్వులతో.

పరమేశ్వరరావుగారికి వెంకటరావు ధోరణి బాగా చిరాకు కలి గించింది. తన పద్ధతి, స్వభావం తెలిసుండే వెంకటరావు యిలా మాట్లాడటం తన నిజాయితీని, తనని యెద్దేవా చేయటానికే అని ఆయన గ్రహించాడు. ఒకటీ రెండుసార్లు వెంకటరావు మీద వచ్చిన పిటీషన్‌లు, కంప్లైంట్లు గురించి అతన్ని హెచ్చరించి, వార్నింగిచ్చి వుండటంవల్లే యీ బాధ అతనికి! ఇప్పుడు అవకాశం వచ్చింది కదా అని మురిసిపోతున్నాడు.

"ఎక్కడ నిజాయితీ మీకేం అర్జంటు పనులున్నాయో! తొంద రగా వెళ్ళిపోండి పాపం!" అంటూ జవాబు ఆశించకుండా ముందుకి సాగిపోయారు పరమేశ్వరరావుగారు.

పరమేశ్వరరావుగారి మాటల్లో వ్యంగ్యం చురుక్కుమని తగి లింది వెంకటరావుకి. "హు! చింతచచ్చినా పులుపు చావలేదు" అని తనలో గొణుక్కున్నాడు వెంకటరావు.

"పోనీవోయ్ కారును!" అంటూ డ్రైవరుమీద విసుక్కు న్నాడు

బజార్లో తిరిగి తిరిగి యింటికి వచ్చిన పరమేశ్వరరావుగారికి తన పెద్ద కొడుకు రామచంద్రం ఏదో దీర్ఘాలోచనలో వుండటం కనిపించింది.

"ఏమిటోయ్ అంత గట్టిగా ఆలోచిస్తున్నావు!" తెచ్చిపెట్టు కున్న నవ్వుతో కొడుకు నడిగారాయన.

"ఈ యింట్లో నేను పుట్టకుండా వుంటే ఎంత బావుండేదో అని ఆలోచిస్తున్నాను!' విసురుగా వచ్చింది జవాబు.

కలుక్కుమన్న మనస్సులో: "ఏం జరిగిందో చెప్పవోయ్ వెర్రి నాయనా!" అని బుజ్జగించారు కొడుకును ఆయన.

"ఇంతకుముందే నా క్లాస్‌మేటొకడు కారులో మన యింటి కొచ్చాడు. వాళ్ళ నాన్నగారి 'ఇన్‌ఫ్లూయెన్స్'వల్ల ఓ పెద్ద కంపెనీలో బ్రాంచి మేనేజరు పోస్టు వచ్చింది వాడికి. నేనింకా వుద్యోగంలో చేర లేదని తెలిసి బాధపడ్డాడు. వాళ్ళ కంపెనీలో కొన్ని టెంపరరీ గుమాస్తా వుద్యోగాలున్నాయని, ముందు దాంట్లో చేరితే తరవాత వేరే మంచి వుద్యోగంలో చేరటానికి ప్రయత్నం చెయ్యొచ్చనీ చెప్పాడు. సరేనని అతనితోబాటు బయలుదేరి వెళ్ళి వాళ్ళ జనరల్ మానేజరును కలుసుకున్నాను. క్వాలిఫికేషన్సు అన్నీ సరిగ్గానే వున్నాయన్నాడు. తన కంపెనీలోనే తరవాత ఓ పెద్ద పోస్టుకూడా యిస్తానన్నాడు. అన్నీ అయ్యాక నేను ఫలానావారి అబ్బాయిని అని తెలియగానే..." రామచంద్రం చెప్పటం ఆపేశాడు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరుగు తున్నాయి.

"ఫరవాలేదు! ఏమన్నాడో చెప్పు బాబూ!" ఆందోళన చెందు తున్న మనస్సుతో అడిగారు పరమేశ్వరరావుగారు.

"మీ గురించి చాలా అసహ్యంగా మాట్లాడాడు. వాళ్ళ కంపెనీ లైసెన్సుకు పెట్టిన దరఖాస్తు ఏమైందో కనుక్కోడానికి వెడితే మీరు అతన్ని గౌరవించకుండా గెటౌట్ అన్నారట కదా! అందుకని ఆ మాటే యిప్పుడు నామీద ప్రయోగించాడు' అని కళ్ళు తుడుచుకున్నాడు రామచంద్రం.

ఆ కంపెనీ పేరు, ఆ జనరల్ మానేజరు పేరు కనుక్కున్న పరమేశ్వరరావుగారికి ఆనాటి సంఘటన వెంటనే గుర్తుకొచ్చింది.

తన రూములోని సీటు దగ్గరకు వస్తూనే "ఇదుగో ఇది తీసు కుని, మాది మాకు పారేయండి సార్!" అని వెకిలిగా నవ్వుతూ జిప్ బాగ్‌లో చెయ్యి పెట్టిన అతన్ని చూసి తన కోపం అపుకోలేక పోయాడు. ఒళ్ళెరుగని కోపంతో "గెటౌట్! బ్లడీఫూల్ అని!" పెద్దగా అరిచాడు. అది అయిదారేళ్ళ క్రిందటి సంఘటన. తన మీద కోపం తనకొడుకుమీద తీర్చుకున్నాడా ఆ మేనేజరు? మనుషుల వారి మధ్యవున్న సంబంధ బాంధవ్యాలు తప్ప ప్రతిభ, అర్హతల అవసరం లేదా నేటి వుద్యోగాలకి? తను వుద్యోగంలో చేరినప్పుడు ఆఫీసర్లంతా రాగద్వేషాల కతీతంగా వున్నట్టు కనిపించారే!

"ఊరుకో రామం. బాధ పడకు. నీ ప్రతిభకు తగిన

ఉద్యోగం ఆలస్యంగానైనా దొరుకుతుంది" ఓదార్చారాయన ఐదు వెక్కిన మనస్సులో.

పెళ్ళివారి జుంటి పేరయినా యింకా యింటికి రాని చిన్నకొడుకు గురించి ఆలోచిస్తూ వుండగానే చిన్నకొడుకు రావడం జరిగింది.

"ఏమోయ్ యింత ఆలస్యం అయ్యింది?" కుమార్‌ను చూడగానే ప్రశ్నించారు పరమేశ్వరరావుగారు.

"ఊ! అయింది!" అంటూ యింటోకి పోతున్నాడు కుమార్.

"ఇంతసేపూ ఎక్కడికెళ్ళావ్?" మళ్ళీ ప్రశ్నించారు.

"సుఖ సంతోషాలున్న స్వర్గంలోకి నాన్నగారూ!" అంటూ నిషరేని ఎర్రని కళ్ళతో తండ్రికేసి వోసారి చూసి, లోపలికి నడిచాడు కుమార్.

'అంటే యీ యింటో సుఖ సంతోషాలు లేవనేగా!' అనుకున్నారు పరమేశ్వరరావుగారు. సామాన్య జీవితం ఈనాటి పిల్లలకు నచ్చట లేదా? కారణం ఏమిటి? మనిషి వున్నంతలో తిని, మనశ్శాంతిలో జీవించటమే మానవ జీవితానికి సార్థకత అని ఇన్నాళ్ళూ తమ పిల్లలందరికి బోధించాడు. మనిషి అధిక సుఖాలు కోరుకొనటం సహజమే కాని తన పరిధికి మించిన ఆశలు కూడవు కదా? జీవితాల్లో మనశ్శాంతి లేకపోవటం తప్ప ఉపయోగం వుండదు ఈ విషయం వీళ్ళకెప్పుడర్థమవుతుంది? అసలు ఆశలపై అంకుశం విధించుకోవాలన్న తన వాదన రైటేనా?

"ఏమిటో! చెప్పటం వరకే తప్ప మనం ఎవరి భావాల్ని, ఆచరణలనీ మార్చలేం!" నిట్టూర్చారు పరమేశ్వరరావుగారు.

"ఏమండీ! ఈవేళ అమ్మాయిని చూడటానికి పెళ్ళివారొస్తారన్నారుగా! మరిచే పోయారు!" భార్య సుందరమ్మ మందలింపుతో ప్రస్తుతంలోకొచ్చా రాయన.

"అవునవును! ఆ విషయమే మర్చిపోయాను! అమ్మాయినిలా పిలు!" అన్నారు.

లోపలికొచ్చిన కమలతో "అమ్మా కమలా! సాయంకాలం కాస యింట్లో వుండుతల్లీ!" అన్నారు. సంగతి తెలిసిన కమల "అలాగే లెండి!" అని తల ఎగరవేసింది; యిలా పెళ్ళి చూపులు అనుకోవటం యిది పదోసారి గనక.

పెళ్ళికొడుకు ఏ. జీ. ఆఫీసులో యు. డి. సి. గా చేస్తున్నాడట. లంచ వంచాల కంటె డాబూ దర్పం హెచ్చు. తన చుట్టాలలో వొకరి వొత్తిడివల్ల ఆ సంబంధంకై వెళ్ళి మాట్లాడివచ్చారు. ఆ చుట్టమే సాయంత్రం పెళ్ళివారిని తీసుకు వస్తున్నారు. "ఈ సంబంధమైనా కుదిరితే నా భారం తీరుతుంది" అనుకుని నిట్టూర్చారాయన

సాయంకాలం పెళ్ళి చూపుల తతంగం ముగిసింది. "మరి కట్నాల విషయంకూడా తేల్చేసుకుంటే..." నాన్నాడు మగ పెళ్ళి వారి తరపు పెద్దమనిషి.

"ఆ సంగతులు ముందు గదిలో మాట్లాడుకుందాం రండి!" పరమేశ్వరరావుగారి చుట్టం ముందు గదిలోకి దారి తీశాడు.

"మంచి సాంప్రదాయం వున్న కుటుంబం. పిల్ల అందంగానే వుంది. పి యు సి. చదువుకుంది. ఏదో నామకార్థం ఏ అయిదు వేలు కట్నం యిస్తారు. అన్నీ దాంట్లోనే సర్దుకోవాలి" అన్నాడు ఆయనే మగపెళ్ళివారితో.

"ఏమిటి? మొత్తం అయిదువేలా? మా సంగతి మీకు తెలిదా? కనీసం పదిహేను వేలు కట్నం అంటేనేకాని మేం అసలు పిల్లని చూడటానికే బయలుదేరటంలేదు! రిటైరైన పెద్ద ఆఫీసరు గారి కూతురుకదా, అందులోనూ వొక్కర్తే కదా! కనీసం యిరవై వేలయినా యిస్తారనే వుద్దేశంలో వచ్చాం. ఇదేమిటి యిలా అంటున్నారు? హాస్యాలాడకండి!" ఉస్సూరుమన్నాడు మగ పెళ్ళివారి తరపు పెద్ద!

"పరమేశ్వరరావుగారు సత్యకాలంవారు. నిజాయితీ కలవారు. ఉద్యోగంద్వారా అక్రమాస్తులేం సంపాదించలేదు. ఉన్న ప్రావిడెంటు ఫండు డబ్బులోంచే కూతురు పెళ్ళి చేస్తున్నారు. కనక మీరు ఆ అయిదువేలకే వొప్పుకోవాలని ప్రార్థిస్తున్నాను" పరమేశ్వరరావుగారి చుట్టం మగపెళ్ళివారి తరపు పెద్దమనిషిని పట్టుకుని బ్రతిమాలాడు.

"చాల్లేవయ్యా చెప్పొచ్చావు! మాకు కావలసింది డబ్బు. ఆయన నిజాయితీ పడకైతే ఆ నిజాయితీ మెచ్చి వచ్చేవాడికిచ్చి, చేసుకోమను ఆ కూతుర్ని! ఉన్నాం ఇప్పటికి!" మగపెళ్ళివారి పెద్దమనిషి ధుమధుమలాడుతూ బయటకు నడిచాడు. మిగిలినవాళ్ళు అతన్ని అనుసరించారు.

పరమేశ్వరరావుగారు అవాక్కయి నిలబడ్డారు.

కమల, లోపలినుంచి యీ గొడవంతా వినిపిస్తూనేవుంది. కొంగులో ముఖం అద్దుకుంటూ లోపలికొచ్చిన తండ్రికేసి నిరసనగా చూసి తన గదిలోకి వెళ్ళిపోయింది కమల.

సాయంత్రమంతా మూగపోయినట్లు యింట్లో పచార్లుచేస్తున్నారు పరమేశ్వరరావుగారు. తన వుద్యోగ జీవితమంతా కళ్ళముందు తిరుగుతోంది. "నిప్పులాంటి పరమేశ్వరరావు" అని పేరు తెచ్చుకొన్నందుకు ఎంతో గర్వించాడు తను. వచ్చిన పేరును నిలబెట్టుకోడానికి శత విధాల ప్రయత్నించాడు అనుక్షణం అగ్నిలో నడకే అయింది తన వుద్యోగ జీవితమంతా! అప్పుడందరూ తనను మెచ్చుకున్నవాళ్ళే. పొగిడినవాళ్ళే! మరి యిప్పుడెందుకిలా అవుతోంది? అధికారం పోగానే నిజాయితీకి విలువ తగ్గుతుందా? నిజాయితీగా బతకటం, చేతకాక పోవటానికి పర్యాయపదంగా మారుతుందా? ఏమీ అర్థంకావటం లేదనుకుని తల పట్టుకున్నారు పరమేశ్వరరావుగారు.

రాత్రి ఎనిమిది గంటలవేళ కొడుకు రామచంద్రం బట్టలు పెట్టెలో సర్దుకుంటూ కనిపించాడు.

"వెళ్ళొస్తానయ్యా ప్రయాణమవుతున్నాను" మెల్లిగా పెట్టె తీసాడు కొడుకు.

"మీ నిజాయితీ ప్రభావం నా జీవితంలో ఎటువంటి దూరాలు చేసి!" తీవ్రంగానే జవాబిచ్చాడు రాము.

"అంటే!" అన్నాడు పరమేశ్వరరావుగారు. ఆందోళనతో గొంతులో రోషం!

"నన్ను క్షమించండి నాన్నగారూ! మీరు నిజాయితీని అలా పట్టుకు ప్రేలాడకపోతే, నేనూ నా స్నేహితుల్లా ఫారెన్ వెళ్ళివుండే వాడిని. పెద్ద చదువు చదివి పెద్ద ఉద్యోగం చేసేవాడిని. మీ నిజాయితీ ధర్మమా అని ఆనాటి ఆ చిన్న ఉద్యోగంకూడా నిల బెట్టుకోలేక పోతున్నాను" వేదనా పెల్లుబికింది రాముకి!

"నాయనా! నా అంతరాత్మకు సంతృప్తి కలగకుండా మరేదో చెయ్యటం ఆత్మ ద్రోహం కాదురా?" దీనంగా ప్రశ్నించారు పరమేశ్వరరావు.

"అంతరాత్మకు తృప్తి కలిగించటం కాదు నాన్నగారూ మీరు చేసింది! మీ అహంకారానికి తృప్తి కలిగించటం! నేను నిజాయితీ పరుడ్ని అనిపించుకోవాలన్న స్వార్థంతో మీరు మీ పిల్లల జీవితాల్ని నాశనం చేశారు. కనుకనే, నిజాయితీగా బ్రతకాలని చూస్తూ ఉన్న మనుషులతో మీ ఎంతో అభిమానాన్ని ప్రదర్శించుకుని, మీ చుట్టూ ప్రక్క సంఘంలో, మనుషుల్తో సంబంధాలు త్రెంచుకున్నారు. ఎవ్వరి లోను ఏ లక్ష్యాలా లేకుండా మొండిగా ప్రపంచం లేకుండా చేశారు. నిజాయితీని పట్టుకు ప్రేలాడారు నాన్నగారూ! మీ పిల్లల ఆశయాలు, కోర్కెలు ఛిద్రం చేసే అధికారం మీకులేదు. ఇన్ని నిర్బంధాలు పెట్టి వాళ్ళ కోర్కెల్ని తీర్చటం మీ విధి! చేతకాదు అనుకున్నప్పుడు జన్మ నివ్వటమే నేరం! మీ అహంకార సంతృప్తి కోసం మా జీవితాల్ని బుగ్గి చేశారు! మమ్మల్ని లోకంలోకి తీసుకు రాకుండా మీరు మీ అంతరాత్మ ప్రకారమే సంచరించి వుంటే ఎంతో సంతోషించి వుండేవాళ్ళం! మీరేదో ఒక ఉద్యోగం దొరికింది కనుక నిజాయితీ ప్రదర్శించారు! అసలు ఏ ఉద్యోగమూ దొరకని నేను ఏమని ప్రాధేయపడను? అందుకే మీ పేరూ, మీ నిజాయితీ తెలియని దూర దేశం ఎక్కడికైనా పోయి నా అదృష్టం పరీక్షించుకుందామనుకుంటున్నా! విజయం కలిగితే మిమ్మల్ని మళ్ళీ కలుసుకుంటా!"

పరమేశ్వరరావుగారికి నమస్కరించి రామచంద్రం పెట్టెతో బయటకు వెళ్ళిపోయాడు

ఆ హఠాత్సంఘటన నుండి, అవాక్ ప్రవాహపు తాకిడి నుండి

తెలుసుకోవటానికి పరమేశ్వరరావుగారికి చాలా సమయమే పట్టింది. తన కొడుకు చెప్పిందే నిజమా? అవసరమైనదానికన్న ఎక్కువ కరుకుగా వ్యవహరించాడా తను? అందరిలాగా తనూ వుండి వుంటే సంఘంలో తన బిడ్డల స్థానం పదిలమయ్యేదా? తన స్వార్థానికి పిల్లల జీవితాల్ని బలి చేశాడా? మారుతున్న కాలపు పోకడను తను గుర్తించలేక పోయాడా? నిజాయితీగా వుండటమే నేరమా?

"ఏమండీ చిన్నవాడి వుత్తరం పంపించాడట" అన్న సుందరమ్మగారి మాటలతో ప్రపంచంలో పడ్డాడు పరమేశ్వరరావుగారు. తెలియని భయంలో వొణుకుతున్న వేళ్లతో వుత్తరం విప్పారు.

"నాన్నగారూ! ఈ వుత్తరం మీ కందే సమయానికి నేను మద్రాసు వెళ్ళే రైల్లో వుంటాను. నా స్నేహితులు కొందరి చేత నో ఫిలిం కంపెనీ పెట్టిస్తున్నాను. వాళ్ళ డబ్బుతోనే నేను పెద్దవాణ్ణి అవటానికి ప్రయత్నిస్తాను! నేను తప్పకుండా నెగ్గుతాననే నా విశ్వాసం! పిచ్చి నాన్నగారూ! నిజాయితీ యీ కాలంలో ఎవరికీ అక్కర్లేదండీ మీ నిజాయితీ యీ లోకంలో మీకెంత సాయం చేసిందో చూశాకే యీ నిర్ణయాని కొచ్చాను. డబ్బును బట్టే నేటి సంఘంలో వ్యక్తుల గుణగణాలు ప్రకాశిస్తున్నాయి. డబ్బు లేనివాడి నిజాయితీ ఎందుకూ కొరగాదు! డబ్బు సంపాదనే ఆదర్శంగా పెట్టుకుని యీ లోకాన్ని జయించటానికి బయలుదేరిన నన్నాశీర్వదించరూ?—

ఇట్లు,

మీ కుమారుడు,

కుమార్"

అనివుందా వుత్తరంలో.

"బాబూ! నా మనస్సాక్షిని, నేను నా జీవిత కాలంలో మీరలేకపోయాను. నీ మనస్సాక్షి నీకేంచెబితే అలా చెయ్యడానికి హక్కుంది నీకు! ఏమని ఆశీర్వదించను నిన్ను?" బాధగా కళ్ళు మూసుకున్నాడాయన.

"ఏమండీ చిన్నవాడేం రాశాడండీ?" ఖంగారుగా అడుగుతూ వచ్చింది సుందరమ్మగారు ఆవిడ చేతిలో మరో మహత్తరం వుంది.

"ఏంలేదు సుందరం! మద్రాసులో వాడికేదో వుద్యోగం దొరికేలా వుందిట, అందుకని మద్రాసు వెళ్ళాడు!" ఉత్సాహంగా నవ్వాడాయన.

"రాముడు వెళ్ళిపోయాడండీ! ఏడకూ వెళ్ళాడా? అమ్మాయి గదిలో యీ వుత్తరం వుంది. అదీ ఎక్కడికీ వెళ్ళిపోలేదుకదా?" వచ్చే కన్నీళ్ళను తుడుచుకుంటూ ఆందోళనగా అడిగిందామె.

"పిచ్చితల్లి నువ్వేమని వుపదేశించబోతున్నావ్?" అనుకుంటూ ఆ వుత్తరం విప్పారాయన.

"నాన్నగారూ! మీకు చెప్పకుండా పెళ్ళి చేసుకున్నందుకు క్షమించండి నన్ను. నా క్లాస్‌మేటు సోమేశ్వరరావు నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకునేలా చేశాను. ఇలా రాసినందుకు ఆశ్చర్యపోకండి! ఈ రోజుల్లో కొంత మోసం, మరికొంత నటన ఉంటేతప్ప మనిషి సంఘంలో పైకొచ్చి సుఖంగా బ్రతకలేడు. సోమేశ్వరరావు తండ్రి నానా వ్యాపారాలూ చేసి లక్షలు సంపాదించాడు. ఈ రోజు అందరికీ లక్షలుకనిపిస్తాయేకాని వాటి సంపాదన వెనకవున్న వైచిత్ర్యం కనబడదు. ఆ లక్షలు, అవి యిచ్చే సాంఘికహోదా కోసమే నేను సోమేశ్వరరావును ప్రేమించినట్టు నటించాను. అనుకున్నది సాధించాను. పిచ్చి నాన్నగారూ యీ రోజుల్లో నిజాయితీకి విలువలేదండీ! కనక మీరిచ్చే స్వల్ప కట్నానికి నాకు వివాహం అయ్యే అవకాశము లేదు! కనుకనే యిలా చేశాను. మీ నిజాయితీ నేను చేసిన మోసాన్ని అసహ్యించుకున్నా, మీ పితృహృదయం, నన్ను క్షమిస్తుందనే ఆశిస్తాను. మీ ఆశీర్వచనంకోసం ఎదురుచూసే—

మీ కుమార్తె,

కమల."

"ఏమండీ కమల యేం రాసిందండీ? ఎక్కడికేనా వెళ్ళిందా? విప్పడానుంది?" ఆతృతతో అడిగింది సుందరమ్మగారు.

"కమల తన పెళ్ళి తనే చేసుకుంది సుందరం! ఈ ముసలి తండ్రి అసహాయత గుర్తించింది"

కన్నీళ్ళు బయటకుబికాయి ఆయనకు!

(అత్యవసర పరిస్థితి ప్రకటనకు ముందున్న పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని రాయబడిందీ కథ. —రచయిత.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

వ్వాడు కాబట్టి, అతను ఆస్తిని చేరబెట్టడంలేదు; అందువల్ల అతను బ్రతకడానికి, సంతానాన్ని కనడానికి కావలసిన శక్తిని సమకూర్చేదాన్ని పొందడానికి అవసరమైన పరిమిత వేతనంలో మిగిలే సంపద ఉండదు కాబట్టి, దాన్ని తీసివేసే ప్రశ్న లేదు. అయితే శ్రామికుడు మూలధనాన్ని పెంచడానికి, పారిశ్రామిక, పాలకవర్గాల ప్రయోజనాల కొరకు జీవించి పనిచేసే పరిస్థితిని మాత్రమే తొలగించుతాము. బ్రతికివున్న శ్రామికులు, బూర్జువా సమాజంలో, సంచయనం చెందిన శ్రమశక్తిని పెంచడానికి సాధనము. కమ్యూనిస్టు సమాజంలో సంచయనం చెందిన శ్రమశక్తి శ్రామికుని అస్తిత్వాన్ని మెరుగుపర్చడానికి, విస్తృతం చేయడానికి, ఏర్పర్చడానికి సాధనము. అందువల్ల బూర్జువా సమాజంలో భూతకాలం వర్తమానకాలం మీద పెత్తనం చేయగా, కమ్యూనిస్టు సమాజంలో వర్తమానకాలం భూతకాలం మీద పెత్తనం చేస్తుంది. బూర్జువా సమాజంలో మూలధనానికి స్వాతంత్ర్యము, వ్యక్తిత్వము ఉన్నాయి, కాని బ్రతికిఉన్న వ్యక్తి పరాధారుడు, అతనికి వ్యక్తిత్వంలేదు. ఇటువంటి అవాంఛనీయ పరిస్థితుల్ని రద్దు చేయడం వ్యక్తిత్వాన్ని; స్వేచ్ఛను రద్దు చేయడం అవుతుందా? ఈనాటి సమాజంలో జనాభాలో పదింట తొమ్మిది వంతులకు ప్రయివేటు ఆస్తి లేకుండా చేయబడింది. కొద్ది మంది చేతుల్లో ఉన్న ఆస్తికి చాలా మందికి అనగా పదింట తొమ్మిది వంతుల మంది చేతుల్లో ఆస్తి లేకపోవడమే కారణము. బూర్జువా ఆస్తిని రద్దు చేస్తామని మమ్మల్ని నిందించితే, అలా చేయడము సరియైన పని అని చెపుతాము. సమాజం ఉత్పత్తులను తీసుకునేందుకు కమ్యూనిజం ఎవరిని అడ్డగించదు. అలా ఉత్పత్తిని తీసుకునే హక్కుమపయోగించి యితరుల శ్రమశక్తిని దోచివేయడము మాత్రమే ఆపి వేయబడుతుంది. ప్రయివేటు ఆస్తిని రద్దుచేస్తే పని అంతా ఆగిపోతుందని విశ్వవ్యాప్తమైన సోమరితనం ఏర్పడుతుందని మమ్మల్ని నిందిస్తున్నారు. పనిచేసేవారికి ఫలితం సరిగా ముట్టకుండా, పని చేయనివారికి ఫలితాలన్నీ గిడుతున్నందువల్ల పదింట తొమ్మిది వంతుల మందికి ఆస్తులు లేకుండాపోయిన స్థితిలో పని ఆగిపోనప్పుడు, కమ్యూనిజం క్రింద సమాజపు ఆస్తి పదింట పది వంతుల మందికి ఫలితాన్ని తగినట్లు పంచి పెడుతూ ఉంటే పని ఎలా ఆగిపోతుంది? వర్గ ఆస్తి రద్దుకావడం ఉత్పత్తి మటుమాయమవ్వడమని ఎలా చెబుతున్నారో అలాగే వర్గ సంస్కృతి నశించడం సంస్కృతి అంతా నశించడమని బూర్జువాలు అబద్ధాలు చెబుతున్నారు. కుటుంబాన్ని రద్దు చేస్తామనికూడా మమ్మల్ని నిందిస్తున్నారు. ప్రస్తుత బూర్జువా వ్యవస్థలో కుటుంబం దేనిమీద నిలబడి ఉన్నది? మూలధనంమీద, ప్రయివేటు లాభంమీద నిలబడి ఉన్నది. సంపూర్ణంగా అభివృద్ధిచెందిన రూపంలో యీ కుటుంబం బూర్జువాలలో మాత్రమే ఉన్నది. శ్రామికవర్గంలో కుటుంబం ప్రాక్టికల్‌గా లేదు, పబ్లిక్ వ్యభిచారంలోకూడా అంతే. (మార్క్స్, ఏంజెల్స్, మానిఫెస్టో ఆఫ్ ది కమ్యూనిస్టుపార్టీ, ప్రోగ్రెస్ పబ్లిషర్స్, మాస్కో, పే. 73). ప్రయివేటు లాభం పోతే బూర్జువా కుటుంబం అంతరించిపోతుంది. మూలధనం పోతే యీ రెండూకూడా పోతాయి. (ఇది చేచి చూడవలసిన విషయం. ఇతమిద్ధంగా చెప్పడానికి వీలు లేదు – గ్రంథరచయిత) పిల్లల్ని తలిదండ్రులు దోయడాన్ని ఆపు తున్నామని మమ్మల్ని నిందిస్తున్నారా? అవక తప్పదు. ఇంటివద్ద జరిగే విద్యాబోధన స్థానంలో సాంఘికంగా విద్య నందరికి అందించడం ద్వారా దోలుగావున్న సంబంధాలను మేము రద్దు చేస్తున్నప్పుడు మమ్మల్ని నిందించడం దేనికి? మీ విద్య! అది సాంఘికంకాదా! దాన్ని సాంఘిక పరిస్థితులు నిర్ధారణ చెయ్యడం లేదా! ఇందులో సాంఘికంగా ప్రత్యక్ష, పరోక్ష జోక్యాలు లేవా? పాలకవర్గం జోక్యంనుండి విద్యను రక్షించాలని మేము కోరుతున్నాము. కమ్యూనిస్టులు మహిళలను 'కమ్యూనిటీగా' ఉపయోగించే పద్ధతిని ప్రవేశ పెడుతున్నారని నిందిస్తున్నారు. బూర్జువాకు భార్య ఉత్పత్తి సాధనము మాత్రమే. అందరూ 'కామన్'గా ఉత్పత్తి సాధనాలను ఉపయోగించాలనే విషయం బూర్జువాకు వినబడుతుంది. అందువల్ల స్త్రీలుకూడా అందరికి 'కామన్'గా ఉండాలంటున్నామని అతడు నిర్ణయించుకుంటాడు. స్త్రీల స్థితి కేవలం ఉత్పత్తి సాధనాలుగా ఉండకుండా చేయడం మా ఉద్దేశ్యమనే అనుమానం కూడా బూర్జువాకు లేదు! పోతే 'స్త్రీ సమాజం' ఎప్పుడూ ఉంది. 'దాన్ని' ఏర్పాటు చేయవలసిన అవసరంలేదు. (బూర్జువాల లైంగిక దురాచారాలను గురించి మార్క్స్ యింకా గట్టి మాటల్లో చెప్పాడు. కాని వాటిని నేనిక్కడ వ్రాయడంలేదు – రచయిత) ప్రస్తుత ఉత్పత్తి వ్యవస్థను రద్దుచేయగానే, ఆ వ్యవస్థనుండి ఉద్భవించిన "స్త్రీ సమాజం" అనగా పబ్లిక్, ప్రయివేటు వ్యభిచారం అంతమౌతుంది.

ఒక వ్యక్తిని మరొకవ్యక్తి దోయడం అంతం చేయబడగానే, అదే నిష్పత్తిలో ఒక దేశాన్ని మరొకదేశం దోపిడి చేయడం అంతమౌతుంది. ఒక దేశంలోని వర్గాలమధ్య వైషమ్యాలు నశించగానే,

ఒక దేశానికి మరొక దేశానికి మధ్యగల వ్యత్యాసాలు కూడా వస్తాయి. మానవుని భౌతిక పరిస్థితుల్లోను, సాంఘిక సంబంధాల్లోను, సాంఘిక జీవితంలోను మార్పులు రావాలని చైతన్యం కూడా మారుతుంది.


సాంకేతికోత్పత్తి మారగానే, ఉత్పత్తి విధానంలో మార్పుద్వారా జరిగే ఉత్పత్తి మారుతుందని కాక భావాల చరిత్ర (ఆలోచనా చరిత్ర) మరేం తెలుపుతోంది? ప్రతియుగంలోని భావాలు ఆ యుగంలోని పాలక వర్గాల భావాలే. సమాజాన్ని విప్లవాత్మకం చెయ్యాలని చెబుతున్నారంటే, పాత సమాజంలోనే కొత్త అభిప్రాయాలు సృష్టించబడినాయని అర్థము. పాతవనుగడ పరిస్థితుల రద్దుతోపాటు పాత అభిప్రాయాలు కూడా రద్దవుతాయి. అన్నియుగాల సమాజంలోను స్వేచ్ఛ, న్యాయము మొదలైనవి వున్నవి. అయితే కమ్యూనిజం శాశ్వత సత్యాలుగా నమ్మబడుతున్న వాటిని, మతాన్నంతటిని, నీతి నంతటిని రద్దుచేస్తుందని చెప్పడము కేవలము మమ్మల్ని నిందించడం మాత్రమే అవుతుంది. సాంప్రదాయిక ఆస్తి సంబంధాలతో కమ్యూనిజానికి తగాదా ఉన్నది. అందువల్ల సాంప్రదాయిక భావాలతో దానికి తగాయిదా ఉండటం ఆశ్చర్యకరంకాదు.

కమ్యూనిజం శ్రామిక విప్లవంద్వారా శ్రామికులను పాలక వర్గంగా చేస్తుంది. ప్రజాస్వామికం కొరకు జరిగే పోరాటంలో గెలవడానికి యీ పని చేయబడుతుంది. శ్రామికవర్గం అంచెలు, అంచెలుగా, తన అధికారాన్ని ఉపయోగించి మూలధనాన్ని తీసివేస్తుంటుంది. ఉత్పత్తి సాధనాలను రాజ్యాంగయంత్రం చేతుల్లో కేంద్రీకృతం చేస్తుంది. అయితే యీ రాజ్యాంగయంత్రం శ్రామికుల చేతుల్లో ఉంటుంది. తద్వారా వీలైనంత త్వరగా మొత్తం ఉత్పాదక శక్తులను పెంచడం జరుగుతుంది. ఇందుకుగాను వివిధ దేశాల్లో వివిధ రకాల చర్యలు తీసుకోబడతాయి. అయితే చాలా ముందంజ వేసిన దేశాల్లో యీ చర్యలు తీసుకోబడతాయి.

(1) భూమి రూపంలో ఉన్న ప్రయివేటు ఆస్తి రద్దుచేయబడుతుంది. భూమినుండి వచ్చే భాటకము పబ్లిక్ ప్రయోజన కార్యక్రమాలకు అనువర్తింపచేయబడుతుంది అనగా ఉపయోగించబడుతుంది (2) చాలా భారంగాఉండే పురోగామిక లేక అంచెల ననుసరించే ఆదాయపు పన్ను విధించబడుతుంది. (3) వారసత్వపు హక్కంతా రద్దుచేయబడుతుంది. (4) దేశం వదిలి పారిపోయినవారి ఆస్తి, తిరుగుబాటుదారుల ఆస్తి లాగివేయబడుతుంది (5) పరపతి అంతా రాజ్యాంగయంత్రం చేతుల ద్వారానే లభ్యమౌతుంది. ఇందుకుగాను రాజ్యాంగయంత్రం తన మూలధనంతో, గుత్తాధిపత్యంగల జాతీయ బ్యాంకును ఏర్పాటుచేస్తుంది. (6) వార్తా ప్రసారాలు (అనగా వార్తలను ఒకచోటునుండి మరొక చోటుకు అందించుట) రవాణా రాజ్యాంగయంత్రం చేతుల్లో కేంద్రీకృతం చేయబడతాయి. (7) రాజ్యాంగయంత్రం యాజమాన్యంలో వుండే ఫ్యాక్టరీలు మొదలైన ఉత్పత్తి సాధనాలు విస్తృతం చేయబడతాయి. బంజరు భూములు సాగుచేయబడతాయి. కామన్ ప్రణాళిక ప్రకారము భూసారము మెరుగు పర్చబడుతుంది. (8) అందరికి కూడా శ్రమచేయవలసిన బాధ్యత సమానంగా ఉంటుంది. పారిశ్రామిక సైన్యాలను (అనగా కార్మిక దళాలను) ముఖ్యంగా వ్యవసాయ నిర్వహణకు ఏర్పర్చుట. (9) వ్యవసాయాన్ని వస్తూత్పత్తి పరిశ్రమలతో జత చేయుట, క్రమంగా పట్టణానికి, పల్లెకు మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించుట, ఈ పని నెరవేరడానికి జనాభాను దేశమంతటా సమానంగా పంచి నివసింపచేయుట. (10) పబ్లిక్ పాఠశాలల్లో పిల్లలందరికి ఉచితంగా విద్యాబోధన చేయుట. ప్రస్తుతం పిల్లలు ఫ్యాక్టరీలలో పని చేస్తున్న పద్ధతిని రద్దుచేయుట. విద్యను పారిశ్రామికోత్పత్తితో ముడివేయుట మొదలైనవి.

ఒక వర్గాన్ని అణచివేయడానికి మరొకవర్గం సంఘటితపర్చిన శక్తి రాజకీయాధికారం. అభివృద్ధి గమనంలో ఉత్పత్తి మొత్తం జాతి చేతుల్లోకివచ్చి, వర్గవిభేదాలు అంతరించినట్లయితే పబ్లిక్ శక్తికి రాజకీయలక్షణం లేకుండాపోతుంది. శ్రామికులకు బూర్జువాలతో ఏర్పడిన సంఘర్షణలో పరిస్థితులు శ్రామికుల్ని ఒక వర్గంగా ఏర్పర్చినాయి. విప్లవంద్వారా శ్రామికవర్గం పాలకవర్గమైనట్లయితే, ఆ స్థితిలో వారు పాత ఉత్పత్తి పరిస్థితుల్ని తొలగించినట్లయితే, ఆ తొలగింపుతోబాటు వర్గ వర్గ వ్యత్యాసాలు, వివిధ వర్గాలు కూడా తొలగిపోతాయి. అపుడు శ్రామికులు ఒకవర్గంగా పెత్తనం చేయడం కూడా లేకుండాపోతుంది. అటువంటి పరిస్థితుల్లో, పాతబూర్జువా సమాజం స్థానంలో—వర్గాలు, వర్గవైషమ్యాలున్న సమాజం స్థానంలో—ప్రజల కలయిక ఏర్పడుతుంది. ఆ కలయిక మధ్యన ప్రతి ఒక్కరి అభివృద్ధి ప్రాతిపదికమీద అందరూ అభివృద్ధి చెందుతారు.

కారల్ మార్క్స్ ఫ్యూడల్ సోషలిజాన్ని, పెటీ బూర్జువా సోషలిజాన్ని, జర్మన్ లేక "నిజమైన" సోషలిజాన్ని, కన్సర్వేటివ్ లేక బూర్జువా సోషలిజాన్ని (ప్రౌఢాన్ సోషలిజాన్ని) పనికి రానివిగా త్రోసివేశాడు. యుటోపియన్ సోషలిస్టుల ఆలోచనలను చాలావరకు అంగీకరిస్తూనే, వారు శ్రామికవర్గంమీద ఆధారపడకుండా సోషలిజాన్ని నిర్మించదలచారని, మంచి మనుషుల దయాధర్మాలపై ఆధారపడి సోషలిజాన్ని నిర్మించదలచారని, అందువల్ల వారి ప్రయత్నాలు సోషలిజాన్ని నిర్మించలేకపోయినాయని చెప్పారు. రాజకీయశక్తిగా పెరిగిన శ్రామికవర్గమే సోషలిజాన్ని నిర్మించగలదని, బూర్జువా సమాజం పరిపక్వతలో రాజకీయశక్తిగా పెరిగిన శ్రామికవర్గం సోషలిస్టు సమాజాన్ని నిర్మించడంద్వారా తన చారిత్రక పాత్రను జయప్రదంగా నిర్వహిస్తుందని, యిందులో ఒకరు చెప్పే ప్రత్యేకత ఏమీలేదని, యిది సమాజ పరిణామ ప్రవాహంలో తప్పనిసరిగా జరిగే పని అని చరిత్ర తెలుపుతోందని శాస్త్రీయదృక్పథంతో దాని తరగమనం తీరును పరిశీలించిన సాంఘిక శాస్త్రజ్ఞులు యీ సత్యాన్ని అంగీకరిస్తారని మార్క్స్ చెప్పారు.


CHANDRIKA
OFFERS YOU THE BEST OF BOTH WORLDS
సాంప్రదాయ ఆయుర్వేద
అపూర్వ శ్రేష్ఠత మరియు ఆధునిక
సబ్బుల సున్నిత సుగంధ సమ్మిళితము
ఒకటిగా కనబడే
రెండు ప్రయోజనాల
సబ్బు
చర్మ సౌందర్యానికి
పరిశుభ్రతకు
పేరుగాంచినది
"చంద్రికా సబ్బు"
CHANDRIKA SOAP AYURVEDIC TOILET
AYURVEDIC SOAP
CHANDRIKA AYURVEDIC TOILET SOAP
లాల్ ప్రాడక్ట్స్
హెడ్ ఆఫీసు: కొచ్చిన్
బ్రాంచి: హైదరాబాద్.
CHITHRASALA

జైలు!

శ్రీ కె. శివారెడ్డి

కిటికీ సందుల్లోంచి చూస్తే
  చేయిరెత్తి నిల్చున్న అస్థిపంజరాల్లా
ఆకురాల్చిన చెట్లు.
నిదిరిండా
ఊపిరాడదని, గాలి
దారులు వెతుక్కుంటుంది పిచ్చికలా —
స్నేహమంతా
పిచ్చిన వస్తువుమీద పారబోసుకుని పాలిలా
కలం అరచేతో ఎత్తి కాయితంలో నింపాలని తపన.
నిండిన ఏరుల్లా రోడ్లు-
ఆశలన్నీ ఇంకి కనుగుడ్లలోనికి పోయి
శవాన్నిమాత్రం మిగుల్చుకున్న రోడ్లు-

కరెంటుతీగలమీద పక్షి నేర్పాదుతున్న కపోతాల్లా
రోడ్లూ చెట్లూ — కలిసి
గదిమీద దాడి చేస్తున్నాయా
గదే చిల్లర్లు చేతో ఎత్తి
నోట్లో పెట్టుకుంటుందో అన్నంకాను.
బండల్లా రాలుతున్న మాటలంతను
సృజనంతా-సృజనంతా-సృజనంతా
వ్యక్తిత్వం కోసం విలవిల్లాడుతుంది-
గది గుండెంతా శిలామయమై
స్తబ్ధ పదులన్నీ శిలామయాలే
చూపుల్లోని చేతులన్నీ శిలామయాలే
వర్షించని స్వప్నాలన్నీ శిలామయాలే-
సీసాలో బంధింపబడ్డ ఊటలా నా స్పృహ !

ఏడాఖరు

శ్రీ భండారు పర్వతాలరావు

ఉన్నవాడు ఊళ్ళోకి వస్తుంటే ఉన్నట్లు
  ఉగాదినాడు ఎంతో సందడి
ఏమీలేనివాడు ఎటో వలస పోతున్నట్లు
ఏడాఖరు ఏరుగడు వీడుకోలు సవ్వడి

ఉన్నవాడు ఏంచేసినా చెల్లినట్లు
ఉగాదినాడు చేదు పెట్టినా తింటారు
ఏమీలేని వాని మాటల వలె
ఏడాఖరు గోడు ఎవరు వింటారు ?

విడిగిపోయే ధరలకుగూడ
ఏడాఖరుదే తప్పంటారు
ఉగాది వస్తున్నదని రేట్లు
ఊరకే పెంచేసినా కొంటారు

ఉగాది అంటే నాకు ఉత్సాహమేగాని
ఏడాఖరు అంటే ఏంటుకో జాలి
అయినా ఏంచేస్తాం, ఇప్పుడు
తోలు తున్నది ఉగాది గాలి


Attention: Salaried Class
Meet your need of the hour
Join FAMILY BUDGET PLAN
We offer a need-based scheme, specially tailored for the salaried class.
This scheme gives you multiple benefits—it helps you save uninterruptedly. A minimum of 5% of your take-home salary is credited monthly to a recurring deposit account. And you earn handsome interest on it.
It offers you protection to meet contingencies—like payment o insurance premia, travel, hospitalisation and any other unforeseen expenses. We allow you a stand-by credit up to one month's "take-home" salary, or ,500/-, whichever is lower.
Your savings thus remain undisturbed. Interests continue. Plus you enjoy protection to meet contingencies.
You can open a Family Budget Plan account at any of our branches.
Bank of Baroda
Helping you bridge today and tomorrow

మనిషి

శ్రీమతి ఆర్. వసుంధరాదేవి

డాక్టర్ నీలవేణి డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళడానికి బయల్దేరింది. నర్సు ప్రమీల ఆ రోజు ఆపరేషన్ చేయబడిన ఒక పేషంట్ గురించి ఏమో అడుగుతున్నది. "హలో, డాక్టర్" అంటూ లోపలికి వచ్చాడతను. ఒక్క నిముషం ఆగి "నీలవేణీ" అన్నాడు మెల్లగా.

నీలవేణి తల పైకెత్తి అతన్ని ప్రశ్నార్థకంగా చూచింది. గుర్తుపట్టింది.

"రాజశేఖరం... డాక్టర్... చాలాకాలానికి కనిపించారు... పదిహేనేళ్ళు..." ఎన్నో జ్ఞాపకాల నీడలు ఆమె ముఖంలో తారట్లాడేయి. క్షణంలో నిగ్రహించుకున్నది. "ఇప్పుడెక్కడున్నారు?" ఆమె స్వరంలో ఏ భావమూ లేదు

"తెనాలిలో. కమలా నర్సింగ్ హోమ్. ఇద్దరు అసిస్టెంట్స్‌ను పెట్టుకున్నాను... నీవు యిక్కడున్నట్లు నాకు తెలియదు వచ్చాక తెలిసింది ... నాకు చాలా సంతోషంగా వుంది..." ఏదో సంకోచం అడ్డుపెడుతున్నా ఆమె కనిపించినందుకు సంతోషం స్పష్టంగా కన్పిస్తోంది అతనిలో.

ఆమెలో దృష్టి రేఖామాత్రంగా కదిలింది అంతలోనే అసహనం రేగింది. నిబ్బరించుకున్నది. "పనిమీద వచ్చారా?" అన్నది త్రుంచేస్తున్నట్లు.

అతను చిన్నబుచ్చుకున్నాడు. "నా మిసెస్‌కు డెలివరీ టైమ్ సీరియస్ సిజేరియన్ చెయ్యాల్సి వుంటుంది. బి. పి., ఎడీమా కూడా ఎక్కువై చాలా బాధపడుతోంది. నీవు వెంటనే వచ్చి చూడాలి... ఎంత ఖర్చైనా సేవ చెయ్యాలి... సమయానికి నీవే యిక్కడ వుండటం నా అదృష్టం .." త్వర త్వరగా అన్నాడు.

'సంబంధం... ఓ...' అనుకుంది నీలవేణి.

"నేనిక్కడున్నానని చాల సంతోషిస్తున్నారు. నా డ్యూటీ టైమ్ అయిపోయింది. నేను వెళ్ళిపోతున్నాను. క్వార్టర్స్‌లో డాక్టర్ సీత వుంటారు. పిలిచి చూపించండి. నేను రేపు సెలవు పెట్టాను" అన్నది.

శేఖరం బాధగా ఆశ్చర్యంగా చూశాడు. "నీలవేణీ! నీవున్నావని తెలిసి ఎంతో సంతోషించాను. నీవేనా యిలా మాట్లాడుతున్నావు! పాత స్నేహం, అభిమానం. నీవు అన్నీ మరచిపోయావా?... ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకో... అర్జంట్‌గా ఎటెండ్ అవవలసిన విషయం ...గతాన్ని మరచిపో. క్షమించు. డాక్టరుగా 'నీ బాధ్యత మరువకు'' అన్నాడు.

'గతాన్ని మరచిపో క్షమించు' నిన్న మాటలు .. వుత్త మాటలు! ప్రేమ, త్యాగం, ఆదర్శం మనిషి సృష్టించుకున్న పదాలు.. మాటల కోటలు... పేకమేడలు.. కాదు, మురికి గుంటలు ...మనిషి ఎక్కడున్నాడు? పందిలాగా ఆ మురికి గుంటల్లో పొర్లుతున్నాడు ఎప్పుడు మనిషి ఈ ఆదర్శాల సౌధాల్ని కట్టడం ప్రారంభించాడో అప్పుడే జీవితం నుంచి సత్యం నుంచి దూరం అయ్యాడు మానవత్వానికి వినాశనం ప్రారంభమైంది. సామ్రాజ్యాలు, అధికారాలు ఏర్పడ్డాయి స్వార్థపు నీడ పడి ఆ సౌధాలు మురికి గుంటలయ్యాయి మనిషి మానవత్వమనే వస్తువుని మెచ్చలేని వాడయ్యాడు

ఒకప్పుడు తాను యీ శేఖరన్ని మనిషి అని భ్రమించింది ఎంత పిచ్చితనం! వయస్సు- సెక్స్- వసంతాన్ని నడిపిస్తున్న అదృశ్య శక్తి - అదే తనని పిచ్చిదాన్నిగా చేసింది...అందమైన ఆకారం. ఆడవాళ్ళకంటే ఎక్కువగా అద్దంముందు కూర్చుని తలకి ముఖానికి ఎంతో సేవచేస్తాడు...ఆకారం వెనుక మనిషిలోటుని గ్రహించలేక పోయింది. అతనంటే విపరీతమైన ఆరాధన. ప్రాక్టికల్స్‌లో అతని బాచ్‌లోనే వుండటంలో ఎంత ఆనందం! మెడికల్ కాలేజీలో పార్టీలకి వెళ్ళితే అందరి ఎదుటా 'నీలా.. నీలా' అంటూ మురిపించేవాడు. ఆ చనువు తాను ఆనందంగా ఇష్టంగా అతని కిచ్చింది.

'అమ్మాయీ, నీ బుట్టలో నేను పడను. మా కులం వేరు అదీ కాకుండా లక్షరూపాయల కట్నం యిచ్చే వాళ్ళనే నేను చేసుకునేది'... తాను నవ్వింది. నేనొక ఆడపిల్లని. నీవొక మగపిల్లవాడివి.—నీవంటే నాకెంతో యిష్టం. ఎంతో యిష్టం...ఈ యిష్టం కంటె విలువైనది, నిజమైనది, సహజమైనది ఏముంటుంది!

తన తండ్రి తన తల్లిని కులాంతరం చేసుకున్నాడు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చారు. తాము ధనవంతులు కారు. అయినా తృప్తి పడింది. మనుషులమధ్యన సహజమైన అనుబంధం ఎలా వుంటుందో తనకు తెలుసు...శేఖరం మాటలు అసలు అర్థంకాలేదు. నిజంగా తోచలేదు.. నాలుగేళ్ళు తనతో స్నేహంగా వున్నాడు. తన మనసులోని అనురాగం అతని ముందుంచింది కాలం ఆనందంగా కదిలింది... చివరి సంవత్సరం చదువుతున్నపుడు తల్లిదండ్రులు ఎంచిన కులమింటి పిల్లను లక్షరూపాయల కట్నంతో పెళ్ళి చేసుకున్నాడు.

అతని తప్పులేదు. ముందేచెప్పాడు. అతన్ని మనిషి అనుకోవటంలో తానే పొరపడ్డది.

నీలవేణికి కళ్ళు తెరుచుకున్నాయి. సమాజపు నిజస్వరూపం కనిపించింది. మనిషి అంతరాత్మను పోగొట్టుకుని స్వార్థపరుడై పోయాడు. ధనం గద్దెనెక్కి మిగిలివున్న మానవత్వాన్ని హరించి,

ప్రాణాన్ని మరింతగా కరుడు గట్టించింది. మనసూ చేతులూ వట్టి పోయాయి. ఏవీ మనుష్యులు యీ సమాజంలో? విలువలు, మరాలు (ప్రేమలు, త్యాగాలు, ఆదర్శాలు యివన్నీ వున్నై. మనిషి లేడు. నీటిని డబ్బు ఆడిస్తున్నది. డబ్బు వున్నకొద్దీ మానవత్వం కుంచించుకు పోయింది!

'మరచిపో, క్షమించు, మాటలు. '(ప్రేమించాను' మాట. 'నీకోసం నా జీవితం త్యాగంచేసాను' మాటలు. అన్నీ మాటలు వాటి వెనుక వుండవలసిన జీవం, సత్యం అదృశ్యమైపోయాయి. ఇప్పుడు తాను 'క్షమిస్తాను, మరచిపోతాను' అంటే అందరికీ అర్థమైపోతుంది. కానీ ఆ మాటలు అర్థంలేనివయ్యాయి. 'క్షమిస్తాను' అంటే క్షమించేస్తుందా మనసు? 'మరచిపోతాను' అంటే మరచి పోతుందా? మనస్సు అంతగా మన చేతుల్లో వుందా? అనుభవంనుంచే మాట పుట్టాలిగాని మాట అనుభవాన్ని సృష్టించలేదు విజ్ఞానంచే మనిషి ఎంతదూరం వచ్చాడు!

గౌతమ్ ఘోరం యిదంతా 'ఒక్కసారి జ్ఞాపకం చెయ్యకో' అంటున్నాడా లేక 'గతాన్ని మరచిపో' అంటున్నాడా? ఇంత చిన్న విషయంలో కూడా స్పష్టంలేదు. ప్రతిదాన్నుంచీ లాభం పొందుదామన్న ప్రయత్నమే!

''ఆ పాతవిషయాలు యిప్పటివాకా కోపం పెట్టుకోవటం ఎంత సేపు ఉండమంటున్నారా?.. డాక్టర్ మీరు వస్తారు కదా నా డ్యూటీ అయిపోయింది. నేనూ మనిషినే. నర్సు దగ్గర సతమవుతున్న మనిషిని. నాకు ఎన్నో లిమిటేషన్స్ వున్నై'' ఆమె స్వరంలో విసుగు, కోపం తొంగిచూశాయి.

''నీలవేణి యిప్పుడు మీరు ద్వేషంలో మునిగి వున్నారు...ఇప్పుడు నా అవసరం మీకు లేదు. కాని మీ అవసరం నాకుంది. మీరు ఏమైనా మాట్లాడండి...''

'నీవు' 'మీరు'గా మారటం ఆమెకు నవ్వు తెప్పించింది.

''నీకు అర్థం చేసుకునే శక్తి ఎప్పుడూ లేకపోతే, ఘోరం మీరు చెప్పేవన్నీ, అనవసరంగా అర్థం అవుతాయి. మనుష్యులు అర్థంకారు'' అంటూ బయటికి నడిచింది నీలవేణి.

రాతిబొమ్మలాగా ఏ భావం చూపకుండా నిద్రపోతున్న త్యాగుల ఆమె వెనుకనే వెళ్ళింది.

'మనుష్యుల్ని మనుషులుగా చూడలేని బలహీనత నాలోనూ వుందా? గతం నన్నుబంధించిందా? మనిషిగా స్పందించేశక్తి నాలో లోపించిందా? నేను కేవలం ద్వేషానికే లొంగిపోయానా? నీలవేణిలో సందేహం తలెత్తింది.

బయట అంబాసిడర్ కారుదగ్గర నిల్చొనివున్న ఏడేళ్ళపాప

దిక్కుమొహం వేసుకుని చూస్తోంది. అంతా శరీరం పాలిక. భయం దిగులు మూర్తీభవించినట్లుగా వున్నది. ఆ పిల్ల మొహంలో అవ్యక్తమైన భయాందోళనలు. నీలవేణి పాపవైపు నడిచింది.

"మీరు చాల అలసిపోయి వున్నారు" మరో బెడద నెత్తికెత్తుకోవద్దన్నట్లు హెచ్చరించింది శ్యామల. ఈ నాలుగు నెలల్లోనే నీలవేణి సామర్థ్యం, మంచితనం అందరి గౌరవానికీ పాత్రమైంది.

"ఆ పాపను చూడు...పాపం" అంటూ పాపను [illegible] దగ్గరకు తీసుకుంది. "అమ్మలేదని భయమేసా వుందా? ఫరవాలేదులే, మీ అమ్మ తొందరగా వచ్చేస్తుంది...ఏం చదువుతున్నావ్?"

"థర్డ్ స్టాండర్డ్"

రాజశేఖరం వస్తూనే వచ్చారు. అతని ముఖంలో ప్రశ్న, [illegible] మాయమైపోయాయి.

" మా పాప. రాణి..." అన్నాడు.

"సరే, ఆమె నొక్కసారి చూచివెళ్తాను, పదండి" అన్నది నీలవేణి.

కమల పచ్చగా, బొద్దుగా బాగానేవుంది. నిండుగర్భిణికుండే హుందాతనం ఆమెకు మరింత నిండుదనాన్నిస్తోంది. అయినా బాధతో, అలసటలో మొహం దీనంగా వుంది.

'ఈమె లక్ష రూపాయలతో సుఖాన్ని మొహం విరిసిన చిరునవ్వుని సంతోషాన్ని కొనుక్కుంది. ఆమె డబ్బుముందు నా స్నేహం, అభిమానం కొరగాకుండా పోయాయి' అనుకుంది నీలవేణి.

"డాక్టర్ నీలవేణి... కమల" శేఖరం పరిచయం చేశాడు. కమల ప్రశ్నార్థకంగా భర్తవంక చూస్తూ "మీతో చదువుకున్నారని చెప్పారే, ఆవిడేనా?" అన్నది.

తనగురించి ఏమేమో చెప్పేశాడన్నమాట! అనుకుంది నీలవేణి.

కమల చూపుల్లో గర్వం, తిరస్కారం, కించిత్ అసూయ... మొహంలో యిదివరకటి దైన్యం పోయింది.


నీలవేణికి కోపమూ నవ్వూకూడా వచ్చాయి. ఆమెను చూస్తే ...నేనువెళ్ళగానే 'ఈ ఆపరేషన్‌లో నాకేమైనా అయితే ఆవిడ్ని మాత్రం చేసుకోవద్దు' అనో, 'నేను ఎలాగూ వుండను, తర్వాత ఆవిడ్ని చేసుకోండి' అనో ఏదో ఒక ఒట్టేయించుకుంటుంది ... జీవంలేని మాటల్లో చిక్కుబడిపోయిన మనుషులు. ఊహాలోకపు మరీచి గుంటల్లో దొర్లే పందులు. డబ్బు పిచ్చిలో మానవత్వాన్ని పారవేసుకున్న బుద్ధిహీనులు ...

కమలను పరీక్షచేసిన నీలవేణి శ్యామలతో "డాక్టర్ సీతను పిలిపించు. థియేటర్ రెడీ చెయ్యమను. నేను యింకో గంటలో వస్తాను" అన్నది.

నీలవేణివెంట బయటకు వెళ్ళాడు శేఖరం. "నీవు నాకు చేస్తున్న సహాయానికి చాలా కృతజ్ఞుణ్ణి, నీలా. నీ స్వభావం నాకు తెలియదా! నీవంటి రత్నాన్ని ఎలా జారవిడుచుకున్నానో నాకు అర్థం కావటంలేదు..." అన్నాడు మెల్లగా, ఆర్ద్రంగా.

నీలవేణి జాలిగా నవ్వింది. "మీలాటివాళ్ళు ఎప్పుడూ రత్నాల్ని జారవిడుచుకుంటూనే వుంటారు - అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ! మీకు అర్థంకాని విషయాలు చాలావున్నై, శేఖరంగారూ. అందులో మొదటిది నేను మీకు సహాయం చెయ్యటంలేదు' అన్నది. నేను మనిషిని. మనిషిగా నాకు తోచింది చేసుకుంటూ పోతాను. అంతే" ఆపేసి వెళ్ళిపోయింది.

పదిహేనేళ్ళనుంచీ ఆమెకు అనుసరిస్తూ వచ్చిన విషాదరేఖ ఆ జాలిలో కరిగి మాయమైపోయింది.



శ్రీరస్తు — శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాం నమః

శ్రీ పింగలనామ సంవత్సర పూర్ణశాస్త్రీయ (ఆంధ్రపత్రికా) పంచాంగమ్

బ్రహ్మశ్రీ శ్రీమత్పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిణః పుత్రాభ్యాం

''దైవజ్ఞచిన్తామణి' శ్రీ చినకృష్ణమూర్తిశాస్త్రి, "భాషాప్రవీణ" శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిభ్యాం ప్రణీతమ్

విఘ్నేశ విధిమార్తాండ చంద్రేంద్రోపేంద్ర వందిత నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే.
వేదమయీం నాదమయీం పరవదోద్య దిందుమయీం
మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీం.

సంవత్సర ఫలము

